సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 256

SUNDAY Special

ఆదివారం 7-12-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

వన్డే సిరీస్ టీమిండియా సొంతం

విశాఖ తీరంలో భారత్ విజయ విహారం చేసింది. ఆఖరి వన్డేలో టీమిండియా 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై ఏకపక్ష విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. యశస్వి జైస్వాల్ శతక్కొట్టగా, దిగ్గజ బ్యాటర్లు రోహిత్, కోహ్లి ఫిఫ్టీలతో అదరగొట్టారు.

12లో

భారత్‌కు 40 వేల ఎల్ఎంజీలు

భారత్‌కు తొలి విడతగా 40 వేల లైట్ మెషిన్ గన్‌లు అందజేయనున్నట్లు ఇజ్రాయెల్ రక్షణ రంగ సంస్థ తెలిపింది.

వివరాలు 6లో ▸

జనవరిలో 'పరీక్షా పే చర్చ'

ప్రధాని మోదీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించే 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని వచ్చే జనవరిలో నిర్వహించనున్నారు.

వివరాలు 6లో ▸

సూడాన్‌లో ఆగని రక్తపాతం

సూడాన్‌లో కిండర్‌గార్టన్‌పై పారా మిలటరీ బలగాలు జరిపిన డ్రోన్ దాడిలో 50 మంది చనిపోగా వీరిలో 33 మంది చిన్నారులే.

వివరాలు 6లో ▸

అమ్మాయిలదే హవా

ఈ ఏడాది ఎంబీబీఎస్ ప్రవేశాల్లో అమ్మాయిలదే పైచేయి. రాష్ట్రంలో 60.72 శాతం సీట్లను అమ్మాయిలే దక్కించుకున్నారు.

వివరాలు 14లో ▸

17న గవర్నర్‌తో వైఎస్ జగన్ సమావేశం

సాక్షి, అమరావతి: రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ఈ నెల 17న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం కానున్నారు. రాష్ట్రంలో 10 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణ గురించి గవర్నర్‌కు వైఎస్ జగన్ వివరించనున్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్‌కు అందించి ప్రజల అభిమతాన్ని తెలియజేయనున్నారు. మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరనున్నారు.

సర్వం 'భవ్య'ం!

రూ.3 వేల కోట్లకు పైగా కాంట్రాక్టులు ఊరు, పేరు లేని సంస్థకు ధారాదత్తం

రూ.వేల కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలను కాదని అనామక సంస్థకు పెద్దపీట

- లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ముందుకొచ్చిన వాటిని పట్టించుకోని వైనం
- సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకూ తూట్లు
- టెక్నికల్ ప్రజంటేషన్ పేరుతో టీడీపీకి చెందిన వ్యక్తికి అప్పగింత
- తద్వారా మీకింత-మాకింత అంటూ కమీషన్లు దండుకునేలా స్కెచ్
- నిబంధనలు సవరించి రూ.2,714 కోట్ల విలువైన 104, 108 కాంట్రాక్టు
- రూ.200 కోట్ల విలువైన వెటర్నరీ అంబులెన్స్ నిర్వహణ.. ఏపీ జెన్‌కో ఆస్పత్రులకు సంబంధించి రూ.100 కోట్ల ప్రాజెక్టు
- ఔషధాలు, పరికరాలు, ఇతరత్రా సౌకర్యాల కల్పన బాధ్యత ప్రభుత్వానిదేనట!
- సేవల్లో అలసత్వం చూపినా జరిమానాలు విధించరట!
- ఇదంతా ప్రభుత్వ పెద్దల సొంత సంపద వృద్ధి చేసుకునేందుకేనని విమర్శలు

సాక్షి, అమరావతి: వేల కోట్ల రూపాయల టర్నోవర్ కలిగిన, అంతర్జాతీయంగా పేరుగాంచిన, వైద్య రంగంలో అపార అనుభవం ఉన్న విఖ్యాత సంస్థలను కాదని అతి చిన్న, ఓ అనామక సంస్థకు రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెడుతుండటం నివ్వెర పరుస్తోంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ముందుకొస్తున్న, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన సంస్థలను పక్కనపెట్టి.. టీడీపీ డాక్టర్స్ విభాగంలోని పవన్‌కు చెందిన 'భవ్య' అనే ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణ, ఆరోగ్య రక్షణ కోసం తీసుకొచ్చిన 108, 104ల నిర్వహణ కాంట్రాక్ట్‌ను అప్పగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతటితో ఆగకుండా బరితెగించి ఇతరత్రా శాఖల్లో సైతం కాంట్రాక్టులు అప్పనంగా కట్టబెట్టి.. మీకింత-మాకింత అంటూ

మిగతా 2వ పేజీలో ▶

ఇండిగో

ఇంకా నేల మీదే!

ఐదో రోజూ ప్రయాణికులకు తీరని ఇక్కట్లు

ఒక్క రోజే 800కుపైగా విమానాలు రద్దు

ఎఫ్‌డీటీఎల్ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చినా అదే పరిస్థితి

- ప్రయాణికులను క్షమాపణ కోరిన సీఈఓ పీటర్ ఎల్‌బెర్స్
- త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొంటాయని వెల్లడి
- ఇండిగో వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్రం
- సీఈఓ పీటర్ ఎల్‌బెర్స్‌పై వేటు వేయాలని నిర్ణయించినట్లు సమాచారం
- టికెట్ డబ్బులు రీఫండ్ చేయాలని ఇండిగోకు పౌర విమానయాన శాఖ ఆదేశం.. విమాన చార్జీలపై పరిమితి విధించిన ప్రభుత్వం
- దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 దాకా రుసుములు

6లో

పాలుపోక.. దిక్కులేక

'ఇండిగో' నిర్వాకంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల అష్టకష్టాలు

- శనివారం 144 సర్వీసుల రద్దుతో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులు
- తిరుపతిలో సిబ్బందిపై విమాన ప్రయాణికుల ఫైర్
- అమాంతం ధరలు పెంచేస్తున్న ఇతర సంస్థలు
- విశాఖ, గన్నవరం, రాజమహేంద్రవరంలో 11 ఇండిగో సర్వీసులు రద్దు

2లో

న్యూస్‌రీల్

ఘోర రోడ్డు ప్రమాదం

తమిళనాడులోని రామేశ్వరం సమీపంలో రామనారాయణపురం వద్ద ఆగి ఉన్న కారును వెనుక నుంచి మరో కారు బలంగా ఢీకొట్టడంతో విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కె.కొత్తవలస గ్రామానికి చెందిన ముగ్గురు, మరుపల్లికి చెందిన ఒక అయ్యప్ప భక్తుడు మృతి చెందారు.

5లో

రెండో దశ భూ సమీకరణ నిలిపివేయాలి

రాజధాని పేరిట రెండో విడత భూ సమీకరణ చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలన్నారు. అసలు చంద్రబాబుకే సరైన ప్రణాళిక లేదని.. అందుకే ఈ దుస్థితి అని మండిపడ్డారు.

10లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర	ఫారం దగ్గర లైవ్ బర్డ్	రిటైల్ లైవ్ బర్డ్	డ్రెస్డ్ స్కిన్‌తో	స్కిన్ లెస్
₹90	135 కిలో	162 కిలో	235 కిలో	267 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకాచూస్తే..

నిన్నటి వరకు జగన్ అసలు మెడికల్ కాలేజీలే కట్టించలేదని తప్పుడు ప్రచారం చేశాం కదా సార్! ఇప్పుడు ఏం చేయమంటారు?

'సాక్షి' ఎడిటర్‌పై మరో కేసు

అక్రమాలు, అరాచకాలు, దోపిడీని ప్రశ్నిస్తున్నందుకు అక్కసు

- ఒక్క కర్నూలులోనే ఇప్పటికే ఐదు కేసులు
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పదుల సంఖ్యలో కేసులు.. 'భరత్ ఆదేశమా? ప్రభుత్వ నిర్ణయమా?' కథనంపై తాజాగా మరో కేసు
- ఏ, బీ, సీ క్యాంపు క్వార్టర్ల వ్యవహారంలో మంత్రి టీజీ భరత్‌పై తీవ్ర ప్రజా వ్యతిరేకత
- ఇది తట్టుకోలేక 'సాక్షి'పై కక్షసాధింపు
- మంత్రి ఆదేశాలతో కేసులు నమోదు చేస్తున్న పోలీసులు
- హైకోర్టు, సుప్రీంకోర్టు, ప్రెస్ కౌన్సిల్ ఎన్నిసార్లు హెచ్చరించినా మారని ప్రభుత్వ వైఖరి

10లో

గుండెకు చలిపోటు

- చలి వాతావరణంతో గుండెపై అదనపు ఒత్తిడి
- నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య గుండెపోటు ఘటనలు 15-20 శాతం అధికం
- ఇండియన్ హార్ట్ అసోసియేషన్ హెచ్చరిక
- జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్యులు

5లో

పాప ప్రక్షాళనకే శ్రీవారికి

నా ఆస్తి రాసిచ్చా

- స్వామివారికి కాకుండా ఇంకొకరికి ఎందుకిస్తాను?
- డిబేట్లు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారు
- న్యాయస్థానం జోక్యం చేసుకుంటే.. నేనెలాంటి వైద్య పరీక్షలకైనా సిద్ధం
- నేను ఎంత మహాపాపం చేశానో తలచుకుని బాధపడని రోజులేదు
- 'దయచేసి ప్లీజ్..' అంటూ కన్నీటితో పరకామణి కేసు ప్రధాన నిందితుడు రవికుమార్ సెల్ఫీ వీడియో

10లో

చట్టం బలాదూర్.. చంద్రబాబు మార్క్ వేధింపులు

మదనపల్లె ఆర్డీవో ఆఫీసు ఫైళ్ల దగ్ధం కేసులో సీఐడీ బరితెగింపు

మాధవరెడ్డి ఇంట్లో నుంచి వస్తున్న సీఐడీ అధికారులు

- తెల్లవారుజామున వైఎస్సార్‌సీపీ నేత మాధవరెడ్డి ఇంటికి పోలీసులు.. కోర్టు సూచనలు పాటించకుండా.. వేధింపులే లక్ష్యంగా కుయుక్తులు
- మంగళవారం బెయిల్ పిటిషన్ విచారణ ఉండగా బాబు సర్కారు పన్నాగం.. మదనపల్లె ఘటనలో కుట్ర లేదని ప్రధాన నిందితుడి పాలీగ్రాఫ్ పరీక్షలో స్పష్టం
- అయినా, ఉద్దేశపూర్వకంగా దానిని విస్మరిస్తూ రాజకీయ కక్షసాధింపు చర్యలు.. 16 నెలలైనా నిషేధిత 22ఏ భూముల విషయమై ఏమీ తేల్చలేకపోయిన దర్యాప్తు

14లో

పాలుపోక.. దిక్కులేక..

‘ఇండిగో’ నిర్వాకంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల అష్టకష్టాలు

‘అమ్మ చనిపోయింది.. అర్జంటుగా భువనేశ్వర్ వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకుంటే విమానం రద్దయింది. అమ్మను కడసారి చూడగలనో లేదో’ అంటూ ఓ యువతి కంటతడి!

‘ముంబైలో రేపు బ్యాంకు ఇంటర్వ్యూ ఉంది. బయలుదేరదామనుకుంటే విమానం లేదు. ఫ్లైట్ ఎప్పుడో చెప్పడం లేదు’ అని ఓ యువకుడి ఆవేదన!

‘కనెక్టింగ్ ఫ్లైట్‌లో హైదరాబాద్ వస్తే ఇక్కడి నుంచి కూడా ఫ్లైట్ లేదు.. లగేజీ కూడా సమయానికి ఇవ్వట్లేదు’ అంటూ ఓ డాక్టర్ ఆగ్రహం.

తండ్రి అస్తికలు గంగా నదిలో నిమజ్జనం చేసేందుకు వస్తే విమానం రద్దయింది. చేతిలో అస్తికలు.. ఊళ్లో పితృ కార్యక్రమం.. ఇప్పుడు ఏం చేయాలో తెలియట్లేదు’ అన్నదమ్ముల ఆక్రందన.

ఇలాంటి మనసు పిండేసే గాథలెన్నో.. బరువెక్కిన మనసులతో మసులుతున్న వారెందరో. కానీ ఇండిగో ఎయిర్‌లైన్స్ నిర్వాకంతో ఇలాంటి వారి ఆవేదనను పట్టించుకునే వారు లేకుండా పోయారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అంతా గందరగోళం, అస్తవ్యస్తం, ఆవేదనాభరితం. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో అత్యవసర సమాచారం చక్కగా అందుతున్న ఈ రోజుల్లో ఇండిగో ఎయిర్‌లైన్స్ నుంచి మాత్రం కనీస సమాచారానికి కూడా దిక్కులేని దుస్థితి నెలకొంది. ఎన్ని గంటలు ఎదురు చూడాలో తెలియక, ఎక్కడ ఉండాలో పాలుపోక, చివరకు మంచినీళ్లు ఇచ్చే దిక్కులేక వరద బాధితుల తరహాలో ఇండిగో విమాన సర్వీసుల రద్దు బాధితులు ఫుడ్‌కోర్టుల ముందు క్యూలో తిండి కోసం ఎదురుచూడాల్సిన దయనీయ పరిస్థితి శంషాబాద్ విమానాశ్రయంలోనూ నెలకొంది.

శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల పడిగాపులు

శంషాబాద్ విమానాశ్రయంలో సర్వీసులు ఇలా...

శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రతిరోజు 720 దేశీయ విమానాలు రాకపోకలు సాగిస్తాయి. వీటిల్లో ఇండిగో సర్వీసుల సంఖ్య 196 కావటం విశేషం.

5 రోజులుగా విమానాల రద్దు ఇలా..

తేదీ	డిపార్చర్ సర్వీసులు	అరైవల్ సర్వీసులు
డిసెంబర్ 2	09	06
డిసెంబర్ 3	19	21
డిసెంబర్ 4	37	37
డిసెంబర్ 5	84	71
డిసెంబర్ 6	74	70

సాక్షి, హైదరాబాద్/శంషాబాద్: దేశీయ విమానయాన రంగంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఇండిగో సంస్థ వ్యవహారశైలి కారణంగా శంషాబాద్ నుంచి అత్యవసర పనుల కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు అల్లాడిపోతున్నారు. శనివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మీదుగా రాకపోకలు సాగించాల్సిన ఇండిగో విమానాల్లో ఏకంగా 144 (రాత్రి పదింటి వరకు) సర్వీసులు రద్దయ్యాయి. శంషాబాద్ విమానాశ్రయం మీదుగా ఇండిగో సగటున రోజుకు 196 సర్వీసులు నడుపుతుండగా అందులో మూడొంతులు రద్దయ్యాయి. ఆయా సర్వీసులను నడిపే పరిస్థితి లేదని ముందే తెలిసినప్పటికీ ఇండిగో సంస్థ ప్రయాణికులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రత్యామ్నాయ విమానం ఉందా? మళ్లీ సర్వీసును ఎప్పుడు ఏర్పాటు చేస్తారు.. అసలు సర్వీసు ఉంటుందా, టికెట్ డబ్బులు తిరిగిస్తారా.. లాంటి వివరాలు చెప్పేవారు కరువయ్యారు. ఇక వేరే ప్రాంతాల నుంచి హైదరాబాద్ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లే కనెక్టింగ్ ఫ్లైట్ ప్రయాణికుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది. హైదరాబాద్ వరకు వచ్చాక కనెక్టింగ్ ఫ్లైట్లు రద్దయ్యాయని తెలుసుకొని వారు కంగుతిన్నారు. దీంతో తమను గమ్యం ఎప్పుడు చేరుస్తారో, అందుకు తీసుకుంటున్న ప్రత్యామ్నాయ చర్యలేంటో చెప్పేవారు లేక గంటల తరబడి విమానాశ్రయంలోనే ఉండిపోయారు. కనీసం లగేజీని కూడా సకాలంలో ఇవ్వకపోవడంతో రోడ్డు లేదా రైల్లో గమ్యం చేరుకోవాలనుకున్నా కుదరని పరిస్థితులు నెలకొన్నాయి. భారీ సంఖ్యలో విమానాల రద్దుతో వేల మంది ప్రయాణికులు అక్కడే ఉండిపోవటంతో శనివారం శంషాబాద్ విమానాశ్రయం రైల్వే స్టేషన్‌ను తలపించింది.

భోజనం, ఉపాహారం ఏర్పాట్లు కూడా లేవు...

విమాన సర్వీసులను ఉన్నట్టుండి రద్దు చేస్తే ప్రయాణికులకు భోజనం, ఉపాహారం, టీ, మంచినీటిని ఎయిర్‌లైన్స్ సంస్థలు సరఫరా చేయాల్సి ఉంటుంది. కానీ ఇండిగో దీన్ని కూడా పట్టించుకోలేదు. అసలే భారీ ధరలుండే విమానాశ్రయంలోని లాంజ్‌లో తాజా పరిస్థితితో ధరలు మరింత పెరిగాయి. టీ, టిఫిన్, భోజనానికి ఒక్కో ప్రయాణికుడు సుమారు రూ. 2 వేల వరకు ఖర్చు చేయాల్సి వచ్చింది. పైగా చాంతాడంత క్యూను దాటుకుంటే తప్ప తిండి దొరకని దుస్థితి నెలకొంది. తుపాను బాధితుల తరహాలో తిండి కోసం ప్రయాణికులు అల్లాడాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టు అధికారులు సరఫరా చేసిన మంచినీరు, స్నాక్స్ కొందరికే అందాయి. ప్రయాణికులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నా ఇండిగో సిబ్బంది సమాధానం చెప్పడానికి అందుబాటులో లేకుండా పోవడం గమనార్హం.

కన్నీళ్లకూ విలువ లేదాయే...

విమానాలు రద్దయి ప్రయాణాలు ఆలస్యం అవడంతో సాధారణ ప్రయాణికులు ఎదురుచూపులతో ఇబ్బందులకు గురవగా కొందరి మానసిక స్థితిని చూసి తోటి ప్రయాణికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులు చనిపోయారని తెలిసి అత్యవసరంగా ఇళ్లకు బయలుదేరిన వారు విమానాలు లేక దుఃఖాన్ని దిగమింగుకోలేక బోరున విలపించిన తీరు అక్కడి వారిని చలింపజేసింది.

అయ్యప్ప భక్తుల ఆందోళన

శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప భక్తులకు సైతం ఇబ్బందులు తప్పలేదు. తలపై ఇరుముడితో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న భక్తులు.. ఇండిగో సర్వీసులు రద్దయ్యాయని తెలిసి ఆందోళనకు దిగారు. తమకు సరైన సమాచారం కూడా ఇవ్వడం లేదంటూ ఇండిగో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్కడ విమానం రద్దయిందని కనెక్టింగ్ ఫ్లైట్ బుక్ చేసుకుంటే...

రాజమండ్రి నుంచి ఢిల్లీకి డైరెక్ట్ ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నా. అది రద్దు కావడంతో ఇండిగోను వాకబు చేయగా హైదరాబాద్ మీదుగా ఢిల్లీ వెళ్లే కనెక్టింగ్ ఫ్లైట్ బుక్ చేసుకోమన్నారు. అలా బుక్ చేసుకుని హైదరాబాద్ వచ్చాక ఇక్కడి నుంచి ఢిల్లీ కనెక్టింగ్ ఫ్లైట్ రద్దయిందని చెప్పారు. పోనీ రైల్లో వెళదామనుకుంటే లగేజీని ఇవ్వలేదు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటి?

– డాక్టర్ దీపక్ (ఢిల్లీ ప్రయాణికుడు)

సమాచారం చెప్పకుంటే ఎలా

నేను రెండు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భువనేశ్వర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చా. తిరుగు ప్రయాణ విమానం రద్దయింది. ఆ విషయం విమానాశ్రయానికి వచ్చాక చెప్పారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమిటంటే ఎవరూ సమాధానం చెప్పట్లేదు. విమానాశ్రయంలో ఎన్ని గంటలు ఎదురుచూసినా సమాచారం కాదు కదా.. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు.

– సౌమ్య మిశ్రా (భువనేశ్వర్ ప్రయాణికురాలు)

త్వరగా చక్కదిద్దాలి

బ్యాంకుకు సంబంధించిన రెండు రోజుల శిక్షణ కోసం ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చా. శిక్షణ పూర్తి చేసుకుని తిరుగుప్రయాణం కోసం ఎయిర్‌పోర్టుకు రాగా విమానం రద్దయిందని చెప్పారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సరైన స్పందన లేదు. ఇక్కడ ఎంత సేపు ఎదురుచూడాలో, రాత్రి ఎక్కడ ఉండాలో తెలియని వింత పరిస్థితి నెలకొంది.

– రవీందర్ శర్మ, బ్యాంకు ఉద్యోగి

‘ఇండిగో’ సర్వీసులతో ఇక్కట్లు

- తిరుపతిలో సిబ్బందిపై విమాన ప్రయాణికుల ఫైర్
- గన్నవరం, విశాఖ, రాజమండ్రి ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికుల పడిగాపులు
- స్వదేశానికి వచ్చిన వారు వీసాలు రద్దవుతాయని గగ్గోలు

విశాఖ ఎయిర్‌పోర్టులో వేచి ఉన్న ప్రయాణికులు

రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఇండిగో సిబ్బందితో ప్రయాణికుల వాగ్వాదం

రేణిగుంట/గన్నవరం/గోపాలపట్నం/కోరుకొండ: విమాన సర్వీసుల్లో అత్యధిక విమానాలు కలిగిన ఇండిగో సంస్థపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తిరుపతి(రేణిగుంట) అంతర్జాతీయ విమానాశ్రయం మీదుగా ప్రతి రోజు 12 ఇండిగో విమానాలు వివిధ ప్రాంతాలకు వెళ్తున్నాయి. ముందస్తు ప్రణాళికతో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు విమానాశ్రయానికి చేరుకున్న సమయంలో విమానాలు రద్దయ్యాయని ఇండిగో సిబ్బంది తాపీగా చెబుతుండడంతో ప్రయాణికులు వారితో తీవ్ర వాగ్వాదానికి దిగుతున్నారు. ఇక శనివారం రాత్రి 7.50కు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన ఇండిగో సర్వీస్ రద్దయింది. ఇదే అదునుగా ఇతర విమాన సర్వీసులు తమ టికెట్ ధరలను అమాంతం పెంచడంతో ప్రయాణికుల అవస్థలు అన్నీఇన్నీ కావు.

శ్రీవారి భక్తుల అగచాట్లు..

తిరుపతికి దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపార వేత్తలు, బడా పారిశ్రామికవేత్తలు శ్రీవారి దర్శనానికి నిత్యం వస్తుంటారు. రావడానికి, తిరిగి వెళ్లడానికి వీరు ముందుగానే విమాన టికెట్లు బుక్ చేసుకుంటారు. అయితే, శ్రీవారి దర్శనానంతరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వీరికి విమానం రద్దయిందని చెప్పడంతో ప్రత్యామ్నాయంలేక వారంతా నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, అత్యవసరంగా వేరే నగరాలకు వెళ్లాల్సిన వారి అవస్థలూ చెప్పనలవి కావు. కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా విమానాశ్రయానికి చేరుకున్నాక సర్వీసు రద్దని చెప్పడంపై వారు మండిపడుతున్నారు. పైగా.. వేరే విమాన సర్వీసుల ధరలను ఇదే అదనుగా పెంచేస్తుండడంతో ప్రయాణికుల పరిస్థితి అగ్గిమీద గుగ్గిలంలా తయారైంది.

వీసాలు రద్దవుతాయని గగ్గోలు..

మూడు రోజులుగా ఇండిగో విమానాలను రద్దవుతుండడంతో ప్రయాణికులు విశాఖ విమానాశ్రయానికి వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్నారు. పలు దేశాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడిన వారు స్వదేశానికి వచ్చి తిరిగి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నారు. విమానాలు రద్దుకావడంతో ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల్లో తమ వీసా గడువు ముగుస్తుందని.. భవిష్యత్తు ఏమవుతుందో అంటూ వారు కంగారుపడుతున్నారు. ఈ పరిస్థితి ఎప్పటికి పరిష్కారమవుతుందో తెలియడంలేదని వాపోతున్నారు. ఇదిలా ఉంటే.. శనివారం విశాఖలో తొమ్మిది ఇండిగో విమానాలు రద్దయ్యాయి. ఇక తూర్పుగోదావరి జిల్లా మధురపూడిలోని రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టులో కూడా ఇదే పరిస్థితి. ముంబై నుంచి రావాల్సిన విమానం శనివారం రద్దయింది. ఢిల్లీ నుంచి శుక్రవారం రావల్సిన సర్వీసు శనివారం చేరింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై విమాన సర్వీసులన్నీ ఆలస్యంగానే నడుస్తున్నాయి.

ఇండిగో సర్వీసులు ఆలస్యం..

పైలెట్ల కొరత, సాంకేతిక సమస్యల కారణంగా ఇండిగో విమాన సర్వీసులు శనివారం కూడా గన్నవరం విమానాశ్రయానికి ఆలస్యంగా నడిచాయి. ఢిల్లీ–విజయవాడ మధ్య నడిచే సర్వీసును వరుసగా రెండోరోజూ రద్దుచేశారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కడప, విశాఖపట్నం సర్వీసులు గంట నుంచి రెండు గంటల వరకు ఆలస్యంగా నడిచాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. విమాన టికెట్ ధరలు భారీగా పెరగడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గన్నవరం నుంచి హైదరాబాద్, బెంగళూరుకు సుమారు రూ.18 వేలు, న్యూఢిల్లీకి రూ.35 వేలు నుంచి రూ.42 వేలు వరకు టికెట్ ధర పెరిగిందని చెబుతున్నారు.

కనీస సమాచారం ఇవ్వలేదు..

ముంబై వెళ్లేందుకు 15 రోజులు ముందుగా ఇండిగో సర్వీసులో టికెట్ బుక్‌చేసుకున్నా. ఇవాళ ముంబై వెళ్లేందుకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాక విమానం రద్దయిందని ఇండిగో సిబ్బంది చెప్పారు. ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే వేరే ఏర్పాట్లు చేసుకునే వాళ్లం. ఇప్పుడు మీ డబ్బులు తిరిగిస్తామంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.

– వెంకటేష్, తిరుపతి

సర్వం ‘భవ్య’ం!

▶ మొదటి పేజీ తరువాయి

కమీషన్లు దండుకుంటున్నారని స్పష్టమవుతోంది. పశు సంవర్థక శాఖలో పశు సంచార వైద్య సేవలు, ఏపీ జెన్‌కో ఆస్పత్రుల నిర్వహణ, తదితర కాంట్రాక్టుల ద్వారా ఊరూ, పేరు లేని సంస్థకు ఏకంగా రూ.3,025 కోట్ల విలువైన కాంట్రాక్టులు అప్పగించడం దుమారం రేపుతోంది. తద్వారా ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకోవడానికి ప్రభుత్వ పెద్దలు కాంట్రాక్టులను ఓ సాధనంగా మలుచుకున్నారనడానికి ఈ వ్యవహారమే ఓ ఉదాహరణ.

తస్మదీయ కాంట్రాక్టర్‌కు పొగబెట్టి..

గతేడాది చంద్రబాబు గద్దెనెక్కిన వెంటనే తస్మదీయ కాంట్రాక్టర్‌లకు పొగపెట్టారు. గడువు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్‌లే పనులు వదులుకుని వెళ్లిపోయేలా వేధింపులకు దిగారు. దీంతో 104 మొబైల్ మెడికల్ యూనిట్స్ (ఎంఎంయూ), 108 నిర్వహణ కాలపరిమితి 2027 వరకూ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ ఎంవోయూను రద్దు చేసుకున్నారు. అనంతరం భవ్య హెల్త్ సర్వీసెస్‌కు ఈ కాంట్రాక్ట్‌ను కట్టబెట్టడం కోసం పక్కా ప్రణాళికతో నిబంధనలు రూపొందించి టెండర్ పిలిచారు. ఈ సంస్థకు అత్యవసర వైద్య సేవల నిర్వహణలో అనుభవం లేకపోవడంతో నిబంధనలు మార్చేశారు. సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా అత్యవసర వైద్య సేవల కల్పన కోసం టెండర్‌లు పిలిచినప్పుడు అంబులెన్స్‌లు /ఎంఎంయూ /తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లు, ఇతర సంచార వైద్య సేవల్లో అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యం ఇచ్చేలా నిబంధనలు ఉంటాయి. భవ్యకు మొబైల్ వెటర్నరీ అంబులెన్స్‌లు నిర్వహించిన అనుభవం ఉందనే కారణంతో ఈ నిబంధనను టెండర్ మార్గదర్శకాల్లో చేర్చారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకు తూట్లు పొడిచారు. టెండర్ నిబంధనలన్నింటినీ భవ్యకు అనుకూలంగా మార్చేశారు. దీంతో టెండర్‌లలో పాల్గొన్నా ఏదో ఒక సాకుతో బిడ్‌లను తిరస్కరిస్తారని గ్రహించడంతో దేశంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ సంస్థలు కనీసం బిడ్‌లు కూడా వేయలేదు. దీంతో ప్రభుత్వ పెద్దలు విజయవంతంగా భవ్యకు కాంట్రాక్ట్‌ను కట్టబెట్టేశారు. ఐదేళ్ల కాల పరిమితితో 731 అంబులెన్స్‌ల నిర్వహణను రూ.1,100 కోట్లతో, 904 ఎంఎంయూలకు రూ.675 కోట్లు, ఎంఎంయూల్లో వైద్య పరీక్షలకు రూ.810 కోట్లు, కాల్ సెంటర్ నిర్వహణకు రూ.129 కోట్ల చొప్పున మొత్తం రూ.2,714 కోట్ల కాంట్రాక్ట్‌ను భవ్య కైవసం చేసుకుంది. ఎంఎంయూల్లో వైద్య పరీక్షల నిర్వహణకు వైద్య శాఖ పైలెట్ నిర్వహిస్తోంది. త్వరలో వైద్య పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది.



		State government / Central Government / PSUs		
5	Fleet Management: Number of Ambulances / MMUs/ MVUs/ MVA/MHUs / Mobile Units	On the date of bid submission, the Bidder should have successfully operated/Operating and maintaining up to 100 Ambulances/MMU/MVU/MVA/MHU / Mobile Units for any State government / Central Government / PSUs	Up to 100 vehicles - 2.5 100-500- 5 Marks 500-800-7.5 Marks Above 800- 10 Marks	10 Marks
6	Experience in the healthcare sector in the	Bidder should have [illegible] in different healthcare projects in the	One and a Half marks for each	15 Marks

ఏపీ వైద్య శాఖ టెండర్ నిబంధనల్లో మొబైల్ వెటర్నరీ యూనిట్స్(ఎంవీయూ), మొబైల్ వెటర్నరీ అంబులెన్స్(ఎంవీఏ) నిర్వహించిన అనుభవం ఉన్నా సరిపోతుందని పొందుపరిచిన నిబంధన (రెడ్ లైన్‌లో మార్క్ చేసింది)

క్వాలిటీ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ అట!

అరబిందోను వెళ్లగొట్టాక.. ఎన్నడూ లేనట్లుగా 108, 104తో పాటు ఎమర్జెన్సీ కాల్ సెంటర్ నిర్వహణకు ఒకే టెండర్‌ను పిలిచారు. అత్యవసర వైద్యసేవల్లో విశేష అనుభవం ఉన్న పెద్దపెద్ద సంస్థలు టెండర్లలో పాల్గొంటే భవ్య సంస్థకు కాంట్రాక్ట్ దక్కదనే ఉద్దేశంతో ఇలా చేశారు. ఈ చర్యలతో పోటీ, పారదర్శకత లేకుండా పోయింది. తర్వాత 768 అంబులెన్స్‌లు, 904 మొబైల్ మెడికల్ యూనిట్లతో పాటు, వందకుపైగా సీట్లతో కాల్‌సెంటర్ నిర్వహించే అతిపెద్ద కాంట్రాక్ట్‌ను ఏ రాష్ట్రంలోనూ పెద్ద ప్రాజెక్టులు చేసిన అనుభవం లేని భవ్య హెల్త్ సర్వీసెస్‌కు అప్పగించారు. క్వాలిటీ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ (క్యూసీబీఎస్) పేరుతో టెక్నికల్ ప్రజంటేషన్‌కు 80, ఫైనాన్షియల్ బిడ్‌కు 20 మార్కులు కేటాయించి భవ్యకు కట్టబెట్టారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో 340 సంచార పశు వైద్య, ఆరోగ్య సేవా రథాలను అందుబాటులోకి తెచ్చారు. వీటి కోసం 1962 టోల్ ఫ్రీ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో ఎంపిక చేసిన కాంట్రాక్టర్ గడువు గతేడాదితో ముగిసింది. దీంతో రూ.200 కోట్లకు పైగా అంచనాలతో ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం నూతన కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయడానికి టెండర్‌లు పిలిచారు. భవ్యకే కాంట్రాక్ట్ కట్టబెట్టడం కోసం టెండర్ నిబంధనలన్నింటినీ మార్చేశారు.

ఎంత తేడా?

ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలోని ఆస్పత్రుల నిర్వహణకు సంబంధించి భవ్యకు ప్రతి నెలా రూ.1.03 కోట్లను ఏపీజెన్‌కో చెల్లించాలి. ఇతర సంస్థలు నెలకు రూ.67 లక్షలు మాత్రమే అడిగాయి. అంతేకాకుండా స్పెషలిస్ట్ డాక్టర్ల సేవల కోసం రూ.8 వేలు, సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తే రూ.12 వేలు, ఉద్యోగుల ఆరోగ్య తనిఖీల కోసం ఒక్కొక్కరికీ రూ.3,800 చొప్పున అదనంగా ఇవ్వాలి. ఇతర సంస్థలు రూ.1,700 ఇస్తే చాలన్నాయి. కానీ తక్కువ నిధులు కోట్ చేసిన సంస్థలను కాదని భవ్యకు రూ.100 కోట్ల కాంట్రాక్ట్ కట్టబెట్టేయడం దోపిడీకి పరాకాష్టగా నిలుస్తోంది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపాలెం మండలం మంగంపేటలోని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) హెల్త్ సెంటర్ కాంట్రాక్టును కూడా ఇదే భవ్యకే అప్పగించేశారు. తద్వారా ఐదేళ్లకు రూ.11.70 కోట్లు దండుకోనుంది.

నిబంధనల ఉల్లంఘన ఇలా.

- 108, 104 నిర్వహణతో పాటు ఎమర్జెన్సీ కాల్ సెంటర్ అంటూ లింక్ పెట్టి పెద్ద సంస్థలు పోటీకి రాకుండా చేశారు.
- సంచార పశు వైద్య, ఆరోగ్య సేవా రథాలకు సంబంధించి గతంలో టెండర్‌లలో పాల్గొనే సంస్థల టర్నోవర్ 50 శాతం ఉండాలని నిబంధన ఉండేది. దీన్ని 17 శాతానికి తగ్గించేశారు. నెట్‌వర్త్ విలువ 35 శాతం నుంచి 11 శాతానికి కుదించారు. కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎంఎస్ఎంఈలకు బిడ్ సెక్యూరిటీ నుంచి మినహాయింపు ఇచ్చారు.
- రాష్ట్రానికి చెందిన సంస్థలకు 5 మార్కులు, ఐదేళ్ల అనుభవం కలిగిన కంపెనీలకు మరో 5 మార్కులు, ప్రజంటేషన్‌కు 30 మార్కులు అంటూ భవ్యకు అనుకూలంగా నిబంధనలు మార్చేశారు.
- ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలోని థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల్లో పనిచేసే ఉద్యోగులకు వైద్య సేవలు అందించే ఆస్పత్రుల నిర్వహణకు సంబంధించి రూ.వంద కోట్ల విలువ చేసే కాంట్రాక్ట్ కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఏపీ జెన్‌కో టెండర్ పిలిచింది. ఒకే టెండర్‌లో హైడల్, థర్మల్‌కు వేర్వేరుగా బిడ్ దాఖలు చేయాలని పేర్కొంది. దీంతో పలు సంస్థలు టెండర్లు వేశాయి. కానీ ఆ టెండర్ నోటిఫికేషన్‌ను రద్దు చేశారు. మార్చిలో మరోసారి టెండర్లు పిలిచి వాటిని కూడా రద్దు చేశారు. మూడోసారి టెండర్ పిలిచి జూలైలో ప్రక్రియ పూర్తి చేశారు. ఈసారి టీడీపీలోని డాక్టర్ పవన్‌కు చెందిన భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్ట్‌ను దక్కించుకునేలా నిబంధనలు మార్చేశారు.
- మొదట రెండు సార్లు టెండర్లు పిలిచినప్పుడు నిర్వహణ చేపట్టే సంస్థకు ఆసుపత్రి ఉండాలని, వైద్య రంగంలో 15 ఏళ్ల అనుభవం ఉండాలని నిబంధన పెట్టారు. కానీ మూడోసారి అవేవీ లేవు. పైగా భవ్య కంటే తక్కువ ఖర్చుతో సేవలందిస్తామన్న యశోద హాస్పిటల్‌పై అనర్హత వేటు వేసి పక్కకు తప్పించారు. అందుకు విచిత్ర కారణం చెప్పారు. జెన్‌కో ఆసుపత్రుల నిర్వహణను చూసే సంస్థ ఏదైనా ఆసుపత్రితో ఒప్పందం చేసుకోవాలని నిబంధన పెట్టారు.

సొంత సంపద వృద్ధి కోసం

- సంపద సృష్టిస్తాం.. పంచి పెడతాం.. అంటూ గద్దెనెక్కిన చంద్రబాబు సొంత సంపద సృష్టి కోసం నిరంతరం తపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్మును.. 108, 104 కాంట్రాక్టులలో వీలైనంత దోపిడీ చేయడానికి పూనుకున్నారు. ధరల పెరుగుదలను సాకుగా చూపి సంస్థకు చెల్లించే నిధులను ఏటా 3 శాతం పెంచి ఖజానాకు గండి కొడుతున్నారు. ఇదంతా ఆయన సొంత సంపద వృద్ధి కోసమేనని సోషల్ మీడియా వేదికగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- ప్రభుత్వమే 104, 108 వాహనాల్లో ఔషధాలు, పరికరాలు, ఇతర అవసరమైన వాటిని అందిస్తుంది. ఎమర్జెన్సీ కాల్ సెంటర్ ఐటీ, ఇతర సదుపాయాల ఖర్చు తిరిగి చెల్లింపుతో పాటు సేవల్లో అలసత్వం చూపినా మూడు నెలల పాటు జరిమానాలు విధించకుండా ఉండేలా నిబంధనలు మార్చారు.
- మరోవైపు మొత్తం పెనాల్టీ.. కేపిటల్ విలువ మీద 10 శాతానికి మించొద్దనే షరతు విధించారు. అత్యవసర సేవల్లో వేగం, పారదర్శకత, అలసత్వం కట్టడికి.. ప్రజలు, ప్రభుత్వానికి పకడ్బందీగా మేలు చేసేలా కాకుండా, కాంట్రాక్టర్‌కు లాభాలు వచ్చిపడేలా ప్రభుత్వమే నిబంధనలు రూపొందించింది. తద్వారా మళ్లించిన నిధులన్నీ అస్మదీయ సంస్థ ద్వారా తమ చేతుల్లోకి వచ్చేలా ప్రభుత్వ పెద్దలు మార్గం ఏర్పాటు చేసుకున్నారని స్పష్టమవుతోంది.

జగన్ పాలనలో పారదర్శకత, పోటీనే ప్రామాణికం

- 2019కి ముందు చంద్రబాబు ‘108’ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వైఎస్ జగన్ మళ్లీ వాటిని బలోపేతం చేశారు. 2019 వరకు 336 వాహనాలతో అంబులెన్స్ సేవలు అరకొరగా ఉండేవి. అప్పట్లో 679 మండలాలు (ప్రస్తుతం 686) ఉంటే మండలానికి ఒకటి కూడా లేని దుస్థితి. వైఎస్ జగన్ సర్కారు ఏడాదిలోపే 412 అంబులెన్స్‌లు కొనుగోలు చేసింది. 2020 జూలై 1న వీటిని ప్రారంభించారు.
- 26 నవజాత శిశు (నియోనాటల్) అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. దీంతో ఒక్కసారిగా ప్రభుత్వ అంబులెన్సుల సంఖ్య 748కు చేరింది. ఇందుకు మొత్తం రూ.96.5 కోట్లు ఖర్చు చేశారు. 2022 అక్టోబర్‌లో రూ.4.76 కోట్లతో 20 కొత్త 108లను గిరిజన ప్రాంతాల్లో చేర్చారు. అలా 108ల సంఖ్య 768కి చేరింది. 2.5 లక్షల కిలో మీటర్లు పైగా తిరిగిన పాత వాహనాల స్థానంలో 146 కొత్త అంబులెన్సులనూ వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- అత్యవసర సేవల బలోపేతం ద్వారా ఐదేళ్లలో 45 లక్షల మందికి వైఎస్ జగన్ అండగా నిలిచారు. నేరుగా ప్రభుత్వమే అత్యాధునిక కొత్త అంబులెన్స్‌లు, ఎంఎంయూలు కొనుగోలు చేశారు. తద్వారా ఏ రాష్ట్రంలోనూ లేని అతిపెద్ద అత్యవసర, సంచార వైద్య సేవల వ్యవస్థను ఏర్పాటు చేశారు.
- దేశంలోనే దిగ్గజ సంస్థలు టెండర్‌లలో పాల్గొనేలా నిబంధనలు పొందుపరిచి పోటీ పెంచారు. సేవల నిర్వహణకు పిలిచిన టెండర్‌లలోనూ అత్యంత పారదర్శక విధానాలు పాటించారు. అనేక వడపోతల అనంతరం చాలా తక్కువ ఫైనాన్షియల్ బిడ్ కోట్ చేసిన సంస్థకే కాంట్రాక్ట్ అప్పగించారు. సేవల్లో అలసత్వం వహించిన సందర్భాల్లో భారీగా పెనాల్టీలు విధించేలా నిబంధనలు పెట్టి నిర్వహణ సంస్థలో జవాబుదారీతనం పెంచారు.

విజనరీ చంద్రబాబు సలహా ఇవ్వలేదా?

- మోంథా తుపాన్ పీక నులిమేసిన మేధావితనం ఏమైంది?
- ఇండిగో సంక్షోభంపై ఏకిపారేస్తున్న నెటిజన్లు
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ పైనా విమర్శలు
- అర్నబ్ చర్చాగోష్టిలో టీడీపీ అభాసుపాలు

సాక్షి, న్యూఢిల్లీ/ సాక్షి, అమరావతి: ‘మోంథా తుపాన్ పీక నులిమేసిన మేధావితనం ఏమైంది? సెల్‌ఫోన్‌ను, కంప్యూటర్‌ను కనిపెట్టిన జ్ఞానం ఎక్కడికి పోయింది? హైదరాబాద్‌నే నిర్మించిన, పెద్ద పెద్ద సంక్షోభాలను చిటికెలో పరిష్కరించిన నైపుణ్యం ఎక్కడికి పోయింది? ఇంతటి మేధావి ఇండిగో ఎయిర్‌లైన్స్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ఎందుకు ఓ సలహా ఇవ్వలేదు?’ అంటూ నెటిజన్లు సీఎం చంద్రబాబును సోషల్ మీడియా వేదికగా ఏకిపారేస్తున్నారు. ఇండిగో సృష్టించిన సంక్షోభానికి ఓ పక్క ప్రయాణికులు ఆగ్రహ జ్వాలలతో రగిలి పోతుంటే.. మరోపక్క ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు టీడీపీ ప్రయత్నించి దేశ వ్యాప్తంగా అభాసుపాలైంది. ఈ సంక్షోభంపై ‘రిపబ్లిక్’ టీవీలో జరిగిన చర్చలో టీడీపీకి చెందిన అధికార ప్రతినిధి దీపక్ రెడ్డి వ్యాఖ్యలను జర్నలిస్టు అర్నబ్ గోస్వామి తీవ్రంగా పరిగణించారు. ‘ఈ సమస్యతో టీడీపీకి సంబంధం ఏమిటి? అసలు నారా లోకేశ్ ఎందుకు సమీక్ష చేస్తారు? ఏ హోదాతో చేస్తారు? అంటూ దీపక్ రెడ్డిని ప్రశ్నలతో నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దీపక్ రెడ్డి తెల్లమొహం వేసి, టాపిక్ మార్చే ప్రయత్నం చేయడంతో నవ్వులపాలయ్యారు. ఆ వీడియో కాస్త సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో వైరల్ కావడంతో దేశ వ్యాప్తంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఏదో ఒక సంఘటన తరచూ జరుగుతూనే ఉంది. విమాన ప్రమాదాలు, టిక్కెట్ ధరలు పెరగడం, స్టాఫ్ వ్యవహార శైలి, గంటల తరబడి వేచి ఉండటం, ఫ్లైట్ క్యాన్సిల్స్, ఫ్లైట్ డిలే వంటి ఎన్నో సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 12న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 230 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాద సంఘటన స్థలానికి వెళ్లిన కేంద్ర మంత్రి రీల్ తరహాలో ఓ వీడియోను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశారు. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ రావడం, షర్ట్‌ను మోచేతి వరకు మడత పెట్టడం చూసిన నెటిజన్లు మండిపడ్డారు. రామ్మోహన్ కేంద్ర మంత్రిగా ఉండటం వల్ల రాష్ట్రానికి ఒనగూరిన ప్రయోజనం ప్రత్యేకించి ఏమీ లేదని రాష్ట్ర ప్రజలు విమర్శిస్తున్నారు.

మంత్రి లోకేశ్ మళ్లీ అమెరికా పర్యటన

సాక్షి, అమరావతి: ప్రత్యేక విమానాల్లో విదేశీ, స్వదేశీ టూర్లతో హడావుడి చేస్తున్న సీఎం తనయుడు, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పెట్టుబడుల పేరుతో మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన ఈ నెల 10వ తేదీ వరకు అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. శుక్రవారం చంద్రబాబుతో కలిసి ఉత్తరాంధ్ర పర్యటనకు హెలీకాప్టర్‌లో వెళ్లిన లోకేశ్... అదే హెలీకాప్టర్‌లో సాయంత్రం తాడేపల్లికి చేరుకున్నారు. అక్కడి నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకి వచ్చి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వెళ్లారు. అటు నుంచి నేరుగా అమెరికా వెళ్లారు. మూడురోజులు అమెరికాలో పర్యటిస్తారు. నాలుగో రోజు కెనడా టూర్‌కి వెళ్లనున్నారు. ఆయన ఈ 18 నెలల్లో అమెరికా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఇప్పటికే ఆయన పెట్టుబడుల కోసమంటూ దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, దుబాయ్ తదితర దేశాల్లో పర్యటించారు.

బీఆర్ అంబేడ్కర్‌కు వైఎస్ జగన్ ఘన నివాళి

సాక్షి, అమరావతి: భారత రాజ్యాంగ నిర్మాత 'భారతరత్న' డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. 'నిజమైన దేశ నిర్మాణం అంటే ప్రజలకు అవకాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడం అని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్. ఆ స్ఫూర్తితో అణగారిన వర్గాల ఆశలను రాజ్యాంగంగా మలిచిన దార్శనికుడు ఆయన. శనివారం రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు' అని వైఎస్ జగన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

సరుకు రవాణాలో విశాఖ పోర్టు సరికొత్త రికార్డు

మహారాణిపేట: విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఈ ఆర్థిక సంవత్సరంలో 249 రోజుల్లోనే 60 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసి రికార్డు సాధించింది. 2024–25లో ఇదే మైలురాయిని చేరుకోవడానికి విశాఖ పోర్టుకు 273 రోజులు, 2023–24లో 275 రోజులు పట్టింది. ఈ ఘనతపై సిబ్బందిని పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు.

విమాన ప్రయాణాల్లో ఇబ్బందులను పరిష్కరిస్తాం

సాక్షి, అమరావతి: విమాన ప్రయాణాల్లో నెలకొన్న అసాధారణ పరిస్థితులు రెండు రోజుల్లో తొలగిపోతాయని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ చెప్పారు. ఆయన శనివారం విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. డీజీసీఏ నిబంధనలకు అనుగుణంగా కేంద్రం తగిన చర్యలు తీసుకొని ఇబ్బందులన్నింటినీ పరిష్కరిస్తుందని తెలిపారు.

గొప్ప దార్శనికుడు బీఆర్ అంబేడ్కర్

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి

రాజ్యాంగ నిర్మాత ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్ పాలన: వైఎస్సార్‌సీపీ నేతలు

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

సాక్షి, అమరావతి: దేశ ప్రజలందరికి సమాన హక్కులు, అవకాశాలు కల్పిస్తూ అత్యున్నతంగా రాజ్యాంగాన్ని రచించిన 'భారతరత్న' డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు అని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. బీఆర్ అంబేడ్కర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరిలోనూ జీవించే ఉంటారని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలు ప్రతిబింబించేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన సాగించారని గుర్తుచేశారు. వైఎస్ జగన్ విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని పెడితేనే సీఎం చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పేద పిల్లలకు మేలు చేసేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన ఇంగ్లిష్ మీడియం చదువులకు చంద్రబాబు ప్రభుత్వం మంగళం పాడిందని మండిపడ్డారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడంతో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైఎస్ జగన్ నిర్మించారనే అక్కసుతో అంబేడ్కర్ స్మృతివనాన్ని చంద్రబాబు నాశనం చేస్తున్నారని ఆరోపించారు. భావితరాలకు అంబేడ్కర్ భావజాలం చేరకూడదనే కుట్ర చేస్తున్నారన్నారు.

స్మృతివనంలో జనవరి 26లోపు శిలాఫలకం ఏర్పాటు చేయాలి

వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ విజయవాడ అంబేడ్కర్ స్మృతివనంలో టీడీపీ మూకలు తొలగించిన శిలాఫలకాన్ని జనవరి 26వ తేదీలోపు తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 'తాను నిర్మిస్తానని నమ్మించి పక్కన పెట్టేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వైఎస్ జగన్ నిర్మించారనే చంద్రబాబుకి అక్కసు. ఆ అక్కసుతోనే అంతకన్నా పెద్దదైన ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని చెబుతున్నాడు. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్ సీఎం అయ్యాక మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులొస్తాయి.' అని చెప్పారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా వైఎస్ జగన్ పాలన సాగించారని, కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాకుమాను రాజశేఖర్, జల్లా సుదర్శన్‌రెడ్డి, గోశపాత శ్రీనివాస్, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, దొంతిరెడ్డి వేమారెడ్డి, బూదాల శ్రీను, బుర్రముక్కు వేణుగోపాల్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌తో వృద్ధురాలి మృతి

జ్వరం, నీళ్ల విరేచనాలతో గుంటూరు జీజీహెచ్‌లో చేరిక

మూడు వారాలుగా చికిత్స పొందుతూ మృత్యువాత

గుంటూరు జీజీహెచ్‌లో 9 స్క్రబ్ టైఫస్ కేసులు

గుంటూరు మెడికల్/యర్రగొండపాలెం: స్క్రబ్ టైఫస్ వ్యాధితో గుంటూరు జీజీహెచ్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్న పరిమళ దానమ్మ (61) శనివారం మరణించింది. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ఇజ్రాయిల్‌పేటకు చెందిన దానమ్మ గత నెల 16న జ్వరం, నీళ్ల విరేచనాలు, నీరసంతో బాధపడుతూ స్థానిక ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకుంది. ఆ రోజే ఆమె ఏరియా వైద్యశాలలో చేరింది. అక్కడ చికిత్స పొందుతున్న ఆమెను మెరుగైన వైద్యం కోసం గత నెల 18న గుంటూరు జీజీహెచ్‌కు వైద్యులు రెఫర్ చేశారు. అప్పటి నుంచి ఆమెకు చికిత్స చేయడంతోపాటు అన్నిరకాల పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకినట్లు 29న నిర్ధారణ అయింది. దీంతో జీజీహెచ్ వైద్యులు చికిత్స ముమ్మరం చేశారు. అయినా లాభం లేకపోవడంతో ఆమె శనివారం మృతి చెందింది. దానమ్మ స్క్రబ్ టైఫస్ వ్యాధితో మృతి చెందినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు నిర్ధారించారు. ఆమె స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తూ నెల రోజుల క్రితం వివిధ కారణాలతో పని మానేసిందని ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. కాగా.. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైఫస్‌తో 9 మంది చికిత్స పొందుతున్నారు.

అభయాంజనేయ స్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

హనుమాన్ జంక్షన్ రూరల్: కృష్ణా జిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో ప్రసిద్ధ అభయాంజనేయస్వామి క్షేత్రాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. న్యాయమూర్తి కుటుంబానికి దేవదాయ శాఖ అధికారులు, అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హనుమంతుడికి న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి, ప్రతాప్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

TENDER NOTICE
OLD USED GUNNY BAGS FOR SALE
Contract Period:
1st January-2026 to 31st March-2026
200 to 250 Tons per Month at the following locations

TS: 1. Chegunta, Medak Dt. **2. Turkayamjal,** RR Dt.	**AP: 1. Rajahmundry 2. Anakapally**

Interested parties may send their sealed tenders (quote the rate before tax) along with Rs. 5,00,000/- DD per each plant on or before 5:30 PM on **20th December, 2025** through **Post / Courier** only to:
(Tenders/Quotations received after 5:30 PM on 20-12-2025 will not be considered)
The General Manager
M/s. VENKATESHWARA HATCHERIES PVT LTD.
INTEGRATION DIVISION
Zonal Office: Survey No. 128, 4th Floor, Ratna Arcade, Above Vijetha Super Market, Kompally, Hyderabad - 500 100, Telangana. **Ph: 040 - 2716 5501 / 02**
Subject to M/s. VENKATESHWARA HATCHERIES PVT LTD. Terms and Conditions



*కేవలం కొత్త యూజర్స్ కు మాత్రమే చెల్లుతుంది. ఇతర నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి.

నిన్ను విడువను. నిన్ను ఎడబాయను.
నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము.
- క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, మార్గశిర మాసం, **తిథి:** బ.తదియ రా.10.57 వరకు తదుపరి చవితి, **నక్షత్రం:** ఆరుద్ర ఉ.10.34 వరకు తదుపరి పునర్వసు, **వర్జ్యం:** రా.9.58 నుండి 11.31 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.54, నుండి 4.36 వరకు, **అమృత ఘడియలు:** లేవు

సూర్యోదయం : 6.21
సూర్యాస్తమయం : 5.21
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

శశి థరూర్ (కాంగ్రెస్ ఎంపీ)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

రాష్ట్రపతి భవన్ డిన్నర్ హాలులో నేనొక్కడినే ఉన్నాను! హాలు నిండా మనుషులు ఉన్నా ఒక్కడినే ఉన్నట్లుగా నాకు అనిపిస్తోందంటే నా పక్కన ఉండవలసిన వారు లేరని!

మోదీజీ, పుతిన్‌లతో కలిసి డిన్నర్‌కు కూర్చోవటం గొప్ప ఆతిథ్యమే కానీ, గొప్ప అనుభూతైతే కాదు. నా పక్కన రాహుల్‌జీ ఉండాలి. ఖర్గేజీ ఉండాలి. అలా ఉన్నప్పుడే ఒక కాంగ్రెస్‌వాదిగా నా కడుపు నిండినట్లు! సరళమైన ఒక త్రేన్పు బయటికి వచ్చినట్లు!

భోజనం రుచి మన ప్లేటులో వడ్డించి ఉన్న సౌతిండియన్ థాలీ వల్ల రాదు. మనతో కలిసి భోంచేస్తున్న వారి వల్ల వస్తుంది.

రాహుల్‌జీని, ఖర్గేజీని కూడా మోదీజీ డిన్నర్‌కి ఆహ్వానించి ఉండవలసిందా? ఆహ్వానాలు పంపటానికి కొలబద్దలు, కొలమానాలు ఏవో ఉంటాయి. కానీ, కొన్నిసార్లు కొలతల్ని పక్కన పెట్టడమే సరిగా తూచటం అవుతుంది.

ఏమైనా... మోదీ నుంచి ఆహ్వానం రావటం, రాకపోవటం రెండూ గౌరవాలే. ఆయనను అంగీకరించటం అసాధ్యం. ఆయనను విస్మరించడం దుస్సాధ్యం!

మహాభారతం అంటుంది – ఇక్కడున్నది ఎక్కడా లేదు, ఇక్కడ లేనిదీ ఎక్కడా లేదని! భగవద్గీత నిష్కామ కర్మ గురించి చెబుతుంది. రెండూ నేను అనుసరించి, ఆచరించేవే.

మోదీ వంటి నాయకులు ఇక్కడ తప్ప ఎక్కడా లేరు. ఇక్కడ లేకుంటే ఎక్కడా ఉండరు. మోదీజీ నిష్కామ కర్మయోగిలా కనిపిస్తారు నాకు!

మహా భారతంలోని భీష్మ పర్వంలో భగవద్గీత ఒక భాగం అయినట్లే... భారతదేశ రాజకీయ పర్వంలో మోదీజీ ఒక భాగం అని నాకు తరచూ అనిపిస్తుంటుంది.

పుతిన్‌కు మోదీజీ భగవద్గీతను కానుకగా ఇవ్వటం కూడా శ్రీకృష్ణుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణను బోధించినట్లే ఉంది.

డిన్నర్ అయ్యాక రాష్ట్రపతి భవన్ నుంచి లోధీ ఎస్టేట్‌లో ఉన్న నా నివాసానికి వస్తున్నాను. నేను చేసింది తగిన పనా, తగని పనా అని నేనెప్పుడూ ఆలోచించను. జీవితంలో తగనివి అంటూ ఏవీ ఉండవు. తగని స్థలాలు, తగని సమయాలు అనేవీ ఉండవు. ఏ సమయంలో మనం ఎక్కడ ఉంటామన్నది బహుశా, మనం అక్కడ ఉండాల్సిన సమయం, స్థలం అయి ఉండాలి!

పార్టీలో అంతా నాపై అసహనంగా ఉన్నట్లున్నారు. 'పార్టీని మాటైనా అడగకుండా, పిలిస్తే వెళ్లి భోజనాల వరుసలో కూర్చోవటమేనా' అని పవన్ ఖేరా!

'డిన్నర్‌కి మన నాయకులను పిలవకుండా మనల్ని పిలుస్తున్నారంటేనే లోపల ఏం ఉడుకుతోందో మనం అర్థం చేసుకోవాలి కదా' అని జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్!

"కనీసం మనస్సాక్షి ఉండాలి" అంటున్నారంతా! ఉండాల్సిందే. కానీ, మనస్సాక్షి అవసరమైన స్థితిని మోదీజీ నాకు కల్పించలేదు. ఫారిన్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా మాత్రమే నాకు ఆయన డిన్నర్ ఇన్విటేషన్ పంపించారు.

కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా ఖర్గే మీద నేను పోటీ చేసినప్పుడు కూడా పార్టీ సీనియర్ లీడర్లు ఇలాగే అన్నారు: "ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని. ఆత్మ విమర్శ చేసుకుంటే ఏమవుతుంది? "ఖర్గే మీద నువ్వు పోటీ చేయటం కరెక్టే" అంటుంది.

"సార్, వచ్చేశాం" అన్నాడు డ్రైవర్! రాష్ట్రపతి భవన్ నుంచి లోధీ రోడ్‌కు పది నిమిషాల ప్రయాణం.

కారు దిగి, ఇంట్లోకి నడుస్తుంటే మొబైల్‌లో – మీడియాతో మాట్లాడుతున్న పవన్ ఖేరా! ఎవరో ఫార్వార్డ్ చేసిన క్లిప్.

"ఆహ్వానాన్ని పంపినవారూ, ఆహ్వానాన్ని కాదనలేనివారూ అనేక ప్రశ్నలు రేకెత్తిస్తున్నారు. ఆ ప్రశ్నలకు వారే జవాబు చెప్పాలి" అంటున్నారు ఖేరా.

వీడియోను ఆఫ్ చేశాను.

కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పనవసరం లేదు. జవాబు మనసులో ఉంటే చాలు.

తెగిపడుతున్న జీవితాలు

జనతంత్రం

వర్ధెల్లి మురళి

జన జీవితాల పెనుహననం యథేచ్ఛగా సాగిపోతున్నది. భద్రం అనుకున్న బతుకులకు సైతం భరోసా లేని పీడకాలం క్రీడిస్తున్నది. కంచే చేను మేస్తున్నది. కాపాడవలసిన వ్యవస్థలే కబళిస్తున్నాయి. విజయవాడలోని భవానీపురం బాధితుల ఆక్రోశం టీవీలో ప్రసారమైంది కనుక లోకం దృష్టికి వచ్చింది. అయినా న్యాయం జరగలేదు. జనారణ్యంలో ఇంకా వారు రోదిస్తూనే ఉన్నారు. అసలు లోకం దృష్టికే రాని సైలెంట్ కిల్లింగ్ ఫీల్డ్స్ ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో... ఎన్నెన్నో! భవానీపురంలో 42 మధ్యతరగతి కుటుంబాలు వారి కష్టార్జితంతో స్థలాలు కొనుక్కొని చాలా కాలంగా నివసిస్తున్నారు. కొందరైతే పాతికేళ్లుగా అక్కడే ఉంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో మధ్యతరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవడం అంటే తమ జీవిత కాలాన్ని ధార పోయడమే! కోరికలకు పగ్గాలు వేసి, కడుపు కట్టుకొని పైసా పైసా కూడబెడితే దశాబ్దాల తర్వాత ఆ ఇల్లు సొంతమవుతుంది.

అటువంటి 42 కుటుంబాల లైఫ్ టైం అచీవ్‌మెంట్‌ను తెల్లారే సరికల్లా కూల్చి పడేశారు. ఈ రాక్షసకాండకు రక్షకభటులే రక్షణగా నిలబడ్డారు. ప్రభుత్వ పెద్దల కనుసైగలతోనే పిశాచ గణాలు నర్తించాయనడానికి ఇదే నిదర్శనం. ఇదేమీ రహస్యం కాదు, ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఆ 'పైవాడి'కెవడికో ఈ భూమిపై మనసైందట! ఘోరంగా మరులు గొన్నాడట! ద్రౌపదిని ఈడ్చుకు రమ్మని దుర్యోధనుడి ఆజ్ఞాపన మరి! సైరంధ్రి తన సరసకు రావాలని కీచకుడు వేసిన శాసనం. తప్పదు కదా! ఆ పైవాడి ఆదేశాన్ని భృత్యులు శిరసావహించారు. వారి 'కర్తవ్య పరాయణత' ఎంతటిదంటే, సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ ఉన్నదని బాధితులు నెత్తీ నోరూ బాదుకున్నా అక్కడికి వచ్చిన అధికార ఖాకీ గులాములు ఖాతరు చేయలేదు.

భవానీపురం బాధితులు ఇళ్ళు కట్టుకున్న స్థలం గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వివాదంలో ఉన్నదట! కోర్టులో కేసు నడుస్తున్నది. ఈ వివాదం సంగతి బాధితులకు తెలియదు. భూ యజమానికి డబ్బులు చెల్లించి, ఈ 42 మంది ఇంటి స్థలాలు కొనుక్కున్నారు. కార్పొరేషన్‌కు డబ్బులు కట్టారు. అనుమతులు వచ్చాయి. బ్యాంకులు రుణాలిచ్చాయి. కరెంటు, నీటి కనెక్షన్లు వచ్చాయి. బాధితులకు స్థలాలను అమ్మడానికి పూర్వం సుమారు 40 ఏళ్ల కింద భూ యజమాని ఒక హౌసింగ్ సొసైటీకి ఒప్పందం చేశారట! కొంత డబ్బు అడ్వాన్స్ కూడా తీసుకున్నాడు. కానీ, సొసైటీకి రిజిస్ట్రేషన్ చేయకుండా కోర్టులో వివాదం నడిపిస్తూ, ప్రస్తుత బాధితులకు ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నాడు. ఈ మధ్యనే కోర్టు తీర్పు సొసైటీకి అనుకూలంగా వచ్చింది. ఈ సొసైటీ వారు భూ యజమానికి చెల్లించిన మొత్తం ఒక లక్ష 70 వేల రూపాయలు. ప్రస్తుతం ఆ భూమి విలువ 100 కోట్లని చెబుతున్నారు.

కోర్టు తీర్పును అమలు చేయకుండా నిలుపుదల చేయాలని కోరుతూ బాధితులు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ఆర్డర్ కాపీ అందలేదన్న మిషతో 200 మంది పోలీసుల సమక్షంలో గంటల వ్యవధిలోనే 42 గృహాలను నేలమట్టం చేశారు. ఆ బాధితులు ఎవరూ అక్రమంగా ఇళ్లను నిర్మించుకోలేదు. కష్టార్జితంతో స్థలాలు కొనుక్కొని, ఫీజులు చెల్లించి, అన్ని అనుమతులతో బ్యాంకులు ఇచ్చిన రుణాలతో ఇళ్లు నిర్మించుకున్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో బాధితులు వీధిన పడకుండా సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. కానీ, పెద్ద ఎత్తున పోలీసుల్ని మోహరింపచేసి కూల్చివేతకు దన్నుగా నిలబడిందంటేనే ఈ కథలో ఇంకో మతలబు ఏదో ఉన్నదని అర్థం. స్వయంగా ఒక అక్రమ నిర్మాణంలో నివసిస్తున్న ముఖ్యమంత్రి పాలనలో 42 సక్రమ నివాసాలను కూల్చివేయడాన్ని ఏమనుకోవాలి? విజయవాడ నగరంలో ఎన్నో పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు కూడా అక్రమ నిర్మాణాల్లో కొనసాగుతున్నాయి. వాటి జోలికి ఈ ప్రభుత్వం వెళ్లగలదా? వెళ్లలేదు! ఎందుకంటే, సంపన్నులు, వ్యాపారవేత్తల రక్షణ, పేదలూ–మధ్యతరగతి ప్రజల భక్షణ ఈ ప్రభుత్వ పాలసీ కనుక!



> కోర్టు తీర్పును అమలు చేయకుండా నిలుపుదల చేయాలని కోరుతూ బాధితులు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ఆర్డర్ కాపీ అందలేదన్న మిషతో 200 మంది పోలీసుల సమక్షంలో గంటల వ్యవధిలోనే 42 గృహాలను నేలమట్టం చేశారు. ఆ బాధితులు ఎవరూ అక్రమంగా ఇళ్లను నిర్మించుకోలేదు. కష్టార్జితంతో స్థలాలు కొనుక్కొని, ఫీజులు చెల్లించి, అన్ని అనుమతులతో బ్యాంకులు ఇచ్చిన రుణాలతో ఇళ్లు నిర్మించుకున్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో బాధితులు వీధిన పడకుండా సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. కానీ, పెద్ద ఎత్తున పోలీసుల్ని మోహరింపచేసి కూల్చివేతకు దన్నుగా నిలబడిందంటేనే ఈ కథలో ఇంకో మతలబు ఏదో ఉన్నదని అర్థం. స్వయంగా ఒక అక్రమ నిర్మాణంలో నివసిస్తున్న ముఖ్యమంత్రి పాలనలో 42 సక్రమ నివాసాలను కూల్చివేయడాన్ని ఏమనుకోవాలి? విజయవాడ నగరంలో ఎన్నో పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు కూడా అక్రమ నిర్మాణాల్లో కొనసాగుతున్నాయి. వాటి జోలికి ఈ ప్రభుత్వం వెళ్లగలదా? వెళ్లలేదు! ఎందుకంటే, సంపన్నులు, వ్యాపారవేత్తల రక్షణ, పేదలూ–మధ్యతరగతి ప్రజల భక్షణ ఈ ప్రభుత్వ పాలసీ కనుక!

విశాఖలో రోడ్ల పక్కన చిరు వ్యాపారం చేసుకొనే పదివేల బడ్డీ దుకాణాలను తొలగించారు. వీరిలో చాలామంది మునిసిపల్ కార్పొరేషన్‌కు ఫీజు చెల్లించి, అనుమతి పత్రాలు తీసుకున్నవారే! ఎటువంటి హెచ్చరికలూ, నోటీసులూ లేకుండా ఎకాయెకిన పిడుగుపడ్డట్టుగా పదివేల బడ్డీలను తొలగించారు. పదివేల కుటుంబాల జీవనోపాధిని తెగనరికారు. అంటే 30 నుంచి 40 వేల మంది ప్రజలకు విశాఖ వీధుల్లో శిరచ్ఛేదన చేశారనుకోవాలి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 20 వేల మంది కార్మికుల జీవితాలపై ఇప్పటికే కత్తి వేలాడుతున్నది. విశాఖ ఉక్కును ఉద్దేశించి ఇటీవల మాట్లాడిన ఎకసెక్కపు మాటలు గమనిస్తే – దాన్నేం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌కు వెన్నెముక వంటి వ్యవసాయ రంగంలో కోటి మందికి పైగా ఉన్న రైతులు, కూలీల బాధామయ గాథలు వర్ణనాతీతం. రైతుకు ప్రభుత్వం చేసే పెట్టుబడి, బీమా సాయాల సంగతి దేవుడెరుగు. పండించిన పంటను అమ్మబోతే రవాణా ఖర్చులు కూడా గిట్టుబాటు కాని దైన్య పరిస్థితులు వెక్కిరించాయి. ఉల్లి రైతులు రోడ్డున పడ్డారు, క్వింటాల్‌కు కనీసం రెండున్నర వేలన్నా వస్తేనే పెట్టిన ఖర్చులు వస్తాయంటున్నారు. ప్రతిపక్ష వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే 1,200 చొప్పున ఇచ్చి ప్రభుత్వం చేతులు దులిపేసుకున్నది. అరటి రైతుల అవస్థలు, ఆక్వా రంగం ఆవేదన, మామిడి రైతు వెతలు, ధాన్యం రైతు కళ్ళల్లో దైన్యం... వంటి కథనాలు ఇప్పటికే రాష్ట్రంలో కల్లోలం సృష్టిస్తున్నాయి. జగన్ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయడం వల్ల, ఎప్పటికప్పుడు మార్కెట్‌లో జోక్యం చేసుకొని, ఈ స్థాయిలో ధరలు పతనం కాకుండా కాపాడగలిగింది. ఏడాదిన్నర కాలంలో రెండున్నర లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చిన సర్కార్, ఐదారు వేల కోట్లను ధరల కంట్రోల్ కోసం వెచ్చించలేదా? వెచ్చించలేకపోవడం అనేది సమస్య కాదు... వ్యవసాయ రంగం, రైతు క్షేమం బాబు సర్కార్ ప్రాధాన్యతా క్రమంలో లేవు. అందువల్లనే ఈ సంక్షోభం! కోటి కుటుంబాల్లో ఆందోళన. జీవచ్ఛవాలుగా మారుతున్న పేద రైతు కూలీలు!!

పేద సమూహాల జీవన విధ్వంసకాండ ఏ ఒక్క రంగానికో, రెండు రంగాలకో పరిమితం కాలేదు. ఇది సర్వవ్యాపితం. ఉపాధి హామీ పథకంలో ఊరట పొందుతున్న వారిలో 18 లక్షల మంది జాబ్ కార్డులను రాష్ట్ర సర్కారు తొలగించింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 1,500 చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమలు మూతపడి 20 వేల మంది ఉపాధి కోల్పోయారని కేంద్ర గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పేదల సంక్షేమం, ఆ సమూహాల అభివృద్ధి అనే రాజ్యాంగ బాధ్యతలను గాలికొదిలేసి, సంపన్న వర్గాలకు వనరులన్నీ ధారపోసే ప్రైవేటీకరణ క్రతువు నిరాటంకంగా సాగిపోతున్నది. పేదలు, మధ్యతరగతి సమూహాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి పిల్లల కోసం జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన విద్యా విప్లవాన్ని కూటమి సర్కార్ నీరుగార్చింది. పట్టణ ధనిక సమూహాల పిల్లలు కొనుగోలు చేయగలిగే నాణ్యమైన విద్య పేద, మధ్యతరగతి పిల్లలకు ఉచితంగా అందజేసే ప్రయత్నాన్ని జగన్ ప్రభుత్వం ఉద్యమంగా ప్రారంభించింది.

కూటమి సర్కార్ ఆ ఉద్యమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చింది. ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను ఎత్తివేసింది. ఇంగ్లీష్ మీడియం బోధన తొలగించింది. సబ్జెక్టు టీచర్ల విధానాన్ని తొలగించింది. స్కూళ్లను కుదించింది. మధ్యాహ్న భోజనాన్ని నాసిరకంగా మార్చింది. కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో అటు కాలేజీలు, ఇటు విద్యార్థులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. 'వసతి దీవెన' బకాయిలు పేరుకుపోతున్నాయి. 'నాడు–నేడు' కార్యక్రమం ఆగిపోయింది. ప్రభుత్వ ఉద్దేశపూర్వక చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య మూడున్నర లక్షలు తగ్గింది. వారిలో కొందరిని ప్రైవేట్ స్కూళ్లకు పంపించి ఉండవచ్చు. అత్యధికులు డ్రాప్ అవుట్లుగా మిగిలి ఉంటారు.

వాస్తవాలు ఇట్లా ఉంటే, జగన్ పాలనలో విద్యారంగంలో విధ్వంసం జరిగిందనీ, తాము ఇప్పుడు చక్కదిద్దుతున్నామనీ కూటమి పెద్దలు చెప్పుకుంటున్నారు. జగన్ చేసిన విధ్వంసం ఏమిటో, తాము చేస్తున్న ఉద్ధరణ ఏమిటో మాత్రం ససేమిరా చెప్పరు. వ్యాఖ్యానాలు చేయడమే తప్ప వివరాలు, లెక్కలు చెప్పడం వారి నిఘంటువులోనే లేదు. 'పేరెంట్–టీచర్ మీటింగ్'లనేవి జగన్ హయాంలో సలక్షణంగా జరిగాయి. ఇంత హడావిడి లేదు. తల్లిదండ్రులకు బదులు వైసీపీ కార్యకర్తలు వచ్చి కుర్చీల్లో కూర్చోలేదు. ఇప్పుడు ఈ తరహా మీటింగ్‌ను తామే కనిపెట్టినట్లు కూటమి చేసుకుంటున్న ప్రచారం వెగటు పుట్టించే విధంగా ఉన్నది. కాకపోతే 'పేరెంట్–టీచర్ మీటింగ్'లను రాజకీయ వేదికలుగా మార్చుకోవడం మాత్రం ఇప్పుడే జరుగుతున్నది. 'మోడల్ అసెంబ్లీ'లను ప్రతి ఏటా అన్ని పెద్ద స్కూళ్లలో కళాశాలలో నిర్వహించే అలవాటు అనాదిగా ఉన్నది. బహుశా చంద్రబాబు పాఠశాల విద్యార్థిగా ఉన్న రోజుల నుంచి ఉన్నది.

వైద్యరంగం గురించి మాట్లాడకపోవడమే మేలు. జగన్ ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను 'పీపీపీ' ముసుగులో ప్రైవేటీకరించడంతోపాటు, ప్రాంతీయ వైద్య సేవలను కూడా ప్రైవేట్ మార్గం పట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. చంద్రబాబు సర్కార్ మొత్తం కార్యక్రమాల్లో ఒక క్రమం తప్పని విధానం మాత్రం కనిపిస్తున్నది. అదే... కాకుల్ని కొట్టి గద్దల్ని మేపే విధానం! పెత్తందారీ అనుకూల పాలన. పేదల కోసం ఆయన చేసిన మహత్తర ఆలోచన 'పీ–4'. ఒక్కో ధనవంతుడి దగ్గర పదిమంది పేదలని తాకట్టు పెట్టడం, అందుకోసం వనరులన్నీ ధనవంతులకు కట్టబెట్టడం. ఈ దుర్మార్గ విధానాన్ని కప్పిపుచ్చడానికి కోటలు దాటే మాటలతో అభివృద్ధి కబుర్లను అర్థం కాని భాషలో చెప్పడం. పరిగెత్తుకొస్తున్న లక్షల కోట్ల పెట్టుబడుల గురించి చంద్రబాబు పోచికోలు ఉపన్యాసాలు చెప్పడం!

చంద్రబాబును ఓ సూపర్ మ్యాన్‌గా, లోకేశ్ బాబును చిన్న సూపర్ మ్యాన్‌గా ప్రచారం చేయడానికి ఎల్లో మీడియా ఉండనే ఉన్నది. ఇప్పుడు ఈ బాధ్యతలను కూటమి అధికారిక ప్రతినిధులకు కూడా పంచినట్టున్నారు. ఓ జాతీయ మీడియాలో అధికార ప్రతినిధి ఒకరు చిన్న సూపర్ మ్యాన్‌ను ఆకాశానికి ఎత్తబోయి, బొక్క బోర్లా పడ్డారు. ఇండిగో విమానాల నిలిపివేత అంశంపై రిపబ్లిక్ టీవీలో జరిగిన చర్చలో – విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఏం చేస్తున్నారని అర్ణబ్ గోస్వామి ప్రశ్నించారు. అందుకు టీడీపీ ప్రతినిధి బదులిస్తూ లోకేశ్ కూడా ఈ సమస్యను సమీక్షిస్తున్నారని చెప్పాడు. అసలు లోకేశ్ ఎవరు? ఆయనకేం పని?? అంటూ అర్ణబ్ గోస్వామి నిలదీయడంతో టీడీపీ ప్రతినిధి నీళ్లు నమలాల్సి వచ్చింది. పాపం ఆ ప్రతినిధి ఏం చేస్తాడు? చిన్నబాబు–పెద్దబాబుల భజన బాధ్యత ఆయనపై కూడా పార్టీ మోపినట్టుంది. మీడియా సామ్రాజ్యంలో అత్యధిక భాగాన్ని టీడీపీ కూటమి ఆక్రమించుకుంటున్న నేపథ్యంలో, అవి బాబుల భజనలకే ప్రాధాన్యం ఇవ్వవచ్చు. 'క్రెడిట్ చోరీ' కితాబులకు దొంగ సాక్ష్యాలు చెప్పవచ్చు. కానీ, కూలిపోతున్న కోట్లాది జీవితాలను, దిగజారుతున్న జీవన ప్రమాణాలను దాచడం సాధ్యం కాదు. పేదలు, మధ్యతరగతి ప్రజలు నాణ్యమైన జీవితాన్ని నానాటికీ కోల్పోతున్నారు. జీవచ్ఛవాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది.

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

ఈ యుద్ధం ఈనాటిది కాదు!

అభిప్రాయం

డా॥ జి. నవీన్

దేశ అత్యున్నత న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి ఇప్పుడు తన పదవీకాలం పూర్తి చేసుకొని మాజీ అయ్యారు. ఒక కేసు విషయంలో గవాయి చేసిన వ్యాఖ్య, దానిని నిరసిస్తూ న్యాయవాది రాకేశ్ కిశోర్ సుప్రీం కోర్టులోనే చేసిన చెప్పుదాడి ఇంకా సద్దుమణగలేదు. గత వారం న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో గవాయిపై నీచమైన పోస్టర్లు, బిల్ బోర్డులపై కార్టూన్లు వేసి ఒక ప్రవాస భారతీయ బృందం ర్యాలీ చేసింది. గవాయిపై సనాతనం పేరు మీద జరిగిన దాడిని కేవలం ఒక వ్యక్తిగత అవమానంగా పరిగణించడం పెద్ద తప్పు. తమ మతానికి సైద్ధాంతిక ముప్పును కలిగిస్తున్న జస్టిస్ గవాయి వంటి వారిపై కొందరు ఛాందసవాదుల్లో పాతుకుపోయిన ఆగ్రహానికి అది నిదర్శనం. ఇది పురాతన యుగాల నాటి యుద్ధానికి కొనసాగింపు మాత్రమే! గుడ్డి నమ్మకానికి వ్యతిరేకంగా హేతువాదం నిలబడినప్పుడల్లా, హింసే ప్రతిచర్య అయ్యింది.

ఛాందస వాదులు తమ ధర్మం గురించి ఎన్ని చెప్పినా, ఆచరణలో దాని సిద్ధాంతాల ఉక్కుపాదాల కింద కోట్ల మంది ప్రజలు వివక్షకు గురవ్వడం నిజం. అయినా, తమ ధర్మాన్ని చూసి గర్వపడటం తప్ప క్షమాపణలు చెప్పవలసిన అవసరం ఏ మాత్రం లేదని వారు అనడం విచారకరం. అటువంటి అత్యంత అమానవీయమైన ధర్మ మూలాలను మనం మనుధర్మ శాస్త్రంలో చూడొచ్చు. పుట్టుకను ఆధారంగా చేసుకొని కులం (లేదా వర్ణం) పేరున ఒక కృత్రిమ నిచ్చెన మెట్ల వ్యవస్థను ఆవిష్కరించటం హేయం. సహజంగానే, ఈ ధర్మం వల్ల లాభపడ్డ వర్గాలు దాన్ని నిలబెట్టినట్టే... దాని బాధితులూ ఎన్నో ఒడుదొడుకుల కోర్చి దాన్ని ఎదుర్కొంటారు. ఈ హింసాత్మక సంఘర్షణకు చరిత్రే నిదర్శనం. 'ధర్మం' పేరుతో జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టాలనే ఆలోచన చుట్టూ ఆధునిక దేశ రూపకల్పన, దానిని రక్షించడానికి రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది. గడచిన 75 ఏళ్లలో ఇంతటి ఉన్నతమైన ఆదర్శాలు కూడా విఫలమయ్యాయనే వాస్తవం... కుల దురాగతాలు విజృంభిస్తూనే ఉండటంతో స్పష్టమవుతోంది. జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఈ చారిత్రక దృక్కోణంతోనే చూడాలి.

చారిత్రక సంఘటనలు

గౌతమ బుద్ధుని హేతువాదం సనాతన ధర్మంగా చెప్పబడే సిద్ధాంతానికి సమూలంగా వ్యతిరేకం. బుద్ధునికి పూర్వమే చార్వాకులు, లోకాయతులు దాన్ని ప్రశ్నించారు.

◆ ఛాందస వాదులు తమ ధర్మం గురించి ఎన్ని చెప్పినా, ఆచరణలో దాని సిద్ధాంతాల ఉక్కు పాదాల కింద కోట్ల మంది ప్రజలు వివక్షకు గురవ్వడం నిజం.

ఐతే, బుద్ధుడు ఈ హేతువాదానికి ఒక స్థిరమైన రూపాన్ని ఇచ్చాడు. తరువాతి కాలంలో బౌద్ధులు ఛాందసుల ఆగ్రహానికి గురయ్యారు. మౌర్య చక్రవర్తి అశోకుడి (క్రీ.పూ. 268–232) జీవిత కాలంలో హేతుబద్ధతను ఎదురుకోలేని ఛాందసులు అతని తదనంతర కాలంలో గద్దెనెక్కి ఆ చరిత్రను మట్టుబెట్టారు.

సనాతనవాది పుష్యమిత్ర శుంగుడు (క్రీస్తు పూర్వం 2వ శతాబ్దం) అశోకుని మనవడు బృహద్రథుణ్ణి హత్య చేసి రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడు. అతని కాలంలో బౌద్ధుల ఊచకోత జరిగిందని చరిత్ర చెబుతోంది. సాంచీ స్తూపం, పాటలీపుత్రలోని కుకుటరమ ఆరామం అతని ఆగ్రహ జ్వాలకు బలయ్యాయి. క్రీస్తు శకం 6వ శతాబ్దం నాటి శశాంకుడు నేటి బిహార్‌లోని గయలో బౌద్ధులు పవిత్రంగా భావించే బోధివృక్షాన్ని నాశనం చేశాడు.

గత 25 ఏళ్లలో సమాజంలో మార్పు కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఆలోచనాపరులు అన్యాయంగా హత్యకు గురయ్యాయి. మూఢనమ్మకాల నిర్మూలనకై రాజీ లేని పోరాటం చేసిన డా॥ నరేంద్ర దాభోల్కర్‌ను 2013 ఆగస్టు 20న పుణెలో దుండగులు కాల్చి చంపారు. ఆ దుండగుల సంస్థే 2015లో (కొల్హాపూర్, మహారాష్ట్ర) 81 ఏళ్ల వృద్ధ రచయిత గోవింద్ పన్సారే దారుణ హత్యకు పాల్పడింది అని విచారణలో తేలింది. పన్సారే ఛత్రపతి శివాజీ జీవితంలో జరిగిన వాస్తవాల ఆధారంగా ఆయన లౌకిక, బహుజన మూలాల గురించీ, అప్పటి ఛాందసులు ఆయనపై చూపిన వివక్ష గురించీ తన పుస్తకంలో రాశారు. ఆ నిజాలు సదరు సంస్థ ప్రచారానికి విరుద్ధంగా ఉన్నందువల్ల ఆయన్ని మట్టుబెట్టారు. ప్రఖ్యాత కన్నడ రచయిత, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఎం.ఎం. కల్బుర్గిని 2015లో ధార్వాడ్‌లో 76 ఏళ్ల వయసులో కాల్చి చంపారు. అయన కూడా మతంలోని అమానవీయ అంశాలను విమర్శించారు. పేట్రేగిపోతున్న మతవాదుల దురాగతాలను కడిగి పారేసిన నిర్భయ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్‌ను 2017లో బెంగళూరులోని ఆమె ఇంట్లోనే హత్య చేశారు.

ఈ చారిత్రక సంఘటనలన్నీ నేటికీ నిరాటంకంగా కొనసాగుతున్న మత హింసాకాండకు నిదర్శనం. మన రాజ్యాంగం మతంలో అంతర్లీనంగా ఉన్న అన్యాయాలకు రక్షణగా ఉండవలసి ఉంది. అందుకే అత్యునత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉన్న వ్యక్తిపై జరిగిన దాడి ఆందోళనకరం. ఏది ఏమైనప్పటికీ, జస్టిస్ గవాయి ఆ అవమానాన్ని తట్టుకొని తన హుందాతనాన్ని ప్రదర్శించిన తీరు నిజంగా మనందరికీ ఒక పాఠం. ఆయన యథావిధిగా తన విధులు నిర్వర్తించిన తీరు బుద్ధుని మధ్యే మార్గ విధానానికి తార్కాణం.

వ్యాసకర్త రాజకీయ విశ్లేషకుడు, అమెరికాలో వైద్యుడు

పరస్పర రక్షణ కోసం...

ఇన్ బాక్స్

దేశ రక్షణ కోసం దేశం లోపల, సరిహద్దుల్లో సాయుధ దళాలు చేస్తున్న కృషి అనన్య సామాన్యం. సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబాలకు మనం అండగా ఉన్నట్లు భరోసా ఇవ్వడానికి 'సైనిక దళాల పతాక దినోత్సవా'న్ని ప్రతి ఏడాది డిసెంబర్ 7న జరుపుకొంటున్నాం. మన త్రివిధ దళాలు దేశంలో అంతర్గత సంక్షోభాల సమయంలోనూ, ప్రకృతి విపత్తుల సమయంలోనూ ఎనలేని సేవలు ప్రజలకు అందిస్తున్నాయి. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టే క్రమంలో వీరమరణం పొందిన జవానులెందరో ఉన్నారు. 'ఫ్లాగ్ డే'ను ప్రధానంగా మూడు ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తారు. యుద్ధంలో గాయపడిన వారికి పునరావాసం కల్పించడం; సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమం; మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమానికి పాటు పడటం, పునరావాసం కల్పించడం!

అమరవీరుల కుటుంబాలు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కొరకు సైనిక సంక్షేమ శాఖ ప్రత్యేకంగా స్థాపించబడింది. ఈ శాఖ రాష్ట్రంలో హోంశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున అందించే అన్ని రాయితీలను వారికి సక్రమంగా అందించేందుకు కృషి చేస్తుంది.

వీర సైనికుల సంక్షేమం చూడటం మన వంతు బాధ్యత. అందుకే ప్రభుత్వం 'సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి'ని ఏర్పాటు చేసింది. ఈ నిధికి గవర్నర్ ఛైర్మన్‌గా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా, సైనిక సంక్షేమ శాఖ సంచాలకులు సెక్రటరీగా... ఇంకా అనేకమంది సైనిక అధికార్లు, ప్రభుత్వ అధికార్లు సభ్యులుగా వ్యవహరిస్తారు. సంక్షేమ నిధులను 1993లో రక్షణ మంత్రిత్వ శాఖ 'ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే ఫండ్'గా మార్చింది. ఇతరత్రా నిధులు కూడా దీనిలో కలిసి ఉంటాయి. స్టిక్కర్ ఫ్లాగ్, కార్ ఫ్లాగ్‌లను ప్రజలకు అందచేసి వారి నుండి విరాళాలను సేకరించడం సాధారణంగా చేస్తారు. అలాగే కొన్ని హుండీ డబ్బాలను వివిధ విద్యాలయాలకు, కార్యాలయాలకు పంపి వాటి ద్వారా కూడా విరాళాలు స్వీకరిస్తారు. సాయుధ దళాల కీర్తిని దశ దిశలా వ్యాప్తి చేద్దాం. వారిని ఉన్నతంగా గౌరవిద్దాం.

– కామిడి సతీష్ రెడ్డి I జయశంకర్ భూపాలపల్లి జిల్లా
(నేడు సాయుధ దళాల పతాక దినోత్సవం)

గుండెకు చలిపోటు

చలి వాతావరణంతో గుండెపై అదనపు ఒత్తిడి

నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య గుండెపోటు ఘటనలు 15–20 శాతం అధికం

ఇండియన్ హార్ట్ అసోసియేషన్ హెచ్చరిక

జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్యులు

సాక్షి, అమరావతి: చలికాలం అనారోగ్య సమస్యలకు పుట్టినిల్లు లాంటిది. వైరస్, బ్యాక్టీరియల్ జబ్బులతో పాటు గుండెజబ్బుల ముప్పు చలికాలంలో ఎక్కువని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. జనవరి, ఫిబ్రవరి నెలల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ కాలంలో సాధారణ రోజుల్లో ఎదురయ్యే గుండె పోటు తీవ్రత కంటే ముప్పు 50 శాతం అధికంగా ఉంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నవంబర్–ఫిబ్రవరి మధ్య గుండెపోటు ఘటనలు 15–20 శాతం అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని ఇండియన్ హార్ట్ అసోసియేషన్ హెచ్చరిస్తోంది. మిగిలిన రోజులతో పోలిస్తే చలి వాతావరణం రోజుల్లో రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే స్వభావం 14–20 శాతం అధికంగా ఉంటుంది. ఈ సమస్య హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్‌లకు, గుండె వైఫల్యానికి కారణమవుతుంది. చలితీవ్రతకు శ్వాసనాళాలతో పాటు గుండెకు రక్తం సరఫరాచేసే రక్తనాళాలు కుంచించుకుపోతాయి. గుండె ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది, అదనపు ఒత్తిడి పడుతుంది. ఈ సమస్య వయస్సు పైబడిన వారిలో ఎక్కువగా తలెత్తే అవకాశం ఉంటుంది. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు, ఊబకాయం, అనారోగ్యకరమైన జీవనశైలి ఉంటే 40 ఏళ్లలోపు వారిలోను గుండె ఎక్కువగా శ్రమించాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. దీంతో రక్తంలో కెటాకోలమిన్స్ హార్మోన్ స్థాయి పెరిగి, రక్తనాళాల్లో ఇప్పటికే పూడికలు ఉంటే అక్కడ రక్తం గడ్డకట్టి గుండెపోటుకు దారితీస్తుందని శాస్త్రీయంగా నిర్ధారణ అయినట్టు వైద్యులు తెలిపారు. చలిని తట్టుకోవడం కోసం కొందరు అధికంగా ధూమపానం, మద్యపానం చేస్తుంటారు. ఇది గుండె వేగాన్ని, లయను నియంత్రించే నాడీవ్యవస్థపై దుష్ప్రభావం చూపి గుండె లయ తప్పుతుంది. అత్యంత వేగంగా కొట్టుకుని హార్ట్ అరిథ్మియాకు దారితీస్తుంది.

వీరు జాగ్రత్త

- ఇప్పటికే గుండె జబ్బులున్నవారు
- బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు
- ధూమపానం, మద్యపానం చేసేవారు
- కుటుంబంలో గుండెజబ్బు చరిత్ర ఉన్నవారు
- ఊబకాయం, నిత్యం ఒత్తిడితో బాధపడేవారు
- రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు

ఈ లక్షణాలుంటే అశ్రద్ధ వద్దు

- ఛాతీ మధ్య, పైభాగంలో నొప్పి
- ఛాతీ పట్టేసినట్టు, బరువుగా అనిపించడం
- శ్వాస తీసుకోవడం కష్టతరం కావడం
- చలిలోను చెమటలు పట్టడం

ఇండోర్ వ్యాయామాలు ఉత్తమం

వాతావరణ మార్పులకు అనుగుణంగా శరీరంలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. ఈ క్రమంలో శీతాకాలంలో స్ట్రెస్ హార్మోన్స్ ఎక్కువ అవుతాయి. రక్తనాళాలు సంకోచిస్తాయి. దీంతో రక్తప్రవాహం నెమ్మదించి రక్తపోటు పెరగడంతో పాటు, నాళాల్లో రక్తం గడ్డకడుతుంది. రక్తపోటు పెరగడంతో గుండెమీద ఒత్తిడి తీవ్రం అవుతుంది. ఈ పరిస్థితులు హార్ట్ ఎటాక్‌కు దారితీస్తాయి. అదే విధంగా చలికాలంలో రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్లు ఎక్కువవుతాయి. ఈ ఇన్ఫెక్షన్లు శ్వాసవ్యవస్థలో వాపును కలిగిస్తాయి. ఇది కూడా హార్ట్ ఎటాక్‌కు కారణం అవుతుంది. కాబట్టి చలికాలంలో వీలైనంతవరకు గుండెపై ఎక్కువ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. ఆరోగ్యకర జీవనశైలిని పాటించాలి. చలికారణంగా కొందరు వ్యాయామాలు ఆపేస్తుంటారు. అలా చేయవద్దు. చలివాతావరణంలో ఔట్‌డోర్ వ్యాయామాలు చేస్తే గుండెపై ఒత్తిడి మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు ఇండోర్ వ్యాయామాలు చేయడానికి ప్రయత్నించాలి. ఇండోర్ వ్యాయామం చేయడానికి సౌకర్యం లేనివారు సూర్యోదయం అయి చలితగ్గాక ఔట్‌డోర్ వ్యాయామాలు చేసుకోవాలి. 50 ఏళ్లు పైబడిన వారు రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కోసం టీకాలు వేయించుకోవడం ఉత్తమం.

– డాక్టర్ జె.శ్రీమన్నారాయణ, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, విజయవాడ

శరీరంలో నీటిశాతం తగ్గకుండా చూడాలి

చలికాలం కాబట్టి సాధారణంగా అందరూ తక్కువగా నీరు తాగుతుంటారు. దీంతో శరీరంలో నీటిశాతం తగ్గిపోతూ ఉంటుంది. నీటిశాతం తగ్గడంతో రక్తం చిక్కబడుతుంది. ఈ క్రమంలో ఇప్పటికే గుండెకు రక్తం సరఫరా అయ్యే నాళాల్లో కొవ్వు పేరుకుపోయిన వ్యక్తుల్లో రక్తం చిక్కబడి క్లాట్‌లు వస్తాయి. చలికి రక్తనాళాలు సైతం కుంచించుకుపోయే అవకాశం ఉండటంతో గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ సంభవించే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు శరీరంలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. నూతన సంవత్సరంలో జీవనశైలి మార్చుకోవాలని కొందరు కొత్తగా వ్యాయామాలు ప్రారంభిస్తుంటారు. అలాంటివారు తొలుత వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసుకోవాలి. వైద్యుల సూచనల మేరకు వ్యాయామాలు ప్రారంభించాలి. ఒకేసారి ఎక్కువ బరువులు ఎత్తడం వంటివి చేయకూడదు. తేలికపాటి వ్యాయామాలు చేయాలి. ప్రొటీన్ ఆహారం తీసుకోవాలి. దీర్ఘకాలిక అలర్జీలు, సైనసైటిస్, ఆస్తమా వంటి సమస్యలున్నవారు జలుబు, జ్వరం ఉన్నవారికి దూరంగా ఉండాలి. శీతలపానీయాలు, ఐస్‌క్రీమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి.

– డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, విభాగాధిపతి, కార్డియో వాస్క్యులర్ సర్జరీ, కర్నూలు జీజీహెచ్

అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం

- మద్దతు ధర దక్కక ఉరికొయ్యను ఆశ్రయించిన యువరైతు
- ప్రభుత్వ భరోసా అందక పురుగు మందు తాగిన వృద్ధరైతు

త్రివేంద్ర (ఫైల్)

మృతుడు గుర్రప్ప

కళ్యాణదుర్గం రూరల్/గార్లదిన్నె: రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక.. పంటలకు మద్దతు ధర రాక.. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనంతపురం జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు బలవన్మరణాలకు పాల్పడిన దుర్ఘటనలు శనివారం చోటుచేసుకున్నాయి. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మంగళకుంట గ్రామానికి చెందిన యువ రైతు కురుబ త్రివేంద్ర (30) ఉరి వేసుకుని మృత్యువును ఆశ్రయించగా.. కోటంకలో వృద్ధ రైతు గోసల గుర్రప్ప (79) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కనీస ధరలు కూడా లేకపోవడంతో..

కళ్యాణదుర్గం మండలం మంగళకుంట గ్రామానికి చెందిన కురుబ త్రివేంద్ర తనకున్న 10 ఎకరాల్లో మొక్కజొన్న, టమాట పంటల్ని సాగు చేశాడు. మొక్కజొన్నకు మద్దతు ధర లేకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. టమాటా పంటలో సైతం నిలకడ లేని ధరల కారణంగా నష్టం వచ్చింది. పంటల సాగు కోసం రూ.10 లక్షలకు పైగా అప్పు చేశాడు. వీటిని ఎలా తీర్చాలో అర్థంకాక మనోవేదనతో శనివారం పొలంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన కుటుంబ సభ్యులు.. నిర్జీవంగా చెట్టుకు వేలాడుతున్న త్రివేంద్రను చూసి బోరున విలపించారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య గంగోత్రి, తల్లి యశోదమ్మ ఉన్నారు.

ప్రభుత్వ భరోసా లేక..

గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన గోసల గుర్రప్ప సుమారు నాలుగున్నర ఎకరాల్లో చీనీ పంట సాగు చేశాడు. రెండేళ్ల నుంచి పంట సక్రమంగా రావడం లేదు. పంట పెట్టుబడి, పొలంలో నాలుగు బోర్లు వేయించడానికి దాదాపు రూ.8 లక్షలు అప్పు చేశాడు. వీటిని తీర్చే మార్గం లేక, ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక భరోసా లేకపోవడంతో శనివారం మధ్యాహ్నం పొలం వద్దకు వెళ్లి పురుగు మందు తాగాడు. గొర్రెల కాపరులు గమనించి గుర్రప్ప కుమారుడు మంజునాథ్‌కు సమాచారం ఇచ్చారు. గుర్రప్పను చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అర్ధరాత్రి యూరియా అక్రమ తరలింపు

- కృష్ణారెడ్డిపాళెం గోడౌన్ నుంచి రహస్యంగా రవాణా
- సొసైటీ చైర్మన్ నర్సింహులనాయుడి దాష్టీకం
- అక్రమ రవాణాను అడ్డుకుని, నిలదీసిన రైతులు

యూరియాను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్

కలిగిరి: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కుడుములదిన్నెపాడు ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార కేంద్రం పరిధిలోని కృష్ణారెడ్డిపాళెం గోడౌన్ నుంచి శుక్రవారం అర్ధరాత్రి అక్రమంగా యూరియా, డీఏపీ ఎరువులను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. యూరియా కావాలని వచ్చే రైతులకు సవాలక్ష ఆంక్షలు విధిస్తున్న అధికారులు.. అధికార పార్టీలోని కొందరు నాయకులకు మాత్రం ఇలా అక్రమంగా సరఫరా చేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణారెడ్డిపాళెం గోడౌన్ నుంచి రాత్రి వేళ సుమారు 60 బస్తాల యూరియాతో ట్రాక్టర్ కొండాపురం మార్గంలో వెళ్తుండగా.. గమనించిన కొందరు రైతులు ట్రాక్టర్‌ను కుడుములదిన్నెపాడు వద్ద నిలిపి ప్రశ్నించారు. ట్రాక్టర్‌లో ఉన్న వ్యక్తులు పీఏసీఎస్ చైర్మన్ బాసం నరసింహులనాయుడు చెప్పడంతో కొండాపురం మండలం ఇస్కపాళెంకు తీసుకువెళుతున్నామన్నారు. రైతులు గట్టిగా నిలదీయడంతో చైర్మన్ సొంత పొలానికి తీసుకువెళుతున్నామని మాటమార్చారు. అధికారులు వచ్చే వరకు ట్రాక్టర్‌ను పంపే ప్రసక్తే లేదని రైతులు తెగేసి చెప్పడంతో ట్రాక్టర్‌లో ఉన్న వ్యక్తులు పీఏసీఎస్ చైర్మన్‌కు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నరసింహులనాయుడు రైతుల్లో ఉన్న టీడీపీ నాయకులతో ఫోన్లో మాట్లాడారు. మనం.. మనం సర్దుకుపోవాలని కోరారు. వారిపై ఒత్తిడి తేవడంతో చివరకు అక్కడి నుంచి ట్రాక్టర్‌ను పంపించేశారు. అయితే, రాత్రి సమయంలో రహస్యంగా ఇలా యూరియా తరలించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇక్కడికి ఇప్పటి వరకు ఎన్ని టన్నుల యూరియా వచ్చింది? ఎంత మంది రైతులకు ఇచ్చారు? ఏ ప్రాంతం వారికి ఇచ్చారని ఉన్నతాధికారులు బహిరంగ విచారణ జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమంగా యూరియా తరలిస్తే చర్యలు: జహీర్ ఏఓ

యూరియా అక్రమ రవాణా జరిగినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటాం. కుడుములదిన్నెపాడు పీఏసీఎస్ చైర్మన్ తన సొంత అవసరానికి 26 బస్తాల యూరియా తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. దీనిపై విచారణ చేస్తాం.

రోడ్డు ప్రమాదంలో నలుగురు అయ్యప్ప భక్తులు మృతి

రామేశ్వరంలో ఘటన

మృతులు విజయనగరం జిల్లా వాసులు

మృతులు రామకృష్ణ, అప్పలనాయుడు

రాము, చంద్రరావు(ఫైల్)

దత్తిరాజేరు/సాక్షి, చెన్నై: తమిళనాడులోని రామేశ్వరం సమీపంలో రామనారాయణపురం వద్ద శనివారం తెల్లవారు జామున ఆగి ఉన్న కారును వెనుక నుంచి మరో కారు బలంగా ఢీకొట్టడంతో విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కె.కొత్తవలస గ్రామానికి చెందిన ముగ్గురు, మరుపల్లికి చెందిన ఒక అయ్యప్ప భక్తుడు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. కె.కొత్తవలస అయ్యప్ప సన్నిధిలో 41 రోజులు దీక్ష ముగియడంతో ఈనెల 1న వంగర రామకృష్ణ(54), మరడ రాము(50), మార్పిన అప్పలనాయుడు(31)తో పాటు గజపతినగరం మండలం మరుపల్లికి చెందిన బండారు చంద్రరావు (35), గజపతినగరానికి బెవర శ్రీరాం కారులో శబరిమల బయలు దేరారు. ఈనెల 4న అయ్యప్ప దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణమయ్యారు. రామేశ్వరం వెళ్లేందుకు బయలుదేరి విశ్రాంతి కోసం రామానారాయణపురం వద్ద కారు నిలిపి నిద్రిస్తున్న సమయంలో వెనుక నుంచి మరో కారు ఢీకొనడంతో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో నలుగురు మృతిచెందగా, డ్రైవర్ బెవర శ్రీరాం రామేశ్వరంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతదేహాల కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. కాగా, కారును ఢీకొన్న మరోకారు డీఎంకేకు చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనలో డీఎంకే నేత ముజ్జాక్ అహ్మద్(30) మృతిచెందగా, మిత్రుడు అష్రఫ్ అలీ(28) పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య కోసం మదురైకు తరలించారు. ఇదే కారులో వచ్చిన మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు.

భార్య, బిడ్డను కడతేర్చిన భర్త

ప్రమాదవశాత్తు కాలువలో పడినట్టు డ్రామా

పోలీసుల విచారణలో భర్తే కాలువలోకి నెట్టి హత్యచేసినట్టు వెల్లడి

త్రివేణి(ఫైల్)

శరత్(ఫైల్)

నరసరావుపేట రూరల్: భార్యతో పాటు ఏడు నెలల చిన్నారిని కాలువలోకి నెట్టి కడతేర్చాడు ఓ కసాయి భర్త. ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందారని డ్రామా ఆడి బంధువులు, పోలీసులను నమ్మించే ప్రయత్నం చేశాడు. చివరకు పోలీసులు తమదైన శైలిలో విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం కొత్తపల్లికి చెందిన కందారపు శ్రీకాంత్‌కు, నాదెండ్లకు చెందిన త్రివేణికి రెండేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఏడు నెలల వయసుగల కుమారుడు శరత్ ఉన్నాడు. శ్రీకాంత్ పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. త్రివేణి గతంలో నర్స్‌గా పనిచేసేది. వివాహం అనంతరం ఇంటికే పరిమితమైంది. శరత్‌కు అనారోగ్యంగా ఉండటంతో శుక్రవారం వైద్యం కోసం దంపతులు నరసరావుపేట తీసుకొచ్చారు. ఆస్పత్రిలో పరీక్షల అనంతరం త్రివేణి, శరత్‌ను బంధువులు ఇంట్లో వదిలి శ్రీకాంత్ డ్యూటీకి వెళ్లాడు. రాత్రి డ్యూటీ ముగిసిన అనంతరం 9.30 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామం కొత్తపల్లికి బయలుదేరారు. ఏం జరిగిందో ఏమో కానీ త్రివేణి, శరత్ రావిపాడు సమీపంలోని ఎన్ఎస్‌పీ కాలువలో పడిపోయారని రాత్రి 10.30గంటల సమయంలో శ్రీకాంత్ బంధువులకు సమాచారం ఇచ్చాడు. వారు అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టగా ఇక్కుర్రు గ్రామం వద్ద త్రివేణి మృతదేహం లభించింది. సమాచారం అందుకున్న రూరల్ సీఐ ఎంవి సుబ్బారావు, ఎస్ఐ కిషోర్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎదురుగా వచ్చిన కారు లైటింగ్‌కు రోడ్డు కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పిందని, నిలువరించే ప్రయత్నంలో త్రివేణి, శరత్ నీటిలో పడ్డారని శ్రీకాంత్ పోలీసులకు తెలిపాడు. త్రివేణి మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించి శ్రీకాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కాగా త్రివేణి మృతి విషయం తెలుసుకున్న బంధువులు ఏరియా ఆస్పత్రికి వచ్చారు. శ్రీకాంతే భార్య, బిడ్డను కడతేర్చాడని ఆరోపించారు. ఆస్పత్రి ఎదుట పల్నాడు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వచ్చి నిందితుడిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా, కాలవలో గల్లంతైన శరత్ కోసం పోలీసులు ఇంకా గాలిస్తున్నారు.

ఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న త్రివేణి బంధువులు

అక్రమ సంబంధమే కారణమా?

శ్రీకాంత్‌కు తన బంధువైన మరో అమ్మాయితో అక్రమ సంబంధం ఉంది. ఈ విషయంపై శ్రీకాంత్, త్రివేణి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీనిపై శుక్రవారం బంధువుల ఇంట్లో కూడా ఇద్దరూ ఘర్షణ పడినట్టు సమాచారం. కొత్తపల్లికి ద్విచ్రవాహనంపై బయలుదేరిన ఇద్దరి మధ్య కాలువ వద్ద తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే త్రివేణిపై దాడి చేయడంతో పాటు, ఏడు నెలల బిడ్డతో సహా ఆమెను కాలువలోకి నెట్టి ప్రమాదం జరిగిందని శ్రీకాంత్ డ్రామా ఆడినట్టు పోలీసులు తెలిపారు.

సర్కారు తీరుకు నిరసనగా వరి పైరును దున్నేసిన అన్నదాత

కాట్రేనికోన: చంద్రబాబు సర్కారు తీరుకు నిరసనగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం వేట్లపాలేనికి చెందిన రైతు రంబాల స్వామినాయుడు తన 6 ఎకరాల్లోని వరి పైరును ట్రాక్టర్‌తో దున్నేసి కన్నీటి పర్యంతమైన ఘటన చోటుచేసుకుంది. ఇటీవల మొంథా, దిత్వా తుపానుల ప్రభావంతో కురిసిన వర్షాల నీరు చేల నుంచి బయటకు పోవడం లేదు. నెల రోజులుగా నీరు దిగకపోవడంతో వరి దుబ్బులు కళ్లముందే కుళ్లిపోతుండటంతో చేసేదిలేక స్వామినాయుడు పైరు మొత్తాన్ని దున్నేశారు. వరి సాగుకు ఎకరానికి సుమారు రూ.30 వేలకు పైగా ఖర్చయ్యిందని, ముంపు నీటిలో ఉన్న చేను కోస్తే మరో రూ.20 వేలు ఖర్చయ్యేదని ఈ సందర్భంగా రైతు చెప్పారు. అదనపు ఖర్చు భరించే స్తోమత, అప్పు చేసినా పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో గుండె రాయి చేసుకుని పండించిన చేను దున్నేయాల్సి వచ్చిందని స్వామినాయుడు కన్నీటి పర్యంతమయ్యారు. డ్రెయిన్లలో పూడికలు తొలగించాలని ఇక్కడి రైతులంతా అధికారులను, ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. కనీసం ముంపు నీరు బయటకుపోయే విధంగానైనా చర్యలు చేపట్టకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో పంటను చేజేతులా దున్నేసుకోవాల్సి వచ్చిందని రైతు వాపోయారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి దర్శించుకున్నారు. ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. వేద ఆశీర్వచనం అందజేయగా, డిప్యూటీ ఈవో రాధ, సూపరింటెండెంట్ మూర్తి స్వామివారి ప్రసాదం, జ్ఞాపిక, శేష వస్త్రాలను అందజేశారు.

సీఎస్ఐఆర్ - జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ
ఉప్పల్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ - 500007

ప్రకటనసంఖ్య - 05/2025 & 06/2025

సీ.ఎస్.ఐ.ఆర్-ఎన్.జీ.ఆర్.ఐ, హైదరాబాద్ అర్హులైన భారతీయ పౌరుల నుండి 01 (ఒక) సెక్యూరిటీ ఆఫీసర్ మరియు 12 (పన్నెండు) మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

మరిన్ని వివరాలు మరియు పూర్తి ప్రకటన కోసం, దయచేసి www.ngri.res.inని సందర్శించండి.

ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి ప్రారంభ తేదీ 06.12.2025 మరియు చివరి తేదీ 05.01.2026.

సం/-
కంట్రోలర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్

విద్యార్థినికి అధ్యాపకుడి లైంగిక వేధింపులు

మాయ మాటలు చెప్పి గర్భవతిని చేసిన వైనం

- ఈ దృశ్యాలను రికార్డ్ చేసి బాధితురాలికి మరో అధ్యాపకుడి వేధింపులు
- జాతీయ సంస్కృత వర్సిటీ అధికారులకు విద్యార్థిని ఫిర్యాదు
- అసిస్టెంట్ ప్రొఫెసర్ సస్పెన్షన్.. మరో అధ్యాపకుడిపై కొనసాగుతున్న విచారణ



తిరుపతి సిటీ: విద్యార్థినిని అధ్యాపకుడు లైంగికంగా వేధించిన ఘటన తిరుపతిలోని జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగింది. ఒడిశాకి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థినిని వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ కుమార్ లైంగిక వేధింపులకు గురిచేసి మాయ మాటలు చెప్పి లోబరుచుకున్నాడు. ఈ క్రమంలో విద్యార్థినితో డాక్టర్ లక్ష్మణ్ కుమార్ ఏకాంతంగా ఉంటుండగా ఆ దృశ్యాలను ఆ విద్యార్థినిపై కన్నువేసిన మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ తన మొబైల్‌లో రికార్డు చేశాడు. అనంతరం ఆ వీడియోను విద్యార్థినికి పంపించి తన కోరిక తీర్చమని బెదిరించాడు. దీంతో తనను వేధించి గర్భవతిని చేసిన డాక్టర్ లక్ష్మణ్ కుమార్, వీడియో అడ్డుపెట్టుకుని తనను బెదిరిస్తోన్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై వీసీకి బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై వీసీ, రిజిస్ట్రార్ ప్రత్యేక విచారణ కమిటీని నియమించారు. తమ కుమార్తెకు టీసీ ఇస్తే వెళ్లిపోతామని, నిందితుడిపై చర్యలు తీసుకోవాలని కమిటీకి బాధితురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు విద్యార్థినికి వర్సిటీ అధికారులు టీసీ ఇచ్చేసి డాక్టర్ లక్ష్మణ్ కుమార్‌ను సస్పెండ్ చేశారు. వీడియో తీసి బెదిరింపులకు గురిచేస్తోన్న మరో అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా, ఈ ఘటనపై వర్సిటీ సిబ్బంది ఫిర్యాదు మేరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

భూ వివాదంలో సీఐ జోక్యం

- తెల్ల కాగితాలపై బాధితుడితో బలవంతంగా సంతకం
- దౌర్జన్యంగా ఒకరి భూమి మరొకరికి అన్యాక్రాంతం
- బాపట్ల జిల్లా కోలలపూడిలో ఘటన

తమ భూమిలో దౌర్జన్యంగా ఇతరులు నిర్మించిన గోడ వద్ద మార్తయ్య కుటుంబం

మార్టూరు: సీఐ తీరుతో ఓ కుటుంబం దశాబ్దాల కాలంగా తమ ఆధీనంలో ఉన్న భూమిని బలవంతంగా వదులుకున్నారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు..బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన కుంచపు మార్తయ్య(70) గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. ఇతడి భార్య రామాంజమ్మ దివ్యాంగురాలు. తమ పూర్వీకుల నుంచి గ్రామ కంఠానికి చెందిన 5 సెంట్ల భూమి మార్తయ్య ఆధీనంలో ఉంది. 2010లో అప్పటి పంచాయతీ సర్పంచ్ కందిమళ్ల వెంకటేశ్వరరావు.. పంచాయతీ తీర్మానం ద్వారా సర్వే నంబర్ 150 లో 240 చదరపు గజాల భూమిని మార్తయ్యకు సంక్రమింపజేస్తూ తీర్మానం చేశారు. 2014లో అప్పటి తహశీల్దార్ మార్తయ్యకు పొజిషన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడి అండతో ఈ ఏడాది డిసెంబర్ 2న అదే గ్రామానికి చెందిన కుంచపు ఆంజనేయులు, అతడి భార్య అయ్యమ్మ, సమీప బంధువులు హైమావతి, వీరాంజనేయులు, గోపి, కీర్తి, ఏడుకొండలు, వాసు తదితరులు జేసీబీతో మార్తయ్య భూమిని దౌర్జన్యంగా చదును చేశారు. 4న కూలీలతో గోడను నిర్మిస్తుండగా మార్తయ్య అడ్డుకున్నాడు. 5న సీఐ ఎం.శేషగిరిరావు ఆదేశాలతో ఏఎస్ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు..కోలలపూడికి వెళ్లి మార్తయ్య కుటుంబాన్ని హెచ్చరించి వారి దగ్గరున్న ధ్రువపత్రాలను తీసుకొని శనివారం స్టేషన్‌కి రావాలని చెప్పారు. శనివారం స్టేషన్‌కు వచ్చిన మార్తయ్యను సీఐ శేషగిరిరావు దుర్భాషలాడుతూ సాయంత్రం వరకు స్టేషన్‌లోనే కూర్చోబెట్టి తెల్ల కాగితంపై బలవంతంగా సంతకం చేయించుకున్నారు. తన భూమిలో దౌర్జన్యంగా గోడ కట్టిన వారిని పిలవకుండా, వారి పత్రాలను పరిశీలించకుండా తనతో మాత్రమే సంతకం ఎందుకు చేయించుకుంటున్నారని సీఐని మార్తయ్య ప్రశ్నించాడు. 'ఇక ఈ భూమి నీది కాదు..గోడ కట్టిన వారిదే..అడ్డుకుంటే నీ అంతు చూస్తా' అని సీఐ తనను బెదిరించాడని మార్తయ్య వాపోయాడు. తన వద్ద నున్న అన్ని ఆధారాలతో శనివారం తహశీల్దార్ ప్రశాంతికి మార్తయ్య అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని కోరాడు. కోలలపూడి సచివాలయ సిబ్బందిని కలవాలని మార్తయ్యకు తహసీల్దార్ సూచించారు. తాను సీఐ దౌర్జన్యానికి భయపడి తెల్ల కాగితంపై సంతకం చేశానని, సివిల్ విషయంలో సీఐ జోక్యం ఏమిటని మార్తయ్య ప్రశ్నించాడు. జిల్లా ఉన్నతాధికారులు సీఐపై చర్యలు తీసుకుని తన భూమిని తనకు ఇప్పించాలని కోరాడు.

ఒకే రోజు 3 విమానాలకు బాంబు బెదిరింపులు

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం కూడా మరో మూడు బాంబు బెదిరింపు మెయిల్స్ కలకలం రేపాయి. శనివారం ఉదయం బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంతో పాటు కువైట్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానాలు ల్యాండయ్యే సమయంలో మానవబాంబుతో పేల్చివేయనున్నట్లు ఆర్‌జీఐఏ కస్టమర్ సపోర్ట్‌కు వేర్వేరు మెయిల్స్ అందాయి. బ్రిటిష్ ఎయిర్‌వేస్–277, సింగపూర్ ఎయిర్‌లైన్స్–518 విమానాలు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా ల్యాండయ్యాయి. అప్పటికే అప్రమత్తమైన అధికారులు ల్యాండైన విమానాలను ప్రత్యేక బే వద్దకు తీసుకెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. కువైట్ నుంచి బయల్దేరిన కేయూ–373 విమానం మాత్రం మార్గమధ్యంలోంచే తిరిగి కువైట్ తిరిగి వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు.

పాట్నాలో శ్రీవారి ఆలయం

తిరుపతి అన్నమయ్య సర్కిల్: బిహార్ రాజధాని పాట్నాలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు అక్కడి ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకోసం పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ మేరకు బిహార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతయ అమృత్ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు లేఖ రాసినట్లు అధికారులు తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

'ఇ' ఆక్షన్ లీజింగ్ ద్వారా కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టులు ఇచ్చేందుకు గుంటూరు డివిజన్‌లో మంత్లీ కేటలాగ్

PUB/1557

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు ireps వెబ్ పోర్టల్‌లోని ఇ–వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ–బిడ్లు కోరుతున్నారు. ప్రచురించిన కేటలాగ్స్ వివరాలు దిగువ విధంగా ఉన్నాయి. పే అండ్ యూజ్ టాయిలెట్స్ మరియు క్లోక్ రూమ్ ఆపరేషన్ మరియు నిర్వహణ కాంట్రాక్ట్.

క్ర. సం.	కాంట్రాక్ట్ రకం	స్టేషన్	కాంట్రాక్ట్ కాలవ్యవధి	బయానా విలువ	వేలం ప్రారంభ తేదీ మరియు సమయం
1	పార్కింగ్	కంబం	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	12.12.2025న 11.30 గం.లు
2	పే అండ్ యూజ్ టాయిలెట్స్ (PF 1,2&3)	గుంటూరు	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	22.12.2025న 11.00 గం.లు
3	పే అండ్ యూజ్ టాయిలెట్స్ (PF 1,4&5)	గుంటూరు	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	22.12.2025న 11.10 గం.లు
4	క్లోక్ రూమ్	గుంటూరు	3 సంవత్సరాలు	బిడ్ విలువలో 10%	22.12.2025న 11.20 గం.లు

ఇ–టెండర్లలో పాల్గొనుటకు ireps ఇ–వేలం లీజింగ్‌లో డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందుటకు మరియు తమంతటతాము నమోదు చేసుకొనుట టెండరుదారుదే బాధ్యతగా ఉంటుంది. ireps పోర్టల్ ద్వారా ఇ–వేలం లీజింగ్‌లో నమోదు చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు ముందస్తు ఆవశ్యకతలు www.ireps.gov.in పోర్టల్‌లోని మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద లభిస్తాయి. దిగువ సంతకందారు కోరినపుడు టెండరుదారు అవసరమైన డాక్యుమెంట్లను కార్యాలయంలో దాఖలు చేయాలి. టెండరుకు సంబంధించి చెల్లింపు సమయంలో లేదా డాక్యుమెంట్ల అప్‌లోడింగ్ సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఏదేని అవాంతరానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండరు ఫారంలో నిర్దేశించిన నిబంధనలన్నింటినీ నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు కచ్చితంగా తిరస్కరించబడును. పైన తెలిపిన టెండరు యొక్క పూర్తి వివరాలు www.ireps.gov.in పోర్టల్‌లోని ఇ–వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి.

A1974 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

ఇండిగో ఇంకా నేల మీదే!

సాక్షి, న్యూఢిల్లీ/ముంబై: దేశంలో ఇండిగో సంక్షోభం వరుసగా ఐదో రోజుకు చేరుకుంది. ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. శనివారం ఒక్కరోజే 800కుపైగా విమానాలు రద్దు కావడంతో ఎయిర్‌పోర్టుల్లో పడిగాపులు కాస్తున్న దృశ్యాలే కనిపించాయి. పైలట్ల విధులు, విశ్రాంతి విషయంలో పౌర విమానయాన డైరెక్టర్ జనరల్(డీజీసీఏ) ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్) నిబంధనల నుంచి తాత్కాలికంగా కొన్ని మినహాయింపులు ఇచ్చినప్పటికీ పరిస్థితి ఇంకా అదుపులోకి రాలేదు. తగిన సంఖ్యలో పైలట్లు, విమాన సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో హైదరాబాద్, బెంగళూరు, ముంబై, ఢిల్లీ నుంచి రాకపోకలు సాగించాల్సిన విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. శుక్రవారం వెయ్యికిపైగా విమానాలు రద్దయిన సంగతి తెలిసిందే. ఈ సంక్షోభంపై నాలుగు రోజులపాటు మౌనం పాటించిన ఇండిగో సంస్థ సీఈఓ పీటర్ ఎల్‌బెర్స్ ఎట్టకేలకు స్పందించారు. ప్రయాణికులను క్షమాపణ కోరారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్టు చేశారు. అసౌకర్యానికి మన్నించాలని విజ్ఞప్తి చేశారు. అతిత్వరలోనే పరిస్థితి చక్కబడుతుందని, ప్రయాణికులకు ఇబ్బందులు తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

ఐదో రోజూ ప్రయాణికులకు తీరని ఇక్కట్లు

- ఒక్కరోజే 800కుపైగా విమానాలు రద్దు
- ఎఫ్‌డీటీఎల్ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చినా అదే పరిస్థితి
- ప్రయాణికులను క్షమాపణ కోరిన సీఈఓ పీటర్ ఎల్‌బెర్స్
- త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొంటాయని వెల్లడి
- టికెట్ రీఫండ్ చేయాలని ఇండిగోకు పౌర విమానయాన శాఖ ఆదేశం
- విమాన చార్జీలపై పరిమితి విధించిన ప్రభుత్వం
- దూరాన్ని బట్టి రూ.7,500 నుంచి రూ.18,000 దాకా రుసుములు

ఖరారు చేసిన చార్జీలు

దూరం (కిలోమీటర్లలో)	చార్జీ(రూ.లలో)
0-500	7,500
500-1,000	12,000
1,000-1,500	15,000
1,500+	18,000

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

అన్ని శ్లాబుల్లో టికెట్ల లభ్యత గురించి ఎప్పటికప్పుడు ప్రయాణికులకు సమాచారం అందించాలని ఎయిర్‌లైన్స్ సంస్థలకు పౌర విమానయాన శాఖ సూచించింది. డిమాండ్ పెరిగిన రూట్లలో అవసరమైతే విమానాల సంఖ్య పెంచాలని సూచించింది. ఏదైనా నగరానికి విమానాన్ని రద్దు చేస్తే ఆ మార్గంలో ఏ ఇతర సంస్థ కూడా చార్జీలు పెంచకూడదని ఆదేశించింది. విమానం రద్దు లేదా ఆలస్యం కారణంగా ఎయిర్‌పోర్టులో ఉన్న ప్రయాణికులకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించాలని పేర్కొంది. సాధ్యమైన ప్రతిచోటా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టంచేసింది. తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే కఠిన చర్యలు తీసుకుంటామని విమానయాన సంస్థలను హెచ్చరించింది.

విమాన రుసుములపై నియంత్రణ

ఇండిగో సంక్షోభాన్ని ఇతర విమానయాన సంస్థలు చక్కగా సొమ్ము చేసుకుంటున్నాయి. విమాన చార్జీలను భారీగా పెంచేశాయి. ప్రయాణికులు లబోదిబోమంటున్నారు. విమానయాన సంస్థల తీరుపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రయాణికులకు ఊరట కల్పిస్తూ విమాన చార్జీలపై పరిమితి విధించింది. ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీ చేసింది. దూరాన్ని బట్టి చార్జీలను ఖరారు చేసింది. ఇవి రూ.7,500 నుంచి రూ.18,000 దాకా ఉన్నాయి. సంక్షోభం ముగిసేదాకా ఇవే చార్జీలు అమల్లో ఉంటాయని ఒక ప్రకటనలో తేల్చిచెప్పింది. టికెట్లను విమానయాన సంస్థల అధికారిక వెబ్‌సైట్ నుంచి కొనుగోలు చేసినా లేక ప్రైవేట్ సంస్థల ఆన్‌లైన్ వేదికల నుంచి కొనుగోలు చేసినా ఈ చార్జీలనే వసూలు చేయాలని ఆదేశించింది. యూజర్ డెవలప్‌మెంట్ ఫీజు(యూడీఎఫ్), ప్యాసింజర్ సర్వీసు ఫీజు(పీఎస్ఎఫ్), టిక్కెట్లపై పన్ను అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. బిజినెస్ క్లాస్ ప్రయాణాలు, ఉడాన్ విమానాలకు ఈ చార్జీల నియంత్రణ వర్తించదని పౌర విమానయాన శాఖ వెల్లడించింది. కేవలం ఆదేశాలతో సరిపెట్టకుండా విమాన చార్జీల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లు, ఎయిర్‌లైన్స్ డేటాను రియల్ టైంలో గమనిస్తామని పేర్కొంది. ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా.. ప్రజా ప్రయోజనాల దష్ట్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

నేడు రాత్రి 8 గంటల్లోగా రీఫండ్ చేయండి

రద్దయిన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు టికెట్ల రుసుమును తిరిగి చెల్లించే ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని ఇండిగోను పౌర విమానయాన శాఖ ఆదేశించింది. టికెట్ రీఫండ్ ఆదివారం రాత్రి 8 గంటల్లోగా పూర్తి కావాలని తేల్చిచెప్పింది. రీఫండ్ విషయంలో ఆదేశాలు పాటించకపోయినా, ఆలస్యం చేసినా చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని శనివారం ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. రీషెడ్యూలింగ్ విమానాల విషయంలో ప్రయాణికుల నుంచి అదనంగా చార్జీలు వసూలు చేయకూడదని సూచించింది. ప్రయాణికులకు సహకరించడానికి ప్రత్యేకంగా రీఫండ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇండిగోను ఆదేశించింది. సాధారణ పరిస్థితులు నెలకొనేదాకా ఈ కేంద్రాలను కొనసాగించాలని వెల్లడించింది. ఒకవేళ ప్రయాణికుల నుంచి బ్యాగేజీ తీసుకొని ఉంటే రెండు రోజుల్లోగా తిరిగి అందజేయాలని పేర్కొంది. నిబంధనల ప్రకారం అవసరమైన చోట ప్రయాణికులకు పరిహారం అందించాలని వెల్లడించింది. ప్రస్తుత సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులు, దివ్యాంగులైన ప్రయాణికులు, విద్యార్థులు, రోగులు, అత్యవసర ప్రయాణం అవసరమయ్యే వారందరికీ సరైన సౌకర్యాలు కల్పించడానికి పర్యవేక్షణ యంత్రాంగాలను బలోపేతం చేసినట్లు తెలిపింది.

ఇండిగో సీఈఓపై వేటు పడుతుందా!

దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికుల ఆగచాట్లకు కారణమైన ఇండిగో విమానాల రద్దు వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్‌బెర్స్ అలసత్వమే ఈ సంక్షోభానికి దారి తీసినట్లు భావిస్తోంది. ఆయనపై వేటు వేయాలని దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇండిగో సీఈఓ పదవి నుంచి పీటర్‌ను అతి త్వరలోనే తప్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

సీఈవోకు డీజీసీఏ షోకాజ్ నోటీస్

ఇండిగోతో తలెత్తిన సంక్షోభం, విమానాల రాకపోకలకు అంతరాయం కలగడంపై వివరణ ఇవ్వాలని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) శనివారం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. 'పెద్ద సంఖ్యలో విమానాల రద్దుకు విపరీతమైన నిర్వహణా వైఫల్యాలు, ప్రణాళికా లోపమే కారణమని భావిస్తున్నాం. సీఈవోగా మీరు, సంస్థ సమర్థ నిర్వహణకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అయితే, కార్యకలాపాల నిర్వహణ, ముందు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ప్రయాణికులకు సౌకర్యాలను కల్పించడమనే విధి నిర్వహణలో విఫలమయ్యారు'అని నోటీసులో పేర్కొంది. ఎఫ్‌డీటీఎల్ (ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్స్)ను సజావుగా అమలు చేయడానికి, సవరించిన నిబంధనలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లను చేయకపోవడమే అంతరాయాలకు ప్రధాన కారణమని భావిస్తున్నట్లు తెలిపింది. దీనిపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఎల్బర్స్‌ను ఆదేశించింది.

రీఫండ్‌కు అధిక ప్రాధాన్యం: ఇండిగో

పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని ఇండిగో శనివారం వెల్లడించింది. శుక్రవారంతో పోలిస్తే రద్దయిన విమానాల సంఖ్య శనివారం తగ్గినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. 850 కంటే తక్కువ విమానాలే రద్దయ్యాయని తెలిపింది. టికెట్ రీఫండ్ విషయంలో ప్రయాణికులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. రీఫండ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, టికెట్ల చార్జీలు కచ్చితంగా తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది. ఇందుకోసం వెబ్‌సైట్ లేదా కస్టమర్ సపోర్ట్ టీమ్‌ను సంప్రదించాలని సూచించింది. మరికొద్ది రోజుల్లోనే ఇబ్బందులు తొలగిపోతాయని వెల్లడించింది. విమానాల షెడ్యూళ్లలో స్థిరీకరణ, ఆలస్యాన్ని తగ్గించడం, ప్రయాణికులకు సహకరించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని ఇండిగో తెలియజేసింది.

ప్రయాణికుల కోసం ప్రత్యేక రైళ్లు

ఇండిగో విమానాల రద్దు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చడానికి 84 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వేశాఖ శనివారం ప్రకటించింది. దేశమంతటా అన్ని జోన్లలో ఈ రైళ్లను ప్రారంభించినట్లు తెలియజేసింది. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పట్నా, హౌరా తదితర నగరాల మధ్య రైళ్లు ప్రారంభమయ్యాయని వివరించింది. ఇవి 104 ట్రిప్పులు నడుస్తాయని పేర్కొంది. ప్రయాణికుల అవసరాలను బట్టి ప్రత్యేక రైళ్ల సంఖ్య, ట్రిప్పుల సంఖ్యను మరింత పెంచనున్నట్లు వెల్లడించింది. లక్షలాది మందిని వారి గమ్యస్థానాలకు చేరవేయడానికి అన్ని ఏర్పాట్లూ చేశామని రైల్వే బోర్డు ఉన్నతాధికారి దిలీప్ కుమార్ తెలిపారు. ప్రత్యేక రైళ్ల వివరాలు, రాకపోకల సమయాన్ని అన్ని ఎయిర్‌పోర్టుల్లో ప్రదర్శిస్తున్నారు.

పెళ్లిళ్లకు వెళ్లలేక!

- బంధుమిత్రుల ప్రయాణాలు రద్దు
- వేడుకను అందుకోలేక అగచాట్లు
- ఇండిగో సంస్థకు శాపనార్థాలు

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందని సామెత. ఇండిగో దేశీయ విమాన సర్వీసుల నిలిపివేత తాలూకు సంక్షోభం నిజంగానే ఎన్నెన్నో పెళ్లిళ్లను నిజంగానే చావుదెబ్బ తీస్తోంది. పెళ్లి అంటేనే చెప్పలేనన్ని పనులుంటాయి. నెలల తరబడి ప్లానింగ్ చేసినా అంతా సజావుగా ముగిసేదాకా పెళ్లంటే ఇరు పక్షాలకూ కత్తిమీద సాము తరహా వ్యవహారమే. అలాంటిది, ఇండిగో దేశీయ విమాన సేవల సంక్షోభం కారణంగా నవ దంపతులు ఏకంగా తమ సొంత పెళ్లి విందు వేదికకే చేరుకోలేక చివరికి వర్చ్యువల్‌గా హాజరు కావాల్సిన విచిత్రమైన పరిస్థితి తలెత్తడం తెలిసిందే. ఈ సీజన్‌లో, అంటే నవంబర్ 1 నుంచి డిసెంబర్ 15 నడుమ దేశవ్యాప్తంగా ఏకంగా 46 లక్షల పెళ్లిళ్లు జరుగుతున్నట్టు అంచనా. అలాంటి సీజన్ మంచి పీక్‌లో ఉండగా ఇండిగో విమాన సేవల అంతరాయం పెళ్లిళ్లపై గట్టి ప్రభావమే చూపుతోంది. ఆ దెబ్బకు కొన్ని వందల పెళ్లిళ్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

బ్యాచిలర్స్ పార్టీ గోవిందా

ముంబైకి చెందిన వర్షా అగర్వాల్‌కు వచ్చే జనవరిలో పెళ్లి జరగనుంది. ఈలోపు తన బెస్ట్ ఫ్రెండ్స్ ఆరుగురికి కోల్‌కతాలో ఘనంగా బ్యాచిలర్స్ పార్టీ ఇవ్వాలని అంతా పక్కాగా ప్లాన్ చేసుకుంది. తను ముంబై నుంచి ఎయిరిండియా విమానంలో ముందుగానే కోల్‌కతా చేరుకుని వారికోసం ఎదురు చూడసాగింది. కానీ ఢిల్లీ, హైదరాబాద్ నుంచి రావాల్సిన తన ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ కాస్తా కర్మ కాలి ఇండిగోలో టికెట్లు బుక్ చేసుకున్నారు. తెలియక వారు చేసిన ఈ ఒక్క పొరపాటు చివరికి బ్యాచిలర్స్ పార్టీకే పురిట్లోనే సంధి కొట్టింది. ఢిల్లీ నుంచి వరుసగా రెండు రోజుల పాటు కోల్‌కతాకు ఇండిగో తన విమాన సర్వీసులన్నింటినీ రద్దు చేసేసింది. దాంతో ఒక స్నేహితురాలితో పాటు వర్షా కూడా హతాశురాలైంది. ఇక హైదరాబాద్‌నుంచి రావాల్సిన మిత్రురాలిది మరో వ్యథ. ఆమె సకాలానికి విమానాశ్రయానికి చేరుకున్నా డిస్‌ప్లే బోర్డుపై ఎంతకూ కోల్‌కతా విమానం జాడేకన్పించని పరిస్థితి. ఇండిగో సిబ్బంది నుంచి కూడా అరకొర సమాచారమే. చివరికి విమానం ఆలస్యమన్నారు. అలా రెండు మూడుసార్లు జరిగి ఐదారు గంటలు గడిచాక, విమానం రద్దయిందంటూ చావు కబురు చల్లగా చెప్పారు. ''చివరికి నా బ్యాచిలర్స్ పార్టీని ఒకే ఒక్క ఫ్రెండ్‌తో ఏదో అయిందనిపించి ముంబై తిరిగొచ్చా. ఇండిగో నాకు మర్చిపోలేని చేదు అనుభవం మిగిల్చింది''అంటూ మండిపడుతోంది వర్షా. జనవరిలో పుణేలో జరిగే తన పెళ్లికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండిగో సేవలను నమ్ముకునేది లేదని తెగేసి చెబుతోంది. వీలైతే అసలు జీవితంలో ఎన్నడూ ఇండిగో విమానమే ఎక్కబోనని కూడా అంటోంది!

రేడియో ఆరెంజ్‌లో ఆర్‌జేగా చేసే గౌరిదీ అలాంటి వ్యథే. ఆఫీసు వ్యవహారంతో పాటు సన్నిహితుల్లో ఒకరు పెళ్లికి కూడా వెళ్లొచ్చని ఇండిగో విమానంలో టికెట్ బుక్ చేసుకుందామె. కానీ తీరా చూస్తే అది కాస్తా చివరి నిమిషంలో రద్దయింది. అది కూడా తాను విమానాశ్రయానికి చేరుకున్నాక ఇండిగో సిబ్బంది చాలాసేపటికి తీరిగ్గా వెల్లడించారు. తొలుత విమానం ఆలస్యమైందంటూ రెండుమూడు సార్లు దాటవేస్తూ వచ్చారు.

బెస్ట్ ఫ్రెండ్ పెళ్లి!

సిలిగురికి చెందిన వ్యాపారవేత్త అనీశ్ సింఘానియాది కూడా ఇలాంటి బాధే. ఇండిగో నిర్వాకం వల్ల ఏకంగా తన బెస్ట్ ఫ్రెండ్ పెళ్లికే వెళ్లలేకపోయానంటూ వాపోతున్నారాయన. ''డిసెంబర్ 4న ముంబై వెళ్లేందుకు ఇండిగోను నమ్ముకున్నా. తీరా చూస్తే ఆ సంస్థ కాస్తా నన్ను నట్టేట ముంచి చేతులు దులుపుకుంది. పోనీ ఇతర సంస్థల విమానాల్లో వెళ్దామంటే అవి కూడా ఈ దుస్థితిని వీలైనంతగా సొమ్ము చేసుకుని నా ఆశలపై నీళ్లుజల్లాయి. పదేసి రెట్లు పెరిగిన విమాన ధరలు చెల్లించలేక అసలు ప్రయాణమే మానుకున్నా. ఇండిగోకు నాలాంటివారి ఉసురు తగిలి తీరుతుంది''అంటూ శాపనార్థాలు పెడుతున్నారు అనీశ్.

దౌత్యాధికారికీ తప్పని తిప్పలు

సాధారణ దేశీయ ప్రయాణికులకు మాత్రమే కాదు, భారత్‌లో సింగపూర్ హైకమిషనర్ సైమన్ వాంగ్‌కూ ఇలాంటి చేదు అనుభవాన్నే రుచిచూపింది ఇండిగో. తన దౌత్య సిబ్బందిలో ఒకరి పెళ్లి నిమిత్తం ఢిల్లీ నుంచి దేవగఢ్‌కు ఇండిగోలో టికెట్ బుక్ చేసుకున్నారాయన. ''ఆ పొరపాటు చేసినందుకు ప్రయాణం రద్దై ఏమీ చేయలేక తీరని బాధకు లోనైన వేలాది మంది ఇండిగో ప్రయాణికుల్లో నేనూ ఒకనిగా మిగిలాను. నా కొలీగ్‌కు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడం మినహా ఇంకేం చేయగలను?''అంటూ ఎక్స్‌లో వాపోయారాయన!

– సాక్షి, నేషనల్ డెస్క్

బానిస మనస్తత్వం ఇంకెన్నాళ్లు?

న్యూఢిల్లీ: మన మెదళ్లలో ఇంకిపోయిన బానిస మనస్తత్వాన్ని రాబోయే పదేళ్లలో పూర్తిగా వదిలించుకోవాలని దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధిలో దేశం పనితీరును 'హిందూ రేట్ ఆఫ్ గ్రోత్'గా అభివర్ణిస్తూ మన భారతీయ నాగరికతకు మచ్చతెచ్చే కుట్రలు చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీ శనివారం ఢిల్లీలో హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభాలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నప్పటికీ మనదేశం గొప్ప ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తోందని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ మన ప్రగతి ప్రయాణం ఎక్కడా ఆగడం లేదని హర్షం వ్యక్తంచేశారు. భారత్ కొత్త చరిత్రను లిఖిస్తోందని ఉద్ఘాటించారు. ఆత్మవిశ్వాసం లేకపోతే ఏ దేశం కూడా ముందుకు సాగలేదని తేల్చిచెప్పారు. నేడు అన్ని రంగాల్లో వలసవాద మనస్తత్వాన్ని క్రమంగా వదిలించుకుంటున్నామని వివరించారు. స్వశక్తి, స్వయంకృషితో ఎన్నో ఘనతలు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు స్పష్టంచేశారు. 'అభివృద్ధి చెందిన భారత్' అనే లక్ష్య సాధనకు వలసవాద, బానిస మనస్తత్వం పెద్ద అడ్డంకిగా మారిందన్నారు. అందుకే ఆ మనస్తత్వం నుంచి పూర్తిగా విముక్తి చెందే దిశగా మన దేశం అడుగులు వేస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఇండియాను ప్రపంచ దేశాలు 'గ్లోబల్ గ్రోత్ ఇంజిన్'గా గుర్తిస్తున్నప్పటికీ కొందరు మాత్రం ఆ ఘనతను దేశానికి గర్వకారణంగా భావించడం లేదన్నారు. బానిస మనస్తత్వమే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

రాబోయే పదేళ్లలో పూర్తిగా వదిలించుకోవాలి

- 8.2% వృద్ధి సామాన్య విషయం కాదు
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మనమే గ్రోత్ డ్రైవర్
- హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మోదీ వెల్లడి



ప్రతి అంశంపైనా మత ముద్ర

''మన దేశం రెండు శాతం, మూడు శాతం ఆర్థిక వృద్ధి కూడా సాధించలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో హిందూ రేట్ ఆఫ్ గ్రోత్ అనే మాట పుట్టించారు. ఆర్థిక ప్రగతిని ప్రజల విశ్వాసంతో ముడిపెట్టారు. మన సమాజాన్ని పేదరికానికి పర్యాయపదంగా మార్చారు. హిందూ నాగరికతకు సంబంధించిన పరిణామాల వల్లనే ఆర్థిక ప్రగతి జరగడం లేదని నిందించారు. పుస్తకాల్లో, పరిశోధన గ్రంథాల్లో హిందూ రేట్ ఆఫ్ గ్రోత్‌ను చేర్చారు. కుహన మేధావులు నేడు ప్రతి అంశాన్నీ మతం దృష్టితో చూస్తున్నారు. మత ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు మాపై నిందలు వేస్తున్న మేధావులు గత ప్రభుత్వాల హయాంలో నమోదైన తక్కువ వృద్ధిరేటు గురించి మాట్లాడడం లేదు. దేశంలో బానిస మనస్తత్వం అనే విత్తనాలు నాటిన మెకాలే విధానానికి 2035 నాటికి 200 ఏళ్లు పూర్తవుతాయి. అంటే మరో పదేళ్లు మిగిలి ఉన్నాయి. ఈ పదేళ్లలో బానిస మనస్తత్వం నుంచి దేశానికి పూర్తిగా విముక్తి కల్పించాలి.

మౌలిక మార్పునకు ప్రతీక

ఆర్థిక వృద్ధితో మనకు తిరుగులేదు. అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం మన బలం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి సాధించాం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మనమే గ్రోత్ డ్రైవర్. ప్రపంచ వృద్ధి రేటు 3 శాతమే ఉంది. జీ7 దేశాల సగటు వృద్ధిరేటు 1.5 శాతమే. ఇలాంటి పరిస్థితుల్లో మనం 8.2 శాతం వృద్ధిరేటు సాధించడం సామాన్య విషయం కాదు. ఇది కేవలం అంకెలకు సంబంధించిన సంగతి కాదు. గత పదేళ్లలో మనం తీసుకొచ్చిన మౌలిక మార్పునకు ప్రతీక'' అని ప్రధాని మోదీ వివరించారు.

గాంధీజీ విగ్రహం మినియేచర్

లండన్‌లో వేలానికి సిద్ధం

లండన్: సెంట్రల్ లండన్ స్క్వేర్‌లో ఉన్న మహాత్మా గాంధీ ప్రఖ్యాత శిల్పం మినియేచర్ మోడల్ వచ్చే వారం ఇంగ్లండ్‌లో వేలానికి రానుంది. దీని ధర 6 వేల నుంచి 8 వేల పౌండ్లు, అంటే సుమారుగా రూ.6.27 లక్షల నుంచి రూ.8.36 లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. 27 సెంటీమీటర్ల ఎత్తుండే ఈ కాంస్య మినియేచర్ విగ్రహం, 1968లో లండన్‌లోని బ్లూమ్స్‌బరీలోని టావిస్టాక్ స్క్వేర్‌లో నెలకొల్పిన విగ్రహానికి ప్రతిరూపంగా చెబుతున్నారు. గాంధీజీ లా చదువుకున్న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ టావిస్టాక్ స్క్వేర్‌కు సమీపంలోనే ఉంటుంది. ఈ విగ్రహాన్ని పోలెండ్ శిల్పి ఫ్రెడ్డా బ్రిలియంట్ రూపొందించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఈ విగ్రహంపై కొందరు జాతి విద్వేష రాతలు రాశారు. విగ్రహాన్ని తిరిగి శుభ్రంగా మార్చి అక్టోబర్ 2వ తేదీన జరిగిన గాంధీ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. వాస్తవానికి ఫ్రెడ్డా బ్రిలియంట్‌కు 1949లోనే మహాత్మాగాంధీ విగ్రహాన్ని రూపొందించాలనే ఆలోచన వచ్చింది. అయితే, 1960ల్లో అది వాస్తవ రూపం దాల్చింది. గాంధీజీ కూర్చున్న భంగిమ, నడుస్తున్నట్లుగా, కూర్చున్నట్లుగా ఉన్న భంగిమలను ఫ్రెడ్డా ఎంచుకున్నారు. ఇందులో సంప్రదాయబద్ధంగా, అందరి మనస్సులకూ హత్తుకుపోయేలా చిన్నదైన టావిస్టాక్ స్క్వేర్‌కు సరిపోయే చిన్న విగ్రహాన్ని రూపొందించాలని చివరిగా నిర్ణయించుకున్నారని ఈ వేలం తలపెట్టిన వూలీ అండ్ వాలిస్ సంస్థ పేర్కొంది. ఈ విగ్రహాన్ని రూపొందించడం అయ్యాక మినీయేచర్ కూడా తయారు చేయడం ఆమెకు అలవాటు. అలా మొదటిసారిగా తయారు చేసిన రెండు విగ్రహాల్లో తాజాగా వేలంపాటకు వచ్చిన విగ్రహముంది. రెండో మినియేచర్‌ను ఓ ఔత్సాహికుడు 2019లో చేపట్టిన వేలంలో 65 వేల పౌండ్లకు కొనుగోలు చేశారు. అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందిన ఫ్రెడ్డా శిల్పాలలో ప్రముఖమైన కళాఖండాన్ని సొంతం చేసుకునే అరుదైన అవకాశమిదని వూలీ అండ్ వాలిస్ సంస్థ తెలిపింది.

అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

- పార్లమెంట్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం
- హాజరైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్

న్యూఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన 69వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రేరణ స్థల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు హాజరై బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు పుష్పాంజలి ఘటించారు. 'మహా పరినిర్వాణ్ దివస్ సందర్భంగా భారత రత్న, మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్‌కు సవినయంగా నివాళులర్పిస్తున్నాను'అని ఉపరాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. 'డాక్టర్ అంబేడ్కర్ దార్శనికత కలిగిన నేత, న్యాయం, సమానత్వం కోసం ఆయన ఎంతో అంకితభావంతో పనిచేశారు'అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

చైత్యభూమిపై పూలజల్లు

మహా పరినిర్వాణ్ దినాన్ని పురస్కరించుకుని ముంబైలోని దాదర్ ప్రాంతంలో ఉన్న డాక్టర్ అంబేడ్కర్ మెమోరియల్ చైత్యభూమి వద్దకు శనివారం వేలాదిగా తరలివచ్చారు. అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎంసీ ఫొటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించింది. చైత్యభూమిపై హెలికాప్టర్ ద్వారా పూలజల్లు కురిపించారు. భారత రాజ్యాంగం ప్రతులను పంచిపెట్టారు. బీఎంసీ ఈ కార్యక్రమం కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టింది.

ప్రేరణస్థల్ వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, మంత్రి రిజిజు

భారత్‌కు 40 వేల ఎల్‌ఎంజీలు

కొత్త తరం కార్బైన్ తుపాకులు కూడా..

అర్బెల్‌పై కొనసాగుతున్న చర్చలు

ఇజ్రాయెల్ రక్షణ సంస్థ ప్రకటన

జెరూసలేం: భారత్‌కు సుమారు 1.70 లక్షల కొత్త తరం కార్బైన్ తుపాకులను అందజేసేందుకు ఉద్దేశించిన ఒప్పందం తుది దశలో ఉందని ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ రంగ సంస్థ తెలిపింది. అదేవిధంగా, వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు మొదటి విడతగా 40 వేల లైట్ మెషీన్ గన్స్(ఎల్‌ఎంజీ)ను అందజేయనున్నట్లు శనివారం ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్(ఐడబ్ల్యూఐ) సీఈవో షుకి ష్వార్జ్ తెలిపారు. తాము తయారు చేసే పిస్టళ్లు, రైఫిళ్లు, మెషీన్ గన్స్ తదితర ఉత్పత్తులను విక్రయించేందుకు భారత హోంశాఖ సంబంధిత విభాగాలతో జరుపుతున్న సంప్రదింపులు వివిధ దశల్లో ఉన్నాయని కూడా ఆయన చెప్పారు. 'గతేడాది కుదిరిన ఒప్పందంలో మూడు కీలకమైన అంశాలున్నాయి. ఇందులో మొదటిది 40 వేల ఎల్‌ఎంజీలను అందించడం ఉంది. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను పొందాం. ఉత్పత్తిని ఇప్పటికే మొదలుపెట్టాం. త్వరలోనే వీటిని అందజేస్తాం'అని ఓ ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. 'ఐదేళ్లలో మొత్తం 1.70 లక్షల తుపాకులను అందజేయాల్సి ఉంది. అయితే, మేం వాటిని అంతకు ముందుగానే పూర్తిగా సరఫరా చేస్తాం'అని ప్రకటించారు. 'ఒప్పందంలోని రెండో కార్యక్రమం సీక్యూబీ(క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్) కార్బైన్స్‌కు సంబంధించింది. ఈ బిడ్డింగ్‌లో మాతో భారత్ ఫోర్జ్ పోటీ పడుతోంది. కాంట్రాక్టులో 40 శాతం మేర అదానీ గ్రూప్‌లోని పీఎల్ఆర్ సిస్టమ్స్, మిగతావి భారత్ ఫోర్జ్ అందించేందుకు సిద్ధమయ్యాం. దీనిపై నెల రోజుల్లో తుది ఒప్పందం కుదిరే అవకాశముంది'అని ష్వార్జ్ తెలిపారు. అర్బెల్ సాంకేతికతను భారత్ ఆర్మీకి అందించే విషయంలో చర్చలు తొలి దశలో ఉన్నాయన్నారు. అర్బెల్ టెక్నాలజీ మొట్టమొదటి కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ. సంక్లిష్ట అల్గారిథమ్‌ను ఉపయోగించుకుంటూ ఫలానా సైనికుడు టార్గెట్ అవునా కాదా అని నిర్ణయించడంతోపాటు ఆటోమేటిక్‌గా వెంటనే గురితప్పకుండా కాల్పులు కూడా జరుపుతుంది. చర్చలు సఫలమైన పక్షంలో..భారత్‌తో కలిసి అర్బెల్ ఉత్పత్తిని మొదలుపెడతామన్నారు. 'మేకిన్ ఇండియా'నినాదానికి మద్దతుగా నిలిచిన మొదటి కంపెనీల్లో తాము కూడా ఉన్నామన్నారు. ఇందులో భాగంగా వివిధ రకాలైన ఆయుధ వ్యవస్థలను భారత్‌లోనే ఉత్పత్తి చేస్తున్నట్లు ఆయన వివరించారు. అదానీ గ్రూప్‌లోని పీఎల్ఆర్ సిస్టమ్స్‌తో కలిసి తేలికపాటి ఆయుధాల ఉత్పత్తిపై దృష్టి పెట్టామన్నారు.

జనవరిలో 9వ విడత 'పరీక్షా పే చర్చ'

సాక్షి, న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించే 'పరీక్షా పే చర్చ'కార్యక్రమం తొమ్మిదో విడత షెడ్యూల్ ఖరారైంది. 2026 జనవరిలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యా శాఖ శనివారం తెలిపింది. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించి, పరీక్షలను ఒక ఉత్సవంలా భావించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి గల వారి ఎంపిక కోసం ఆన్‌లైన్ ద్వారా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను ఇన్నోవేట్ ఇండియా వన్ అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. డిసెంబర్ 1న ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు 2026 జనవరి 11 వరకు కొనసాగుతాయి. 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొనవచ్చు. బహుళ ఐచ్ఛిక ప్రశ్నల రూపంలో ఈ ఆన్‌లైన్ పోటీ ఉంటుంది. పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తారు.

రికార్డు స్థాయి భాగస్వామ్యం

2025 ఫిబ్రవరిలో జరిగిన 8వ విడత 'పరీక్షా పే చర్చ'కు రికార్డు స్థాయిలో 3.56 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డుగా నమోదైందని విద్యా శాఖ పేర్కొంది. 2018లో కేవలం 22 వేల మందితో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ప్రస్తుతం కోట్లాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తోందని అధికారులు తెలిపారు.

సూడాన్‌లో ఆగని రక్తపాతం

డ్రోన్ దాడిలో 33 మంది చిన్నారులు సహా 50 మంది మృతి

కైరో: సూడాన్‌లో ఆర్మీ, పారా మిలటరీ బలగాల మధ్య రెండేళ్లుగా కొనసాగుతున్న ఆధిపత్య పోరు చిన్నారులను కూడా బలి తీసుకుంటోంది. తాజాగా, గురువారం దక్షిణ కొర్డొఫాన్ రాష్ట్రంలోని కలోగీ పట్టణంలో కిండర్‌గార్టన్‌పై పారా మిలటరీ బలగాలు జరిపిన డ్రోన్ దాడిలో కనీసం 50 మంది చనిపోగా వీరిలో 33 మంది చిన్నారులులేనని సూడాన్ డాక్టర్స్ నెట్‌వర్క్ అనే సంస్థ తెలిపింది. మృతుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందని పేర్కొంది. అయితే, సమాచార వ్యవస్థలను స్తంభింపజేయడంతో కచ్చితమైన వివరాలు తెలియడం లేదందని. క్షతగాత్రులకు వైద్య సిబ్బంది చికిత్స చేస్తున్నారని తెలిపింది. స్కూల్‌లో ఉండగా చిన్నారులను చంపడం చిన్నారుల హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడమేనని యూనిసెఫ్ సూడాన్ ప్రతినిధి షెల్డన్ యెట్ పేర్కొన్నారు. సంక్షోభాలకు చిన్నారులను బలి చేయడం తగదన్నారు. చమురు నిక్షేపాలున్న కొర్డొఫాన్‌పై ఆధిపత్యం కోసం ఆర్మీ, పారామిలటరీ బలగాల మధ్య గత కొన్ని వారాలుగా తీవ్ర పోరు సాగుతోంది.

సాక్షి
గుంటూరు
ఆదివారం । 7 । డిసెంబర్ । 2025

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 1109 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 3400 క్యూసెక్కులు వదులుతున్నారు. నిల్వ 43.9865 టీఎంసీలు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 578.40 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 50,659 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



నిమ్మకాయల ధరలు

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1800, గరిష్ట ధర రూ.2400, మోడల్ ధర రూ.2100 వరకు పలికింది.

మళ్లీ భూ సమీకరణ పిడుగు

- ఏడు గ్రామాల రైతుల నుంచి 16,666.57 ఎకరాల సమీకరణకు సన్నద్ధం
- దీనికి 3,828 ఎకరాల ప్రభుత్వ భూములు అదనం
- రెండు విడతల బాధిత రైతులకు తప్పని తీవ్ర అసంతృప్తి
- విజ్ఞప్తులను పక్కనపెట్టి హడావుడిగా సమీకరణకు చంద్రబాబు సర్కారు

రాజధాని పేరుతో అన్నదాతలపై మరోసారి భూ సమీకరణ పిడుగు పడింది. నిన్న మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో పూలింగ్ పేరుతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా అలజడి రేగింది. మరో ఏడు గ్రామాల్లో రైతులు, రైతు కూలీలు రోడ్డున పడనున్నారు.



సాక్షి ప్రతినిధి, గుంటూరు : తొలివిడతలో తీసుకున్న 33 వేల ఎకరాలతో ప్రపంచాన్ని తలదన్నే రాజధానిని నిర్మిస్తానని చెప్పిన చంద్రబాబు సింగపూర్ మాస్టర్ ప్లాన్ పేరుతో రోడ్ మ్యాప్‌లను రూపొందించి నానా హడావుడి చేశారు. అద్భుతాలు సృష్టిస్తానని చెప్పిన బాబు అమరావతి అభివృద్ధి చెందాలంటే పెద్ద ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ సిటీ వంటివి రావాలంటూ మరో విడత భూ సమీకరణ అన్నారు. దీంతో బాబును నమ్మి తొలివిడతలో రైతులు ఇచ్చిన భూముల ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. నిన్న మొన్నటి వరకు పరిధి ఇక్కడి వరకే అని గుర్తించి ఎన్‌ఆర్‌ఐలు, బడా బాబులు రాజధాని ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడలేదు. గజం రూ.75 వేల వరకు కొన్ని ప్రాంతాలలో పలికిందంటే ఆశ్చర్యం లేదు. కానీ ఇప్పుడు కొనుగోలుదారులకు కూడా ఏమీ పాలుపోని పరిస్థితి నెలకొంది.

నట్టేట ముంచేలా

ఇప్పుడు ఇంకో విడత ఉందంటూ మంత్రి నారాయణ బహిరంగ ప్రకటనలు చేయడం, లీకులివ్వడం ప్రారంభించడంతో రైతులు, రైతు జేఏసీ ప్రతినిధులు, ఈ ప్రాంత వాసుల పరిస్థితి మరీ అధ్వానంగా తయారైంది. ఇచ్చిన భూములు అభివృద్ధి చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తే తాము లబ్ధి పొందవచ్చని ఆశిస్తుంటే మాకు తోడు మరో ఏడు గ్రామాలను చేర్చితే మా పరిస్థితి ఏంటని మండిపడుతున్నారు. భూములిచ్చి 10 సంవత్సరాలు దాటింది. ఇంతవరకూ రిటర్నబుల్ ప్లాట్లు కాగితాలపైనే తప్ప భౌతికంగా ఎక్కడున్నాయో తెలియదు. కొంతమందికి రిజిస్ట్రేషన్లు చేయలేదు, చేసిన వారికి బ్యాంకులు రుణాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. భూములను అభివృద్ధి చేసి రైతులను ఆదుకోకుండా ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎందుకు చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రైతు జేఏసీ పేరుతో గోడు వెళ్లబోసుకుందామంటే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. నిరసన తెలపడంతో త్రీమెన్ కమిటీ వేసి హడావుడిగా సమావేశం ఏర్పాటు చేశారు. అన్నీ విన్నా ఎన్ని సమస్యలు పరిష్కరిస్తారనేది తెలియడం లేదు.

జిల్లాల వారీగా పరిస్థితి ఇదీ...

పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని రెండు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాలను రైతుల నుంచి సమీకరిస్తారు. మరో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా విస్తరణకు వినియోగించుకోనున్నారు. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని నాలుగు గ్రామాల నుంచి 9,616 ఎకరాల భూమిని సమీకరిస్తారు. ఇందులో 7,465 ఎకరాలు రైతుల పట్టా భూములు, 97 ఎకరాలు అసైన్డ్ భూములు, 2,054.23 ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయి. గుంటూరు జిల్లాలో 10,878 ఎకరాల భూమిని సమీకరిస్తుండగా, అందులో 9,097 ఎకరాలు రైతులకు చెందిన పట్టా భూములు, 7.01 ఎకరాలు అసైన్డ్ భూములు, 1,774.07 ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయి. గ్రామ సభల్లో పలువురు రైతులు దీనిని వ్యతిరేకించారు. తొలివిడత బాధిత 29 గ్రామాల రైతుల్లో కూడా అసంతృప్తి వ్యక్తమవుతోంది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా భూముల సమీకరణ చేయనున్నారు. యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ ల్యాండ్, కర్లపూడి లేమల్లే గ్రామంలో 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్ ల్యాండ్ సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7 గ్రామాల్లో కలిపి పట్టా భూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్‌డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మంత్రి నారాయణ పల్నాడు జిల్లాలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

కమిటీతో మేలు జరిగేనా?

తొలివిడతలో భూములిచ్చిన వారికి ప్రధానంగా గ్రామ కంఠాల నిర్ధారణ, రిటర్నబుల్ ప్లాట్లు వీధిపోటు, వీధి శూల, జరీబు ప్యాకేజీ నిర్ధారణ వంటివి గత 10 సంవత్సరాలుగా తీరని సమస్యగానే మిగిలిపోయాయి. వీటిపై ఇటీవల కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన త్రీమెన్ కమిటీ సమావేశంలో రైతులు గళమెత్తారు. అన్నీ విన్న కమిటీ ఆయా సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పింది. కానీ ఆచరణలో అది సాధ్యపడదని రైతులు చెబుతున్నారు. ఈలోగా రెండో విడత భూసమీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. చంద్రబాబు మాటపై తొలి విడతకు ఆనాడు రైతులు అంగీకరించగా ఇప్పుడు రెండో విడతపై మాత్రం బాధితులు గుర్రుమంటున్నారు.

సమీకరణకు మేం పూర్తిగా వ్యతిరేకం

అదనపు భూ సమీకరణ పేరుతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారంలా విస్తరించడానికి మేం వ్యతిరేకం. రాయపూడిలో మా కుటుంబంతో పాటు బంధువులు చాలామంది రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చాం. అప్పట్లో చెప్పింది వేరు, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్నది వేరు. 10 సంవత్సరాలుగా మాతో ఆడుకుంటారనుకుంటే ఒక్క సెంటు కూడా ఇచ్చేవాళ్లం కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యల వలన రాజధానిలో భూములకు ధరలు పూర్తిగా పడిపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. లేదంటే రాజధాని రైతులు త్వరలో తిరగబడి సత్తా చూపడం ఖాయం.

– చిలకా విజయ్ కుమార్, రాయపూడి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

ముందే చెప్పి ఉంటే ఆలోచించే వాళ్లం

పూలింగ్‌పై ప్రభుత్వం నాడు చెప్పిందొకటి నేడు చేసేదొకటిగా ఉంది. అప్పుడు 33 వేల ఎకరాల్లో అద్భుతమైన రాజధాని నిర్మిస్తామని చెప్పి, ఇప్పుడు మళ్ళీ అదనపు భూ సమీకరణ పేరుతో రెండో విడత, మూడో విడత కూడా ఉంటుందని మంత్రి నారాయణ వెల్లడించడం అనాలోచితం. అప్పుడే ఈ మాట చెప్పి సమీకరణ చేసి ఉంటే ఇవ్వాలో వద్దో ఆలోచించే వాళ్లమే కదా. అప్పుడు ప్రపంచాన్ని తలదన్నే రాజధాని అని ఇప్పుడు మున్సిపాలిటీ అనడంలో ఆంతర్యం ఏంటో ప్రభుత్వానికే తెలియాలి.

– కొప్పుల శేషగిరిరావు, దొండపాడు, రైతు

న్యూస్‌రీల్

కోటప్పకొండలో ప్రారంభమైన ఆరుద్రోత్సవ పూజలు

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి ఆరుద్రోత్సవం పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. శ్రీ మేధా దక్షిణామూర్తి మాలధారులు కొండకు చేరుకొని ఇరుముళ్ళు చెల్లించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి స్వామివారికి ఆరుద్రోత్సవ అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో డి.చంద్రశేఖరరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

పురాతన ఆలయాలకు నిధులు మంజూరు

యడ్లపాడు: మండలంలోని నాలుగు పురాతన ఆలయాలు అభివృద్ధి కానున్నాయి. పల్నాడు జిల్లాలోని 17 ఆలయాలకు రాష్ట్ర దేవదాయ శాఖ రూ.12.45 కోట్లు తాజాగా మంజూరు చేసింది. దీనిలో మండలంలోని మూడు గ్రామాల్లోని నాలుగు ఆలయాలకు రూ.289.56 కోట్లు నిధులు కేటాయింపు జరిగింది. దింతెనపాడు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.కోటి, దండేశ్వర స్వామి గుడికి రూ.83.33 లక్షలు, తిమ్మాపురం చంద్రమౌళేశ్వర స్వామి ఆలయానికి రూ.56.25లక్షలు, కొండవీడు శివాలయానికి రూ.50 లక్షలు నిధులు మంజూరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ నిధులకు స్థానిక ప్రజలు 33శాతం సొమ్మును జోడించి ఆయా పనులు చేపట్టాలని తెలిపారు. నిధులకు సంబంధించి పరిపాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

నదిలో శానిటేషన్ కార్యక్రమం

మాచవరం: కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో నీరు కలుషితం కావడంతో స్థానిక అధికారులు శనివారం శానిటేషన్ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీవో విష్ణు చిరంజీవి తెలిపారు. నది ఎగువ ప్రాంతాన రసాయన వ్యర్థాలు కలవడంతో నీరు కలుషితమై దుర్వాసన రావడం, నీరు ఆకుపచ్చ రంగులోకి మారడంతో పరివాహక ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా మండలంలోని రేగులగడ్డ , వెల్లంపల్లి, వేమవరం, గోవిందాపురం గ్రామ సమీప ప్రాంతాల్లో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ దుర్వాసన రావడం, నదిలో నీటిని పశువులు తాగడంతో రోగాల బారిన పడటం ప్రజలు ఇబ్బందులకు గురి కావడంతో అప్రమత్తమైన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు నదిలో నీటిని వాడుకోవద్దని తెలియజేశారు.

రక్తదానం చేసిన 'విట్' వర్సిటీ విద్యార్థులు



తాడికొండ/గుంటూరు మెడికల్: రాజధాని అమరావతిలోని 'విట్' యూనివర్సిటీ ఫౌండర్ డాక్టర్ విశ్వనాథన్ జన్మదినం సందర్భంగా శనివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. గుంటూరు మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. రక్తదాన శిబిరం ద్వారా విట్ విద్యార్థులు 449 యూనిట్ల రక్తాన్ని గుంటూరు జీజీహెచ్‌కు అందించినట్లు డాక్టర్ శ్రీధర్ వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, పార్టీ సమన్వయకర్తల అంతర్గత సమావేశం

కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలి

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు సాగుతోంది.

ఈ నెలలో నియోజకవర్గాల నుంచి జిల్లా కార్యాలయానికి, జిల్లా కార్యాలయం నుంచి కేంద్ర పార్టీ కార్యాలయానికి, కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి గవర్నర్‌కు సంతకాలు అందజేయనున్న విషయం విధితమే. ఈ క్రమంలో గుంటూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, తెనాలి సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్, తూర్పుసమన్వయకర్త షేక్ నూరిఫాతిమా, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్‌లతో అంతర్గత సమావేశం నిర్వహించారు. కోటి సంతకాల సేకరణ పూర్తి స్థాయిలో ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అంబటి మార్గనిర్దేశం చేశారు. ఈనెల 10న నియోజకవర్గ కేంద్రాల నుంచి భారీ ర్యాలీలతో సంతకాల సేకరణ పత్రాలు తీసుకొచ్చి జిల్లా కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 15న గుంటూరులో పార్టీ జిల్లా కార్యాలయం నుంచి లాడ్జి సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. ఏడు నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ జిల్లా, నగర, గ్రామ, మండల, నియోజకవర్గ నేతలు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే ప్రజాస్వామ్య వాదులు ఈనెల 10, 15 తేదీల్లో జరిగే ర్యాలీల్లో పాల్గొనాలని కోరారు.

కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, షేక్ గులాం రసూల్, మెట్టు వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ గడ్డపై మెరిసిన మన వినీల

గుంటూరు అతివకు 'మిసెస్ తెలుగు యూఎస్ఏ – 2026' తుది జాబితాలో స్థానం

ఏఎన్‌యూ (పెదకాకాని): యూఎస్ఏ మిసెస్ తెలుగు జాతీయ స్థాయి సౌందర్య పోటీ సంస్థ నిర్వహించిన 'మిసెస్ తెలుగు యూఎస్ఏ – 2026' పోటీల ఫైనలిస్టుల జాబితాలో మన గుంటూరు మహిళకు స్థానం లభించింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలతోపాటుగా విదేశాలలో ఉంటున్న వారూ ఇందులో పాల్గొన్నారు. 22 మంది తుది పోటీలకు ఎంపిక కాగా, వారిలో గుంటూరుకు చెందిన దొప్పలపూడి వినీల కూడా ఉన్నారు. ఆమెను ప్రవాసాంధ్రులు, పుర ప్రముఖులు అభినందించారు. నరసింహారావు, అంజమ్మ దంపతులకు వినీల గుంటూరులో జన్మించారు. చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. ఉన్నత చదువు కోసం 2016లో అమెరికాకు వలస వెళ్లారు. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నారు. ఇప్పటికే అమెరికాలోని వివిధ అందాల పోటీలలో విజయాలు సాధించారు. అమెరికాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మరిన్ని విజయాలు సాధించాలని బంధువులు తదితరులు ఆకాంక్షించారు.



దొప్పలపూడి వినీల

జాలేది బాబు.. 'కొనుగోళ్లు' డాబు!

- మొంథా, దిత్వా తుఫాన్‌లతో కోలుకోలేని దెబ్బ
- ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టం

మొంథా, దిత్వా తుఫాన్‌ల ధాటికి వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల్లో ధాన్యం ఆరబెట్టిన రైతన్నకు కన్నీళ్లు తప్పడం లేదు. తుఫాన్‌ల దెబ్బకు పంట తీవ్రంగా నష్టపోయి దిగుబడి తగ్గిపోయిందని వాపోతున్నారు. దీనికి తోడు మద్దతు ధర లేక దళారుల బారిన పడి మరింత నష్టపోతున్నారు. ధాన్యాన్ని కొనే నాథుడు లేడని ఆరోపిస్తున్నారు.

హాఫ్‌పేటలో దిత్వా తుఫాన్ ఈదురు గాలులకు పూర్తిగా నేలవాలిన వరిపంట

తెనాలి టౌన్: 'రైతన్నా... మీ కోసం' అంటూ ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారం చేయడం మినహా అన్నదాతలకు చేసిన మేలు ఏమీ లేదని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి పంట నమోదు చేసే వారని అన్నదాతలు గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా తెనాలి ప్రాంతంలో కౌలు రైతులు అధికంగా ఉన్నారు. వీరంతా రెండు నుంచి 20 ఎకరాల వరకు కౌలు చేస్తూ ఉంటారు. ఎకరాకు రూ. 35 వేల నుంచి రూ. 30 వేల వరకు కౌలు చెల్లిస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా పైరు వేసిన మొదటిలోనే పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పంట చేతికి వచ్చే సరికి దిత్వా తుఫాన్ వచ్చింది. బలమైన గాలులతో పంట పలు చోట్ల పూర్తిగా నేలవాలింది. దీంతో కొన్నిచోట్ల పొలాల్లోనే వరి ధాన్యం నేల రాలి మొక్కలు మొలిచాయి.

కల్లంలో ధాన్యం ఆరబెడుతున్న రైతు

ఖర్చులు భరించలేక

పంట కోయడానికి, తరలించడానికి ఖర్చులు తడిసి మోపెడవుతుండటంతో కొన్ని చోట్ల కోత కూడా కోయలేదు. వరి కోత యంత్రానికి ఎకరాకు రూ.3 వేల నుంచి రూ.3,800 వరకు వసూలు చేస్తున్నారు. ధాన్యం పొలం నుంచి బయటకు తీసుకురావడానికి ట్రాక్టర్‌కు కనీసం రూ. వెయ్యి అడుగుతున్నారు. ఇంతచేసినా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనే వారు కనిపించడం లేదు. బస్తా రూ.1,250 నుంచి రూ.1,300 మాత్రమే దక్కుతోంది. రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఎనిమిది ఎకరాలు కౌలు చేస్తున్నా. గత ప్రభుత్వం ఈ–పంట నమోదు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుత సర్కారు కౌలు రైతు కార్డులు ఇవ్వలేదు. గిట్టుబాటు ధరకు ధాన్యం కొనడం లేదు. దళారులే తక్కువ ధరకు కొంటున్నారు. రూ.లక్ష పెట్టుబడి పెట్టి అప్పుల పాలయ్యే పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

– బొంతా శివయ్య, కౌలు రైతు, ఎరుకలపూడి

మద్దతు ధర కల్పించాలి

రెండు ఎకరాలకు కౌలు చేస్తున్నాను. పంట కోతకు వచ్చింది. వరికోత యంత్రాలకు డిమాండ్ అధికంగా ఉండటం వలన ఎకరాకు రూ.3 వేలకుపైగా డిమాండ్ చేస్తున్నారు. కౌలు దాదాపు ఎకరాకు రూ.35 వేలు చెల్లించాం. దిగుబడి ఆశాజనకంగా లేదు. మద్దతు ధర కూడా లేక భయం వేస్తోంది. కనీసం ఖర్చులకు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం ఆదుకుని మద్దతు ధరకు ధాన్యం సేకరించాలి.

– సింగంశెట్టి సూర్యనారాయణ, కౌలు రైతు, ఎరుకలపూడి

అంబేడ్కర్ భావజాలంతో సమస్యల పరిష్కారం

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సుదర్శన్

ఏఎన్‌యూ (పెదకాకాని): భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ భావజాలం నేటి అనేక సంక్షోభాలకు పరిష్కార మార్గాలను చూపుతుందని ఉస్మానియా యూనివర్సిటీ పీఏసీ పీఈటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలబోయిన సుదర్శన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అంబేడ్కర్ చెయిర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి సభ శనివారం వర్సిటీలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో జరిగింది. ముందుగా వర్సిటీలో ఉన్న అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. చెయిర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా సమాజం సంక్షోభంలో ఉన్నప్పుడు అంబేడ్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లి పరిష్కార మార్గాలను వెతుకుతున్నారని గుర్తు చేశారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య అశోక్ కుమార్‌లు మాట్లాడారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సుదర్శన్ తదితరులు

క్లుప్తంగా

ఏపీ కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా పసుపులేటి

చేబ్రోలు: ఏపీ కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా చేబ్రోలు గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీనివాసరావును నియమిస్తూ ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్న పసుపులేటి శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి మండలంలో పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పసుపులేటిని పలువురు అభినందించారు.

బంగారు ఆభరణాల దుకాణ నిర్వాహకుడు ఆత్మహత్య

తెనాలి రూరల్: వ్యాపారంలో నష్టం రావడం, తాకట్టు పెట్టిన బంగారు వ్యాపారి మోసం చేయడంతో మనస్థాపానికి గురై బంగారు ఆభరణాల దుకాణ నిర్వాహకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ రజకపేటకు చెందిన కడప వెంకట్రావు చేబ్రోలు మండలం వేజెండ్లలో బంగారు ఆభరణాల దుకాణం నిర్వహిస్తున్నాడు. అక్కడి ప్రజలు తాకట్టు పెట్టిన ఆభరణాలను తెనాలిలో శ్రీరామమూర్తి వద్ద తాకట్టు పెట్టాడు. వెంకట్రావు వద్ద గతంలో పని చేసిన వ్యక్తి మరో దుకాణాన్ని ప్రారంభించాడు. ఓ వైపు వ్యాపారంలో నష్టాలు రావడం, తెనాలిలో తాకట్టు పెట్టుకున్న శ్రీరామమూర్తి మోసం చేశాడని భావించిన వెంకట్రావు శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాక్సిన్లు పాడవకుండా చూడాలి

గుంటూరు మెడికల్: జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కోల్డ్ చైన్ పరికరాలు, ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్, వ్యాక్సిన్ క్యారియర్, ఐస్ ప్యాక్ పాడవకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్టులదేనని డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్ర విజయలక్ష్మి తెలిపారు. శనివారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్యులు, వైద్య సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించారు. ఫార్మాసిస్టులు లేని చోట ఫార్మసిస్టులను, ఎంపీహెచ్ఈఓ సిబ్బందికి కోల్డ్ చైన్ పరికరాలు పాడవకుండా నిర్వహణ బాధ్యతలను వైద్యాధికారి అప్పజెప్పాలన్నారు. తప్పనిసరిగా వ్యాక్సిన్లు ఏవిధంగా నిల్వ ఉన్నాయి, వాటి కాలపరిమితి ఎప్పటి వరకు ఉంది, తదితర విషయాలను ప్రతిరోజూ మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలన్నారు. డీఈఎంఓ డాక్టర్ కె.సుజాత మాట్లాడుతూ ప్రతి పార్మసీ అధికారి హెచ్ఈఓ లేదా అర్బన్ పీహెచ్‌సీల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు.

అద్భుత రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం

గుంటూరు లాడ్జిసెంటర్‌లోని భారతరత్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఒక అద్భుతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు చెప్పారు. అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని శనివారం బృందావన్‌గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాడ్జిసెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

■ అంబటి రాంబాబు మాట్లాడుతూ అంబేడ్కర్ వంటి మేధావి భారత దేశంలో జన్మించడం ఎంతో గర్వకారణమన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంబేడ్కర్ స్మృతి వనాన్ని అశ్రద్ధ చేస్తుందని మండి పడ్డారు.

■ పార్టీ గుంటూరు నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ విజయవాడలో ప్రపంచంలోనే ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు.

■ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ఆదర్శంగా తీసుకునేలా రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన చూపిన మార్గం వైఎస్సార్ సీపీకి మార్గనిర్దేశమన్నారు.

■ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో వైఎస్సార్ సీపీ ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నిమ్మకాయల రాజనారాయణ, గులాం రసూల్, పార్టీ అనుబంధ విభాగాల నేతలు కొలకలూరి కోటేశ్వరరావు, నందేటి రాజేష్, పఠాన్ సైదా ఖాన్, పఠాన్ అబ్దుల్లా ఖాన్, తాడిబోయిన వేణు, [illegible], బత్తుల దేవ, దానం వినోద్, వాసిమళ్ల విజయ్, కీసరి సుబ్బులు, సత్తెనపల్లి రమణి, సూరసాని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు హోంగార్డుల సేవలు

పోటీల్లో గెలుపొందిన హోంగార్డుకు బహుమతి అందిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: పోలీస్ బలగాలతో సమానంగా హోంగార్డులు కూడా ప్రజా రక్షణ, సమాజ శ్రేయస్సుకు విశేష సేవలు అందిస్తున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. నగరంపాలెం పోలీస్ కవాతు మైదానంలో శనివారం 63వ హోంగార్డ్సు ఆవిర్భావ దినోత్సవం జరిగింది. హోంగార్డులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా, గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు హోంగార్డులు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో 520 మంది హోంగార్డులు నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలోనూ ధైర్యంగా విధులు నిర్వర్తించారని.. వారి సేవలు మరువలేమని పేర్కొన్నారు. పరేడ్ కమాండర్ హోంగార్డు ఎం డి.సందాని నేతృత్వంలో నిర్వహించిన పరేడ్ మార్చ్ ఆకట్టుకుంది. వివిధ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను జిల్లా ఎస్పీ అందించారు. అనంతరం హోంగార్డులు నగరంపాలెంలోని మూడు బొమ్మల కూడలి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ (ఏఆర్) హనుమంతు, హోంగార్డ్ ఆర్‌ఐ సురేష్, డీఎస్పీలు శ్రీనివాసులు (ఎస్‌బీ), అబ్దుల్ అజీజ్ (గుంటూరు తూర్పు), శ్రీనివాస రెడ్డి (మహిళా పీఎస్), అరవింద్ (గుంటూరు పశ్చిమ), భానోదయ (గుంటూరు దక్షిణ), సీఐలు శ్రీనివాసరావు (ఎస్‌బీ), ఆర్‌ఐలు సురేష్, శ్రీహరిరెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హింసాత్మక సినిమాలు తీసేవాళ్లు సాంస్కృతిక నేరస్తులు

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్

మాట్లాడుతున్న డాక్టర్ పాపినేని శివశంకర్

జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించిన తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ

పురస్కారాలు అందుకుంటున్న గుమ్మడి గోపాలకృష్ణ, కొత్తపల్లి రవిబాబు

తెనాలి: రక్తం కనబడకుండా, ఆయుధం కనిపించకుండా, హింస లేకుండా ఏ తెలుగు సినిమా అయినా వుందా? ఎంత దుర్మార్గమిది...! ఎంత సాంస్కృతిక నేరస్థులు వీళ్లు, సినిమాలు తీసేవాళ్లు...వేషాలు వేసేవాళ్లు అని ప్రముఖ రచయిత, కవి, విమర్శకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అన్నారు. సినిమాల్లో ఒక్కోడు వందమందిని చంపటం, ఏ నేరారోపణ లేకుండా బయటకెలా వస్తారు... ఆలోచించాలని చెప్పారు. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి సౌజన్యంతో తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో రెండురోజుల తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవాన్ని శనివారం మండల తహశీల్దార్ కేవీ గోపాలకృష్ణ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

■ 'తెలుగుభాష- సాహిత్యం-వ్యక్తిత్వ వికాసం' అంశంపై డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ ప్రతి మాట చివరలో అచ్చులు వచ్చే విభిన్నత వల్ల తెలుగు భాష పలకటం సులువుగా, వినసొంపుగా ఉంటుందని చెప్పారు. అంత మాధుర్యం ఉన్నందునే భాషాభిమానం విపరీతంగా ఉండే తమిళులు కూడా త్యాగరాజ కృతులను పాడాల్సిందేనని చెప్పారు. విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు సాహిత్యం ఎందుకు అవసరమని ప్రజాప్రతినిధులు మాట్లాడటం శోచనీయమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చందు సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ తెలుగు ఆచార్యులు నారిశెట్టి వెంకట కృష్ణారావు, చింతల శ్రీనివాసరావు, మొవ్వా సత్యనారాయణ, బొల్లిముంత కృష్ణ పాల్గొన్నారు. సభానంతరం తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. తన్నీరు శివశంకర్, భీమేశ్వరప్రసాద్, బెల్లంకొండ వెంకట్, కె.రమేష్ పర్యవేక్షించారు.

బహుభాషా కోవిదుడు బొల్లిముంత శివరామకృష్ణ

తెనాలిటౌన్: బహుభాషా కోవిదుడు, అభ్యుదయ రచయిత, ఉద్యమనేత బొల్లిముంత శివరామకృష్ణ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు పిలుపునిచ్చారు. బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవం శనివారం ఎంతో వేడుకగా జరిగింది. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణకు రంగస్థల విశిష్ట కళా పురస్కారాన్ని, ప్రజా సాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబుకు రూ.25వేల నగదు పురస్కారాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. చందు సుబ్బారావు నిర్వహణలో జరిగిన సభకు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. ప్రముఖ శాస్త్రవేత్త చందు సాంబశివరావు, ప్రముఖ సాహితీవేత్త ముత్తేవి రవీంద్రనాథ్, ఏఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అరవ రామకృష్ణ, వీజీకే ఫౌండేషన్ కార్యదర్శి తుమ్మల కిషోర్ బాబు, డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్, దేవాదాయ శాఖ ఈవో హరి ప్రసాద్, నలజాల లోకేష్, మైనేని రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బొల్లిముంత శివరామకృష్ణ కాంస్య విగ్రహన్ని తెనాలిలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. రంగస్థల విశిష్ట కళా పురస్కార గ్రహీత, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ రచనా పటిమ గురించి శోభన్ బాబు, ఊర్వశి శారద, ఎంతో చక్కగా వర్ణించారని అన్నారు. తెనాలిలో బొల్లిముంత శివరామకృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటుకు తన 25 వేల నగదు పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మరో పురస్కార గ్రహీత, ప్రజా సాహితీ సంపాదకులు కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ బొల్లిముంత శివరామకృష్ణ నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. అనంతరం ఫౌండేషన్ తరపున గుమ్మడి గోపాలకృష్ణ, కొత్తపల్లి రవిబాబులకు కళా పురస్కారాలు, రూ. 25 వేల నగదు పురస్కారం అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను దుశ్శాలువా,పూలమాల, మెమెంటోలతో సత్కరించారు. సభా కార్యక్రమానికి ముందు నంది పురస్కార గ్రహీత యం సైదారావు బృందంచే జుగల్ బందీ సంగీత కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా తెనాలి మండల తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ శ్రీ కృష్ణ దేవరాయలుగా, విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ (తిమ్మరుసుగా) దర్శకత్వంలో ప్రదర్శించిన 'భువన విజయం' సాహితీ రూపకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. పలువురు నటీ నటులు తమ తమ పాత్రలకు జీవం పోశారు.

అంతర్జాతీయంగా పరిశోధన విస్తరణే లక్ష్యం

యువశాస్త్రవేత్త డాక్టర్ భోగాది శుభశ్రీ

తల్లిదండ్రులు శ్రీనివాసరావు, సీతతో డాక్టర్ శుభశ్రీ

తెనాలి: మధుమేహ బాధితుల గాయాలు కేవలం వారి శరీర సమస్య మాత్రమే కాదనీ వారి రోజువారీ జీవనాన్ని, కుటుంబ జీవితాన్ని, సామాజిక సౌకర్యాలను ప్రభావితం చేసే సమస్యగా యువ శాస్త్రవేత్త డాక్టర్ భోగాది శుభశ్రీ చెప్పారు. మధుమేహ గాయాలు వేగవంతంగా మానేందుకు అవసరమైన పరిశోధన చేసి పీహెచ్‌డీ స్వీకరించిన డాక్టర్ శుభశ్రీ శనివారం 'సాక్షి'తో మాట్లాడుతూ చికిత్సను సులభతరం చేయడం, రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచటం, సామాజిక బాధ్యతను తీర్చడమనే లక్ష్యంతో ఈ పరిశోధన అంశాన్ని తీసుకున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనను విస్తరించి, కొత్త సాంకేతికతలు, రీజనరేటివ్ వైద్య పరిష్కారాలు, స్మార్ట్ డ్రెస్సింగ్ పద్ధతులను రూపొందించాలని భావిస్తున్నానన్నారు. తన తల్లిదండ్రులు, సోదరి కుటుంబం తనను ఎంతో ప్రోత్సహించాయని, భవిష్యత్‌లో తన లక్ష్యాలను గౌరవిస్తూ కెరీర్, శాస్త్ర పరిశోధన, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను గుర్తించగల జీవిత భాగస్వామిని ఎంచుకోవాలని భావిస్తున్నట్టు వివరించారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): చోరీ కేసులో నిందితులను అరెస్టు చేసి పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. పాతగుంటూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ సబ్ డివిజన్ డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్, పాతగుంటూరు పీఎస్ సీఐ వెంకటప్రసాద్, ఎస్ఐ రెహమాన్ వివరాలు మీడియాకు వెల్లడించారు. ఈఏడాది ఆగస్టు 9న వాసవి కాంప్లెక్సు సమీపంలో రెడ్లబజారులో నివాసం ఉండే మద్రాసు సరస్వతి పనుల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి అదే నెల 10వ తేదీ రాత్రి ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి లోపలకు వెళ్లి చూడగా, రూ. 10 లక్షల నగదు, 90 గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో భాగంగా పాతగుంటూరు సుద్దపల్లి డొంకకు చెందిన మద్దు అనిత తన భర్తతో విడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా పాతగుంటూరు యాదవబజారుకు చెందిన షేక్ కరీముల్లా, శ్రీనగర్‌కు చెందిన రెడ్డి సాయిసంతోష్, అరండల్‌పేట పిచుకులగుంట ప్రాంతానికి చెందిన గండికోట గోపి, శ్రీనగర్‌కు చెందిన బాణావత్ చందునాయక్‌లతో కలిసి చోరీ చేసేందుకు పథకం పన్నారు. బాధితురాలు ఇంట్లో లేని సమయంలో చోరీకి పాల్పడ్డారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీ ఫుటేజీ, తదితర ఆధారాలతో నిందితురాలు అనితను అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీకి పాల్పడినట్లు అంగీకరించడంతో, మిగిలిన నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి చోరీకి గురైన రూ. 10 లక్షలు నగదుకు సంబంధించి రూ. 3.50 లక్షలు స్వాధీనం చేసుకోగా, దొంగిలించిన బంగారాన్ని మేడికొండూరు యూనియన్ బ్యాంకు, ఎస్‌బీఐ బ్యాంకు బ్రాంచ్‌లలో తాకట్టు పెట్టిన స్లిప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సిబ్బంది నూరుద్దీన్, మోహన్, రామారావులను అభినందించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ. సంప్ర॥ జనసైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

FLAT FOR SALE
■ గుంటూరు క్రిష్ణనగర్ 1వలైను నందు 2BHK ఫ్లాట్ ఉత్తర ఫేసింగ్ కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. సంప్ర॥ 9848133810

■ Sathya Classic Apartment, Flat No: 101, East Facing, 3 BHK (1345SF), 6/19 Brodipeta, Guntur ✆ 9742258945, 9440434223

■ Lakshmi Apartments, 860sft, Ground Floor,Flat No.7, Commercial Purpose Flat for Sale, Opp Nuha Hospital, Old Bank Road, Kothapet, Guntur,AP. Ph:7662898989

■ 1650 Sft East Facing 3 BHK Apartment All Facilities Chandramouli Nagar. Phone: 7989324772

HOUSE FOR SALE
■ తెనాలి దగ్గర అంగలకుదురులో 80అ॥ రోడ్డు, 2వ బిట్, 113 చ॥గ॥ ఇల్లు 25లక్షలు మాత్రమే ప్లాన్ అప్రూవల్, లోన్ సౌకర్యం. సంప్ర॥ 97046 99997

OLD BUILDINGS
■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE
■ గుంటూరు సిటికి ఆనుకొని ఉన్న పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన, orrకి మధ్యలో AP CRDA ప్లాట్స్ కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ..ఫ్రీ. సంప్ర॥ 7729075959, 9959127008

SERVICES
ASTROLOGY
■ తమిళనాడు వైదీశ్వరన్ కోయిల్ శ్రీ అగస్త్య నాడి జ్యోతిష్యాలయం మీ చేతి బొటనవేలు ముద్రతో మీ భవిష్యత్తు పూర్తిగా చెప్పబడును. అన్ని సమస్యలకు పరిష్కారం చెప్పబడును. GNT. 8978215913

AGRI BUSINESS
■ Lab (Cross Breed) Male Dog సంవత్సరం వయస్సు కలది ఉంది. పెంచుకునే ఆసక్తి గల వారికి ఉచితంగా ఇవ్వబడును.నూతక్కి✆ 9885081746

BUSINESS OFFER
■ గుంటూరు జిటి రోడ్డులో బాగా రన్నింగ్‌లో ఉన్న పేరొందిన ఫ్రాంచైజ్ రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 76709 89630

■ వ్యాపార భాగస్వాములు కావాలి. తక్షణం వ్యాపార భాగస్వాములు వెతుకుతున్నాము. సంప్రదించండి: RSJ Inspection Service Ltd. సెల్ : 85959 24917.

BOREWELLS
■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887

WANTED
■ గుంటూరులోని ప్రముఖ హోటల్ వారికి డిగ్రీ అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, హౌస్ కీపింగ్, రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. అర్హతః అనుభవమును బట్టి జీతం. సంప్ర॥ 9704300575 email:rcrorchid@gmail.com

■ గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. సంప్రదించండి ఫోన్: 6301138948, 9398281363, 9133430333

■ APSRTC ఆవరణలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. అర్హతః 10th–డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9705263264

■ గుంటూరు కొత్తపేట హోల్‌సేల్ మెడికల్ షాపు లో పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. టైమ్ : 10am–6pm, జీతం: 20K. సంప్ర॥ 9515123529

■ విద్యా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ గుంటూరులో పనిచేయుటకు నాన్ టీచింగ్ స్టాఫ్ ఫీమేల్ కావలెను. అర్హతః ఇంటర్ / డిగ్రీ / బిటెక్ జీతం: 10-15వేలు. సంప్ర॥ 8897885688

■ అడ్విణేనిగుంటపాలెంలోని కరోలి ప్లాస్టిక్ ఇండస్ట్రీస్‌లో పనిచేయుటకు లైసెన్సు డ్రైవర్ కం ఫిట్టర్స్ కావలెను. జీతం: 15,000/- సంప్ర॥ 9866201885

■ కావలెను. గుంటూరు సిటీ, కొత్తపేట, మెడికల్ ఏజెన్సీ నందు 10th / Intermediate అర్హత కలిగిన ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్ర: 99499 44577

■ రామకృష్ణ గ్రూప్ (AP No-1), HYD, VJA, Delhiకు టెలికాలర్స్, కస్టమర్‌కేర్, అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ (స్త్రీ/పు) కావలెను. భో+వ+జీతం. ఇంటర్వ్యూ: VJA. ✆ 9502501122, 9676901122

■ చిలకలూరిపేట పరిధిలోని రియల్‌ఎస్టేట్ కంపెనీలో వర్క్ చేయుటకు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 7097972927, 7032609961

■ కృష్ణసాయి క్లాత్ శారీస్ నందు పని చేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్‌గా స్త్రీ/పు కావలెను, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 4/1 అశోక్‌నగర్, గుంటూరు. 98855 13844

■ వెంటనే కావలెను. Ltd కంపెనీల్లో కం॥ ఆపరేటర్స్,రిసెప్షనిస్ట్,అకౌంటెంట్స్,టెలికాలర్స్, సూ॥వైజర్స్,ఆఫీస్‌బాయ్స్,ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్ కావలెను.10th-PG.జీ.10-25. ✆7993976590

■ తెనాలిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ICU స్టాఫ్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 7702762108, 9666354489

■ Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist English fluency is must. ✆ Montessori E.M. School, Gnt. 81214 00100

■ గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, లాం, గుజ్జనగుండ్ల, ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, & గుంటూరు ఆఫీసులో DTP ఆపరేటర్ కావలెను. నం॥ 9866618811, 9866618877

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, 10th పాస్ 50సం॥ పై వయస్సు వారు కావలెను. 9989909698

■ గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పటల్లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10వ తరగతి పాస్, జీతం: 15,000 వరకు + బోనస్. సంప్ర॥ 9440870099

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా, క్లాస్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22సంవత్సరాల నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8978480429

■ రామకృష్ణ గ్రూప్ (AP No-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ16–18వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 9603203355, 8247500574.

■ ప్రముఖ MNC కంపెనీకి VRS రిటైర్డ్, ప్రయివేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, గృహిణులు, ఆడిటర్స్ కావలెను.వ:35–65 yrs. ✆ 70134 81406

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20-25,000/- భో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 76808 06109, 99660 44671

■ వర్క్ ఫ్రమ్ హోమ్, నో ఇన్వెస్ట్‌మెంట్, సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం + ఆదాయం.(Millet Malt) + (BLUEJAY) ఏరియావారీగా కమీషన్ ఏజెంట్లు కావలెను. సత్తెనపల్లి. Whats App or Call : 86864 22272

■ విశ్వశాంతి ట్రస్ట్, VJA. సేవ/డ్యూటీ చేయుటకు టెలికాలర్స్, వాలంటీర్స్, అన్ని రకాల స్టాఫ్ కావలెను. భో+వ+జీతము. 9491821122, 9949021122

■ గాయత్రి ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు/పేషంట్లుసేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు ✆ 92907 95581, 72071 37329

■ యూనిటీ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంటపనికి. వర్కర్స్/నర్సులు కావలెను. ఫోన్: 8121631212, 9640016901

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

గుంటూరు 7075167663 7075167541

గమనిక

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డీ.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ నెం.: 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 12-01-2026 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 12.01.2026, మధ్యాహ్నం గం॥ 03.00ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ జియస్ఆర్ ప్రింటర్స్, (ఖాతా నెం.: 046500IB00000345)

32-27-1, క్రింది అంతస్తు, మారుతీ నగర్, ఏలూరు రోడ్, విజయవాడ-52004. శ్రీ గొట్టిపాటి నరేంద్రకుమార్ (పార్టనర్ & తనఖాదారు), తండ్రి : గొట్టిపాటి రామదాసు, 12-590/8, సామ్రాజ్యం నివాస్, సుందరయ్యనగర్, తాడేపల్లి, గుంటూరు-522501, శ్రీ రేవల సత్యనారాయణ (పార్టనర్ & తనఖాదారు), తండ్రి : రావెళ్ళ శ్రీనివాసరావు, 31-3-4ఎ/1, వెంకటరామయ్య వీధి, మాచవరం, విజయవాడ-520004. హామీదారులు : గొట్టిపాటి నరేంద్రకుమార్, అర్జసత్యనారాయణ, తుమ్మల దుర్గా భవానీ

బ్రాంచ్ ఆఫీస్ : కాన్వెంట్ వీధి, విజయవాడ (045600)

డిమాండ్ నోటీసు తేది : 07-07-2025 స్వాధీనతా తేది: 25.09.2025

బకాయి మొత్తం: తేది.06-07-2025 నాటికి బకాయి రూ.1,47,44,848/- + తేది.07-07-2025 నుండి జమకూడు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు

స్వాధీనతా స్వభావం: లాంఛనాత్మక స్వాధీనత

తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు)):

ప్రాథమిక తనఖా : ఆస్తి -1 : డాక్యుమెంట్ నెం.3193/2020, తేది.09-09-2020 ప్రకారం శ్రీ గొట్టిపాటి నరేంద్రకుమార్, తండ్రి : రామదాసు గారి పేరున పేరున గల ఆస్తి. : షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ రిజిస్ట్రీ జ్యూరిస్‌డిక్షన్ పరిధిలోని, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో, గుంటూరు, కొరిటిపాడు, విద్యానగర్, 4వ లేన్ వద్ద, డోర్ నెం.4-5-27/11, పాత అసెస్‌మెంట్ నెం.5881/40, డి.నెం.4-5-27/1, డి.నెం. 12/బి, సబ్ డివిజన్ తరువాత డి.నెం.12-బి2 లోని మొత్తం 415.1/2 చ.గ.లు విస్తీర్ణం గల స్థలములోని 51.93 చ.గ.లు లేదా 43.42 చ.మీ.లు అవిభాజ్యపు మరియు అనిర్ణప్తపు ఉమ్మడి విస్తీర్ణంతో సదరు ఆస్తిలో ఏర్పడిన రెసిడెన్షియల్ ఫ్లాటు యావదాస్తినకు హద్దులు: తూర్పు: యస్‌వీటి కాలనీ ప్రహారీ గోడ, దక్షిణం : ఈ ఆస్తి యొక్క ప్రహారీ గోడ మరియు తదుపరి కాకుమాను చిన్నయ్య గారి ఆస్తి, పడమర : వసంతు సూర్యనారాయణ గారి విడిచిన ఆస్తి, మరలా దక్షిణం : వసంత పద్మజ గారి ఆస్తి, మరలా పడమర : 30 అ.లు వెడల్పు మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు, ఉత్తరం : కంచర్ల శంకరరావు గారి ఆస్తి. షెడ్యూలు-బి : షెడ్యూలు ఎ ఆస్తి 415.1/2 చ.గ.లు లో నిర్మించిన విజయ గణపతి రెసిడెన్సీ లోని మొదటి అంతస్థులో తూర్పు వైపు 1200 చ.అ.లు (కామన్ ఏరియా + కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) ప్లింత్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.202 యావదాస్తికకు హద్దులు: తూర్పు: గ్రౌండ్ లెవెల్ లోని ఓపెన్ ఏరియా, దక్షిణం : గ్రౌండ్ లెవెల్‌లోని ఓపెన్ ఏరియా, పడమర : కామన్ మెట్లు, కామన్ కారిడార్ మరియు లిఫ్టు, ఉత్తరం : గ్రౌండ్ లెవెల్‌లోని కామన్ ఏరియా.
లాటిట్యూడ్ మరియు లాంగిట్యూడ్ : 16.319529,80.423614

రిజర్వు ధర: రూ.39,80,000/- ధరావత్తు : రూ.3,98,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.12-01-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 04-12-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

గవర్నర్ పేట బ్రాంచి, డి.నెం.29-37-158, శ్రీ కృష్ణ నిలయం, ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. ఫోన్. 0866-2439363

స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) r/w 9(1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (కుర్మా శిరీష గారిచే తనఖా పెట్టబడినది)	తేది.30.11.2025 నాటికి మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
1. శ్రీమతి కుర్మా శిరీష (ఋణగ్రహీత), భర్త : కుర్మా మోసెస్, 21-11-61, ఎవిఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 2. శ్రీ కుర్మా మోసెస్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : కుర్మా బేరయ్య, 21-11-61, ఎవిఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 3. శ్రీ కుర్మా సాలోమోన్ రాజ్ (సహ-ఋణగ్రహీత), తండ్రి: శ్రీ కుర్మా మోసెస్, 21-11-61, ఎవిఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011	గుంటూరు జిల్లా, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్, కృష్ణ నగర్, డోర్ నెం.3-1-194/25/ఎ, 5/1 వ లైన్ లొకాలిటీ, ప్రస్తుత అసెస్మెంట్ నెం.1021013120, పాత అసెస్మెంట్ నెం. 4200/598, డి.నెం.44/ఇ వద్ద 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం అందు గల ఆర్‌సీసీ రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సుజనా దేవి ఆస్తి ప్రహరీ గోడ, ఎస్‌యువిఎస్ సుబ్బలక్ష్మి ఆస్తి ప్రహరీ గోడ కొంతమేర, కొల్లా రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి కొంతమేర మరియు రోడ్డు కొంతమేర- 50 చ॥అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి యొక్క గోడ మరియు దేవసహాయం గారి ఆస్తి - 50 చ॥అ॥లు, పడమర : సుజనా దేవి మరియు ఎస్‌యువిఎస్ సుబ్బలక్ష్మి గార్ల ఆస్తి - 56.6 చ॥అ॥లు, ఉత్తరం : షౌకతల్లా ఖాన్ ఇతరులకు అమ్మిన ఆస్తి - 35 చ॥అ॥లు., ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల స్థలం అందు నిర్మించిన ప్లింత్ ఒక అంతస్తుతో గల నివాస భవనం ఆస్తి ఈజ్‌మెంట్ హక్కులతో కలదు.	1. హోమ్‌లోన్ 75530600006344 రూ.1,51,81,698.03 పై + తేది.01.12.2025 నుండి ఇతర వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. 1. టాప్ అప్ లోన్ 75530600007722 రూ.27,83,966.94 పై + తేది.01.12.2025 నుండి ఇతర వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. సరాసరి మొత్తం: రూ.1,79,65,664.97 పై + తేది.01.12.2025 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.	29-12-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) — స్వాధీనత స్వభావం: భౌతిక — ఆస్తులను తేది.23-12-2025, ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.2,03,61,100/- ధరావతు : రూ.20,36,110/- బిడ్ పెంపుదల: రూ. 1,00,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction సందర్శించి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.8074874950 ను సంప్రదించగలరు.

తేది : 06-12-2025, ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

క్లుప్తంగా

ఘనంగా మహానటి సావిత్రి జయంతి

తాడేపల్లి రూరల్: మహానటి సావిత్రి జయంతిని శనివారం తాడేపల్లి ప్రజా కాపునాడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా కాపునాడు అధ్యక్షులు పుల్లెపు భాస్కరరావు సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. మహానటి సావిత్రి నటన, నృత్యం, పాటలు పాడడం అన్నీ సాధికారతతో చేసేవారని, మూగ మనసులు, ఆత్మబంధువు, దేవత, మాయాబజార్ వంటి అనేక చిత్రాల్లో ఆమె నటన మనకు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో ఎర్రంశెట్టి అంజిబాబు, టంకసాల ఈశ్వర్‌నాయుడు, పూడి రమణ, పెండ్యాల వెంకట రమణ, తాటికొండ నాగు, అడపానరేష్, నక్క నవీన్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల యూటీఎఫ్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు అన్వర్, డాక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు, కె.రాంబాబు, అప్పారావు, నాంచారయ్య, నాగేశులు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరామయ్య, మంజులవాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తాడికొండ: సెల్‌ఫోన్లకు బానిసలుగా మారుతున్న చిన్నారులు సైబర్ నేరాలకు గురికాకుండా వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సిస్టర్ ఆంటో అన్నారు. తాడికొండ ఎస్వీవీ ఉన్నత పాఠశాలలో సంస్థ ఆధ్వర్యంలో బాలబాలికలకు సైబర్ నేరాలు, సేఫ్ ఇంటర్ నెట్ ప్రాక్టీసెస్ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సెల్‌ఫోన్లు ఇవ్వడం తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏవీ వరప్రసాద్, బత్తుల బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు కృష్ణ కుమారి, మున్ని, బి.బాబు, దిలీప్ కుమార్, శ్రీలక్ష్మి, లలితకుమారి, బాలబాలికలు పాల్గొన్నారు.

క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలు

తెనాలిఅర్బన్: క్రీడల్లో పాల్గొనడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని వ్యాపారవేత్త ఈదర వెంకట పూర్ణచంద్ పేర్కొన్నారు. జెఎంజె కళాశాలలో జరుగుతున్న అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. ప్రథమ స్థానంలో తెనాలి జెఎంజె కళాశాల, ద్వితీయ స్థానంలో బాపట్లకు చెందిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, తృతీయ స్థానంలో ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, నాల్గవ స్థానంలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 17 నుంచి 19 వరకు చైన్నెలో జరగనున్న యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. గెలుపొందిన వారికి కప్‌లు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, సెలక్షన్ కమిటీ సభ్యులు గౌరీశంకర్, డాక్టర్ కృష్ణవేణి, నాగార్జున యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ ప్రియతమ్ ప్రకాష్, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ అరుణ సుజాత, రవీందర్, రాజేందర్, బాల, వేలంగిణిరెడ్డి, ఉమాకాంత్, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజీలీన్, సిస్టర్ ఎమిలీ, సిస్టర్ ప్రకాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సప్త శక్తి సంగమం

తెనాలి: ఏడుశక్తుల సంగమంతో స్త్రీ సమాజాన్ని ముందుకు నడుపుతుందని జేఎంజే మహిళా కళాశాల ఉపన్యాసకురాలు పాటిబండ్ల హేమలత అన్నారు. స్థానిక సుల్తానాబాద్ శిశుమందిర్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పినపాడులోని ధ్యానమందిరంలో నిర్వహించిన మహిళామండలి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతదేశంలో స్త్రీల గురించి విద్యాభారతి కార్యదర్శి రజనీకుమారి చెప్పారు. తొలుత సమావేశానికి మాతశ్రీ లక్ష్మీదేవి స్వాగతం పలుకగా శిశుమందిర్ సమితి కార్యదర్శి కోడూరి రమాదేవి, సమన్వయకర్త ధనలక్ష్మి పర్యవేక్షించారు.

దేశానికి వెలుగులిచ్చిన దార్శనికుడు అంబేడ్కర్

- అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు వెళదాం
- రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నవారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- సమన్వయకర్త వేమారెడ్డి

మంగళగిరిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వేమారెడ్డి, పార్టీ నాయకులు

మంగళగిరి టౌన్: దేశ ప్రజలందరికీ వెలుగులిచ్చిన అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి, ఆత్మకూరు పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాయన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ దేశంలో ఎక్కడా లేని విధంగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలందరూ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా నాయకులు, అనుబంధ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాసమధు ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా తాడేపల్లి పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంగా తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద గల ఏకలవ్య, అంబేడ్కర్ విగ్రహాలకు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ గోరేబాబు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి మేకా వెంకట రామిరెడ్డి, గుంటూరు జిల్లా యాక్టివిటీ మెంబర్ గంగాధర్, పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, చిట్టిమళ్ల సుబ్బారావు, దర్శి రమేష్, పల్లంపాటి సురేష్, ఎలీషా, బెత్తం రామాంజనేయులు, మైలా రవీంద్ర, వివిధ విభాగాల అధ్యక్షులు దర్శి విజయశ్రీ, భూపతి కిషోర్, షేక్ హుస్సేన్, వెంకటేశ్వరరావు, విజయరాజు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అమరా నాగయ్య, మిరియాల రాంబాబు, నూతక్కి శ్రీనివాసరావు, గడ్డం తాతయ్య, సాంబిరెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి హరిజనవాడలో జరిగిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మున్నంగి వీర శ్రీధర్ రెడ్డి, వల్లభాపురం శివశంకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: అంబేడ్కర్ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. చిలువూరు, దుగ్గిరాల, పెదకొండూరు గ్రామాల్లో కార్యక్రమాలను పెద్ద ఎత్తున జరిపారు. పెదకొండూరు గ్రామంలో ఎంపీటీసీ కొండూరు సుమన్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కొండూరు శేషయ్య అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంపూర్ణయ్య, సుబ్బారావు, చరణ్, రవి, వంశీ, కోటి, జాన్, పీటర్ పాల్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు. ఏసీ ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు ఆధ్వర్యంలో చిలువూరు గ్రామంలో అంబేడ్కర్ వర్ధంతి జరిపారు.

తాడేపల్లి రూరల్: గుండిమెడ గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డిలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, నాయకులు నాగపోగు విజయరాజు, బత్తుల సంసోన్, ఏసురత్నం, తురక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కోట బాబూరావు, బి.రామారావు, గంజి శ్రీనివాసరావు, మేరి, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్లకాశయ్య, నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, షేక్ బాషా, శీలం శ్యామ్ ప్రసాద్, అనిల్ కుమార్, ఎస్.లక్ష్మణ్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు.

బడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్..

ఫిరంగిపురం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి అన్నారు. ఫిరంగిపురంలోని శాంతిపేట రోడ్డు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహనీయుని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, సాల్మన్, డి.మెల్కియా, పెరికల చిన్నా, చేవూరి రామమోహన్‌రెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, సయ్యద్ సైదులు, అమానుల్లా, బాలిరెడ్డి, రాజు, వై.ఆశీర్వాదం, సంతోష్, ఇజ్రాయిల్, హనుమయ్య, పి.శ్రీనివాసరెడ్డి, వెంకటరత్నం, డి.నరేంద్రకుమార్, వేణు, భాస్కర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన మహనీయుడు అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని తాడికొండ ప్రధాన రహదారిపై పోలీస్‌స్టేషన్ కూడలి వద్ద గల అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం నేడు అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుంటి రఘువరన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంగా పోలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాకి వెంకటస్వామి, వివిధ విభాగాల అధ్యక్షులు మల్లంపాటి రాఘవరెడ్డి, పులి రమేష్, షేక్ అజీస్, వలపర్ల కల్పన, షేక్ బాజీ, సాంబిరెడ్డి, ధూళిపాళ్ల నాగేశ్వరరావు, చిలకా రవి, బొంతా శ్రీకాంత్ సీపీఎం నాయకులు చింతల భాస్కరరావు, జాన్సన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోలేటి అనీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంతేటి చిన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఆరేపల్లి జోజి, జిల్లా కార్యదర్శి కొప్పుల శేషగిరిరావు, వివిధ విభాగాల నాయకులు నేలపాటి నాగేంద్ర, బెజ్జం రాంబాబు, కొయ్యగూర వినోద్, ఆలోకం సురేష్, బ్రహ్మానాయుడు, కాకి శ్రీకాంత్, శ్రీహరి, డీజే శ్రీనివాసరావు, పరమేశ్వరరావు, పకీర్, చంటి పసుపులేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల సోషల్ టీచర్లు ఆనంద్ వెంకటేశ్వరరావు, ఎం.రమాదేవి, ఉపాధ్యాయులు నూతక్కి రవి, మల్లంపూడి రవి, శ్రీరామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, సంఘ నాయకులు క్రాంతికుమార్, బాబాజీ తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిన్నితిరుపతయ్య, బ్రహ్మేశ్వరరావు, దుర్గారావు, సత్యానందం తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ చిరంజీవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పట్టణ పరిధి టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య, నాయకులు నాగరాజు, శ్రీనివాసరావు, దాసు పాల్గొన్నారు.

మేడికొండూరు: మేడికొండూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. విశదల గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శివ నాగేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరు వంశీకృష్ణ, మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రబ్బాని, ముత్యాల బాలస్వామి, గండికోట రసూలు, కొరివి కిషోర్, తమనంపల్లి శాంతయ్య, మిరియాల శివరామకృష్ణ, జిలాని, కొరివి చెన్నయ్య, దయాకర్, సుబ్బారావు, భాగ్యరావు, లూర్దు య, లూర్దు బాబు, ఫ్రాన్సిస్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

పెదకొండూరు గ్రామంలో నివాళులర్పిస్తున్న నాయకులు

తాడికొండ ప్రధాన రహదారిలో నివాళులర్పిస్తున్న నాయకులు

శాంతిపేట రోడ్డులో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కత్తిరేణమ్మ, మార్పుల శివరామిరెడ్డి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో..

మేడికొండూరులో నివాళులర్పిస్తున్న మండల నాయకులు

అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న భార్గవ్ తేజ

తాడికొండ: రాజధాని అమరావతిలో రైతులు, రైతుకూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన 'గ్రీవెన్స్ డే' కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవ్ తేజ ఫిర్యాదులు స్వీకరించారు. పలు సమస్యల గురించి రాజధాని ప్రాంత రైతులు తమ అర్జీలను అందజేయగా.. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వద్దని.. రైతులకు ఇబ్బందులు ఎదురైతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ రాయపూడి సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్-ల్యాండ్స్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు, చీఫ్ ఇంజినీర్ జి.వెంకటేశ్వరరావు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(జీఆర్‌ఎం) నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, ఎ.జి.చిన్నికృష్ణ, జి.రవీందర్, జి.భీమారావు, బి.సాయి శ్రీనివాసనాయక్, సీఆర్డీయే సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే(ఎల్‌ఏ)ఎస్.రవీంద్ర ప్రసాద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సీహెచ్ మధుసూధనరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కల్లాల్లో విస్తృత పర్యటన

సాక్షి ఎఫెక్ట్

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సీతారామయ్య

తాడేపల్లి రూరల్: 'రైతన్న మీకోసం.. ప్రకటనలకే పరిమితం' శీర్షికన సాక్షి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య ధాన్యం కల్లాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు, పంటపొలాల్లోని ధాన్యం కల్లాల వద్దకు ఆయన స్వయంగా వెళ్లారు. 75 కేజీల బీపీటీ రకం గ్రేడ్ ఏ, రూ.1,792లకు.. కామన్ రకం రూ.1,779లకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, తొందరపడి దళారులకు అమ్మవద్దని ఆయన రైతులకు తెలిపారు. గోనె సంచులు, మిల్లుకు ధాన్యం తీసుకు వెళ్లడానికి వాహనాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. సొంత ట్రాక్టర్‌లో మీరు మిల్లుకు తీసుకు వెళితే రవాణా చార్జీలు చెల్లిస్తామని.. ఏదైనా సమస్య వస్తే స్థానిక రైతు సేవా కేంద్రాలు లేదా అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని సూచించారు. దళారులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువకు కొనుగోలు చేస్తే సహించేది లేదని, ధాన్యం సరఫరా చేసే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలి

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

తాడేపల్లి రూరల్: రైతుల వద్ద నుంచి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. చిర్రావూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుసంఘం నాయకులతో కలిసి ఆయన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ.. పలువురు రైతులు ధాన్యం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ధాన్యం రైతులకు మద్దతు ధర ప్రకటించినా ఇప్పటికీ రైతు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల రైతు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, రైతు సంఘం నాయకులు బొప్పన గోపాలరావు, సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి నాగేశ్వరరావు, తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, కేవీపీఎస్ మండల నాయకులు విజయరాజు, రైతులు ఏసుబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

తాడికొండ: తుళ్లూరు మండలం రాయపూడిలో నివసిస్తున్న నెల్లూరి శేషగిరమ్మ నివసిస్తున్న పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. సీఆర్డీయే అధికారులు తనకు ప్రత్యామ్నాయం చూపకుండా తాను నివసిస్తున్న 5 సెంట్ల స్థలం ఖాళీ చేయిస్తున్నారని ఆమె హైకోర్టులో పిటీషన్ వేసి కారుణ్య మరణం ప్రసాదించమని న్యాయస్థానాన్ని ఇటీవల వేడుకుంది. ఈ నేపథ్యంలో ఆమె ఇంటికి ఉరుకులు, పరుగులు పెట్టిన అధికారులు మతిస్థిమితం లేని మనుమరాలు, 90 ఏళ్ల వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్నారు. అయితే ఆ స్థలం విషయంలో ఎటూ తేల్చకపోవడంతో పూరి గుడిసెలోనే ఆమె నివసిస్తుండగా శనివారం ఉన్నట్టుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయింది. స్థానికులు అప్రమత్తమై వారిని బయటకు తీసుకొచ్చి ఫైర్ సిబ్బంది సాయంతో మంటలు ఆర్పి సామాగ్రి బయటకు తీశారు. దీంతో ప్రమాదం తప్పింది. ఘటనా స్థలాన్ని తహసీల్దార్ హరిబాబు పరిశీలించి బాధితులను పరామర్శించారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

తెనాలిరూరల్: ఆత్మహత్యాయత్నం చేసిన వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. పట్టణ నాజరుపేటకు చెందిన రావుల నాగమణి(33) నవంబర్ 30న ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా గుంటూరు వైద్యశాలకు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. వైద్యశాల నుంచి శనివారం వచ్చిన సమాచారం మేరకు వన్‌టౌన్ ఎస్ఐ కె.కోటేశ్వరమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్టు తమ విచారణలో తెలిసిందని ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

తెనాలిటౌన్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ తెనాలి ప్రాజెక్టు సీడీపీవో పి.విజయగౌరి పిలుపునిచ్చారు. రూరల్ మండలం కఠెవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, కిశోర బాలికల వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాజెక్టు సీడీపీవో పి.విజయగౌరి, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ వి.లక్ష్మణ్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేయరాదని, చట్టరీత్యా నేరమని తెలిపారు. అలా చేసిన బాలికలకు బిడ్డ తక్కువ బరువుతో పుట్టి ఆమె పెంచడంలో అవగాహన లోపం ఎదురవుతుందని చెప్పారు. కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.యామిని, పంచాయతీ కార్యదర్శి వి.కల్పన, మహిళా పోలీసులు కె.జోత్స్న, వి.దేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.జ్యోతి, పి.లక్ష్మీనరసమ్మ, శ్రీవాణి, శిరోమణి, లత, తదితరులు ఉన్నారు.

ప్రజలను దోచుకునేందుకే ప్రైవేటీకరణ

సంతకాలు సేకరించిన పత్రాలను వేమారెడ్డికి అందజేస్తున్న నవులూరు పార్టీ నాయకులు

మంగళగిరి టౌన్: పేద ప్రజలపై మరింత భారం మోపేందుకు చంద్రబాబు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తోందని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్పష్టం చేశారు. నగర పరిధిలోని ఆత్మకూరు నియోజకవర్గ కార్యాలయంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా సేకరించిన పత్రాలను మంగళగిరి పట్టణ, మండల నాయకులు శనివారం ఆయనకు అందజేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని 15వ వార్డులో జరిగిన సంతకాల సేకరణ శుక్రవారంతో పూర్తికావడంతో ఆ ప్రతులను నాయకులు వేమారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాయకులు కలకోటి స్వరూపారాణి, కలకోటి చక్రి, సందీప్, నందిగం ఆకాష్, అంజలి, రాకీ, జస్వంత్, రాజా, నిర్మల తదితరులు పాల్గొన్నారు. నవులూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ మేరకు ఆ ప్రతులను శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు వేమారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, నవులూరు గ్రామ నాయకులు కోటేశ్వరరావు, కట్టెపోగు భూషణం, పచ్చల మోహనరావు, ఈపూరి ఆదాం, సురేష్, నల్లూరి ఆకుల, నూతక్కి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం

తాడికొండ: విద్యతోనే ఉన్నత శిఖరాలకు ఎదగడం సాధ్యమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామానికి చెందిన జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి దొంతిరెడ్డి చెన్నారెడ్డి కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఐఆర్‌ఎస్ అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సత్కార సభకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని.. ఎందరో ఉన్నతమైన వ్యక్తులు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారేనని అన్నారు. సత్కార గ్రహీత దొంతిరెడ్డి చెన్నారెడ్డి మాట్లాడుతూ.. నాడు గ్రామంలో ఉన్న అరకొర వసతులతో తాము కష్టపడి చదువుకున్నామని, అప్పటి గురువులు మాకు ఆత్మీయంగా ఆదరించి విద్యను అందించినందునే ఉన్నత శిఖరాలకు ఎదిగామన్నారు. అనంతరం దొంతిరెడ్డి చెన్నారెడ్డి దంపతులను అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుంటుపల్లి మధుసూధనరావు, దొంతిరెడ్డి సీతారామిరెడ్డి, నెల్లూరి కాంతారావు, విశ్రాంత హెచ్‌ఎంలు దొంతిరెడ్డి ప్రతాప్ రెడ్డి, షేక్ అలీమ్, సిద్దా సాహెబ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం షేక్ షరీఫ్, పూర్వ విద్యార్థి ధనుంజయ్ రెడ్డి, పలువురు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

రేపు రైతు వ్యతిరేక బిల్లుల దహనం

జయప్రదం చేయాలని ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విద్యుత్ బిల్లు–2025, విత్తన బిల్లు–2025ను ఆమోదించేందుకు ప్రతిపాదనలు తెచ్చిందని, ఈ రెండు బిల్లుల ప్రతులను ఈనెల 8న దహనం చేసే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. బిల్లుల ప్రతులను దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దహనం చేయాల్సిందిగా అఖిల భారత కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు ఇచ్చాయని పేర్కొన్నారు.

‘హెచ్1బీ వీసా సమస్యపై దృష్టి పెట్టండి’

సాక్షి, అమరావతి: ఈ నెల 10వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్ అమెరికాలో ఉంటున్న తెలుగు ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలపై, హెచ్1బీ వీసా అంశంపై దృష్టి పెట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు లోకేశ్‌కు రాసిన లేఖను ఆయన శనివారం మీడియాకు విడుదల చేశారు. అమెరికాలో లక్షలాది మంది తెలుగు వారు ఉద్యోగాలు చేస్తున్నారని, చదువుకుంటున్నవారు అక్కడ అభద్రతా భావంతో ఉంటున్నారని పేర్కొన్నారు. వారి ఉద్యోగ, జీవన భద్రత కోసం అమెరికా ప్రభుత్వంతో లోకేశ్ మాట్లాడాలని కోరారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

శంకరరావు (ఫైల్)

సారవకోట: శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం అలుదుకి చెందిన కొర్రాయి శంకరరావు (55) శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. శంకరరావు ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భార్యను మద్యం కోసం డబ్బులు అడుగగా ఆమె ఇవ్వకపోవడంతో మనస్తాపం చెంది ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు నరసన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్రంలో లేడీ డాన్లు తయారయ్యారు

- రాజధాని రెండో భూ సమీకరణకు రైతులు అంగీకరించారు
- అనుకూల మీడియాతో సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో లేడీ డాన్లు తయారయ్యారని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన అనుకూల మీడియాతో మాట్లాడారు. విజయనగరం, నెల్లూరు వంటి జిల్లాలు ప్రశాంతతకు మారు పేరుగా ఉండేవని, ఆ జిల్లాలకు ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేదని, కానీ ఇప్పుడు అలాంటి జిల్లాల్లో నేరస్తులు తయారయ్యారని, నెల్లూరు జిల్లాలో లేడీ డాన్లను తయారు చేశారంటే గత ఐదేళ్ల పాలన ఎలా సాగిందో అర్థం చేసుకోవాలన్నారు. వీటన్నింటినీ ప్రక్షాళన చేస్తున్నామని, నేరస్తులను ఏరివేస్తున్నామని చెప్పారు. రాజధాని నిర్మాణంలో వేగం పెరిగిందని, రాజధాని రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. రైతులు పూర్తిగా సహకరిస్తున్నారని, రెండో విడత భూ సమీకరణకు రైతులు అంగీకరించారని తెలిపారు. టీటీడీ పరకామణిలో దొంగతనాన్ని వైఎస్ జగన్ చిన్న విషయంగా చెప్పారని, దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ చేసిన వ్యాఖ్యలు ఘోర పాపమన్నారు. కాగా, టీడీపీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి అటల్–మోదీ సుపరిపాలన బస్సు యాత్ర ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

మాజీ మంత్రి కాకాణిపై మరో అక్రమ కేసు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కూటమి ప్రభుత్వం మరోసారి అక్రమ కేసు బనాయించింది. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కాకుటూరు శివాలయం భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేయడంపై కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో అదే మండలం నిడిగుంటపాళెంకు చెందిన ఆర్.రాధాకృష్ణమనాయుడు శనివారం వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. శివాలయం భూములను రూ.కోటికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అమ్మేసినట్టు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని, హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

పాప ప్రక్షాళనకే శ్రీవారికి నా ఆస్తి రాసిచ్చా

- స్వామివారికి కాకుండా ఇంకొకరికి ఎందుకిస్తాను?
- ఒత్తిళ్లతో చేశానని, డబ్బులిచ్చానని దుష్ప్రచారం చేస్తున్నారు
- డిబేట్లు పెట్టి అసభ్యంగా మాట్లాడుతున్నారు..
- నేను, మా కుటుంబం అంతా తీవ్ర మనోవేదన అనుభవిస్తున్నాం
- న్యాయస్థానం జోక్యం చేసుకుంటే.. నేనెలాంటి వైద్య పరీక్షలకైనా సిద్ధం
- ‘దయచేసి ప్లీజ్..’ అంటూ కన్నీటితో పరకామణి కేసు ప్రధాన నిందితుడు రవికుమార్ సెల్ఫీ వీడియో

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తాను చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగానే తన ఆస్తిని తిరుమల శ్రీవారికి రాసిచ్చానే తప్ప.. మరెవ్వరికీ రాసివ్వలేదని పరకామణి కేసులోని ప్రధాన నిందితుడు రవికుమార్ స్పష్టంచేశారు. టీటీడీ పరకామణిలో చోరీకి పాల్పడ్డ రవికుమార్.. ప్రాయశ్చిత్తంతో తన ఆస్తిని శ్రీవారికి రాసిచ్చిన విషయం తెలిసిందే. మూసివేసిన కేసును చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక పరకామణి కేసును తిరగతోడి వైఎస్సార్‌సీపీ నేతలే లక్ష్యంగా విచారణ చేపట్టింది. రాజకీయ ప్రయోజనాల కోసం ఎల్లో మీడియా ద్వారా టీడీపీ కూటమికి అనుకూలంగా ప్రచారాలు చేస్తూ పరకామణి కేసును తప్పుదోవ పట్టిస్తోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. రవికుమార్ శనివారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. అందులో.. ‘నేను చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా శ్రీవారికి నా ఆస్తినంతా రాసిచ్చాను, శ్రీవారికి కాక ఇంకెవరికి రాస్తాను?’.. అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇంకా ఏమన్నారంటే..

నాపై చెప్పేవన్నీ అబద్ధాలే..

అందరికీ నమస్కారం. నా పేరు రవికుమార్. నేను కొంతకాలంగా పెద్దజీయర్ మఠంలో గుమస్తాగా పనిచేస్తున్నా. కేబుల్, రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నా. రెండేళ్ల క్రితం అంటే.. 2023 ఏప్రిల్ 29న పరకామణిలో ఓ తప్పు చేశాను. దానిని నేను, మా కుటుంబం మొత్తం మహాపాపంగా భావించి పాప పరిహారార్థం నా ఆస్తిలోని 90 శాతం స్వామివారికి రాసిచ్చాను. కానీ, కొంతమంది దీనిని మరోలా భావించి, ఇంకోలా మాట్లాడుతున్నారు. కొందరికి డబ్బులిచ్చానని, ఆస్తి రూపంగా ఇచ్చానని.. కొందరి ఒత్తిళ్లతో ఇదంతా చేశానంటూ ఏవేవో మాట్లాడుతున్నారు. నా ఆస్తిని శ్రీవారికి కాకుండా ఎవరికో ఎందుకిస్తాను చెప్పండి. కొంతమంది నన్ను బ్లాక్ మెయిల్ కూడా చేశారు. అలా చేసిన వారిపై కేసులు పెట్టాను. నా శరీరంలోని ఓ ప్రైవేటు పార్టుకు శస్త్రచికిత్స చేసుకున్నానని అసభ్యకరంగా మాట్లాడారు. పైగా.. వాటిపై డిబేట్లు పెట్టడం, మా గురించి అసభ్యకరంగా మాట్లాడడం చేస్తున్నారు. దీంతో.. రెండున్నరేళ్లుగా నేను, నా కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదన చెందుతున్నాం. ఈ విషయాలపై కోర్టు కలుగచేసుకుంటే.. నేను ఎలాంటి వైద్య పరీక్షలకైనా సిద్ధం. నేను ఎలాంటి శస్త్ర చికిత్సలు చేసుకోలేదని నిరూపించుకుంటా. వీళ్లు నాపై చెప్పేవన్నీ అబద్ధాలే. నేను ఎంత మహాపాపం చేశానో తలచుకుని తలచుకుని బాధపడని రోజంటూలేదు. దయచేసి ప్లీజ్.. అంటూ రెండు చేతులు జోడించి రవికుమార్ కన్నీటితో వేడుకున్నారు.

రవికుమార్ విడుదల చేసిన పూర్తి వీడియో కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

రెండో దశ భూ సమీకరణ నిలిపివేయాలి

రైతులను భూముల కోసం బెదిరించడం దారుణం

- ఇప్పటికే భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి
- వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- చంద్రబాబు ‘మునిసిపాలిటీ’ వ్యాఖ్యలు రైతులను అవమానించేలా ఉన్నాయి
- అసలు చంద్రబాబుకే సరైన ప్రణాళిక లేదు.. అందుకే ఈ దుస్థితి
- రౌండ్ టేబుల్ సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సామాజికవేత్తల ఆగ్రహం

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): రాజధాని అమరావతి పేరిట రెండో విడత భూ సమీకరణ చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాజధాని పేరుతో రైతులను ప్రభుత్వం పదే పదే దగా చేస్తోందని మండిపడింది. తొలుత భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ‘అమరావతి భూ సమీకరణ 2.0’పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. అమరావతి రైతు నాయకులు గద్దె తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు ఉద్యమ నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు ఇప్పటివరకు న్యాయం చేయలేదన్నారు. మళ్లీ రెండో విడత పేరుతో భూములు తీసుకోవాలని నిర్ణయించడం దారుణమన్నారు. 24 ప్లాట్‌ఫారాలతో రైల్వేస్టేషన్ కడతానంటున్నారని.. నిజంగా అంత పెద్ద రైల్వేస్టేషన్ అవసరమా? అని ప్రశ్నించారు. చంద్రబాబు పగటి కలలతో రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత మీకు లేదా? అని నిలదీశారు. ఎప్పుడు నిర్మిస్తారో తెలియని ఔటర్ రింగ్ రోడ్‌కు ఇప్పుడు భూ సమీకరణ అవసరమా? అని ప్రశ్నించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు ఉద్యమ నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు తదితరులు

భూ సమీకరణ జీవో చెల్లదు!

ఔటర్ రింగ్ రోడ్ అంటూ ప్రజలను మోసం చేసి భూములు తీసుకుంటున్నారని ప్రొఫెసర్ రామచంద్రయ్య మండిపడ్డారు. ప్రభుత్వం జారీ చేసే ప్రతి జీవో వెనుక వారి ఆర్థిక ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయన్నారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతులకు ఇచ్చిన హామీలన్నీ పెద్ద మోసాలన్నారు. రైతులకు విద్య, వైద్యం అందించాలని ల్యాండ్ పూలింగ్ జీవో చెబుతున్నప్పటికీ అవేవీ కల్పించలేదన్నారు. సమీకరణపై తెచ్చిన జీవో చెల్లదని, దీనిని కోర్టులో సవాల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అన్‌స్టాపబుల్‌గా భూ సమీకరణ..

అమరావతి అన్‌స్టాపబుల్ అని చెబుతున్న చంద్రబాబు.. భూ సమీకరణ కూడా అన్‌స్టాపబుల్‌గా చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మండిపడ్డారు. కాంగ్రెస్ నేత తులసిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సచివాలయాన్ని రెండేళ్లు, పార్లమెంట్‌ను మూడేళ్లలో పూర్తి చేశారని.. కానీ మన రాజధాని మాత్రం టీవీ సీరియల్‌లా సాగుతోందని ఎద్దేవా చేశారు. ఒక ప్రాంతంలోనే అంతా ఖర్చు చేస్తున్నారని రాయలసీమలో అలజడి మొదలైందని హెచ్చరించారు. సామాజిక కార్యకర్త వసుంధర మాట్లాడుతూ.. రెండో విడత భూ సమీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే.. అమరావతి మున్సిపాలిటీగా కాదు.. పంచాయతీగా మిగిలిపోవడం ఖాయమన్నారు. సమావేశంలో సీపీఐ నేత అక్కినేని వనజ, కాంగ్రెస్ నేత సుంకర పద్మశ్రీ, అమరావతి రైతులు ఎం.రవి, రఘునాథ్, గన్నవరం ఎయిర్‌పోర్టు బాధితులు వేదవతి, శ్రీధర్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేతలు పోలారి, తదితరులు పాల్గొన్నారు.

రైతులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా?

ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇవ్వకపోతే అమరావతి మున్సిపాలిటీగా మిగులుతుందంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయి. చంద్రబాబూ.. రైతులను బ్లాక్ మెయిల్ చేయాలనుకుంటున్నారా? లేదా అవమానించాలని అనుకుంటున్నారా? అమరావతి రైతులకు చంద్రబాబు ఇప్పటివరకు చేసిందేమీ లేదు.
– బుచ్చి తిరుపతిరావు, అమరావతి రైతు

చంద్రబాబుకు ప్రణాళిక లేదు

చంద్రబాబు అమరావతి రైతులను పిలిచి మున్సిపాలిటీ కబుర్లు చెబుతున్నాడు. చంద్రబాబును ఇలాగే వదిలేస్తే రాష్ట్రమంతా భూ సమీకరణ చేస్తాడు. అసలు చంద్రబాబుకు ప్రణాళిక లేదు. అమరావతి రైతులంతా కలిసి చంద్రబాబు మెడలు వంచాలి.
– రాజేంద్రప్రసాద్, రైతు

చంద్రబాబుకు రైతులంటే ఏహ్యాభావం

- వరుస తుపానులతో నష్టపోయిన రైతులు
- ఫ్లడ్ డ్యామేజ్ మరమ్మతుల పేరిట యథేచ్ఛగా దోపిడీ
- వరద సాయంలో అంతులేని అక్రమాలు, అవకతవకలు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): సీఎం చంద్రబాబుకు రైతులంట ఏహ్యాభావమని.. వరుస తుపానులు, వరదల వల్ల రైతులు నష్టపోతుంటే చోద్యం చూస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం నెల్లూరులోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మోంథా, దిత్వా తుపానులతో నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఏదీ ఇవ్వలేదన్నారు. నెల్లూరు జిల్లాలో వరినాట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఎకరాకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు ఖర్చు పెట్టిన రైతులకు పైసా సహాయం కూడా లేదన్నారు. పంట నష్టం అంచనా వేసేందుకు అధికారులు గ్రామాలకు వెళ్లలేదని, ఇవన్నీ చూస్తుంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉందా? అనే సందేహం కలుగుతోందన్నారు. తుపానుల సమయంలో ప్రభుత్వం పట్టించుకోకపోతే.. చాలాచోట్ల వైఎస్సార్‌సీపీ తరఫున భోజన ఏర్పాట్లు చేసి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వరద సాయాన్ని అధికార పార్టీ నేతలు దొంగ బిల్లులతో దోచుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై సీబీఐ విచారణ జరిపితే ఎంతమంది అధికారులు ఇళ్లకు వెళ్తారో, ఎన్ని అవకతవకలు బయట పడతాయో తెలుస్తుందన్నారు. తప్పుడు విజిలెన్స్ నివేదికలు తయారు చేసి రూ.కోట్లు దోచుకుంటున్నారని, విచారణ సంస్థలు కూడా పూర్తిగా రాజకీయ బానిసలయ్యాయని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నేతల రూ.కోట్ల దోపిడీపై సీబీఐ విచారణకు అధికార పార్టీ నేతలు సిద్ధమా అని ప్రశ్నించారు.

సంక్షోభాల్లో నిధులు దోచుకుంటున్న సోమిరెడ్డి

సీఎం చంద్రబాబు సంక్షోభంలో అవకాశాలు వెతుక్కోండని సలహా ఇస్తుంటారని.. వాటిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి బాగా వంట బట్టించుకున్నాడని కాకాని విమర్శించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఎలా ఆదుకోవాలో ఆలోచించకుండా, ఎక్కడ దొంగ బిల్లులు పెట్టుకుని దోచుకోవాలో ఆలోచిస్తున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఫ్లడ్ డ్యామేజ్ మరమ్మతుల పేరిట రూ.కోట్లు దోచుకుంటున్నారని, రైతుల పేరు చెప్పి గతంలో నీరు–చెట్టులో ఎలా దోచుకున్నారో ఇప్పుడు మరమ్మతుల పేరిట అదే చేస్తున్నారన్నారు. అధికారంలో ఉండి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనకు నేరుగా మంత్రితో, ప్రభుత్వంతో మాట్లాడే దమ్ము, ధైర్యం లేదా అని ప్రశ్నించారు. విజిలెన్స్ విభాగం అధికార పార్టీ నేతల కార్యాలయంగా మారిందని కాకాణి ఆరోపించారు. ఒకసారి జిల్లా విజిలెన్స్ అధికారుల కాల్ లిస్టులు బయట పెడితే మంత్రులు, ఎమ్మెల్యేలతో ఎలాంటి సంబంధాలు కొనసాగుతున్నాయో.. వారి ఆదేశాలు అధికారులు ఎలా అమలు చేస్తున్నారనేది బయట పడుతుందన్నారు.

దమ్ముంటే బహిరంగ చర్చకు రండి

కూటమి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని, ఏ ఒక్క రైతుకూ మేలు చేయడం లేదని కాకాణి దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుల చేయి పట్టుకుని నడిపించామని, విత్తనం మొదలు, పంటల అమ్మకాల వరకు గ్రామాల్లో ఆర్బీకేలు రైతుల కోసం పని చేశాయన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు అసలు వ్యవసాయం గురించే తెలియదని, ఆయన రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

ఇండిగోతో రామ్మోహన్ కుమ్మక్కు

- అందుకే డీజీసీఏ దిగొచ్చేదాకా ఇండిగో సంస్థ మొండిగా వ్యవహరించింది
- కేంద్ర విమానయానశాఖ మంత్రి పదవికి రామ్మోహన్‌నాయుడు రాజీనామా చేయాలి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు

సాక్షి, అమరావతి: దేశంలో ఇండిగో విమానాల సంక్షోభం, రద్దీ, టికెట్ ధరల పెరుగుదల, భద్రతా లోపాలకు ప్రధాన కారకుడు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు విమర్శించారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్‌నాయుడు విఫలమయ్యారని, తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జూపూడి ప్రభాకర్‌రావు శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ‘ఇండిగో విమాన సంస్థతో రామ్మోహన్‌నాయుడు కుమ్మక్కయ్యారు. దాని ఫలితంగానే ఇప్పుడు సంక్షోభం ఏర్పడింది. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం తలదించుకునే పరిస్థితి వచ్చింది. డీజీసీఏ దిగి వచ్చేదాకా ఇండిగో మొండిగా వ్యవహరించిందంటే కారణం రామ్మోహన్‌తో కుమ్మక్కు కావడమే. ఇంత గందరగోళం నెలకొంటే ఇండిగో సంక్షోభాన్ని వదిలేసి రామ్మోహన్ నాయుడు రీల్స్ చేసుకుంటూ గడుపుతున్నారు. ఆయన విమానయాన శాఖ మంత్రిగా కాకుండా రీల్స్ మంత్రిగా మారారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత కేంద్ర ప్రభుత్వం కొన్ని రూల్స్ చేసింది. వాటిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశాలిచ్చింది. కానీ డీజీసీఏ నిబంధనలను ఇండిగో సంస్థ పాటించేలా రామ్మోహన్ చేయలేకపోయారు. దాని ఫలితంగానే ఇప్పుడు ఇండిగో సంక్షోభం వచ్చింది.’ అని జూపూడి చెప్పారు.

కేంద్ర విమానయాన శాఖను లోకేశ్ పర్యవేక్షిస్తాడా?

‘ఇండిగో సంక్షోభంపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వార్ రూమ్‌లో చర్చలు జరుపుతున్నారంటూ టీడీపీ నేతలు నేషనల్ మీడియాలో మాట్లాడి పరువు తీశారు. కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖను కూడా లోకేశ్ పర్యవేక్షిస్తున్నాడంటూ టీడీపీ ప్రతినిధి వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి పదవితో లోకేశ్‌కు ఏం సంబంధం? లోకేశ్, రామ్మోహన్‌లు ఏపీ పరువును తీశారు. ఇండిగో సంస్థ ఒత్తిళ్లకు కేంద్ర మంత్రి పూర్తి తలొగ్గారని దేశవ్యాప్తంగా రామ్మోహన్ పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విమానం ఎక్కడమంటే భయం, నరకం, అనే స్థాయికి రామ్మోహన్ తీసుకెళ్లాడు. ఇంతటి అసమర్థ మంత్రి అవసరమా?’ అని ప్రశ్నించారు.

‘సాక్షి’ ఎడిటర్‌పై మరో కేసు

అక్రమాలు, అరాచకాలు, దోపిడీని ప్రశ్నిస్తున్నందుకు అక్కసు

ఒక్క కర్నూలులోనే ఇప్పటికే 5 కేసుల్లో ఎడిటర్ ఆర్.ధనంజయరెడ్డిని నిందితుడిగా చేర్చిన వైనం

సాక్షి ప్రతినిధి కర్నూలు: ప్రభుత్వ తప్పిదాలను వెలుగులోకి తెస్తున్న ‘సాక్షి’పై ప్రభుత్వ పెద్దలు కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తూనే ఉన్నారు. ప్రజా వ్యతిరేకత తట్టుకోలేక తప్పుడు కేసులు నమోదు చేస్తూ ‘సాక్షి’ గొంతు నొక్కడానికి విఫలయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక కర్నూలులో ఇప్పటికే ‘సాక్షి’పై 5 కేసులు నమోదు చేశారు. తాజాగా మరో కేసు నమోదైంది. ఇందులో రెండు కేసులు పోలీసులు అక్రమంగా నమోదు చేస్తే, మిగిలిన కేసులు మంత్రి టీజీ భరత్ ఆదేశాలతో నమోదయ్యాయి. ‘క్యాంపు భరతం పట్టేస్తా!’ శీర్షికన సెప్టెంబర్ 13న ‘సాక్షి’లో కథనం ప్రచురితమైంది. కర్నూల్లో కీలకమైన ఆ ప్రాంతాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని వివరించింది. ఉన్నఫళంగా క్వార్టర్లు ఖాళీ చేయాలని నోటీసులు అందడంతో ఏ,బీ,సీ క్యాంపు క్వార్టర్లలో నివాసం ఉంటున్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు వరుస ఆందోళనలకు దిగారు. ఎలాగైనా క్వార్టర్లు కూల్చేయాలని భీష్మించిన మంత్రి టీజీ భరత్ ‘క్వార్టర్లు ఖాళీ చేయాల్సిందేనని, లేదంటే కర్ర పట్టుకోవాల్సి వస్తుంది’ అని బెదిరించారు. దీంతో క్వార్టర్లు కూల్చేయడం, ఖాళీ చేయడం అనేది ప్రభుత్వ నిర్ణయమా? భరత్ వ్యక్తిగత నిర్ణయమా? అనే చర్చ నగరంలో జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయమైతే అందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువరించాలి. భరత్ వ్యక్తిగత నిర్ణయమైతే క్వార్టర్లు ఖాళీ చేయండనే హక్కు ఆయనకు లేదు. ఇంత వరకూ ప్రభుత్వం నుంచి క్వార్టర్లు ఖాళీ చేయాలని ఉత్తర్వులు లేవు. అక్కడ మినీ స్టేడియం నిర్మిస్తున్నామని, ఖాళీ చేయాలంటూ ఆర్అండ్‌బీ అధికారులు కొంత మందికి నోటీసులు జారీ చేశారు.

నోటీసులకు, మంత్రి మాటలకు పొంతన ఏదీ?

ఏబీసీ క్వార్టర్లు ఖాళీ చేయాలని, అక్కడ మినీ స్టేడియం నిర్మిస్తున్నామని ఏప్రిల్ 10న ఆర్అండ్‌బీ ఏఈ, డీఈ, ఈఈలు 39 మందికి నోటీసులు జారీ చేశారు. మినీ స్టేడియం నిర్మిస్తున్నామని నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. దీని నిర్మాణానికి 5 ఎకరాలు కూడా అవసరం లేదు. అయితే అక్కడ 160–170 ఎకరాల స్థలం ఉంది. మార్కెట్ రేటు ప్రకారం ఈ స్థలం విలువ రూ.4 వేల నుంచి రూ.5 వేల కోట్లు ఉంటుంది. తక్కిన స్థలాన్ని పీపీపీ విధానం ప్రకారం టీడీపీ నేతలు కొట్టేయాలనే ప్రచారం నడిచింది. అధికార, రాజకీయ వర్గాలు కూడా ఈ అంశాన్ని చర్చించాయి. ఇదే విషయాన్ని వివరిస్తూ సెప్టెంబర్ 13న ‘సాక్షి’ కథనం ప్రచురించింది. దీంతో ఆగ్రహం చెందిన ప్రభుత్వ పెద్దలు టూటౌన్, త్రీటౌన్‌లో ‘సాక్షి’పై కేసు నమోదు చేయించారు. ఈ కథనం తర్వాత నగరవాసులంతా విలువైన ప్రభుత్వ స్థలం లీజు పేరుతో పరుల పరం కాకూడదని చర్చించుకున్నారు. ఈ వ్యవహారంలో భరత్, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో భరత్ అక్కడ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని, స్థలాలు ఖాళీ చేయాల్సిందేనని చెప్పారు. అధికారులు నోటీసుల్లో పేర్కొన్నట్లు మినీ స్టేడియం నిర్మించడం వాస్తవమా? లేక భరత్ చెప్పినట్లు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నారా? ఈ రెండింటిలో ఏది నిజమైనా ప్రభుత్వం నుంచి అనుమతి ఉందా? స్టేడియం నిర్మిస్తున్నామని, లేదా హైకోర్టు బెంచ్ ఏ,బీ,సీ క్యాంపుల్లో నిర్మిస్తున్నామని ప్రభుత్వం ఎందుకు జీవో జారీ చేయలేదు? హైకోర్టు బెంచ్ ఎన్ని ఎకరాల్లో నిర్మిస్తున్నారు? తక్కిన స్థలాన్ని ఏం చేస్తారు? అనే విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాల్సి ఉంది. ఈ వ్యవహారంలో రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం ప్రభుత్వ అవసరాలకే వినియోగించాలని, పీపీపీ విధానం ద్వారా టీడీపీ నేతలు కొట్టేయకూడదనే ‘సాక్షి’ రాసింది. ప్రజల తరఫున పై విషయాలను ప్రశ్నించినందుకు వాటికి సమాధానం చెప్పలేక తప్పుడు కేసులు నమోదు చేయడంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే ‘సాక్షి’ ఎడిటర్ ఆర్.ధనంజయరెడ్డిపై రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో అక్రమ కేసులను చంద్రబాబు ప్రభుత్వం నమోదు చేసింది.

జాతీయ స్థాయిలో తప్పుబట్టినా మారని ప్రభుత్వ, పోలీసు వైఖరి

ఆంధ్రప్రదేశ్‌లో ‘సాక్షి’ పత్రికపై, జర్నలిస్టులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ వేధిస్తున్నారని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు సంఘాల నేతలు, జర్నలిస్టు యూనియన్లతో పాటు జాతీయ స్థాయిలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎడిటర్స్ గిల్డ్ కూడా తీవ్రంగా తప్పుబట్టింది. హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ వైఖరిని ఎత్తి చూపింది. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని, రాజ్యాంగం పత్రికలకు భావ ప్రకటన స్వేచ్ఛను హక్కుగా కల్పించిందని, దాన్ని ఇతర వ్యవస్థలు కాపాడాలని విన్నవిస్తున్నా ప్రభుత్వానికి, పోలీసులకు ఏమాత్రం చెవికెక్కడం లేదు. ప్రభుత్వ పెద్దలు ఎలా చెబితే అలా అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. వార్తలతో ఎవరికైనా పరువునష్టం వాటిల్లి ఉంటే కోర్టును ఆశ్రయించవచ్చు. పరువునష్టం దావా దాఖలు చేయొచ్చు. కానీ అధికారం ఉందికదా అని ‘సాక్షి’పై అక్రమ కేసులు నమోదు చేయించడాన్ని ప్రజలు, మేధావులు తప్పుపడుతున్నారు.

కర్నూల్లో ‘సాక్షి’పై ఇవీ కేసులు

- చంద్రబాబు ప్రభుత్వంలో ‘సాక్షి’పై కర్నూలులో 6 కేసులు నమోదు చేశారు. సెప్టెంబర్ 13న ‘క్యాంపు భరతం పట్టేస్తా!’ అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో సాక్షి మేనేజ్‌మెంట్, సాక్షి పబ్లిషర్‌పై క్రైం నెంబర్ 419/20225 కింద సెక్షన్ యూ/ఎస్192, 352,353 (1),(బి),356 (1),61(1)(ఏ) రెడ్‌విత్ 3(5) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు.
- ఇదే కథనంపై రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో సెక్షన్ 192, 356(1),352, 353(1)(బి)61(1)(ఏ) రెడ్‌విత్ 3(5) బీఎన్‌సీపై మరో కేసు నమోదు చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు త్రీటౌన్‌లో, శరత్‌బాబు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టూటౌన్‌లో కేసులు నమోదు చేశారు.
- ‘ప్రభుత్వ నిర్ణయమా? భరత్ ఆదేశమా?’ అనే శీర్షికతో గత నెల 28న ప్రచురితమైన కథనంపై ఈ నెల 4న టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో గజేంద్ర సింగ్ ‘సాక్షి’ ఎడిటర్, పబ్లిషర్, సెల్లర్, రిపోర్టర్‌పై సెక్షన్ 192, 352,353(1)(బి),353(1)(సి), 353(2), 356(3),356(4), రెడ్‌విత్ 3(5) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ కేసులన్నీ మంత్రి తన అనుచరులతో ఫిర్యాదు చేయించినవే అన్నది బహిరంగ రహస్యం.
- జూలై 26న కర్నూలు త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో ‘సాక్షి’పై సెక్షన్ 132, 308(3), 353(1)(బి), 356(3), రెడ్‌విత్ 61(2)బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు. ‘రాయలసీమలో అనకొండ ఐపీఎస్’ పేరుతో ప్రచురితమైన కథనం నేపథ్యంలో ఆ కేసు నమోదు చేశారు.
- గతేడాది డిసెంబర్ 22న కర్నూలులో మునీర్ అహ్మద్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోలీసులు కిడ్నాప్ చేశారు. దీనిపై కథనం రాస్తే త్రీటౌన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన విధులకు ‘సాక్షి’ విలేకరి ఆటంకం కల్గించారని తప్పుడు ఫిర్యాదుతో త్రీటౌన్‌లో కేసు నమోదు చేశారు.
- కర్నూలు కార్పొరేషన్ టెండర్లలో ఎవ్వరూ పాల్గొనవద్దని మంత్రి భరత్ అనుచరుడు సందీప్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూపుల్లో కాంట్రాక్టర్లకు బెదిరింపు మెసేజ్‌లు పంపారు. దీనిపై ఆధారాలతో ‘సాక్షి’ కథనం ప్రచురిస్తే అతని ఫిర్యాదుతో వన్‌టౌన్‌లో కేసు నమోదు చేశారు.

● వీకెండ్ ప్రోగ్రామ్

సోషల్ మీడియా ఎంత కమ్ముకున్నా పుస్తకం పునరుత్థానం అవుతూనే ఉంది. పుస్తక పఠనానికి కొత్త దారులు పడుతున్నాయి. ఏదైనా మంచి చోటుకు విహారంగా వెళ్లి పుస్తకం చదువుకుంటూ కూచోవడం ట్రెండ్‌గా మారింది. దానినే 'రీడింగ్ రిట్రీట్' అంటున్నారు. ఒక్కరూ, లేదా కొద్దిమంది ఏదైనా చోటుకు వెళ్లి పుస్తకాలు చదువుకుంటూ రిలాక్స్ అవుతున్న ఈ ధోరణిపై వీకెండ్ కథనం.

విహారంలో పుస్తకం రీడింగ్ రిట్రీట్

రోజూ పనులు, హడావిడి, తీరిక లేని శ్రమ, మొహం మొత్తే పరిసరాలు... వీటి మధ్య నుంచి పారిపోయి, ఎటైనా ఏకాంత ప్రదేశంలో హాయిగా వీకెండ్స్ గడపాలని పిస్తుంది ఎవరికైనా. అలా గతంలో చేసే వారు. ఇప్పుడూ చేస్తున్నారు. అయితే అలా వెళ్లి సరదాగా తిరగడమో, పార్టీ చేసుకోవడమో, షాపింగ్ చేయడమో కాకుండా ఏ పనీ చేయకుండా పుస్తకాలు చదువుకుంటూ కూచోవాలనుకుంటు న్నారు కొందరు. ప్రశాంతమైన చోటుకు వెళ్లి అంతే ప్రశాంతంగా పుస్తకాలు చదువుకుంటూ గడపే ట్రెండ్ పేరు 'రీడింగ్ రిట్రీట్'. ప్రస్తుతం ఈ ట్రెండ్ ఎంతోమంది పాఠకులను ఒకచోట చేరుస్తోంది. కొందరు ఆపరేటర్లు ప్రత్యేకంగా కొన్ని చోట్లను ఇందుకై తయారు చేసి మా దగ్గరకు వచ్చి పుస్తకాలు చదువుకోండి అని కూడా 'ప్యాకేజ్'లు ఆఫర్ చేస్తున్నారు. వాళ్లు పెట్టే తిండి తింటూ హాయిగా చదువుకుని తిరిగి ఇల్లు చేరడమేనన్నమాట.

రీడింగ్ రిట్రీట్‌కు ఎందుకు వెళ్లాలి?

ఆధునిక జీవితంలో వేగాన్ని తగ్గించడం అంత సులభం కాదు. రోజూ ఏదో పని, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక విష యాలు... ఇంకా చాలా చాలా. వీటి మధ్య తీరిగ్గా పుస్తకం చదివే అవకాశం దొరకదు. సెలవుల్లో అలాంటి ప్రయత్నం చేసినా ఎవరో ఒకరు మనల్ని డిస్టర్బ్ చేస్తూనే ఉంటారు. లేదా చుట్టూ ఉన్న వాతావరణం అనుకూలంగా ఉండదు. తర్వాత చదువుదాం, తర్వాత చూద్దాం అని పుస్తక పఠనాన్ని వాయిదా వేస్తుంటారు. ఆ వాయిదాను ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కొందరు ఈ రిట్రీట్ ధోరణిని తీసుకొచ్చారు.

రీడింగ్ రిట్రీట్ ఎక్కడ అనుకూలం?

నగర జీవితంలోని రణగొణధ్వనులకు దూరంగా ఎక్కడైనా రీడింగ్ రిట్రీట్ జరుపుకోవచ్చు. ఊరి చివరి ఖాళీ ప్రదేశాలు కావొచ్చు. ప్రశాంతమైన అటవీ మార్గాలు కావొచ్చు. ఎత్తైన కొండలు, సముద్రతీరాలు కావొచ్చు. ఊరి సమీపంలోని రిసార్ట్‌లు కావొచ్చు. మీకు అనుకూలమైన ప్రదేశాలు దీనికి ముఖ్యం. ఎటొచ్చీ ఎక్కువగా జనం వచ్చే ప్రదేశాలు, సులభంగా పట్టణాలను చేరే ప్రాంతాలు లేకపోవడం మేలు. అలా ఉంటే మనసు మన మాట వినదు. కనీసం ఐదారు గంటలు అక్కడ కూర్చొని చదువుకోవచ్చు అనే చోటను ఎంపిక చేసుకోవడం ఉత్తమం. మధ్యలో భోజనం, ఇతర అవసరాలకు అనుగుణంగా ఆ ప్రాంతం ఉండాలి.

రీడింగ్ రిట్రీట్‌లో ఎంతమంది?

ఈ రీడింగ్ రిట్రీట్‌లో ఇంతమంది ఉండాలన్న నిబంధనేమీ లేదు. ఇద్దరితో మొదలుకొని ఎంత మందైనా ఉండొచ్చు. అయితే వారంతా పాఠకులై ఉండాలి. మీరంతా కలిసి ఒకచోటును ఎంపిక చేసుకొని, అక్కడికి వెళ్లి, ఎవరి పుస్తకంలో వారు మునిగిపోవచ్చు. అయితే నిజంగా పఠనం మీద ఆసక్తి ఉన్నవారినే ఎంచుకోవడం ఉత్తమం. అప్పుడే మీకు ఇబ్బంది ఉండదు. ఇటీవల కాలంలో రీడింగ్ రిట్రీట్‌ను ఏర్పాటు చేసేందుకు కొన్ని సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. మీరంతా ఒక బృందంగా ఏర్పడి, వారిని సంప్రదిస్తే మీ సంఖ్య, అభిరుచికి తగ్గట్లు వారే ఓ ప్రాంతాన్ని సూచించి, అక్కడ తగిన ఏర్పాట్లు చేస్తారు.

ఇవి చేయడం తగదు

- పుస్తక పఠనంపై ఆసక్తి లేకుండా రీడింగ్ రిట్రీట్‌కు వెళ్లడం సరి కాదు. దీనివల్ల పక్కవారి ఏకాగ్ర తను దెబ్బతీసినట్లు అవుతుంది.
- ఒక్కొక్కరు ఒక్కోరకమైన సాహిత్యాన్ని ఇష్టపడతారు. అక్కడికి వెళ్లాక ఈ విషయంలో ఎవరితోనూ వాదించకూడదు.
- మీరు ఎన్ని పుస్తకాలు చదవగ లరో అన్ని తీసుకెళ్లాలి. అక్కడికి వెళ్లాక పుస్తకాల కోసం ఇతరుల్ని ఇబ్బంది పెట్టకూడదు. లేదా వారి అనుమతితోనే వారి పుస్తకాలు తీసుకోవాలి.
- అక్కడికి వెళ్లాక ఫోన్, ల్యాప్‌టాప్ వంటివి వాడకూడదు. అది ఆ కార్య క్రమం ఉద్దేశాన్ని దెబ్బతీ స్తుంది. ఫోన్ ఆఫ్ చేయలేకపోతే సైలెంట్ మోడ్‌లో పెట్టాలి.
- ఇతరులతో వాదించడం, గట్టిగా చర్చించడం, ఇతరులు చదువుతున్న పుస్తకాలను హేళన చేయడం, పుస్తకంలోని అంశాలను ముందు గానే వివరించడం, వాటి గురించి తేలిగ్గా మాట్లాడటం అస్సలు చేయకూడదు.

● ఎంత సంతోషమో!

మనల్ని సంతోషపరచడానికి పెద్ద పెద్ద విజయాలే అక్కర్లేదు. చిన్న చిన్న సందర్భాలు కూడా కారణం అని చెప్పడానికి ఈ వీడియో క్లిప్ ఉదాహరణ. మోడల్ నవ్య క్రిష్ణ తల్లిదండ్రులు తొలిసారిగా తమ కూతురి ఇమేజెస్‌ను బిల్‌బోర్డ్‌పై చూసి ఎంతో సంతోషించారు. నవ్య తల్లిదండ్రుల ఎక్స్‌ప్రెషన్‌లను ఈ వీడియో స్లోగా రికార్డ్ చేసింది. బిల్‌బోర్డ్‌పై కనిపించిన కూతురి ఫొటో గ్రాఫ్‌ని చూసి... 'ఇది నిజమేనా? మన అమ్మాయేనా!!' అన్నట్లుగా చూశారు. ఆ తరువాత వారి సంతోషానికి అవధి లేదు. ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్ చేసిన వారి రియాక్షన్ తాలూకు వీడియో క్లిప్ నెటిజనులకు తెగనచ్చేసింది. 'నా చిత్రాలు ఎన్నో బిల్‌బోర్డ్‌లపై కనిపిం చినప్పటికీ... ఇది మాత్రం ఎప్పటికీ గుర్తుండి పోయే మధుర జ్ఞాపకం. ఒకింత గర్వంతో, ఆనందంతో మెరిసిపోయే వారి కళ్లు నాకు అపురూపం' అని తన పోస్ట్‌లో రాసింది నవ్య క్రిష్ణ. 'పిల్లలు విజయాలు సాధించినప్పుడు తల్లిదండ్రుల కళ్లలో కనిపించే మెరుపు వెల కట్టలేనిది!' అని స్పందించారు ఒక యూజర్.

● వైరల్

రావోయి మా ఇంటికీ... టీ ఉన్నది... గరం గరం ఫుడ్ ఉన్నది!

'అతిథి దేవోభవ' అనే మాటకు కేరాఫ్ అడ్రస్ మన దేశం. ఈ మాటను మరోసారి నిజం చేసే వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో రెండు మిలియన్‌ల వ్యూస్‌తో దూసుకుపోతోంది.

అమెరికన్ వ్లోగర్ మాల్వీనా హిమాలయ ప్రాంతంలోని మారుమూల గ్రామానికి వెళ్లింది. ఎవరూ పరిచయం లేకపోయినా, ఏ ఇంటికి వెళ్లినా ఆమెకు గొప్ప ఆతిథ్యం దొరికింది.

తమకు వచ్చిన ఇంగ్లీష్‌లోనే... 'ప్లీజ్ డ్రింక్ టీ' అన్నారు. 'ప్లీజ్ టేక్ ఫుడ్' అన్నారు. వీడియోలో... మాల్వీనా ఒక వృద్ధురాలిని పలకరిస్తుంది. ఆ మాటా ఈ మాటా మాట్లాడిన తరువాత మాల్వీనా బయలు దేరేముందు 'భోజనం చేసి వెళ్లు' అని పట్టుబడుతూ ఆ బామ్మ ఒకటికి రెండుసార్లు అడగడం నెటిజనులను కదిలించింది.

'భోజనం వద్దు టీ చాలు' అని అడిగింది మాల్వీనా. ఆప్యాయత, అనురాగాల రుచుల ఆ టీ ఎన్ని కోట్లు పెడితే మాత్రం వస్తుంది? ఏమంటారు మాల్వీనా!

● కాస్త సరదాగా

అబ్రకదబ్ర... ఫొటోలను వీడియో చేద్దాం ఇలా!



గూగుల్ తన జెమిని యాప్‌ను కొత్త ఫీచర్‌తో అప్‌డేట్ చేసింది. ఈ ఫీచర్‌తో ఎలాంటి ప్రాంప్ట్ అవసరం లేకుండా ఫొటోలను వీడియో లుగా మార్చవచ్చు. రిఫరెన్స్ ఇమేజ్‌లను ఉయోగించి అప్‌లోడెడ్ ఫొటోల నుంచి విజువల్స్, ఆడియోతో వీడియో కంటెం ట్‌ను ఆటోమేటిక్‌గా జనరేట్ చేస్తుంది. పొడవైన, సంక్లిష్టమైన ప్రాంప్ట్‌ల అవసరాన్ని తగ్గించడానికి ఈ ఫీచర్‌ను తీసుకు వచ్చింది జెమిని.

జెమిని యాప్‌లో ఫొటో-టు-వీడియో జనరేషన్ కోసం...

● జెమిని యాప్‌ను ఓపెన్ చేయాలి ● యాప్ సెట్టింగ్స్‌లో వీడియో మేకింగ్ టూల్‌ను ఎనేబుల్ చేయాలి ● వీడియోలో మీరు ఏం కోరుకుంటున్నారో వివరించడానికి మూడు రిఫరెన్స్ ఇమేజ్‌లను అప్‌లోడ్ చేయాలి ● ఇమేజ్‌ల ఆధారంగా చాట్‌బాట్ ఆటోమేటిక్‌గా ప్రాంప్ట్‌ను జనరేట్ చేస్తుంది ● ఫొటోలను ఏఐ 'సీన్'గా మారుస్తుంది. ఆటో-జనరేటెడ్ ప్రాంప్ట్ ఆటోమేటిక్‌గా యాక్షన్స్ క్రియేట్ చేస్తుంది ● విజువల్స్, ఆడియోలతో జనరేటెడ్ వీడియోను రివ్యూ చేసుకోవచ్చు.

● సమ్‌థింగ్ స్పెషల్

శునక టెక్ సేవలు

ఇకముందు... 'కుక్కలు ఏం చేస్తాయి?' అనే ప్రశ్నకు– 'ఇంటికి కాపలా కాస్తాయి' అనే ఏకైక సమాధానం మాత్రమే వినిపించకపోవచ్చు. 'ఇంకా ఎన్నో చేస్తాయి' అని చెప్పవచ్చు. కుక్కలను మరింతగా ఉపయోగించుకోవడానికి శాస్త్రవేత్తలు ఒక సరికొత్త మార్గాన్ని అభివృద్ధి చేశారు. దాని పేరే... డాగోసోఫీ బటన్. గృహోప కరణాలను శునకం నియంత్రించడానికి ఈ బటన్ ఉపయోగపడుతుంది. కుక్కలు తమ యజమానులకు మరిన్ని ఇంటి పనులలో సహాయం చేయడానికి వీలుగా యానిమల్-కంప్యూటర్ ఇంటరాక్షన్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు దీన్ని అభివృద్ధి చేశారు. వినియోగదారులు తాము ఎంపిక చేసుకున్న అప్లికేషన్‌ను రిసీవర్‌లో ప్లగ్ చేయాలి. తద్వారా ఫ్యాన్ ఆన్‌చేయడం, లైట్ ఆఫ్ చేయడం... మొదలైన వాటికి డాగోసోఫీ బటన్ ఉపయోగపడుతుంది. నీలి, తెలుపు రంగులో ఉన్న డోగోసోఫీ బటన్‌ను శునకానికి కనిపించేలా ఏర్పాటు చేస్తారు. ఈ బటన్ చాలా సున్నితంగా ఉంటుంది. కుక్క తన ముక్కుతో బటన్‌ను తట్టడంతో అది యాక్టివేట్ అవుతుంది. ఇలా చేయడానికి శునకానికి కొంత శిక్షణ అవసరం 'డాగోసోఫీ ఈ పరికరాలను మాత్రమే, ఇంత సంఖ్యలో మాత్రమే నియంత్రిస్తుందనే పరిమితి లేదు. మీ సృజనాత్మకతతో ఎన్ని పరికరాలైనా నియంత్రించేలా శునకానికి శిక్షణ ఇవ్వవచ్చు' అంటున్నారు డాగోసోఫీ రూపకర్తలు.

హెల్త్

● డయాబెటిక్ నెఫ్రోపతి

చాపకింద నీరులా వ్యాపిస్తుంది... జరభద్రం

డయాబెటిస్ (మధుమేహం) అంటే కేవలం రక్తంలో చక్కెర మోతాదులు పెరగడం మాత్రమే కాదు. అది దేహంలోని అనేక అవయ వాలను నిశ్శబ్దంగా దెబ్బతీసే ప్రమాదకారి. డయాబెటిస్ వల్ల మిగిలిన అన్ని అవయవాల్లో కన్నా కిడ్నీలు దెబ్బతినే అవకాశాలెక్కువ. ఎంత ఎక్కువ అంటే... డయాబెటిస్‌తో బాధపడే వ్యక్తులలో 60% మందికి కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. పైగా ఆ సమస్య తారస్థాయికి చేరే వరకూ చాలామందికి ఆ విషయం తెలియనే తెలియదు. ఇలా చాపకింద నీరులా నిశ్శబ్దంగా పెరుగుతూ పోయే డయాబెటిక్ నెఫ్రోపతీ అనే ఈ కిడ్నీల వ్యాధి కారణంగా వచ్చే అనర్థాలూ, లక్షణాలూ, చికిత్స వంటి అంశాలపై అవగాహన కోసం...

ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే డయాబెటిస్‌తో పాటు దాని వల్ల కలిగే అనర్థాలు పెరిగి పోయాయి. టైప్ 1 అలాగే టైప్ 2... ఈ రెండు రకాల డయాబెటిస్‌లూ నెఫ్రోపతీకి దారితీస్తాయి, అయితే ఎక్కువ మందికి టైప్ 2 డయాబె టిస్ ఉండటం వల్ల చాలా కేసుల్లో కిడ్నీ పని చేయకపోడానికి ఇదే కారణం. పైగా కిడ్నీ దాదాపుగా దెబ్బతిని పూర్తిగా పనిచేయకుండా పోయేవరకు చాలామందికి ఈ విషయం తెలియనే తెలియదు.

డయాబెటిస్‌తో కిడ్నీలు ఎలా దెబ్బతింటాయంటే...

కిడ్నీలు నిరంతరం రక్తాన్ని వడపోస్తూ, అందులోని వ్యర్థాలూ, విషపదార్థాలను తొలగిస్తూ, వాటిని మూత్రం ద్వారా బయటకు పోయేలా చేస్తుంటాయి. రక్తంలో చక్కెర మోతాదులు ఎక్కువగా ఉన్నకొద్దీ కిడ్నీలోని అత్యంత సన్నటి రక్తనాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా వాటి వడపోత సామర్థ్యం క్రమంగా తగ్గుతూ పోతుంటుంది. ఒకనాటికి కిడ్నీ పూర్తిగా పనిచేయని పరిస్థితి వస్తుంది. దాంతో జీవితాంతం డయాలసిస్ మీద ఆధారపడాల్సి వస్తుంది లేదా కిడ్నీ మార్పిడి తప్ప వేరే ప్రత్యామ్నాయమే ఉండదు.

ముందుగానే గుర్తించడం ఇలా...

డయాబెటిక్ నెఫ్రోపతికి చికిత్స చేసి మళ్లీ మొదటిలా కిడ్నీని పనిచేయించడం అసాధ్యం. అంటే దీనిని రివర్స్ చేయలేమని అర్థం. పైగా దాదాపుగా కిడ్నీ పూర్తిగా దెబ్బతినేవరకు దీని లక్షణాలు కనిపించవు. అందుకే నిశ్శబ్దంగా వృద్ధిచెందే ఈ వ్యాధిని తెలుసుకోడానికి క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తుండటం అవసరం.

ఇవీ వైద్యపరీక్షలు...

● **మైక్రో అల్బుమిన్ మూత్ర పరీక్ష :** ఈ పరీక్షతో మూత్రంలో కొద్ది మొత్తంలోనైనా లీక్ అవుతుండే ప్రొటీన్ (అల్బుమిన్)ను గుర్తించవచ్చు. కిడ్నీ దెబ్బతినడంలో ఇది తొలి దశ.

● **సీరం క్రియాటినిన్ అండ్ ఈ-జీఆర్ఎఫ్ (ఎస్టిమేటెడ్ గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్) :** ఈ పరీక్షతో కిడ్నీ వడపోత సామర్థ్యాన్ని కొలవవచ్చు. ఈ-జీఆర్ఎఫ్ తగ్గడం అంటే అది కిడ్నీ పనితీరు తగ్గడానికి ఒక సూచన.

● **రక్తపోటును నిరంతరం పర్యవేక్షిస్తుం డటం :** హైబీపీ అన్నది కిడ్నీ దెబ్బతినే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. అందుకే రక్త పోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ ఉండటం, మందులతో అదుపులో పెట్టుకో వడం అవసరం.

● **వార్షిక ఆరోగ్య పరీక్షలు:** మధుమేహం ఉన్న ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా ఐదేళ్ల కంటే ఎక్కువగా డయాబెటిస్‌తో బాధపడుతున్న ఆరోగ్య చరిత్ర ఉన్నవారు ప్రతి ఏడాదీ వార్షిక పరీక్షలు చేయించుకుంటూ ఉండటం అవసరం. ఎందుకంటే ఈ డయాబెటిస్ ఏ అవయవంపై తన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందో ఎవ రికీ తెలియదు. అందుకే డయాబెటిస్‌తో బాధ పడే ప్రతి ఒక్కరూ ఇలా ప్రతి ఏడాది అన్ని రకాల వైద్యపరీక్షలూ చేయించుకోవడం మేలు.



మొదటి, రెండో దశల్లో... జీవనశైలిలో మార్పులు:

రక్తంలో చక్కెరను అదుపులో ఉంచడం (గ్లైసిమిక్ కంట్రోల్) : రక్తంలోని చక్కెర మోతాదులను పరిమిత స్థాయి లోనే ఉండేలా చూసేందుకు కొన్ని మందులు అవసర మైన వారికి ఇన్సులిన్ వంటివి ఇవ్వడం. ● **రక్తపోటును అదుపు చేయడం (బీపీ కంట్రోల్) :** ఏంజియోటెన్సిన్ కన్వర్టింగ్ ఎంజైమ్ (ఏసీఈ) ఇన్హిబిటర్స్ లేదా ఏంజియో టెన్సిన్ రిసెప్టార్ బ్లాకర్స్ సహాయంతో బీపీని 130 / 80 అనే కొలతకంటే తక్కువగా ఉండేలా మందులివ్వడం ● **ఆహారంలో మార్పులు :** తీసుకునే ఆహారంలో ఉప్పు మోతాదులు తగ్గించడం అలాగే ప్రొటీన్ నియంత్రిత స్థాయిలోనే ఉండేలా జాగ్రత్త తీసుకోవడం వంటి జాగ్రత్తలు ● **క్రమ తప్పకుండా చేసే వ్యాయామాలు :** బరువును ఆరోగ్యకరమైన పరిమితిలోనే ఉంచుకునేం దుకు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం ● **దురలవాట్లకు దూరంగా ఉండటం :** పొగతాగడం, మద్యం వంటి అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండటం.

డయాబెటిక్ నెఫ్రోపతీ లక్షణాలు

సాధారణంగా డయాబెటిక్ నెఫ్రోపతీ తాలూకు మొదటి దశల్లో గుర్తించదగిన లక్షణాలేవీ కనిపించవు. అయితే జబ్బు పెరుగుతున్నకొద్దీ ఈ కింద పేర్కొన్న లక్షణాలూ, సూచనలూ కనిపించవచ్చు ● పాదాలు, చీలమండలు లేదా కళ్ల చుట్టూ ఉబ్బు లేదా వాపు (కిడ్నీల పనితీరు తగ్గ డంతో దేహంలోని నీరు బయటకుపోలేకపోవడవంతో ఈ ఉబ్బు / వాపు కనిపిస్తుంది) ● అలసట, నీరసం, నిస్స త్తువ, బలహీనత ● ఆకలి లేకపోవడం లేదా వికారం ● మరీ ఎక్కువగాగానీ లేదా తక్కువగాగానీ జరిగే మూత్ర విసర్జన ● నురుగుతో కూడిన మూత్రం (ప్రొటీన్ నష్టం వల్ల) ● నిరంతరం అధిక రక్తపోటు (కన్సిస్టెంట్‌గా హైబీపీ) ● శ్వాస ఆడకపోవడం (దేహంలోని నీరు ఊపిరి తిత్తుల్లో చేరడం వల్ల) ఈ లక్షణాలను గమనించినట్లయితే, కిడ్నీ వ్యాధి నిర్ధారణ కోసం వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

డయాబెటిక్ నెఫ్రోపతి చికిత్సలు

దీనికి నిర్దిష్టంగా కాకుండా ఒక ప్రణాళికా బద్ధంగానూ, వ్యక్తిగతంగానూ (పర్సన లైజ్‌డ్ ట్రీట్‌మెంట్) చికిత్సలు ఉంటాయి. ఈ వైద్య చికిత్సల ద్వారా కిడ్నీ దెబ్బతినడం మరింత వేగంగా జరగకుండా చూడటంతో పాటు అప్ప టికే దెబ్బతిన్నందున ఆరోగ్యంపై పడే ప్రతికూల ప్రభావాలను తగ్గించడమే లక్ష్యంగా చేస్తారు.



ఇవీ వాడాల్సిన మందులు

● ఎస్‌జీఎల్‌టీ 2 ఇన్హిబిటర్లు (ఉదాహరణకు, డపాగ్లి ఫ్లోజిన్, ఎంపాగ్లిఫ్లోజిన్); అలాగే జీఎల్‌పీ – 1 రిసెప్టర్ అగోనిస్ట్‌లు (ఉదాహరణకు లిరాగ్లూటైడ్, సెమాగ్లూటైడ్) అనేవి టైప్ 2 మధుమేహంతో బాధపడుతున్న బాధితుల్లో కిడ్నీ వ్యాధి మరింత వేగంగా పురోగమించకుండా చూడ టంతో పాటు గుండెకు సంబంధించిన జబ్బులను తగ్గించ డానికి ఉపయోగించే కొత్త మందులివి

● ఫైనెరెనోన్ (కెరెండియా) అనేది ఒక నాన్-స్టెరాయిడల్ మినరలో కార్టికాయిడ్ రిసెప్టర్ యాంటాగనిస్ట్ డ్రగ్. కిడ్నీ వైఫల్యమూ అలాగే గుండె సంబంధిత జబ్బుల వల్ల కలిగే ప్రమాదాలను తగ్గించడానికి వాడే మందు

● అధిక కొలెస్ట్రాల్‌ను అదుపు చేయడానికి స్టాటిన్స్ అనే మందులు.

డాక్టర్ గంధె శ్రీధర్
సీనియర్ కన్సల్టెంట్
నెఫ్రాలజీ అండ్
ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్

ఎండ్ స్టేజ్ కిడ్నీ డిసీజ్‌కి చికిత్సలిలా:

● కిడ్నీ పనితీరు పూర్తిగా దెబ్బతిని, కిడ్నీ సామర్థ్యం పూర్తిగా తగ్గినట్లయితే, మూత్రపిండాల మార్పిడి చికిత్స (రీనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ) అవసరం ● **డయాలసిస్:** ఈ ప్రక్రియ ద్వారా రక్తంలోని వ్యర్థాలనూ, విషాలతో కూడిన ద్రవాలను తొలగిస్తారు ● **హీమో-డయాలసిస్:** శరీరం వెలుపల అమర్చే యంత్రంతో వారానికి పలు మార్లు రక్తాన్ని వడపోయడం ● **పెరిటోనియల్ డయాలసిస్:** కడుపులోని పెరిటోనియమ్ అనే పొరలో అమర్చే క్యాథటర్ (గొట్టం లాంటి పరికరం) సహాయంతో దేహంలోని వ్యర్థాలూ, విషాలను వడపోయడం

చివరగా కిడ్నీ మార్పిడి చికిత్స : చనిపోయిన వ్యక్తి నుంచి సేకరించిన లేదా బతికే ఉన్న దగ్గరి బంధువైన దాత నుంచి తీసుకున్న కిడ్నీని బాధితులకు అమర్చేందుకు చేసే శస్త్ర చికిత్స ఇది ● ఇక టైప్ 1 మధుమేహంతో బాధపడే బాధితులకు కిడ్నీ-ప్యాంక్రియాస్ మార్పిడి చికిత్స కూడా ఒక ప్రత్యామ్నాయం కావచ్చు.

మేనేజ్‌మెంట్ : పరిస్థితి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి వరకు వెళ్లకూడదనుకునే బాధితులు ఎప్పటికప్పుడు వైద్యులు సూచించిన మందులు వాడుతూ, తమ బీపీ, చక్కెర మోతాదులు అదుపులో ఉండేలా చూసుకోవాలి.

చివరగా... డయాబెటిక్ నెఫ్రోపతీ అనేది రివర్స్ చేయలేని తీవ్రమైన వేదన కలిగించే పరిస్థితి. డయాబెటిస్‌ను ఎప్పటికప్పుడు అదుపులో పెట్టుకోవడం, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలి మార్పులను క్రమశిక్షణతో అవలంబించడం, డాక్టర్ సూచనలను తప్పక పాటించడం వంటి జాగ్రత్తలతో చాలా ఖర్చుతో కూడినవీ లేదా బాధించేవైన డయాలసిస్, కిడ్నీ మార్పిడి వరకు వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చని అవగాహన పెంచుకోవడమన్నది అవసరమని అందరూ గుర్తుంచుకోవాలి.

● మలబద్ధకం నివారణ కోసం...

ఈట్ ఫ్రూట్

మలబద్ధకం చాలామందిని బాధిస్తూ ఉంటుంది. ఫ్రీ మోషన్ కాకపోవడం వల్ల వచ్చే ఈ సమస్యతో దీర్ఘకాలంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలూ ఉంటాయి. అందుకే ఈ సమస్యను నివారించుకోవడం ఎంతోముఖ్యం. అందుకు పాటించాల్సిన కొన్ని సూచనలు

➡ ఫైబర్ (పీచు) సమృద్ధిగా ఉండే ఆహారాలతో మలబద్ధకాన్ని నివారించుకోవడం తెలిసే. వాటివల్ల జీర్ణాశయమార్గం శుభ్రమవ్వడమే కాకుండా తేలిగ్గా విరేచనం అయ్యేందుకు ఆ పీచు సహాయపడుతుంది. ఫైబర్ వల్ల దేహంలో మనం తీసుకున్న పిండిపదార్థాల నుంచి చక్కెర నెమ్మదిగా విడుదలవుతుంది. ఫలితంగా రక్తంలో చక్కెర మోతాదులు ఒకేసారి పెరగవు. పొట్టుతో కూడిన అన్ని రకాల ధాన్యాల్లోనూ ఈ పీచు ఎక్కువ. అందుకే పొట్టు తీయని ధాన్యాలు... మరీ ముఖ్యంగా వరి విషయానికి వస్తే దంపుడు బియ్యం వంటివి మేలు చేస్తాయి. ఇక మామూలు ధాన్యాల్లో కంటే తృణధాన్యాల్లో పీచు మోతాదులు ఎక్కువ. కాయగూరలు, ఆకుకూరలు, మొలకెత్తిన ధాన్యాల్లోనూ పీచు పాళ్లు ఎక్కువ. ఇవి మలబద్ధకంతో పాటు చాలా రకాల క్యాన్సర్లనూ నివారిస్తాయి. చిక్కుళ్లలో ప్రొటీన్‌తో పాటు ఫైబర్ కూడా ఎక్కువే. ఇవి కండరాలకు బలాన్నివ్వడంతో పాటు మలబద్ధకం నివారణకూ తోడ్పడుతూ ఒకేసారి రెండు ప్రయోజనాల నిస్తాయి. ➡ తాజాపండ్లలోనూ పీచు ఎక్కువగానే ఉంటుంది. అందుకే అతిగా తీపి ఉండని తాజాపండ్లు డయాబెటిస్ ఉన్నవారికీ మేలు చేస్తాయి. బొప్పాయి, పుచ్చ, నారింజ వంటి పండ్లలో పీచు మోతాదు ఎక్కువగా ఉండటంతో మలబద్ధకాన్ని తేలిగ్గా నివారిస్తాయి. పండ్లను పళ్లరసాల రూపంలో తీసుకుంటే అందులో పీచు పదార్థాలు దాదాపుగా ఉండవు. అందుకే పండ్లను కొరికి తినడమే మేలు.

➡ పీచుపదార్థాలతో పాటు తగినన్ని నీళ్లు తాగడం వల్ల విరేచనం సాఫీగా అవుతుంది. రోజుకు కనీసం రెండు లీటర్ల (కనీసం పది గ్లాసుల) నీళ్లు తాగడం మంచిది.

మిథున్

సింగిల్స్ ఫైనల్లో మిథున్, సంస్కార్

భారత యువ షట్లర్లు మిథున్ మంజునాథన్, సంస్కార్ సరస్వత్ గువాహటి ఓపెన్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లారు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో సంస్కార్ సరస్వత్ 21-19, 21-9తో డెండి ట్రియాన్సియా (ఇండోనేసియా)పై విజయం సాధించగా... మిథున్ 22-20, 21-8తో తుషార్ సువీర్‌పై గెలుపొందాడు. ఆదివారం జరగనున్న సింగిల్స్ ఫైనల్లో ఇద్దరు భారత ప్లేయర్లే తలపడనున్నారు. మహిళల సింగిల్స్‌లో తన్వీ శర్మ 21-18, 21-16తో మూడో సీడ్ హీనా అకెచీ (జపాన్)పై నెగ్గి ఫైనల్లో అడుగుపెట్టింది. గత వారం సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరిన 16 ఏళ్ల తన్వీ... 42 నిమిషాల్లోనే జపాన్ షట్లర్ ఆట కట్టించింది. మరో సెమీస్‌లో అష్మిత చాలిహా 21-12, 17-21, 14-21తో టంగ్ సియో టాంగ్ (చైనీస్ తైపీ) చేతిలో ఓడింది. నేడు జరగనున్న ఫైనల్లో టాంగ్‌తో తన్వీ తలపడనుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో టాప్ సీడ్ గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జంట సెమీస్‌లో ఓడింది.

సంస్కార్

జైస్వాల్

ట్రోఫీతో భారత జట్టు

కోహ్లి

విశాఖలో విజయ పతాక

చితగ్గొట్టిన టాపార్డర్ • జైస్వాల్ సెంచరీ • రో-కో ఫిఫ్టీ-ఫిఫ్టీ • ఆఖరి వన్డేలో 9 వికెట్లతో జయభేరి • 2-1తో సిరీస్ వశం

భారత టాపార్డర్ బ్యాటర్లు సిరీస్ గెలిపించారు. యశస్వి జైస్వాల్ అజేయ శతకంతో కదం తొక్కగా, సీనియర్ సూపర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఫిఫ్టీలతో మెరిపించారు. అంతకుముందు పేసర్ ప్రసిధ్ కృష్ణ జోరందుకున్న సఫారీపై నిప్పులు చెరిగాడు. ఇతనికి తోడుగా కుల్దీప్ యాదవ్ తిప్పేశాడు. దీంతో పరుగుల పరంగా ఎటో వెళ్లాల్సిన దక్షిణాఫ్రికా అనూహ్యంగా 48 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది. అలా విశాఖలో టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేసింది.

20,048

'హిట్‌మ్యాన్'రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో చేసిన పరుగులివి. టెస్టులు, వన్డేలు, టి20 ఈ మూడు ఫార్మాట్లలో కలిపి 20 వేల పైచిలుకు పరుగులు చేశాడు.

సాక్షి, విశాఖపట్నం: సొంతగడ్డపై టెస్టు సిరీస్‌ను కోల్పోయి దిగాలు పడిన టీమిండియా తెలుగు నేలపై తెగ మురిసే విజయాన్ని సాధించింది. శనివారం జరిగిన చివరి వన్డేలో భారత్ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై జయభేరి మోగించింది. మొదట సఫారీ జట్టు 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటైంది. క్వింటన్ డికాక్ (89 బంతుల్లో 106; 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) 'శత'క్కొట్టాడు.

రోహిత్

బవుమా (67 బంతుల్లో 48; 5 ఫోర్లు) రాణించాడు. ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ చెరో 4 వికెట్లు తీశారు. తర్వాత భారత్ 39.5 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి 271 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'యశస్వి జైస్వాల్ (121 బంతుల్లో 116 నాటౌట్; 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) తొలి వన్డే సెంచరీ సాధించాడు. రోహిత్ (73 బంతుల్లో 75; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'కోహ్లి (45 బంతుల్లో 65 నాటౌట్; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగారు. 9న కటక్‌లో జరిగే తొలి టి20తో ఐదు మ్యాచ్‌ల సిరీస్ మొదలవుతుంది.

ఆదుకున్న డికాక్

20 ఓవర్లయిపోయాయి. దక్షిణాఫ్రికా జట్టు స్కోరేమో వంద దాటేసింది. ఇంకేం మరో పరుగుల విందు గ్యారంటీ అనిపించింది ఒక దశలో! ఇంతలో 21వ ఓవర్ ఆఖరి బంతికి కెప్టెన్ బవుమాను జడేజా అవుట్ చేశాడు. ఇదొక్కటి సఫారీ జోరును, స్కోరును వారి బ్యాటింగ్ తీరునే మార్చేసింది. అన్ని ఓవర్ల (50)ను ఆడకుండా చేసింది. బ్యాటర్లనంతా ఆలౌట్ చేసింది. ఇదంతా కూడా మరుసటి 27 ఓవర్లలోనే జరిగింది. 300 పైచిలుకు ఖాయమనుకున్న స్కోరు 270 పరుగుల వద్దే ఆగిపోయింది. 21వ ఓవర్ నుంచి 48 ఓవర్ ముగియక ముందే 156 పరుగుల వ్యవధిలో 9 వికెట్లు కూలడంతోనే సఫారీ అధోగతి పాలైంది. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగగానే రికెల్టన్ (0) వికెట్‌ను కోల్పోయిన దక్షిణాఫ్రికాను డికాక్, కెప్టెన్ బవుమా నడిపించారు. ఇద్దరు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. బవుమాను అవుట్ చేసిన జడేజా అంతా మార్చేశాడు. తర్వాత వచ్చిన వారెవరూ ప్రసిధ్ పేస్‌ను, కుల్దీప్ స్పిన్‌ను ఎదుర్కోలేకపోయారు.

జైస్వాల్ ధమాకా

ఈ సిరీస్‌లో వరుస రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు కలిసి అవలీలగా 600 పైచిలుకు స్కోర్లు చేయడం చూసిన మనకు ఈ స్కోరును చూస్తే ఏమంత కష్టసాధ్యం కాదని ఇట్టే తెలిసిపోతుంది. అందుకు తగ్గట్లే ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగులు రాబట్టారు. 10.1 ఓవర్లో జట్టు స్కోరు 50 దాటింది. 20వ ఓవర్లో వందకు చేరింది. 25వ ఓవర్లోనే 150 పరుగులకు చేరడంతోనే గెలుపు పిలుపు వినిపించింది. ఈ క్రమంలో ముందుగా రోహిత్ 54 బంతుల్లో తర్వాత జైస్వాల్ 75 బంతుల్లో ఫిఫ్టీలు పూర్తి చేసుకున్నారు. తొలివికెట్‌కు 155 పరుగులు జోడించాక రోహిత్ జోరుకు కేశవ్ మహరాజ్ కళ్లెం వేశాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న కోహ్లి వచ్చి రావడంతోనే చేదంచేపనిలో పడ్డాడు. చూడచక్కని బౌండరీలు స్ట్రోక్ ప్లేతో జైస్వాల్ 111 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకోగా... కాసేపటికే కోహ్లి 40 బంతుల్లో ఫిఫ్టీ సాధించాడు. ఇద్దరు అబేధ్యమైన రెండో వికెట్‌కు 116 పరుగులు జోడించారు.

మనం టాస్ గెలిచామోచ్!

విశాఖలో మ్యాచ్ మొదలయ్యే ముందు 'టాస్ కా బాస్'.... మ్యాచ్ ముగిశాక 'సిరీస్ కా బాస్'రెండు టీమిండియానే! కీలకమైన మ్యాచ్‌లో కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ గెలిచాడు. వరుసగా 20 మ్యాచ్‌ల్లో టాస్‌లు ఓడిన భారత్ ఎట్టకేలకు 21వ మ్యాచ్‌లో టాస్ నెగ్గింది. టీమిండియా ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. ఆల్‌రౌండర్ సుందర్‌ను పక్కనబెట్టి హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మకు తెలుగు గడ్డపై మ్యాచ్ ఆడే అవకాశం కల్పించారు.

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (బి) ప్రసిధ్ 106; రికెల్టన్ (సి) రాహుల్ (బి) అర్ష్‌దీప్ 0; బవుమా (సి) కోహ్లి (బి) జడేజా 48; బ్రీట్‌కి (ఎల్బీడబ్ల్యూ) (బి) ప్రసిధ్ 24; మార్క్‌రమ్ (సి) కోహ్లి (బి) ప్రసిధ్ 1; బ్రెవిస్ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 29; యాన్సెన్ (సి) జడేజా (బి) కుల్దీప్ 17; బాష్ (సి) అండ్ (బి) కుల్దీప్ 9; కేశవ్ నాటౌట్ 20; ఎన్‌గిడి (ఎల్బీడబ్ల్యూ) (బి) కుల్దీప్ 1; బార్ట్‌మన్ (బి) ప్రసిధ్ 3; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (47.5 ఓవర్లలో ఆలౌట్) 270. వికెట్ల పతనం:** 1-1, 2-114, 3-168, 4-170, 5-199, 6-234, 7-235, 8-252, 9-258, 10-270. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 8-1-36-1, హర్షిత్ 8-2-44-0, ప్రసిధ్ కృష్ణ 9.5-0-66-4, జడేజా 9-0-50-1, కుల్దీప్ 10-1-41-4, తిలక్ వర్మ 3-0-29-0.

భారత్ ఇన్నింగ్స్: జైస్వాల్ నాటౌట్ 116; రోహిత్ (సి) బ్రీట్‌కి (బి) కేశవ్ 75; కోహ్లి నాటౌట్ 65; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (39.5 ఓవర్లలో వికెట్ నష్టానికి) 271. వికెట్ల పతనం:** 1-155. **బౌలింగ్:** యాన్సెన్ 8-1-39-0, ఎన్‌గిడి 6.5-0-56-0, కేశవ్ 10-0-44-1, బార్ట్‌మన్ 7-0-60-0, బాష్ 6-0-53-0, మార్క్‌రమ్ 2-0-17-0.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సాక్షి సినిమా

ఘనంగా సావిత్రి మహోత్సవం

• 'సావిత్రి మహోత్సవం'లో ప్రముఖులు

అందం, అభినయంతో ప్రేక్షకుల మనసుల్లో మహానటిగా చెరగని ముద్ర వేశారు సావిత్రి. శనివారం (డిసెంబరు 6) ఆమె 90వ జయంతిని పురస్కరించుకుని సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంలో సంగమం ఫౌండేషన్ చైర్మన్ సంజయ్ కిశోర్ నిర్వహణలో హైదరాబాద్‌లో 'సావిత్రి మహోత్సవం'ని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ– ''మహానటికి మరణం లేదు. ప్రతి చిత్రంలో ఆమె పాత్ర మాత్రమే కనిపించేది తప్ప సావిత్రి కనిపించేది కాదు'' అన్నారు. ఈ వేదికపై 'మహానటి' చిత్రనిర్మాతలు ప్రియాంక దత్, స్వప్న దత్‌లను, అలాగే రచయిత సంజయ్ కిశోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్యలను సత్కరించారు. అదే విధంగా 90 మంది బాల గాయనీమణులు సావిత్రి పాటల పల్లవులను ఆలపించారు. ఇంకా సావిత్రి పాటల పోటీ విజేతలకు బహుమతులు అందించారు. నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మురళీమోహన్, తనికెళ్ల భరణి తదితరులు పాల్గొన్నారు.

ఏం చేసినా తిరిగి మనకే...

'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కించిన 'పోలీస్ కంప్లెయింట్' సినిమా షూటింగ్ పూర్తయింది. వరలక్ష్మీ శరత్‌కుమార్, నవీన్ చంద్ర లీడ్ రోల్స్‌లో నటించిన సినిమా 'పోలీస్ కంప్లెయింట్'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో బాలకృష్ణ మహారాణా నిర్మించారు. ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ''మనం చేసే ప్రతి చర్య తిరిగి మనకే వస్తుందనే అంశాన్ని హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమాలో చూపించాం. సూపర్‌స్టార్ కృష్ణగారిపై చిత్రీకరించిన ప్రత్యేక గీతం ఓ హైలైట్‌గా నిలుస్తుంది'' అని సంజీవ్ మేగోటి పేర్కొన్నారు.

• నవీన్ చంద్ర, వరలక్ష్మి

గుమ్మడి నర్సయ్యని స్ఫూర్తిగా తీసుకోవాలి

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి

• శివ రాజ్‌కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

''ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సాదాసీదా జీవితాన్ని గడుపుతున్న గుమ్మడి నర్సయ్యను ప్రజాప్రతినిధులు స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా 'గుమ్మడి నర్సయ్య' సినిమా తీస్తుండటం అభినందనీయం. ఈ సినిమాతో అయినా సమాజంలో మార్పు రావాలని ఆకాంక్షిస్తున్నాను'' అని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితం 'గుమ్మడి నర్సయ్య' పేరుతో వెండితెరకు రానుంది. ఆయన పాత్రలో కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కనిపించనున్నారు. పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో నల్లా సురేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ– ''ప్రధాని మోదీగారు కూడా ఈ సినిమా చూసేలా ప్రయత్నిస్తాను. అన్ని భాషల్లో ఈ చిత్రం తీయాలి'' అని సూచించారు. ''రాజకీయం అంటే ఉద్యోగమో, వ్యాపారమో కాదు... ఇదొక సామాజిక బాధ్యత అని గుర్తు చేయడం కోసం ఈ సినిమా చేస్తున్నాను'' అన్నారు పరమేశ్వర్ హివ్రాలే. ''మా సినిమా రిలీజ్ తర్వాత రాజకీయాల్లో మార్పు వస్తుందని భావిస్తున్నాను'' అని నల్లా సురేష్ రెడ్డి తెలిపారు. ''గుమ్మడి నర్సయ్యగారిలాంటి మంచి మనిషి పాత్రలో నటిస్తున్నందుకు సంతోషంగా, గర్వంగా ఉంది'' అని శివరాజ్ కుమార్ చెప్పారు. ''నన్ను గొప్పగా కాకుండా నా భావాలను మాత్రమే ఈ సినిమాలో చూపిస్తారని ఆశిస్తున్నాను'' అన్నారు గుమ్మడి నర్సయ్య. ఈ సినిమా ప్రారంభోత్సవంలో కొత్తగూడెం, పినపాక ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని తదితరులు పాల్గొన్నారు.

నేనేమైపోయాన్రా...

• కార్తీ

కార్తీ, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన తమిళ చిత్రం 'వా వాత్తియార్' ('అన్నగారు వస్తారు'). నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదల కానుంది. ఈ సినిమా తమిళ ట్రైలర్‌ను హీరో సూర్య, తెలుగు ట్రైలర్‌ను దర్శకుడు హరీష్ శంకర్ 'ఎక్స్'లో షేర్ చేశారు. ''నీ కోసమే అందరూ వెయిటింగ్, ఇంక ఏం జరిగినా నేను ఆపలేను, రండి... అన్నగారు, రేయ్... నేనే మైపోయాన్రా'' వంటి డైలాగ్స్ 'అన్నగారు వస్తారు' ట్రైలర్‌లో ఉన్నాయి.

ఈ బయోపిక్‌లో నటించడం నా అదృష్టం

- కృష్ణ చైతన్య


• సీహెచ్ రామారావు, కృష్ణ చైతన్య, తనికెళ్ల భరణి

దిగ్గజ గాయకుడు, సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు (ఘంటసాల) జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'ఘంటసాల: ది గ్రేట్'. ఈ బయోపిక్‌లో ఘంటసాలగా కృష్ణచైతన్య, మృదుల ఘంటసాలగా సావిత్రమ్మ, చిన్న ఘంటసాలగా అతులిత, కీలక పాత్రలో సుమన్ నటించారు. సీహెచ్ రామారావు రచన, దర్శకత్వంలో అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో సీహెచ్ ఫణి నిర్మాణ సారథ్యంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కృష్ణ చైతన్య మాట్లాడుతూ – ''ఘంటసాలగారి పాటలు వింటూ పెరిగిన నాకు ఈ సినిమాలో ఆయన పాత్ర చేసే అదృష్టం దక్కడం ఒక వరం'' అన్నారు. ''ఇప్పటికే 70కి పైగా చిత్రాలు రిలీజ్ చేసిన నాకు ఘంటసాలగారి బయోపిక్ రిలీజ్ చేసే చాన్స్ రావడం నా అదృష్టం. ఈ చిత్రం 'శంకరాభరణం' లెవల్లో వెళ్లాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు నిర్మాత–డిస్ట్రిబ్యూటర్ శోభారాణి. ''ఘంటసాలగారి గురించి ఈ తరానికి తెలియాలనే తపనతో ఈ సినిమా తీశాం'' అన్నారు సీహెచ్ రామారావు. ఈ చిత్రం తొలి టికెట్‌ను రూ. లక్షతో చదలవాడ శ్రీనివాసరావు కొనుగోలు చేశారు. నిర్మాత ఫణి, రచయిత అనంత శ్రీరామ్, దర్శకుడు రేలంగి నరసింహారావు, దర్శక–నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, రచయిత జేకే భారవి పాల్గొన్నారు.

కావాలనే గ్యాప్ తీసుకున్నాను

• దామోదర ప్రసాద్

త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'ఈషా'. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీ రాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించారు. కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ కానుంది. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ– ''నిర్మాతగా నా గత చిత్రం 'ఫాదర్.. చిట్టి.. ఉమా.. కార్తీక్'ను మంచి కంటెంట్‌తో తీసినా ఎందుకో ప్రేక్షకాదరణ దక్కలేదు. దీంతో ప్రేక్షకులకు ఎలాంటి కథలు నచ్చుతున్నాయనే ఆలోచనలో పడ్డాను. అందుకే గ్యాప్ తీసుకున్నాను. 'ఈషా' కథను శ్రీనివాస్ మన్నె చెప్పగా ఆసక్తిగా అనిపించి ఈ చిత్రం చేశాం. దేవుడు ఉన్నాడని నమ్మితే, దెయ్యం కూడా ఉందని నమ్ముతారు. నేనేతై అన్నీ నమ్ముతాను. మూఢ నమ్మకానికి, నమ్మకానికి మధ్య ఉన్న క్లాష్ 'ఈషా' సినిమా అని చెప్పొచ్చు. ఈ చిత్రంలో రియాలిటీ ఎక్కువగా ఉంటుంది. కష్టపడేతత్వం, ప్యాషన్, ఓర్పు... ఇవన్నీ శ్రీనివాస్‌లో చూశాను. ఈ సినిమా చూశాను. చాలా బాగుంది. థ్రిల్లర్ సినిమాలో విజువల్, సౌండ్ చాలా ముఖ్యం. ఈ చిత్రంలో ఈ రెండూ బాగుంటాయి. ఇక కోవిడ్ తర్వాత సినిమా వ్యాపారం పూర్తిగా మారిపోయింది. కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి సినిమాలు నిర్మిస్తే కానీ సక్సెస్ రావడం లేదు. మా సంస్థలో ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అందుకనే బ్యాక్ టు బ్యాక్ కాకుండా క్వాలిటీ సినిమాలు చేయాలనుకుంటున్నాను'' అని అన్నారు.

ఎమోషన్స్‌ను ఎలా అధిగమించాలి?

• సురేష్, ఉషశ్రీ, మెహర్ రమేశ్, చరణ్, మణికంత

సాయిచరణ్, ఉషశ్రీ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఇట్స్ ఓకే గురు'. మణికంత దర్శకత్వంలో క్రాంతి ప్రసాద్, సురేష్ అనపురపు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఓ అతిథిగా హాజరైన మెహర్ రమేశ్ మాట్లాడుతూ– ''ఈ సినిమా చూస్తుంటే మంచి సబ్జెక్ట్ ఉన్నట్లు అనిపిస్తోంది. చిన్న సినిమాలు అద్భుతంగా ఆడుతున్నాయి. ఈ సినిమా పెద్ద హిట్టవ్వాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు. ''నా ఫస్ట్ సినిమా చేసిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. ఇట్స్ ఓకే... ఎన్ని కష్టాలు వచ్చినా ఫర్లేదు... ప్రయత్నించమని మా అమ్మగారు చెప్పారు. ఆ సమయంలో నా దగ్గరకు వచ్చిన ఈ 'ఇట్స్ ఓకే గురు' సినిమా టైటిల్ నాకు బాగా కనెక్ట్ అయింది'' అని చెప్పారు సాయి చరణ్. ''మన మనసుతో మనం వైవా చేసుకుంటే ఎలా ఉంటుందో అదే మా సినిమా'' అని తెలిపారు మణికంత. ''ఎమోషన్స్‌ను ఎలా అధిగమించాలి? అనే విషయాన్ని మా సినిమాలో చూపించాం. డిప్రెషన్‌లో ఉన్నవాళ్ళు మా సినిమా చూస్తే డిప్రెషన్ నుంచి బయటకు వస్తారు'' అని చెప్పారు క్రాంతి ప్రసాద్.

భయం... భయంగా...

• సమైరా

సమైరా, సముద్ర ఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న థ్రిల్లర్ మూవీ 'కామాఖ్య'. అభినయ కృష్ణ దర్శకత్వంలో మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి సీతక్క విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోస్టర్‌లో సమైరా భయం భయంగా చూస్తూ... మాట బయటకు రానివ్వకుండా నోటికి చేయి అడ్డం పెట్టుకున్నారు. మరి... ఆమె ఎందుకు భయపడుతున్నారు? అనేది ఈ థ్రిల్లర్ సినిమాలోనే చూడాలి. ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు గ్యాని సంగీతం అందిస్తున్నారు.

మూడు దశాబ్దాల తర్వాత...

• కల్యాణ్ చక్రవర్తి

మూడు దశాబ్దాల తర్వాత నందమూరి కల్యాణ్ చక్రవర్తి వెండితెరపై కనిపించనున్నారు. రోషన్, అనస్వరా రాజన్ హీరో హీరోయిన్లుగా, కల్యాణ్ చక్రవర్తి కీలక పాత్రలో నటించిన స్పోర్ట్స్ మూవీ 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సినిమాలోని కీలకమైన రాజి రెడ్డి పాత్రలో నందమూరి కల్యాణ్ చక్రవర్తి నటించినట్లుగా వెల్లడించి, ఆయన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ''1980లలో తన నటనతో ప్రేక్షకులను అలరించిన కల్యాణ్ చక్రవర్తి మా 'ఛాంపియన్' సినిమాతో కమ్ బ్యాక్ ఇస్తున్నారు. చిరంజీవిగారి 'లంకేశ్వరుడు' సినిమాలో ప్రత్యేక పాత్రలో నటించిన తర్వాత, ఆయన నటన నుంచి విరామం తీసుకుని, మళ్లీ 35 ఏళ్ల తర్వాత తెరపై కనిపించబోతున్నారు'' అని యూనిట్ పేర్కొంది.

వధువు కావలెను

క్రిస్టియన్ మాల/B.Tech, IIT/Own Startup Company/50 Lakhs PA/ 6'ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-16169]

గౌడ/B.Tech, NIT/C.Govt. కస్టమ్స్ ఇన్స్పెక్టర్/రెవెన్యూ Dept/90,000/-PM/6' ఎత్తు/ 30 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9550166072 [HA-16169]

SC హిందూ మాదిగ/కట్న ప్రసక్తి లేదు/M.Tech/C.Govt.ఇంజినీర్/రైల్వే/80, 000/-PM/5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-16169]

SC మాల & క్రిస్టియన్/కట్న ప్రసక్తి లేదు/ M.Tech/C.Govt.డిప్యూటీ మేనేజర్/ SBI/1,20,000/-PM/5'9"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-16169]

SC మాదిగ & క్రిస్టియన్/కట్న ప్రసక్తి లేదు /B.Tech (సివిల్) / C.Govt.కస్టమ్స్ ఆఫీసర్ / 14 Lakhs. PA/5'8"ఎత్తు/28సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 6304407230, 9491555252 [HA-16169]

REDDY/ 29Y, 5.7 Masters in AI, Rich USA, H1B Job in Microsoft, Ancestral Origin: Guntur, Settled in Hyd. We are looking for Bride. Phone: 9246546336 [HA-4414]

★★

Reddy/42Yrs/5'.10"/Fair/MBA /100000 /PM అందమైన వరుడికి వధువు కావలెను. సంప్రదించండి. సెల్ : 98482 30725 [T-1426]

కాపు 53సం॥, 5.10 ఎత్తు ఎరుపు అందమైన వరుడుకు సరదాగా సంతోషంగా ఉండే కుటుంబం నుంచి వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్. 8985800554 [SCA25010468]

మాల క్రిస్టియన్స్ 2nd మ్యాచ్, వయస్సు 45, 5.7" H. ప్రైవేట్ ఎంప్లాయి, 60 వేలు జీతం/నెలకు, వరుడికి ఏ బాదరబందీలేని వధువు కావలెను. ✆ : 77949 11019 [R-1256398]

వరుడు కావ

వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు / మా వద్ద 1 కోటి నుండి 20 కోట్ల ప్రాపర్టీ గల జాబ్, వ్యాపారం, Govt, పెన్షనర్, 1వ, 2వ అన్ని వయస్సుల, అన్ని కులాల వారికి వధువులు కలరు. ఇల్లరికం OK త్వరగా కుదుర్చబడును. Ph: 9676096314 [HA-801305]

వైశ్య/50y/విడో/Tech/EEE/ADE/TGGENCO /Own Shopping Mall/25 Acres Land/5 Lac Income కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. 6304494883 [HA-821223]

రెడ్డి/విడో/50y/5'4"/Fair/Govt Job/ సొంత ఇల్లు & రెంట్స్/మంచి ఆర్థిక స్తోమత గల వెల్ సెటిల్డ్ వధువుకి స్నేహపూర్వకమైన వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 8143412446 [HA-821223]

కమ్మ, నాయుడు/విడో/49y/5'5"/V.Fair/Govt HM/2 సొంత ఇళ్ళు & రెంట్స్/28 ఎకరాల కొబ్బరి తోట/ ఫైనాన్స్ బిజినెస్/5L PM గల పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. 7732054195 [HA-821223]

పద్మశాలి/50y/5'3"/ఆంధ్రా యూనివర్సిటీలో జాబ్/1L pm/ ట్యూషన్స్/50K PM అందమైన వధువుకి వరుడు కావలెను. పిల్లలు లేరు. కులప్రసక్తి లేదు. 9100867741 [HA-821223]

కుల పట్టింపులేదు రెడ్డి/45yr/Govt టీచర్ 1 లక్ష pm, 2nd మ్యాచ్ 3 సొంత ఇల్లులు 3ఎ" ల్యాండ్ వెల్ సెటిల్డ్ పిల్లలు లేని వధువుకు ఏ బాదరబందీలేని వరుడు కావలెను. 1వ, 2వ లేట్ మ్యాచ్ OK సంప్ర 7286031653 [HA-821223]

రెడ్డి 2nd మ్యారేజ్/కుల, మత అనే భేదము లేకుండా అన్ని వయస్సుల వారికి సంబంధాలు మా వద్ద కలవు/A:30, Q: Degree/ బిజినెస్ & స్థిర ఆస్తి గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికము OK) Ph: 9063558878 [HA-801305]

రెడ్డి 2nd (కుల-ఆస్తి) పట్టింపు లేదు/Age:32/Q: MBA, Own Business & Property's గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికము) OK అన్ని వయస్సుల వారికి 1వ లేదా 2వ సంబంధాలు కలవు. Ph: 9704782370 [HA-801305]

రెడ్డి, విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 35/Q: Degree, Job కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికము అయినా OK) Ph: 8074131208 [HA-801305]

రెండో పెళ్లి/విడో/52Y/వరంగల్/Govt. Job/ Own House (రెంట్స్)/1పాప USAలో Settled బాధర బందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) Ph: 8519803423 [HA-801305]

కాపు/B.Sc/C.Govt. గ్రేడ్-I ఆఫీసర్/ కెనరా బ్యాంక్/80,000/-PM/5'3"ఎత్తు /24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515942275 [HA-16169]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM- 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Citizen, 28, 6' 1", Engineer, 100 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, 29, 5' 11", Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 31, 5' 7", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 25, 5' 8", SWE, 27 L P/A, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", SWE, 250 K, 10 Crores, H1, USA Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 33, 5' 3", Test Lead, 11 L P/A, 5 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 27, 6', Sr. SWE, 400 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 6', SWE, TCS, 9 L P/A, 7 Crores, Handsome Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 6', Doctor, 20 Crores, Hyd, Handsome Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 35, 5' 8", Business, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 32, 5' 7", Sr. SWE, 16 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 28, 5' 8", SWE, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 31, 5' 4", Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", SWE, Canada, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

SC హిందూ మాల/MBBS, PG/C.Govt. మెడికల్ ఆఫీసర్/1 Lakh. PM/5'5"ఎత్తు/26 సం॥ల అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-16169]

క్రిస్టియన్ మాదిగ/ఏకైక కుమార్తె/M.Tech/ Govt. గెజిటెడ్ ఆఫీసర్/ఇరిగేషన్ Dept/1 Lakh.PM/5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-16169]

విశ్వబ్రాహ్మణ/B.Tech/C.Govt.బ్యాంక్ P. O/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 49000/- PM/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7780299703 [HA-16169]

యాదవ/B.Tech,(IIT),MBA/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/12 Lakhs.PA/5'4"ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529, 9676995093 [HA-16169]

వేదికలు



Personal Service : సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, లోకల్ అన్ని కులాలు, అన్ని ప్రాంతాల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 70937 22724. [T-1434]

కమ్మ, కాపు & రెడ్డి పెళ్లి సంబంధాలకై సంప్ర. Verified Profiles & నమ్మకమైన సంస్థ. Sowjanya. Ph: 7032712544/Blue Trend Matrimonial(P)Ltd. [HA-15675]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహవేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

Telangana: 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line

Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line

* Color 25% Extra

గుంటూరు - 9912220356 | కర్నూలు - 9010825556 | తాడేపల్లిగూడెం-9912220558 | తిరుపతి - 9912220586 | విశాఖపట్నం - 9912220650 | ఒంగోలు - 9912225431

సీఎం పర్యటన ఓ పబ్లిసిటీ స్టంట్!

- పార్వతీపురం జిల్లాకు ఒరిగింది శూన్యం
- ఇక్కడి ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు
- మాజీ ఉప ముఖ్యమంత్రులు రాజన్నదొర, పుష్పశ్రీ వాణి, మాజీ ఎమ్మెల్యే కళావతి

మాట్లాడుతున్న పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, కళావతి, పరీక్షిత్ రాజు

సాక్షి, పార్వతీపురం మన్యం : ముఖ్యమంత్రి చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో శుక్రవారం నిర్వహించిన పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమం ఆద్యంతం సినిమా షూటింగ్‌ను, పబ్లిసిటీ స్టంట్‌ను తలపించిందని మాజీ ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, పాముల పుష్పశ్రీవాణి, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి విమర్శించారు. సీఎం, మంత్రి లోకేశ్ పర్యటనవల్ల మన్యం జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ కోసం తామేం చేశామో చెప్పకుండా.. ఆత్మస్తుతి, పరనిందలా ముగించారని ఎద్దేవా చేశారు. పార్వతీపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య వ్యవస్థలు సర్వనాశనమయ్యాయని మండిపడ్డారు. జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి హామీ ఇస్తారని, నిధులు విడుదల చేస్తారని, కొత్త ప్రాజెక్టులను ప్రకటిస్తారని.. వరాల జల్లు కురిపిస్తారని ఆశపడిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. వారు ఇంకా ఏమన్నారంటే..

బడిలో తరగతి గది సెట్టు..

చంద్రబాబు ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ దారుణంగా ఉంది. బడిలో తరగతి గది సెట్టు వేయాల్సిన దుస్థితి వచ్చింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఒక్క క్లాస్‌రూం కూడా కట్టించలేకపోయారు. కనీసం ఒక్క కుర్చీ కూడా సమకూర్చలేకపోయారు. మా ప్రభుత్వంలో నాడు-నేడు కింద వేలాది పాఠశాలల రూపురేఖలు మార్చాం. ఇప్పుడు వాటిల్లోనే పీటీఎం కార్యక్రమాలు చేపట్టారు. వాటిల్లో మేం చేసిన అభివృద్ధి, కల్పించిన సౌకర్యాలు కనిపించకూడదనే తరగతి గది సెట్టు వేసుకుని మేమిచ్చిన బెంచీలకు రంగులు మార్చారు. ఇక విద్యా వ్యవస్థలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

ప్రైవేట్ పాఠశాలలు పీల్చిపిప్పి చేస్తున్నాయి..

ఇక ఫీజుల నియంత్రణ లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులను ప్రైవేటు సంస్థలు పీల్చి పిప్పిచేస్తున్నాయి. నేడు విద్యా ప్రమాణాలు క్షీణించడంవల్లే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది. 2023లో 37 లక్షల మంది విద్యార్థులు ఉంటే.. ఇప్పుడు 33 లక్షలకు తగ్గిపోయింది. పేరెంట్ మీట్‌లో పొగిడించుకున్నారే తప్ప ఎక్కడైనా తల్లిదండ్రులకు, పిల్లలకు సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించారా?

ఆ బాధితురాలికి ఏం న్యాయం చేశారు?

మహిళలకు అన్యాయం జరిగితే సహించబోమని భామినిలో చెప్పిన ముఖ్యమంత్రి.. ఇదే జిల్లాలో ఒక ఆడబిడ్డ తనపై జరిగిన లైంగిక వేధింపులు, మంత్రి పీఏ, కుమారుడి ప్రమేయంపట్ల ఫిర్యాదు చేస్తే ఏం న్యాయం చేశారు? పైగా బాధితురాలిని నిందితురాలిగా చూస్తున్నారు. అదే నిందితుడు బల ప్రదర్శన చేసుకుని తిరుగుతున్నాడు. తన కుమారుడిపై ఆరోపణలు చేస్తున్న ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని మంత్రి బెదిరించడం దేనికి సంకేతం? గిరిజన శాఖ మంత్రిగా ఒక అసమర్థురాలు ఉన్నారు. ఆమె గిరిజన ద్రోహి. సొంత జిల్లాలో గిరిజన విద్యార్థులు చనిపోతే సీఎంకు చెప్పి నష్టపరిహారం కూడా ఇప్పించలేకపోయారు. కౌన్సిల్‌లో అబద్ధాలు చెప్పిన మంత్రి సంధ్యారాణికి సభాహక్కుల నోటీసు ఇవ్వాలి. సీఎం పర్యటనలో ఆమె ఎందుకు కనిపించలేదు? రావొద్దని చెప్పారా? సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు కూడా పాల్గొన్నారు.

'పెన్షన్.. ఉద్యోగులకు కృతజ్ఞత కాదు.. అది వారి హక్కు'

సాక్షి,అమరావతి: ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి ఇంజినీరింగ్ శాఖ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ అనేది ప్రభుత్వం కృతజ్ఞతతో ఇచ్చేది కాదని, అది తమ హక్కు అని స్పష్టం చేశారు. విజయవాడలో అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం అసోసియేషన్ నాయకులు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీ, కమ్యూటేషన్ బిల్లు పెన్షనర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. భార్యాభర్తలకు కుటుంబ పెన్షన్ వర్తించేలా జీవో 315లో సవరణ చేయాలని కోరారు. లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, పీఆర్సీ, ఎరియర్స్‌తో పాటు డీఆర్ బకాయిలు, ఈహెచ్ఎస్ క్లెయిమ్స్ పెండింగ్ లేకుండా చెల్లించి పెన్షనర్ల హక్కులను కాపాడాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలకు పెంచి కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు టీఎంబీ బుచ్చిరాజు, సహాధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి యు.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి: జేఏసీ

సాక్షి, అమరావతి: ఉపాధి హామీ పథకం అమలుకు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వివిధ కేడర్ ఉద్యోగులను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో విలీనం చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ రాష్ట్ర ఉపాధి హామీ పథకం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు సీఎంను కలిసి వినతిపత్రం అందించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు వేతనాల పెంపు, పదోన్నతులు, గ్రేడ్ ఫిక్సేషన్ వంటి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరినట్టు జేఏసీ నేతలు వివరించారు.

ఉన్నత విద్యా మండలి ఖజానాపై కన్ను

- ప్రభుత్వ కార్యక్రమాలకు ఏపీఎస్సీహెచ్ఈ నిధులు స్వాహా
- ఇటీవల ఎకనమిక్ బోర్డుకు రూ.3.60 కోట్లు సంతర్పణ
- కళాశాల విద్య డైరెక్టరేట్‌లో పని చేస్తున్న కన్సల్టెంట్లకు ఏపీఎస్సీహెచ్ఈ నుంచే జీతాలు
- ఇలా ప్రైవేటు వ్యక్తుల కోసం ఏకంగా రూ.5కోట్ల వరకు వినియోగం
- ఏఐ వర్సిటీ పేరిట మరో రూ.2 కోట్ల వరకు చెల్లింపులు?
- విద్యార్థులకు ఉపయోగపడాల్సిన నిధులను దారిమళ్లిస్తున్న చంద్రబాబు సర్కార్
- ఉన్నత విద్యా మండలిని నిర్వీర్యం చేసి ప్రత్యేక కమిషనరేట్‌గా మార్చేందుకు అడుగులు
- ఉన్నత విద్యా మండలి ఖజానాలో కోట్ల రూపాయలను కొల్లగొట్టడమే లక్ష్యంగా పావులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నాలుగు దశాబ్దాలకు పైగా విద్యా అభ్యున్నతికి తలమానికంగా నిలిచిన ఉన్నత విద్యా మండలి (ఏపీఎస్సీహెచ్ఈ) నిర్వీర్యానికి తెరవెనుక మంత్రాంగం నడుస్తోంది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును విస్మరించి ఏపీఎస్సీహెచ్ఈ ఖజానాను ఖాళీ చేయడమే లక్ష్యంగా కుట్ర సాగుతోంది. ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించిన విద్యా సంబంధిత అంశాలను నెలలు తరబడి పెండింగ్‌లో పెడుతున్న ఉన్నత విద్యా శాఖ అధికార యంత్రాంగం... నిధులను దారిమళ్లించడంలో మాత్రం అత్యుత్సాహం చూపిస్తోంది. ఏడాదిన్నరగా ఉన్నత విద్యా శాఖకు, ఉన్నత విద్యా మండలికి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంటే చంద్రబాబు ప్రభుత్వం చోద్యం చూస్తోంది. విద్యార్థులతోపాటు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, అనుబంధ సంస్థల ఉనికిని ప్రమాదంలోకి నెట్టేస్తోంది.

రూ.10 కోట్లు హాంఫట్!

వాస్తవానికి ఉన్నత విద్యా మండలి అకడమిక్ సంస్కరణలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. తద్వారా విద్యార్థులను ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్తులోనూ ఉపయోగపడే మానవ వనరులుగా తీర్చిదిద్దాలి. కానీ, ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలను ప్రభుత్వం (ఉన్నత విద్యాశాఖ) కనీసం పట్టించుకోవట్లేదు. అయితే పేద విద్యార్థులు కట్టిన ఫీజుల ద్వారా ఏపీఎస్సీహెచ్ఈకి వచ్చిన నిధులను మాత్రం ఖాళీ చేస్తోంది. ఇటీవల ఉన్నత విద్యా మండలి నుంచి ఏకంగా రూ.3.60 కోట్లను ఎకనమిక్ బోర్డుకు మళ్లించడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఏఐ యూనివర్సిటీ పేరిట మరో రూ.2కోట్ల వరకు ఏపీఎస్సీహెచ్ఈ డబ్బులనే వాడేసినట్టు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా కళాశాల విద్యలో పని చేస్తున్న కన్సల్టెంట్ల కోసం ఉన్నత విద్యా మండలికి చెందిన సుమారు రూ.5 కోట్ల నిధులను సైతం వెచ్చించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఇలా విద్యా ప్రమాణాల మెరుగుదలకు వినియోగించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తుండటం చంద్రబాబు ప్రభుత్వానికి పరిపాటిగా మారింది.

గతంలోనూ ఇదే తంతు?

అకడమిక్ విషయాల్లోని ప్రవేశాల నిర్వహణ, కరిక్యులమ్ రూపకల్పన వంటి విద్యా సంబంధిత అంశాలను ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యా మండలి అధికారాలను, పరిధిని తగ్గించే ప్రయత్నం ప్రారంభమైంది. కొందరు అధికారులు, షాడో మంత్రిగా వ్యవహరిస్తున్న ఓ ఓఎస్డీ నేతృత్వంలో ఈ కథ సాగుతోందని సమాచారం. ఉన్నత విద్యా మండలికి ప్రవేశాల నిర్వహణ ద్వారా ఆదాయం వస్తుంది. ఇది గమనించిన సదరు అధికారులు, షాడో మంత్రి ద్వయం ఖజానాపై కన్నేసినట్టు కనిపిస్తోంది. అందుకే విద్యార్థుల ప్రవేశాలను ఉన్నత విద్యా మండలి నుంచి తప్పించి ప్రత్యేకంగా ఉన్నత విద్య కమిషనరేట్‌ను ఏర్పాటు చేసి దానికి అప్పగించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. గతంలోనూ టీడీపీ ప్రభుత్వంలో ఉన్నత విద్యా మండలి నుంచి ప్రవేశాలను కళాశాల విద్యకు కేటాయించారు. నిధులు ఖాళీ అయిపోయిన తర్వాత తాము నిర్వహించలేమని కళాశాల విద్య చేతులు ఎత్తేయడంతో మళ్లీ ఉన్నత విద్యా మండలికే ఆ బాధ్యతలను అప్పగించారు. తాజాగా మళ్లీ అలాంటి కథ తెరపైకి రావడం గమనార్హం.

విద్యారంగాన్ని భ్రష్టుపట్టించి.. జగన్‌పై విమర్శలా?

- తండ్రీకొడుకుల అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి

సాక్షి, అమరావతి: విద్యారంగాన్ని భ్రష్టుపట్టించడమే కాకుండా.. విద్యారంగాన్ని బలోపేతం చేసిన మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడం చంద్రబాబు దివాళాకోరుతనానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి ఎద్దేవా చేశారు. శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడానికే పేరెంట్, టీచర్ సమావేశాలు పెట్టుకునేందుకైతే కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేయడం అవసరమా, ప్రెస్‌మీట్ పెట్టుకుంటే సరిపోదా అని చంద్రబాబు, లోకేశ్‌ను నిలదీశారు. ప్రత్యేకంగా ఈవెంట్లు నిర్వహించి.. సెట్టింగ్‌లు, షూటింగ్‌లు పెట్టి ప్రత్యేక విమానాలపై వెళుతూ ప్రజలపై భారం మోపడం దేనికని ప్రశ్నించారు. పాఠశాల సమావేశాలను సైతం రాజకీయ సభలుగా మార్చేసి వైఎస్ జగన్‌పై ద్వేషభావం కలిగించే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ పాలనలో విద్యా రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడితే.. చంద్రబాబు సీఎం అయ్యాక పూర్తిగా సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిన్నరలోనే రూ.2.66 లక్షల కోట్లు అప్పులు తేవడం మినహా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేసిన పాపానపోలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్ ప్రజాధనంతో ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నరకే పాలన చేతకాక చేతులెత్తేసిన చంద్రబాబు ఇంకో మూడున్నరేళ్లు ప్రభుత్వాన్ని నడపడం సాధ్యమయ్యే పనికాదన్నారు.

ఆ బడిని తీర్చిదిద్దింది జగనే

'మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) పేరుతో పార్వతీపురం మన్యం జిల్లా భామిని స్కూల్‌లో సీఎం చంద్రబాబు పిల్లల ముందు షో చేసి వచ్చాడు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉండగా ఆ పాఠశాలను నిర్మిస్తే, వైఎస్ జగన్ సీఎం అయ్యాక నాడు-నేడు ద్వారా మరింత మెరుగులు దిద్దితే అవన్నీ కనపడనీయకుండా లక్షలు ఖర్చుచేసి సెట్టింగ్ వేశారు. పేరెంట్ టీచర్ మీటింగ్‌లను తండ్రీకొడుకులు రాజకీయ కార్యక్రమంలా మార్చేశారు. ఈవెంట్ కోసం తీసుకొచ్చిన కెమెరాల సాక్షిగా వైఎస్ జగన్ హయాంలో ఏర్పాటు చేసిన బెంచీలు, డిజిటల్ బోర్డులతో తామే గొప్పగా చేశామని చెప్పుకునే ప్రయత్నం చేసి తండ్రీకొడుకులు విఫలమయ్యారు. అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి తల్లికి వందనం అని పెట్టడం తప్ప చంద్రబాబు చేసిందేమీ లేదు. పైగా మొదటి ఏడాది పథకాన్ని పూర్తిగా అమలు చేయకపోగా రెండో ఏడాది సైతం 30 లక్షల మంది పిల్లలకు పథకాన్ని వర్తింపచేయలేదు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందే కాకుండా వైఎస్ జగన్ చేసిన పనులను కూడా తామే చేసినట్టు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. వైఎస్ జగన్ హయాంలో విద్యావ్యవస్థ నాశనమైందని చెబితే విద్యార్థులు ఎలా నమ్ముతారోనన్న ఆలోచన కూడా తండ్రీకొడుకులకు లేదు' అని లక్ష్మీపార్వతి ఎద్దేవా చేశారు.

ఆలయ పూజారిపైనా పచ్చ పైత్యం

అనంతపురం జిల్లా శింగనమల దుర్గాంజనేయస్వామి పూజారిపై టీడీపీ నేతల బూతుపురాణం

అవమానం భరించలేక ఆమరణ నిరాహార దీక్ష / సోషల్ మీడియాలో పూజారి ఆవేదన వీడియో వైరల్

పూజారి రమణ

శింగనమల: సామాన్య ప్రజలతోపాటు చిన్నారులు విద్యను అభ్యసించే బడిలోను.. దైవం కొలువైన గుడిలోను కూడా అధికార మదంతో పచ్చనేతలు రెచ్చిపోతున్నారు. అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద కొలువైన దుర్గాంజనేయస్వామి ఆలయ పూజారిపై పచ్చ పైత్యంతో బూతుపురాణం విప్పి మరీ రెచ్చిపోయారు. పూజారిని ఇష్టానుసారం దూషించటంతో తీవ్ర మనస్తాపానికి గురైన పూజారి తన ఆవేదనను వీడియో రూపంలో సోషల్ మీడియాలో పంచుకున్నారు. టీడీపీ నేతలు చేసిన అవమానం భరించలేక ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నట్లు చెప్పారు. ఈ వీడియో వైరల్‌గా మారింది. శింగనమల చెరువుకట్ట వద్ద ఉన్న దుర్గాంజనేయ స్వామి ఆలయ పూజారిగా రమణ వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక టీడీపీకి చెందిన కొందరు ఆలయంపై ఆధిపత్యం కోసం పూజారి రమణను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం కొందరు వ్యక్తులు వచ్చి పూజ చేయాలని కోరారు. సాయంత్రం చేస్తానని పూజారి చెప్పగా.. వారు అసభ్య పదజాలంతో దూషించారు. దీంతో పూజారి రమణ తన ఆవేదనను వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఏడాది నుంచి తమను ఆలయం నుంచి పంపించివేసేందుకు టీడీపీకి చెందిన వ్యక్తులు తమపై ఒత్తిడి తెస్తున్నారని, అందులో భాగంగానే కొంతమంది వచ్చి బెదిరించారని వాపోయారు. తరచూ కొందరు రావడం.. ఆలయం వదిలి పోవాలని ఒత్తిడి చేయడం పరిపాటిగా మారిందన్నారు. కాగా.. పూజారి డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకున్నారు. పూజారితో వాదించడానికి టీడీపీ కార్యకర్తలు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకుని అందరినీ అక్కడి నుంచి పంపించివేశారు.

పూజారి ఆవేదన వీడియో కోసం క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి

అరటి రైతు ఆత్మహత్యపై చంద్రబాబు తీరు అనాగరికం

- నాగలింగమయ్య కుటుంబానికి రూ.25 లక్షల పరిహారమివ్వాలి
- వైఎస్సార్‌సీపీ నేత సాకే శైలజానాథ్ డిమాండ్

అనంతపురం: అరటి రైతు నాగలింగమయ్య ఆత్మహత్యపై చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనాగరికమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. శనివారం అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గం ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగమయ్య ఆత్మహత్య ఘటన అందరినీ కలచివేసిందన్నారు. రైతు కుటుంబాలు కుదేలవుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తోందని ధ్వజమెత్తారు. రైతు నాగలింగమయ్య మృతదేహానికి ఉదయం 6 గంటలకే హడావుడిగా పోస్టుమార్టం చేయించారన్నారు. ప్రభుత్వ ఒత్తిళ్లు, బెదిరింపులతో ఆ కుటుంబాన్ని బలవంతంగా ఒప్పించారని, అసలు ఇది ఏమాత్రమూ మానవత్వమున్న ప్రభుత్వం కాదన్నారు. హడావుడిగా పోస్టుమార్టం చేయించి, పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారన్నారు.

రైతన్నను రాజుగా చూడాలన్నదే వైఎస్ జగన్ ధ్యేయం..

రైతన్నను రాజుగా మార్చాలన్నది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆ తర్వాత ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని శైలజానాథ్ అన్నారు. అందుకే వైఎస్ జగన్ అన్నివేళలా రైతు సమస్యలపై స్పందించారన్నారు. ఎంపీగా ఉన్న సమయంలోనూ ఆయన అరటి రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తారన్నారు. సీఎంగా ఉన్నప్పుడు రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేశారన్నారు. కిసాన్ రైలు ద్వారా ఢిల్లీకి అరటిని ఎగుమతి చేశారని, తాడిపత్రి, పుట్లూరు, యల్లనూరు రైతులు పండించిన అరటిని ఏకంగా ఢిల్లీకి పంపేలా ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారన్నారు. కానీ.. ప్రస్తుత సీఎం చంద్రబాబు ఒక్క సమీక్ష చేయలేదని, చివరకు ఒక గెల అరటి కొనుగోలు చేయలేదని విమర్శించారు.

రూ.25 లక్షలు పరిహారమివ్వాలి

విత్తనం నుంచి విక్రయం వరకు రైతు చేయి పట్టుకుని నడిపించేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, చంద్రబాబు ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి కోసం రూపాయి కూడా కేటాయించలేదని శైలజానాథ్ విమర్శించారు. 'రూ.3 వేల కోట్లు కేటాయిస్తామన్నారు. అనంతపురం జిల్లాకు రూ.500 కోట్లు కేటాయించి ఉంటే నాగలింగం చనిపోయే వాడా?' అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఇప్పటివరకు 250 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఒక్క కుటుంబానికైనా పరిహారం ఇవ్వలేదన్నారు. నాగలింగం కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వంశీగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ నీలం భాస్కర్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా...

పీజీ ఇన్-సర్వీస్ సీట్ల కేటాయింపు

సాక్షి, అమరావతి: మెడికల్ పీజీ కోర్సుల్లో ఇన్–సర్వీస్ కోటా వైద్యులకు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం సీట్లు కేటాయించింది. తమకు కేటాయించిన కళాశాలల్లో వైద్యులు ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల్లోపు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. 22వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని వెల్లడించింది.

ఎంపీటీ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ) కోర్సులో కన్వీనర్ కోటా ప్రవేశాలకు శనివారం ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ ఇచ్చింది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకూ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు 90007 80707, 8008250842 నెంబర్‌లను సంప్రదించాలని పేర్కొంది.

ట్రిపుల్ ఐటీలో పీయూసీ బాలిక మిస్సింగ్

నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో పీయూసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆచూకీ కనిపించడం లేదని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల తరవాత ఆమె బయటకు వెళ్లిపోయిందని తెలిపారు. ఏ సమయంలో బయటకు వెళ్లిందో కూడా ట్రిపుల్‌ఐటీ సెక్యూరిటీ సిబ్బందికి గాని, అధికారులకు గాని తెలియలేదు. బాలిక స్వస్థలం ఏలూరు సమీపంలోని తడికలపూడి గ్రామం. రాత్రి 10 గంటల సమయంలో బాలిక ట్రిపుల్ ఐటీలో లేదన్న విషయాన్ని వార్డెన్, కేర్ టేకర్‌లు గుర్తించి వెంటనే అధికారులకు, బాలిక తల్లిదండ్రులకు తెలిపారు. బాలిక మిస్సింగ్ కావడంతో ఆమె తల్లిదండ్రులు కూడా పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

'పది' విద్యార్థులకు సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం

సాక్షి, అమరావతి: మార్చి–2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. మార్చి 10వ తేదీ వరకు జరిగే ఈ ప్రత్యేక తరగతుల్లో పాల్గొనే విద్యార్థులకు మొత్తం 8 ప్రభుత్వ సెలవులు ఉన్నాయని, వీటిలో 2 శని, 6 ఆదివారాలు భోజనం అందించనున్నట్టు తెలిపింది. శని, సోమవారాల్లో అందించే మెనూ ప్రకారం సెలవు రోజుల్లో భోజనం ఉంటుందని వివరించింది.

ఐటీ నోటీసుల కేసులో నటుడు యశ్‌కు ఊరట

నోటీసులు కొట్టివేసిన కర్ణాటక హైకోర్టు

యశవంతపుర: కేజీఎఫ్ ఫేమ్, ప్రముఖ కన్నడ నటుడు యశ్‌కు ఆదాయ పన్ను శాఖ(ఐటీ) నోటీసుల కేసులో ఉపశమనం లభించింది. కేజీఎఫ్ సినిమాకు రూ.వెయ్యి కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో 2021లో ఐటీ అధికారులు యశ్ ఇళ్లు, హోంబాళె నిర్మాణ సంస్థ ఆఫీసులు, యజమానుల ఇళ్లలో దాడులు చేసింది. సేకరించిన సమాచారం ఆధారంగా 2013 నుంచి 2019 వరకు ఆదాయ పన్ను చెల్లింపులకు సంబంధించి వివరాలను సమర్పించాలని అప్పట్లో ఐటీ అధికారులు యశ్‌కు నోటిసులిచ్చారు. వీటిని సవాల్ చేస్తూ యశ్ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజా విచారణలో యశ్ విచారణ పరిధిలోని వ్యక్తి కాదని, నోటీసులు ఇవ్వడం తప్పని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరు వర్గాల వాదనలను విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఆర్.కృష్ణ కుమార్ నోటీసులను రద్దు చేస్తూ అదేశాలిచ్చారు. కాగా, యశ్ నటించిన కొత్త సినిమా ట్యాక్సిక్ విడుదలకు సిద్ధమైంది. కేజీఎఫ్–2 తరవాత వస్తున్న యశ్ సినిమా కావడంతో అభిమానులు, ప్రేక్షకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

బాబు సొంత పెట్టుబడులు ఎందుకు పెట్టరు?

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్



సాక్షి, రాజమహేంద్రవరం: రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు తీసుకొస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత వ్యాపారాలు ఏపీకి ఎందుకు తీసుకురావడంలేదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ప్రశ్నించారు. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన రోజు సందర్భంగా రాజమహేంద్రవరం ధర్మంచర కమ్యూనిటీ హాల్లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని చెప్పుకుంటున్న బాబు తన సొంత పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి తాను వ్యతిరేకంకాదని.. అయితే రాజధాని నిర్మాణానికి అన్ని వేల ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న పవన్‌కళ్యాణ్ కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని వ్యాఖ్యానించడం తగదన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.

అమ్మాయిలదే హవా

ఎంబీబీఎస్ చేరికల్లో 60.72 శాతం సీట్లు అమ్మాయిల కైవసం

- గడచిన రెండేళ్లతో పోలిస్తే 3.66 శాతం అధికం
- చంద్రబాబు నిర్ణయాలతో రెండేళ్లలో 2,450 సీట్లు కోల్పోయిన విద్యార్థులు
- ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభమై.. సీట్లు సమకూరి ఉంటే మరింత మందికి అవకాశం



సాక్షి, అమరావతి: ఈ ఏడాది (2025–26) ఎంబీబీఎస్ ప్రవేశాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. సాధారణంగా ఎంబీబీఎస్ ప్రవేశాల్లో అమ్మాయిలదే పైచేయి ఉంటుంది. కాగా.. గడచిన రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది అధికంగా 3.66 శాతం సీట్లు ఎక్కువగా అమ్మాయిలే కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 6,432 సీట్లున్నాయి. వీటిలో 60.72 శాతం సీట్లు అమ్మాయిలే దక్కించుకున్నారు. అబ్బాయిలు 39.28 శాతం సీట్లకే పరిమితమయ్యారు. సీట్ల కేటాయింపు సరళిపై శనివారం వైద్యశాఖ ప్రకటన విడుదల చేసింది. 2023–24లో 57.06 శాతం, 2024–25లో 57.96 శాతం చొప్పున అమ్మాయిలు సీట్లు దక్కించుకున్నట్టు తెలిపింది. 2025–26 విద్యా సంవత్సరంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 6,430 ఉండగా.. వీటిలో కన్వీనర్ కోటా కింద అమ్మాయిలు 2,617, అబ్బాయిలు 1,638 చొప్పున సీట్లు దక్కించుకున్నారు. యాజమాన్య కోటాలో అమ్మాయిలు 1,287, అబ్బాయిలు 888 మంది చొప్పున ప్రవేశాలు పొందారు.

కొత్త కళాశాలలు ప్రారంభమై ఉంటే..

వైఎస్ జగన్ ప్రభుత్వంలో చేపట్టిన కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌కు కట్టబెట్టడం కోసం తరగతుల్ని ప్రారంభించకుండా చంద్రబాబు ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది. గత ప్రభుత్వంలో 17 కళాశాలలకు శ్రీకారం చుట్టగా.. 6 వైద్య కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మిగిలిన కళాశాలలు 2024–25, 2025–26 విద్యా సంవత్సరాల్లో అందుబాటులోకి రావాల్సి ఉంది. అయితే, గతేడాది పులివెందుల వైద్య కళాశాలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) 50 ఎంబీబీఎస్ సీట్లు మంజూరు చేయగా.. రాష్ట్ర ప్రభుత్వమే వద్దని లేఖలు రాసి రద్దు చేయించింది. దీంతో మరో 3 కళాశాలలు ప్రారంభం కాకుండా అడ్డుపడింది. ఈ చర్యల కారణంగా గతేడాది 700 సీట్లను మన విద్యార్థులు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. 7 వైద్య కళాశాలలు 2025–26లో అందుబాటులోకి రావాల్సి ఉండగా.. ఒక్క కళాశాలకు కూడా అనుమతుల కోసం ప్రభుత్వం దరఖాస్తు చేయలేదు. ఈ 7 కళాశాలల ద్వారా 1,050 సీట్లు సమకూరాల్సి ఉండగా.. ఒక్కటంటే ఒక్క సీటు కూడా రాలేదు. ఇలా 2024–25 విద్యా సంవత్సరంలో 700, 2025–26లో 1,750 సీట్ల చొప్పున 2,450 మంది విద్యార్థులు వైద్య విద్యకు దూరం కాగా.. వారి భవిష్యత్ తలకిందులైంది. ప్రభుత్వ రంగంలోనే వైద్య కళాశాలల్ని యథావిధిగా ప్రారంభించి ఉంటే మన ఆడ బిడ్డలకు మరింత మేలు జరిగి ఉండేదని రాష్ట్రవ్యాప్త చర్చ సాగుతోంది.

చట్టం బలాదూర్.. చంద్రబాబు మార్క్ వేధింపులు

మదనపల్లె ఆర్డీవో కార్యాలయం ఫైళ్ల దగ్ధం కేసులో సీఐడీ బరితెగింపు

16 నెలలైనా నిషేధిత 22ఏ భూముల విషయమై ఏమీ తేల్చలేకపోయిన దర్యాప్తు

మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో గత ఏడాది జూలై 21 రాత్రి జరిగిన ఫైళ్ల దగ్ధం ఘటనలో కుట్ర కోణం లేదని తేలినా చంద్రబాబు ప్రభుత్వం కుయుక్తులతో వైఎస్సార్‌సీపీ నేతలను వేధించాలని చూస్తోంది. కోర్టు సూచనలను కూడా పట్టించుకోకుండా అడుగడుగునా దారుణంగా వ్యవహరిస్తోంది. ఇందులోభాగంగా శనివారం తెల్లవారుజామున సీఐడీ అధికారులు మదనపల్లె వైఎస్సార్‌సీపీ నేత మాధవరెడ్డి ఇంటిపై దాడికి వెళ్లారు. మాధవరెడ్డిపై ఆర్డీవో కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం, ఆయన ఇంట్లో నిర్వహించిన సోదాల్లో దొరికిన డాక్యుమెంట్లపై అక్రమ కేసులు నమోదు చేశారు. వీటిలో ఒక కేసులో బెయిల్ రాగా, ఆర్డీవో కార్యాలయం కేసులో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం దీనిపై విచారణ జరగనుంది. ఈలోగానే సీఐడీ అధికారులతో అక్రమ అరెస్టులకు కుట్రలు చేయడం చంద్రబాబు మార్కు వేధింపులకు పరాకాష్టగా నిలుస్తోంది.

చట్టప్రకారం వెళ్లాలని కోర్టు సూచించినా..

చట్టబద్ధ ప్రక్రియను అనుసరించకుండా బలవంతపు చర్యలు తీసుకోవద్దని... ఆర్డీవో కార్యాలయం కేసులో మాధవరెడ్డి అరెస్ట్‌కు సంబంధించి సీఐడీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. కేసులో తొలుత మాధవరెడ్డికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ కోర్టు స్టే ఇచ్చింది. బెయిల్ కోసం దిగువ కోర్టును ఆశ్రయించాలన్న సూచనతో జిల్లా కోర్టుకు వెళ్లగా పిటిషన్ తిరస్కరణకు గురైంది. తర్వాత హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేయగా పలుసార్లు విచారణ జరిగింది. మంగళవారం విచారణ ఉండగా సీఐడీ డీఎస్పీ వేణుగోపాల్ బృందం, స్థానిక పోలీసులు మదనపల్లెలోని మాధవరెడ్డి ఇంటికి వచ్చారు. తాళం వేసిన ఇంట్లో ఎవరూ లేకపోవడంతో 2 గంటలు అక్కడే ఉన్నారు. మిద్దెపై అద్దెకు ఉన్నవారిని మాధవరెడ్డి గురించి ఆరా తీసి వెళ్లిపోయారు.

పాలీగ్రాఫ్ పరీక్షలో తేలినా...

ఏదైనా కేసులో అనుమానితుల నుంచి కీలక సమాచారం రాబట్టేందుకు చేసే పాలీగ్రాఫ్ పరీక్ష ఫలితాలు అత్యంత కచ్చితత్వంతో ఉంటాయని పోలీసు వర్గాలే చెబుతాయి. కాగా, ఆర్డీవో కార్యాలయం కేసులో ప్రధాన నిందితుడు కార్యాలయ అప్పటి సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్. సీఐడీ వినతి మేరకు నిరుడు నవంబర్ 26, 27న ఆయనకు అమరావతి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ అధికారులు పాలీగ్రాఫ్ పరీక్షలు చేశారు. ''అగ్ని ప్రమాదం జరిగిందని డిప్యూటీ తహసీల్దార్ తపస్విని ఫోన్ చేయడానికి ముందే మీకు తెలుసా? కార్యాలయంలోని సెక్షన్‌లో నిప్పు పెట్టింది మీరేనా? ఎవరితోనైనా కలిసి దీనికి పాల్పడ్డారా? ప్రమాదం కారణాలను దాచిపెడుతున్నారా?'' అని ప్రశ్నించింది. వీటన్నిటికీ, 'కాదు' అని గౌతంతేజ్ స్పష్టం చేసినట్లు పాలీగ్రాఫ్ పరీక్షల నివేదిక చెబుతోంది. తద్వారా ప్రమాదంలో కుట్ర కోణం లేదని తేలిపోయింది.

వాంగ్మూలం సాకుతో... వేధింపులే లక్ష్యంగా...

గౌతంతేజ్ విషయంలో సీఐడీ తీరు దారుణంగా ఉంది. పాలీగ్రాఫ్ పరీక్షలో నేర నిరూపణ కాలేదన్న నివేదికను సీఐడీ ఎస్పీకి సమర్పించిన 27 రోజుల అనంతరం చిత్తూరు జిల్లా పలమనేరులో ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. 2024 డిసెంబర్ 30న అదుపులోకి తీసుకుని విచారించగా, మదనపల్లె ఘటనకు కొందరితో కలిసి కుట్ర పన్నినట్టు గౌతంతేజ్ వాంగ్మూలం ఇచ్చాడని, అదే రోజు అరెస్ట్ చేశామని సీఐడీ పేర్కొంది. ఇదంతా చూస్తుంటే, పాలీగ్రాఫ్ పరీక్షల్లో తేలిన నిజాన్ని కూడా సీఐడీ విస్మరిస్తోందని స్పష్టమవుతోంది. ఘటన జరిగిన రోజు రాత్రి 10.40కు గౌతంతేజ్ ఆర్డీవో కార్యాలయం నుంచి బయటకు వచ్చినట్లు ప్రాసిక్యూషన్ సమర్పించిన సీసీ కెమెరా ఫుటేజీల్లో ఉందని బెయిల్ ఉత్తర్వుల్లో కోర్టు పేర్కొంది. కేసును పరిశీలించాక నిందితుడి వాంగ్మూలం తప్ప ఇతర ఆధారాల్లేవని, ఒకవేళ ఉంటే విచారణలో పరిగణనలోకి తీసుకోవచ్చని పేర్కొంది. అయితే, గౌతంతేజ్ వాంగ్మూలాన్ని సాకుగా చూపుతూ పలువురిని నిందితులుగా చేర్చి సీఐడీ ద్వారా ప్రభుత్వం వేధిస్తోంది.

మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ప్రమాదం (ఫైల్)

'22ఏ' భూములెక్కడ? మిథున్‌రెడ్డి సవాల్‌కు జవాబేది?

మదనపల్లె ఘటనపై సీఎం చంద్రబాబు నుంచి కూటమి నేతల వరకు అందరిదీ ఒకటే పాట. అది... మాజీ మంత్రి, పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరులకు చెందిన నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన 22ఏ ఫైళ్లు ఉన్నాయని, అందుకే దగ్ధం చేశారంటూ తప్పుడు ప్రచారానికి దిగారు. కానీ, 16 నెలలు దాటినా ఒక్క ఆధారమూ చూపలేకపోయారు. సీఎం చంద్రబాబు చెప్పినట్లు వ్యవహరించిన వ్యవస్థలు మదనపల్లెలో మోహరించి భూతద్దం వేసి గాలించినా అక్రమాలు నిరూపించలేకపోయారు. ఇక చంద్రబాబు ప్రభుత్వం ఆరోపణలపై అప్పట్లో ఎంపీ మిథున్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. తమ కుటుంబానికి ఉన్న భూములన్నీ సక్రమమేనని, వాటి వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా తెలియజేశామని ప్రకటించారు. అక్రమాలకు పాల్పడితే నిరూపించాలని సవాల్ కూడా చేశారు. కానీ, ఇంతకాలమైనా అక్రమ కేసులతో వేధించడం మినహా 22ఏ భూముల వివరాలను ప్రభుత్వం చూపలేకపోయింది. దీంతో చంద్రబాబు కుట్ర ప్రజలకు అర్థమైపోయింది.

నకళ్లు ఉంటాయనే విషయాన్ని విస్మరించి మరీ...

రెవెన్యూ కార్యాలయం ఫైళ్లకు తహసీల్దార్, జాయింట్ కలెక్టర్, కలెక్టరేట్లలో నకళ్లు ఉంటాయి. వాటిని పరిశీలించి ఏమైనా భూముల అక్రమాలను వెలికితీయొచ్చు. వాస్తవానికి మదనపల్లె ఉదంతంలో 22ఏ భూముల అక్రమాలు లేవన్నది స్పష్టం. కానీ, ఈ ఘటనను వైఎస్సార్‌సీపీ నేతలను వేధించే ఆయుధంగా చంద్రబాబు ప్రభుత్వం వాడుకుంటోంది. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి అనుచరులు, వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసుల నమోదుతో పాటు మదనపల్లె, తిరుపతి, హైదరాబాద్ తదితరచోట్ల వారి ఇళ్లల్లో సోదాలు చేయించింది. ఏదో జరిగిపోయిందని ప్రజలను నమ్మించేందుకు స్వయంగా సీఎం చంద్రబాబే కేసును సమీక్షించడమే కాక అప్పటి డీజీపీ ద్వారకాతిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను విజయవాడ నుంచి హెలికాప్టర్‌లో మదనపల్లెకు పంపారు. అన్ని ముఖ్య శాఖల కార్యదర్శులు, ఉన్నతస్థాయి అధికారులనూ పంపించి కుట్ర కోణం ఆధారాలు సేకరించాలని ఒత్తిడి తెచ్చారు. ఇప్పటికీ ఏమీ తేల్చలేకపోయింది గాక... పాలీగ్రాఫ్ పరీక్షలో నిజాలు వెల్లడైనా చంద్రబాబు ప్రభుత్వం ఇంకా కుట్రే అంటూ బుకాయిస్తోంది. మరోవైపు మదనపల్లె ఘటనపై ప్రధానంగా ఒక కేసు నమోదు చేశారు. తర్వాత అసలు సంబంధమే లేని వైఎస్సార్‌సీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేపై దాడులు నిర్వహించి రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులపై కేసులు పెట్టారు. ఒక కేసుకు సంబంధించి పలు కేసుల నమోదు చెల్లదని న్యాయవాదులు చెబుతున్నారు.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, గంభీర్‌కు జ్ఞాపికలు

దక్షిణాఫ్రికాతో చివరి వన్డే ఆడేందుకు విశాఖపట్నం వచ్చిన భారత్ జట్టు క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో పాటు జట్టు కోచ్ గంభీర్‌కు ఏసీఏ జ్ఞాపికలు అందజేసింది. ఈ జ్ఞాపికలను శనివారం మ్యాచ్ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్‌బాబు అందజేశారు.

విశాఖ స్పోర్ట్స్

సిమ్ మార్చేసి రూ.5.21 లక్షలు స్వాహా

- బాధితుడి సిమ్ మరో ఫోన్‌లో వేసుకొని యూపీఐ ద్వారా డబ్బులు కొట్టేసిన నిందితుడు
- మరో నేరంలో రోల్డ్ గోల్డ్‌ను ఒరిజినల్ బంగారంగా చూపించి రూ.1 లక్ష తీసుకొని పరార్
- నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు

చీమకుర్తి: సినీ ఫక్కీలో సిమ్‌కార్డులను మార్చేసి రూ.5.21 లక్షలు కొట్టేసిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కుడితిపాలేనికి చెందిన ఆదిపూడి వెంకట శేషయ్య ఇటీవల బక్కిరెడ్డిపాలేనికి బంధువుల వద్దకు వచ్చాడు. అక్కడ 63 ఏళ్ల వయస్సున్న వీరపల్లి వెంకయ్యతో మాట కలిపి బంధువులకు ఫోన్ చేసుకొని ఇస్తాను ఫోన్ ఇవ్వమని తీసుకున్నాడు. వెంకయ్య ఫోన్ సాధారణ బేసిక్ ఫోన్. శేషయ్య ఆ ఫోన్‌లో ఉన్న సిమ్ తీసి తన వద్ద ఉన్న ఫోన్‌లో వేసుకుని, తన దగ్గర ఉన్న సిమ్‌కార్డును వెంకయ్య ఫోన్‌లో వేశాడు. ఈ పనంతా ఫోన్ తీసుకున్న తర్వాత మాట్లాడుతున్నట్లు నటిస్తూ చేశాడు. ఈలోపు వెంకయ్యకు ఫోన్‌కాల్స్ రావడానికి ఇబ్బంది లేకుండా కాల్‌డైవర్షన్ పెట్టాడు. అనంతరం వెంకయ్య సిమ్ నంబర్ యూపీఐ అకౌంట్ క్రియేట్ చేసి అతని అకౌంట్‌లో ఉన్న రూ.5.21 లక్షలను బెట్టింగ్ యాప్‌లలో పెట్టాడు. దాని ద్వారా వచ్చిన డబ్బును శేషయ్య తన బ్యాంక్ అకౌంట్‌లోకి వచ్చేలా చూసుకున్నాడు. ఇదంతా నవంబర్ నెల 4వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జరిగింది. తీరా బాధితుడు బ్యాంకుకు వెళ్లి తన అకౌంట్‌లో ఉన్న డబ్బులు గల్లంతయ్యాయని గమనించి గత నెల 29న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు పోలీసులు నిందితుడిని శనివారం గుర్తించి అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.2.60 లక్షల నగదు, సెల్‌ఫోన్, రెండు సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ దాసరి ప్రసాదరావు తెలిపారు.

రోల్డ్‌గోల్డ్‌ను తాకట్టుపెట్టి రూ.1 లక్షతో పరార్

నెల్లూరు జిల్లా జలదంకి మండలం రామవరప్పాడుకి చెందిన కడియాల వెంకటేశ్వరరావు చీమకుర్తికే చెందిన గట్టుపల్లి వెంకటసాయి భరత్ వద్ద బ్రాస్‌లెట్ పెట్టి రూ.1 లక్ష అప్పుగా తీసుకున్నాడు. సెప్టెంబర్ నెల 19న ఈ సంఘటన జరిగింది. తర్వాత బ్రాస్‌లెట్‌ను పరీక్షించగా అది రోల్డ్‌గోల్డ్ అని తెలియటంతో సీసీ కెమెరాల ఆధారాలతో ఈనెల 3న పోలీసులకు బాధితుడు వెంకట సాయి ఫిర్యాదు చేశాడు. శనివారం నిందితుడు వెంకటేశ్వరరావును చీమకుర్తి తూర్పు బైపాస్‌లో అదుపులోకి తీసుకొని రూ.5.40 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రసాదరావు మీడియాకు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు పేర్కొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

హైకోర్టు జడ్జి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి

లబ్బీపేట(విజయవాడ తూర్పు): డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి సూచించారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని ఓ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన ఆసరా 7వ జాతీయ సమ్మిట్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మాట్లాడుతూ.. ఆధునిక యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టుల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వారికి సేవలు అందించడంలో న్యాయస్థానాలు సత్వర న్యాయం కల్పించేలా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న జస్టిస్ వెంకట జ్యోతిర్మయి

అమెరికా అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి మృతి

వెంకటాపూర్‌లో విషాదం

సహజారెడ్డి

పోచారం: ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన తెలుగు విద్యార్థిని దురదృష్టవశాత్తూ అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. గురువారం రాత్రి అమెరికాలోని బర్మింగ్‌హామ్ ప్రాంతంలో ఓ అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. తెలుగు విద్యార్థిని ఉడుముల సహజారెడ్డి (24) మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందడంతో వెంకటాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలంగాణలోని జనగాం జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం, గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్‌రెడ్డి హైదరాబాద్‌లోని టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య శైలజ బచ్చన్నపేట మండలంలో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తూ.. ఇటీవల డిప్యుటేషన్‌పై హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీకి వచ్చారు. కొన్నేళ్లుగా ఈ కుటుంబం జీహెచ్‌ఎంసీ పరిధిలోని పోచారం సర్కిల్, వెంకటాపూర్ ప్రాంతం, శ్రీనివాసకాలనీలో నివసిస్తోంది. పెద్ద కూతురు సహజారెడ్డి రెండున్నరేళ్ల క్రితం ఎంఎస్ చదివేందుకు అమెరికా వెళ్లారు. ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్ పక్కనే ఉన్న మరో భవనం నుంచి వచ్చిన మంటలు వేగంగా వ్యాపించడంతో నిద్రలో ఉన్న సహజారెడ్డి మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. కోర్సు పూర్తవుతున్న సమయంలో అగ్ని ప్రమాదం ఆమెను బలితీసుకోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ప్రమాదంలో సహజారెడ్డితో పాటు కూకట్‌పల్లికి చెందిన అన్వేష్ కూడా మృతి చెందినట్లు తెలిసింది. గదిలో సహజారెడ్డితో సహా మొత్తం నలుగురు ఉన్నట్లు సమాచారం.

ఈడీ వేధింపులపై న్యాయ పోరాటం చేస్తా

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

బెంగళూరు(బనశంకరి): 'నేషనల్ హెరాల్డ్, యంగ్ ఇండియా సంస్థలు మా కాంగ్రెస్ పార్టీకి చెందినవి. ఆ సంస్థలు కష్టకాలంలో ఉంటే ఆదుకోవడానికి విరాళాలు ఇచ్చాం. ఇందుకు మాకు ఈడీ సమన్లు ఇచ్చింది, నాపై వేధింపులకు పాల్పడుతోంది. ఇది సరికాదు... దీనిని ఖండిస్తున్నా. ఈడీ వేధింపులపై న్యాయపోరాటం చేస్తా' అని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలిపారు. ఆయన శనివారం బెంగళూరులోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'నేను మొదటి నుంచి ఈడీ విచారణకు సహకరిస్తున్నా. ఏదీ దాచిపెట్టలేదు. ఈడీ చార్జిషీట్ ఎందుకు వేసిందనేది తెలియదు. ఇందులో ఢిల్లీ పోలీసులు కేసు నమోదుచేసే అవసరం లేదు. డిసెంబరు 19లోగా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించాలని నాకు, నా తమ్ముడు డీకే సురేశ్‌కు ఈడీ సమన్లు జారీచేసింది. ఇప్పటికే మేము దీనిపై సమాధానం ఇచ్చాం. కానీ సమన్లు జారీచేయడం దిగ్భ్రాంతికి గురిచేసింది. మా ఆదాయం మీద పన్నులు చెల్లిస్తాం. ఆ తర్వాత ఉన్న డబ్బులనే మాకు అవసరమైనవారికి ఇస్తాము. మాలాగే అనేకమంది సహాయం చేశారు. మమ్మల్ని వేధించడానికే పీఎంఎల్‌ఏ కేసును కూడా బనాయించారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ మద్దతుదారులను వేధించడం, గందరగోళం సృష్టించడమే కేంద్ర ప్రభుత్వం, ఈడీ ఉద్దేశం. నేను చట్టపరంగా కోర్టులో పోరాటం చేస్తాను.' అని డీకే శివకుమార్ చెప్పారు.

గూగుల్‌తో ఎంవోయూ ఓ రహస్యం!

సమాచార చట్టం కింద వివరాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం నిరాకరణ

- గూగుల్‌తో ఎంవోయూ వివరాల కోసం అనకాపల్లికి చెందిన చక్రధర్ దరఖాస్తు
- ఒప్పందం రహస్యమని.. ఇవ్వడం కుదరదంటూ ఏపీ సచివాలయం రిప్లై

సాక్షి, విశాఖపట్నం: గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై చంద్రబాబు ప్రభుత్వం ముందునుంచీ నిజాలు దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన అదానీ డేటా సెంటర్‌కు గూగుల్ సహకారం అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ వాస్తవాన్ని దాచేసి తామే గూగుల్‌ను తెచ్చినట్లు 'వస్తోంది గూగుల్ డేటా సెంటర్' అంటూ బాకాలు ఊదిన చంద్రబాబు అండ్ కో.. అసలు నిజాన్ని దాచిపెట్టేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. చివరికి గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన ఒప్పందం వివరాలు కూడా బయటపెట్టేందుకు భయపడుతున్నారు. గూగుల్‌తో ప్రభుత్వం చేసుకున్న ఎంవోయూకి సంబంధించిన వివరాలు ఇవ్వాలంటూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకుంటే.. 'ఈ వివరాలు ఇవ్వకూడదు. పక్కా కాన్ఫిడెన్షియల్' అంటూ సమాధానమివ్వడం చర్చనీయాంశంగా మారింది. విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు ప్రభుత్వం చెబుతున్న గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన ఎంవోయూ వివరాలు ఇవ్వాలంటూ అనకాపల్లి జిల్లాకు చెందిన బుద్ధా చక్రధర్ గత నెల 4వ తేదీన ఏపీ ఐఐసీకి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ఏపీ రాష్ట్ర సచివాలయం అసిస్టెంట్ సెక్రటరీ పేరుతో ప్రభుత్వం పోస్టు ద్వారా పంపిన జవాబు శనివారం చక్రధర్‌కు చేరింది. 'ఈ ఎంవోయూ వివరాలు థర్డ్ పార్టీకి ఇవ్వడం కుదరదు. చాలా రహస్యంగా ఉంచాల్సిన అంశం.' అని ప్రభుత్వం స్పష్టంచేసింది. దీనిపై మానవ హక్కుల వేదిక, యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టీఐ క్యాంపెయిన్ (యూఎఫ్ఆర్‌టీఐ) ప్రతినిధులు మండిపడుతున్నారు. డేటా సెంటర్ ఒప్పందాన్ని గేమ్‌చేంజర్‌గా చెబుతున్న ప్రభుత్వం... అసలు ఎంవోయూ విషయాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఎందుకు నిరాకరిస్తోందని ప్రశ్నిస్తున్నారు.

స.హ.చట్టం ప్రాథమిక సూత్రాల ఉల్లంఘన!

ఎంవోయూ వివరాలు ఇవ్వకుండా సమాచార హక్కు చట్టం–2005 ప్రాథమిక సూత్రాలను చంద్రబాబు ప్రభుత్వం ఉల్లంఘించినట్లేనని మానవహక్కుల వేదిక ఏపీ, తెలంగాణ కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యుడు వీఎస్ కృష్ణ, యూఎఫ్ఆర్‌టీఐ కో–కన్వీనర్ చక్రధర్ వ్యాఖ్యానించారు. గూగుల్‌తో ఒప్పందం వివరాల్ని ప్రజాక్షేత్రంలో ఉంచాల్సిన ప్రభుత్వం... 'గోప్యత' అని పేర్కొనడంతో చంద్రబాబు ప్రభుత్వ పారదర్శకత, నిబద్ధతపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

గౌరీజీ యువ పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వానం

సాక్షి, అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వ్యాప్తికి విశేష కృషి చేసిన శ్రీ జనమంచి గౌరీ శంకర్ (గౌరీజీ) పేరుపై ఏర్పాటు చేసిన గౌరీజీ యువ పురస్కారం–2025కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గౌరీజీ ట్రస్ట్ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఏబీవీపీ ఏపీ 44వ మహాసభలు ఈనెల 19 నుంచి 21 వరకు ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భంగా ఈ పురస్కారం అందిస్తున్నట్టు వివరించింది. సేవా కార్యక్రమాలు, నూతన ఆవిష్కరణలు, ఇతర ప్రముఖ రంగాలలో విశేష కృషి చేస్తూ జాతీయ భావాలు గల 40 ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు దరఖాస్తులకు అర్హులని పేర్కొంది. అవార్డు కింద రూ.50 వేలు నగదు, పురస్కారం అందిస్తామంది. అభ్యర్థులు పూర్తి వివరాలు ఈనెల 10వ తేదీలోగా ndhrapradesh.abvp@gmail.comకి పంపాలని స్పష్టం చేసింది. పూర్తి వివరాలకు 9440336189, 7842001048 నంబర్లకు సంప్రదించాలంది.

వచ్చేనెలలో ప్రధానితో పరీక్షా పే చర్చ

విద్యార్థుల రిజిస్ట్రేషన్లు ప్రారంభించిన విద్యాశాఖ

సాక్షి, అమరావతి: భారత ప్రధాని మోదీతో జనవరిలో జరగే 'పరీక్ష పే చర్చ' 9వ ఎడిషన్‌లో పాల్గొనేందుకు విద్యాశాఖ రిజిస్ట్రేషన్లు చేపట్టింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ్ రామరాజు విజ్ఞప్తి చేశారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారి ఎంపికకు 6 నుంచి 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వచ్చేనెల జనవరి 11 వరకు https://innovateindia.mygov.inలో ఆన్‌లైన్‌లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో పోటీలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులను చైతన్యం చేసేందుకు రీజనల్ స్థాయి నుంచి స్కూలు స్థాయి వరకు బాధ్యత వహించాల్సిన అధికారుల వివరాలను కూడా విడుదల చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది ఎంపిక జరుగుతుంది.

కోర్టు ఆదేశాలను అమలు చేయడమే అధికారుల పని

హైకోర్టు ధర్మాసనం

సాక్షి, అమరావతి : కోర్టు ఆదేశాలను యథాతథంగా అమలు చేయడమే అధికారుల పని అని, కోర్టు తీర్పులకు సొంత భాష్యం చెప్పడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ఏయూ పూర్వ వీసీ ప్రసాద్‌రెడ్డికి నెల పాటు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు వీలుగా తీర్పు అమలును 6 వారాల పాటు నిలుపుదల చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల తీర్పు వెలువరించారు. ఏయూ సైన్స్, టెక్నాలజీ కాలేజీలో బోటనీ విభాగంలో నూకన్న దొర అసిస్టెంట్ ప్రొఫెసర్. ఆయనను ప్రసాద్‌రెడ్డి విధుల నుంచి తొలగించడంతో దొర 2023లో హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు దొరను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ ఆదేశాలను ప్రసాద్‌రెడ్డి అమలు చేయడం లేదంటూ దొర కోర్టు ధిక్కార పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి.. పై విధంగా తీర్పునిచ్చారు.

11 నుంచి బీజేపీ అటల్ సంకల్ప్ బస్సుయాత్ర

సాక్షి, అమరావతి: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా బీజేపీ 'అటల్ సంకల్ప్–మోదీ సిద్ధి' పేరిట ఈనెల 11 నుంచి రాష్ట్రంలో బీజేపీ బస్సు యాత్ర చేపట్టనుంది. 11న శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి యాత్ర చేపట్టి రోజుకు రెండు జిల్లాల చొప్పున 25 వరకు యాత్రను కొనసాగించనుంది. వాజ్‌పేయ్ శత జయంతి రోజైన ఈనెల 25న అమరావతిలో బహిరంగ సభ నిర్వహించి యాత్రను ముగించనుంది. బస్సు యాత్రకు సంబంధించి పోస్టర్, లోగో, కరపత్రాలను శనివారం విజయవాడలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ యాత్ర సందర్భంగా ఆయా జిల్లాల పర్యటన సమయంలో ప్రతి జిల్లాలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్టు తెలిపారు. వాజ్‌పేయ్ శతజయంతిని గుడ్ గవర్నెన్స్‌గా జరుపుకుంటున్నట్టు వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో పెద్ద ఎత్తున పట్టుబడింది గోమాంసం అవునా? కాదా? అన్నది విచారణ జరగాలన్నారు. పరకామణి అంశంలో మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అప్పట్లో జరిగిన తప్పునకు లెంపలేసుకుని, గుంజీలు తీయాల్సిన పరిస్థితి జగన్‌కు ఉందని వ్యాఖ్యానించారు.

బాబు, లోకేశ్ కృషి అభినందనీయం: పవన్

సాక్షి, అమరావతి: విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే సంకల్పంతో, విద్యార్థులకు అధునాతన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం లోకేశ్ చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేసి, పవన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

డీల్ సెట్టయితే.. డోర్ డెలివరీ

ఆన్‌లైన్‌లో పందెం కోళ్ల విక్రయాలు

- అందులోనే బేరసారాలు
- ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్, వెబ్‌సైట్లు వేదికగా అమ్మకాలు
- పేజీలు క్రియేట్ చేసి కోడి హిస్టరీ, ఫైటింగ్ విజువల్స్ అప్‌లోడ్
- కోడిని బట్టి రూ.10 వేల నుంచి రూ.లక్ష
- గోదావరి జిల్లాల్లో 200 వరకు కోళ్ల పెంపకం కేంద్రాలు
- సంక్రాంతి సీజన్‌లో రూ.15 కోట్లపైనే వ్యాపారం

సోషల్ మీడియా గ్రూపుల్లో కోడి పుంజులు

'మీరు వచ్చినా సరే.. నన్ను రమ్మన్నా సరే. రెక్కలార్చుకుని మరీ వస్తా.. పందెంలో ప్రత్యర్థిని మట్టికరిపిస్తా' అన్నట్టుగా పందెం కోళ్లు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవుతున్నాయి. భీమవరం పందెం కోళ్లు.. క్వాలిటీ కోడిపుంజులు, తాడేపల్లిగూడెం కాక్స్, గోదావరి జిల్లా పందెం కోళ్లు.. మేలుజాతి పందెం కోళ్లు' అంటూ ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలపై సంక్రాంతికి ముందే సందడి చేస్తున్నాయి. పెంపకందారులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ప్రత్యేక పేజీలు, గ్రూపుల ద్వారా పుంజుల్ని అమ్మకానికి పెడుతున్నారు. బేరం కుదిరితే డోర్ డెలివరీ సదుపాయాన్ని సైతం అందిస్తున్నారు.

సాక్షి, భీమవరం: సంక్రాంతి పేరు చెబితే గోదావరి జిల్లాల్లో కోడి పందాలే గుర్తొస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం వస్తుంటారు. వీటి క్రేజ్‌కు తగ్గట్టే పందేల రాయుళ్లు పుంజుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కొందరు తమ మకాంల వద్ద పందెం పుంజుల్ని పెంచితే.. ఎక్కువ మంది పెంపకందారుల నుంచి కొనుగోలు చేస్తుంటారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో చిన్నాపెద్దా నాటుకోళ్ల పెంపకం కేంద్రాలు 200లకు పైనే ఉన్నాయి. శిక్షణ, మేత, మందులతో ఒక్కో పుంజును పందేనికి సిద్ధం చేసేందుకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు వెచ్చిస్తుంటారు. వీటి రంగు, ఎత్తు, పోరాట పటిమను బట్టి రూ.50 వేలు నుంచి రూ.లక్షల్లో ధర ఉంటాయి. వీటిపై భారీస్థాయిలో పందాలు జరుగుతుంటాయి. సంక్రాంతి సీజన్‌లో పుంజుల అమ్మకాల ద్వారా రూ.15 కోట్లపైనే వ్యాపారం జరుగుతుందని అంచనా.

ఆన్‌లైన్ మెట్లెక్కి మరీ

గతంలో కోడిపుంజు కావాలంటే వాటిని పెంచే వాళ్ల కోసం వెతికి.. వారివద్దకు వెళ్లి కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ట్రెండ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌పైకి మారింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టా, యూట్యూబ్ వేదికగా వీటిని అమ్మకానికి ఉంచుతున్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, ఆకివీడు, కోనసీమ తదితర ప్రాంతాల్లోని కొందరు పెంపకందారులు సోషల్ మీడియాలో ప్రత్యేక పేజీలు, గ్రూపులు క్రియేట్ చేసి కోడి హిస్టరీ, స్పెషాలిటీ, ఎన్ని పందేలు కొట్టింది, వాటికి ఇస్తున్న శిక్షణ, నీళ్లపోతలు, వాటికి అందిస్తున్న మేత తదితర వివరాలు రీల్స్ రూపంలో పెడుతున్నారు. మరో పుంజుపై డింకీ పందెం కట్టి ఫైటింగ్ విజువల్స్ సైతం కొందరు అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ–కామర్స్ సైట్లలో సైతం పందెం పుంజులు కనిపిస్తున్నాయి. వాటి ప్రత్యేకతలు బట్టి రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ధర పెడుతున్నారు. నచ్చిన వారు ఫోన్‌ద్వారా బేరసారాలు సాగిస్తున్నారు. కొందరు చాటింగ్ రూపంలోనూ కోడిని గురించి సంభాషణలు చేస్తున్నారు.



అందుబాటులోకి డోర్ డెలివరీ సౌకర్యం

ఆన్‌లైన్‌లో డీల్ ఒకే అయితే పెంపకందారులు కొందరు డోర్ డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పందెంకోళ్ల ఆన్‌లైన్ అమ్మకాలు హాట్‌టాపిక్‌గా మారాయి. దేశ, విదేశాల నుంచి సంక్రాంతికి గోదావరి జిల్లాలకు వచ్చేవారు ఆన్‌లైన్‌లో పుంజులను ఎంపిక చేసుకుని పెంపకందారులకు అడ్వాన్స్‌లు చెల్లిస్తున్నారు. అయితే, ఆన్‌లైన్ అమ్మకాల్లో కొందరు మోసాలకు పాల్పడే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా అన్ని పరిశీలించుకున్నాకే లావాదేవీలు జరపాలని పెంపకందారులు సూచిస్తున్నారు.

ధర్మవరం పట్టణంలో వరుసకు మేనమామ కావాల్సిన ఓ వ్యక్తి బాలికను బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. మైనర్ గర్భం దాల్చడంతో అసలు విషయం బయట పడింది. తల్లి గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సాకే నరసింహ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం వెలుగు చూసింది.

పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో వరుసకు పెద్దనాన్న అయిన 60 ఏళ్ల వృద్ధుడు మద్యం మత్తులో 9వ తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి యత్నించాడు. బాలిక కేకలు వేయడంతో పరారయ్యాడు. ఈ ఘటన మూడు నెలల క్రితం వెలుగు చూసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడి అదుపులోకి తీసుకున్నారు.

చంద్రబాబు ప్రభుత్వంలో... రెచ్చిపోతున్న మృగాళ్లు

- ఏడాదిన్నర వ్యవధిలో సత్యసాయి జిల్లాలో 120 పోక్సో కేసుల నమోదు
- దాదాపు 200 దాకా అత్యాచార ఘటనలు
- 70 శాతం మద్యం మత్తులోనే జరుగుతున్నవే..
- ప్రభుత్వ తీరుపై అన్ని వర్గాల ప్రజల ఆగ్రహం

సాక్షి, పుట్టపర్తి: చంద్రబాబు ప్రభుత్వంలో బాలికలు, మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఒంటరిగా ప్రయాణించాలన్నా భయపడాల్సిన దుస్థితి నెలకొంది. ఇంట్లో ఉండాలన్నా .. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లినా తిరిగి వచ్చే వరకూ ఆలోచించాల్సిన పరిస్థితి. రాజకీయ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిద్రావస్థలో ఉండటంతో అల్లరిమూకలు రాజ్యమేలుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్న నిందితుల్లో 70 శాతం మంది మద్యం మత్తులోనే లైంగిక దాడులకు పాల్పడుతున్నారు.

120కి పైగా పోక్సో కేసులు

చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక కొత్త మద్యం పాలసీ తీసుకురావడంతో వీధి వీధిగా బెల్టు షాపులు వెలిశాయి. రాత్రింబవళ్లూ మద్యం అందుబాటులో ఉంటోంది. ఫూటుగా సేవించిన తర్వాత మత్తులో సైకోలుగా మారి బాలికలు, మహిళలపై లైంగిక దాడులు చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. చిన్నారులు నుంచి పండు ముసలి వరకూ బాధితులుగా ఉన్నారంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఏడాదిన్నర వ్యవధిలో సత్యసాయి జిల్లాలో అత్యాచార ఘటనలు దాదాపు 200 పైగా జరిగాయి. అలాగే 120 పైగా పోక్సో కేసులు నమోదు కావడంతో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఇక.. బయటికి రాని ఘటనలు లెక్కలేనన్ని ఉన్నాయి. రాజకీయ ఒత్తిళ్లతో పోలీసులు కేసు తీసుకోకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వారు కూడా ఉన్నారు.

పోలీసుల నిర్లక్ష్యం..

బాలికలు, అమ్మాయిలు, మహిళలకు అల్లరి మూకల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. బయట ఒంటరిగా కనిపిస్తే చాలు లైంగిక వేధింపులకు దిగడం.. అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. 'ఏం జరగలేదు కదా' అని కేసు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. కేసులు నమోదు చేస్తే 'మీకే నష్టం' అంటూ బాధితులతో చెబుతుండటంతో వారికేం చేయాలో కూడా పాలుపోవడం లేదు. దీనికి తోడు నిందితులు సైతం బెదిరింపులకు దిగుతుండటంతో నమోదు కాని కేసుల సంఖ్య కూడా అధికంగానే ఉంది.

వీడియోల పేరుతో బెదిరింపులు

మద్యం మత్తులో అఘాయిత్యాలకు పాల్పడిన తర్వాత పదే పదే బెదిరిస్తూ.. సదరు మహిళలపై సామూహికంగా వచ్చి వేధింపులకు గురి చేస్తున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వీడియోలు ఉన్నాయంటూ బెదిరిస్తూ గ్యాంగ్ రేప్‌లకు పాల్పడుతుండటం సంచలనం రేపుతోంది. గంజాయి మత్తులో రోడ్డు పక్కన ఇంట్లోకి చొరబడి గ్యాంగ్‌రేప్ చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. రాప్తాడు, హిందూపురం నియోజకవర్గాల్లోనే ఇలాంటి ఘటనలు అధికంగా వెలుగు చూస్తుండటం గమనార్హం.

మహిళలకు రక్షణ కరువైంది

చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మహిళలకు రక్షణ కరువైంది. హోం మంత్రిగా ఓ మహిళ ఉన్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. జిల్లాలో కూడా ఓ మహిళా మంత్రి ఉన్నారు. ఆమె దగ్గర పని చేస్తున్న అనుచరులు సైతం వేధింపులకు గురి చేస్తుండటం సిగ్గుచేటు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి నిందితులను శిక్షించాలి.
– ఉషశ్రీచరణ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు

హోంమంత్రి కోరల్లేని పాము

మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా విమర్శ

కడప కార్పొరేషన్: రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కోరల్లేని పాము అని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా విమర్శించారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కడపలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులు, బహుజనులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని ప్రక్కనబెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక దళిత మహిళ హోంశాఖామంత్రిగా ఉన్నప్పటికీ అణగారిన వర్గాల ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని విమర్శించారు. ఆమె హోంమంత్రి అయినా అధికారాలేవీ లేవని తెలిపారు.

తిరుపతిలో హోటల్‌కు బాంబు బెదిరింపు

తిరుపతి క్రైమ్: తిరుపతిలోని ఓ హోటల్‌కు శనివారం బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న రిపబ్లిక్ ఇన్ హోటల్‌లో బాంబు పెట్టామని కాసేపట్లో పేలిపోతోందని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం ఆ హోటల్‌కు ఓ మెయిల్ పంపారు. వెంటనే యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు బృందం, బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో హోటల్ వద్ద తనిఖీలు నిర్వహించారు. హోటల్‌లోని గదులను, బాత్ రూములను పరిశీలించారు. అంగుళం, అంగుళం తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబులు లేవని నిర్ధారించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల కాలంలో తిరుపతిలోని హోటళ్లకు, కళాశాలలకు తరచూ బాంబు బెదిరింపులు మెయిళ్లు వస్తున్నాయి. ఇటీవల సీఎం చంద్రబాబు పర్యటన సమయంలోనూ ఎస్వీ యూనివర్సిటీలో బాంబు పెట్టామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఆ సమయంలోనూ ఉత్కంఠ వాతావరణ కొనసాగింది.

అనంత నుంచి ఢిల్లీకి అప్పటి సీఎం వైఎస్ జగన్ ప్రారంభించిన కిసాన్ రైలు (ఫైల్)

నాడు లాభాల కూత.. నేడు నష్టాల మోత

- కష్ట కాలంలో రైతులకు అండగా నిలిచిన జగన్ సర్కార్
- కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ ఉద్యాన రైతులకు అడుగడుగునా ప్రోత్సాహం
- కిసాన్ రైలు ద్వారా ఢిల్లీ, నాగపూర్ మార్కెట్లకు జిల్లా ఉద్యాన ఉత్పత్తులు

ఢిల్లీలోని అజాద్‌పూర్ మండీలో అనంత ఉద్యాన ఉత్పత్తుల అమ్మకాలు (ఫైల్)

అనంతపురం అగ్రికల్చర్: కరోనా విలయతాండవం మొదలైన 2020 మార్చిలో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు ఏపీలో అడుగుపెట్టడానికి భయపడ్డారు. చివరకు టీడీపీ నేతలు సైతం కనీసం ప్రజలకు నైతిక స్థైర్యం కల్పించలేక దాక్కున్నారు. లాక్‌డౌన్ కారణంగా జనజీవనం స్తంభించిపోయిన విపత్కర పరిస్థితుల్లో వెనుకడుగు వేయకుండా, ముఖ్యంగా రైతులు, పేద వర్గాలకు అడుగడుగునా అండగా నిలబడి 'నిజమైన పాలకుడి'గా వైఎస్ జగన్ వ్యవహరించిన తీరు గత కొంత కాలంగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

ఉద్యాన రైతుల కోసం కిసాన్ రైలు

కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్లతో దేశవ్యాప్తంగా మార్కెట్లు బంద్ కావడంతో రూ.లక్షలు పెట్టుబడులతో పండించిన ఉద్యాన ఉత్పత్తులు అమ్ముకోలేక రైతులు పడుతున్న అవస్థలపై అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సకాలంలో స్పందించారు. ఎక్కడికక్కడ జిల్లాల పరిధిలో కాల్‌సెంటర్లు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచారు. స్థానిక అమ్మకాలపై దృష్టి సారించి కనీస పెట్టుబడులకు ఢోకా లేకుండా రూ.1,400 కోట్లు విలువ చేసే 10 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉద్యాన ఉత్పత్తులు క్రయవిక్రయాలు సాగించడంలో సక్సెస్ అయ్యారు. ఈ క్రమంలోనే అనంతపురం నుంచి నేరుగా ఢిల్లీ, నాగపూర్, ఝాన్సీ, ఆగ్రా మార్కెట్లకు ఉద్యాన ఉత్పత్తులు తరలించే 'కిసాన్ రైలు'ను 2020, సెప్టెంబర్ 9న ప్రారంభించారు. మొదటి రైలులో 14 వ్యాగన్ల ద్వారా 322 టన్నుల ఉద్యాన ఉత్పత్తులు తరలించారు. ఇందులో 213.5 టన్నుల టమాట, 75 టన్నుల అరటి, 20 టన్నుల చీనీ, 8 టన్నుల కర్బూజా, 3 టన్నుల మామిడి, 2.50 టన్నుల బొప్పాయి ఉన్నాయి. స్పెషల్‌బోగీ ఏర్పాటు చేయడంతో 11 మంది రైతులు, వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, సెర్ఫ్ శాఖల నుంచి 15 మంది అధికారులు కూడా రైలులో ఢిల్లీకి వెళ్లి అక్కడి మార్కెటింగ్ వ్యవస్థపై అధ్యయనం చేయగలిగారు. అనంతరం 2020 సెప్టెంబర్ 19న 12 వ్యాగన్ల ద్వారా 240 టన్నులు, అదే ఏడాది అక్టోబర్ 12న 12 వ్యాగన్ల ద్వారా 276 మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులు కిసాన్‌రైలు ద్వారా తరలించారు. అందులో చీనీ, మామిడి, దానిమ్మ, అరటి, టమాట, ఉసిరి, కర్బూజాతో పాటు వేరుశనగ లాంటి వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి.

నాడు టన్ను చీనీ రూ.లక్ష!

వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యల ద్వారా 2021, 2022, 2023, 2024లో జిల్లాలోని దాదాపు అన్ని రకాల ఉద్యాన ఉత్పత్తులకు ఉత్తర భారతదేశంలో మంచి డిమాండ్ పెరిగింది. 2021లో చీనీ టన్ను ఏకంగా రూ.లక్ష ధర పలికింది. అలాగే అరటి టన్ను రూ.30 వేల మార్క్‌ను చేరుకుంది. టమాట కూడా ఒకానొక దశలో కిలో రూ.100కు చేరుకుంది. ఇలా వైఎస్ జగన్ హయాంలో మార్కెటింగ్ పరిస్థితులు మెరుగుపడడంతో ఉమ్మడి జిల్లా రైతులకు పూర్తి ఆర్థిక భరోసా దక్కింది. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వంలో ఉద్యాన ఉత్పత్తులకు గిట్టుబాటు కరువైపోయింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అరటిని రోడ్డున పారబోస్తున్న దుస్థితి నెలకొందంటే రైతుల పరిస్థితి ఎంతకు దిగజారిందో అర్థం చేసుకోవచ్చు.

సాక్షి సినిమా

● మహేశ్‌బాబు

● చిరంజీవి

● ప్రభాస్

● నాని

ఆడుతు పాడుతూ పని చేస్తుంటే అలుపూ సొలుపేం ఉండదు అంటూ... బిజీ బిజీగా షూటింగ్ చేసేస్తున్నారు స్టార్స్. జోరుగా షూటింగ్స్ జరుగుతుంటే స్టూడియోలు కూడా కళకళలాడుతున్నాయి. కొన్ని స్టూడియోస్‌లో కలర్‌ఫుల్ సెట్స్ కనువిందు చేస్తున్నాయి. సీన్‌కి తగ్గట్టు సహజమైన లొకేషన్స్‌లో మరికొన్ని షూటింగ్స్ జరుగుతున్నాయి. ఇక... ఏ స్టార్ ఎక్కడెక్కడ షూటింగ్ చేస్తున్నారో చూద్దాం...

● విజయ్ దేవరకొండ

● వరుణ్ తేజ్


● సాయి దుర్గాతేజ్

● అఖిల్ అక్కినేని

● విరాట్ కర్ణ

జోరుగా... హుషారుగా...

● దౌలతాబాద్ టు అన్నపూర్ణ...

చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. 'పండక్కి వస్తున్నారు' అనేది ఉపశీర్షిక. నయనతార హీరోయిన్. ఈ సినిమాలో హీరో వెంకటేశ్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. కేథరిన్, సచిన్ ఖేడేకర్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' (2025) వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న సినిమా ఇది. అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం కీలక షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో జరుగుతోంది. హైదరాబాద్‌లోని దౌలతాబాద్ అసెంబ్లీ పబ్‌లో రెండు రోజుల పాటు పలు సన్నివేశాల చిత్రీకరణ జరిపారు. ఆ తర్వాత తిరిగి అన్నపూర్ణ స్టూడియోలో షూటింగ్ ఆరంభించారు. ఈ సినిమా కోసం వేసిన ప్రత్యేకమైన సెట్‌లో చిరంజీవితో పాటు చిత్ర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు అనిల్ రావిపూడి. చాలా గ్యాప్ తర్వాత చిరంజీవి నటిస్తున్న పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రం ఇది. ఈ మూవీలో చిరంజీవి–నయనతార భార్యాభర్తలుగా నటిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల..' పాట ఏ స్థాయిలో శ్రోతలను అలరించిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ బుధవారంతో పూర్తయినట్లు వెంకటేశ్ పేర్కొన్నారు. ఈ సినిమా 2026 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

● కోఠిలో...

వరుస పాన్ ఇండియా చిత్రాలతో జెట్ స్పీడ్‌లో దూసుకెళుతున్నారు ప్రభాస్. ప్రస్తుతం ఆయన మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్', సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజి' వంటి ప్రాజెక్ట్స్‌తో బిజీ బిజీగా ఉన్నారు. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' చిత్రాల ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీలో 'యానిమల్' మూవీ ఫేమ్ త్రిప్తి దిమ్రి హీరోయిన్. సీనియర్ నటి కాంచన, ప్రకాశ్‌రాజ్, బాలీవుడ్ నటుడు వివేక్ ఓబెరాయ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ–సిరీస్ బ్యానర్స్‌పై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, కృషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇటీవల ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారి ఓ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కోఠిలో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొనడం లేదు. అయితే ఈ చిత్రంలోని ప్రధాన తారాగణంపై సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు సందీప్ రెడ్డి. నాన్‌స్టాప్‌గా జరగనున్న ఈ మూవీ షూటింగ్‌లో తర్వాతి షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ అవుతారట. ప్రభాస్ మొదటిసారి పోలీసాఫీసర్‌గా నటిస్తుండటం.. 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్' వంటి హ్యాట్రిక్ మూవీస్ తర్వాత సందీప్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండటంతో 'స్పిరిట్' సినిమాపై ఇటు ఇండస్ట్రీలో ఇటు ప్రేక్షకుల్లో ఫుల్ క్రేజ్ నెలకొంది. ఈ చిత్రంలో హాలీవుడ్ నటుడు డాన్ లీ విలన్‌గా నటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. 'స్పిరిట్' సినిమా ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో విడుదల కానుంది.

● ఆర్‌ఎఫ్‌సీలో...

'ఆర్ఆర్ఆర్' (2022) వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'ఎస్ఎస్ఎమ్‌బీ 29' (వర్కింగ్ టైటిల్). మహేశ్‌బాబు హీరోగా అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతోన్న ఈ భారీ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో జరుగుతోంది. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు పొడవాటి హెయిర్ స్టైల్, గెడ్డంతో ప్రత్యేకంగా మేకోవర్ అయిన సంగతి తెలిసిందే. అమేజాన్ అడవుల నేపథ్యంలో భారీ అడ్వెంచరస్ మూవీగా తెరకెక్కుతోన్న ఈ మూవీ కోసం ఆర్‌ఎఫ్‌సీలో ప్రత్యేకంగా సెట్ వేశారు మేకర్స్. ప్రస్తుతం అక్కడ మహేశ్‌బాబుతో పాటు ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారట రాజమౌళి. మహేశ్‌బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ఇటు ఇండస్ట్రీ వర్గాల్లో, అటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. నవంబరులో నిర్వహించిన 'ఎస్ఎస్ఎమ్‌బీ 29' గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ తర్వాత ఈ సినిమాపై అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. దయాదాక్షిణ్యం లేని, కరడుగట్టిన, కమాండింగ్ ప్రతినాయకుడు కుంభ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ఆయన లుక్‌కి మంచి స్పందన వచ్చింది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం. కీరవాణి ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు.

● ముచ్చింతల్‌లో...

నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' (2023) వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల, నిర్మాత సుధాకర్ చెరుకూరి కాంబినేషన్‌లో రూపొందుతోన్న ద్వితీయ చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. హిట్ కాంబోలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో జరుగుతోంది. ఈ మూవీ కోసం ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో నానితో పాటు చిత్రంలోని ప్రధాన తారాగణం పాల్గొంటోంది. ఈ చిత్రంలో నాని పాత్ర పేరు జడల్. ఇప్పటికే విడుదల చేసిన స్టిల్‌లో నాని రెండు జడలు వేసుకుని, పక్కా మాస్ లుక్‌లో కనిపించగా మంచి స్పందన వచ్చింది. నాని లుక్, స్టోరీ, టేకింగ్... ఇలా ప్రతిదీ వైవిధ్యంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారట శ్రీకాంత్ ఓదెల. ఈ సినిమాని తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో 2026 మార్చి 26న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే ఆ తేదీకి ఈ మూవీ రిలీజ్ ఉండకపోవచ్చనే వార్తలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా మార్చి 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే 'ది ప్యారడైజ్' చిత్రం విడుదల ఉంటుందా? లేదా? లేకుంటే మరో తేదీ ఫిక్స్ అవుతుందా? అన్నది ఆసక్తిగా మారింది. ఈ విషయాలపై స్పష్టత రావాలంటే వేచి చూడాలి.

● దండు మైలారంలో...

విజయ్ దేవరకొండ హీరోగా రూపొందుతోన్న తాజా చిత్రం 'వీడీ 14' (వర్కింగ్ టైటిల్). 'ది ఎండ్, టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్' చిత్రాల ఫేమ్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ దేవరకొండ–రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వచ్చిన తొలి చిత్రం 'టాక్సీవాలా' 2018 నవంబరు 17న విడుదలై, మంచి హిట్‌గా నిలిచింది. 'టాక్సీవాలా' వంటి హిట్ మూవీ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తోన్న ద్వితీయ చిత్రం 'వీడీ 14'. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని దండు మైలారంలో జరుగుతోంది. 19వ శతాబ్దం నేపథ్యంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన వాస్తవ చారిత్రక ఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీని ఇప్పటివరకూ ఎవరూ తెరకెక్కించని కథాంశంతో పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దుతున్నారట రాహుల్ సంకృత్యాన్. దండుమైలారంలో ఈ మూవీ చిత్రీకరణ జరుగుతోంది. పతాక సన్నివేశాల్లో విజయ్ దేవరకొండతో పాటు ఇతర నటీనటులు పాల్గొంటున్నారని సమాచారం. ఈ సినిమాలో హాలీవుడ్ దిగ్గజ నటుడు ('మమ్మీ' సినిమా విలన్) ఆర్నాల్డ్ వస్లూ నటిస్తున్నారనే వార్తలు వచ్చాయి. బ్రిటిష్ అధికారి పాత్రలో ఆర్నాల్డ్ వస్లూ నెగటివ్ క్యారెక్టర్‌లో నటిస్తుండటంతో వీరి మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రయూనిట్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ సినిమా 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

● అల్యూమినియం ఫ్యాక్టరీలో...

వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'వీటీ 15' (వర్కింగ్ టైటిల్). 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ' వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన మేర్లపాక గాంధీ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై 'వీటీ 15' రూపొందుతోంది. ఇండో కొరియన్ హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి సమీపంలో ఉన్న అల్యూమినియం ఫ్యాక్టరీలో షూటింగ్ జరుపుకుంటోంది. హీరో హీరోయిన్లతో పాటు ఇతర నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారట దర్శకుడు. వరుణ్ కోసం తనదైన శైలిలో అద్భుతమైన వినోదాత్మక కథను సిద్ధం చేశారు మేర్లపాక గాంధీ. గత కొన్నాళ్లుగా వరుసగా యాక్షన్ సినిమాలు చేస్తూ వస్తోన్న వరుణ్... జస్ట్ ఫర్ ఛేంజ్ అన్నట్లు ఈసారి ఆడియన్స్‌కి వినోదాలు అందించేందుకు సిద్ధమయ్యారు. ఇదిలా ఉంటే... అల్యూమినియం ఫ్యాక్టరీలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఇటీవల ఓ ప్రత్యేక సాంగ్‌ని చిత్రీకరించిన సంగతి తెలిసిందే. 'జాంబి రెడ్డి, బంగార్రాజు' చిత్రాల ఫేమ్ దక్షా నగార్కర్, వరుణ్ తేజ్‌లపై ఈ పాట తెరకెక్కించారు. ఈ సినిమాకు 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. మరి... అదే టైటిల్‌ని ఫిక్స్ చేస్తారా? లేకుంటే మరేదైనా నిర్ణయిస్తారా? అన్నది వేచి చూడాలి.

● తుక్కుగూడలో...

సాయిదుర్గా తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎస్‌వైజీ' (సంబరాల ఏటి గట్టు). ఈ సినిమా ద్వారా రోహిత్ కేపీ దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తున్నారు. జగపతి బాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'హను–మాన్' (2024) వంటి పాన్ ఇండియన్ హిట్ అందుకున్న కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే... ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో జరుగుతోంది. అక్కడ ప్రత్యేకంగా వేసిన సెట్‌లో గత కొన్నాళ్లు నుంచి లాంగ్ షెడ్యూల్ జరుపుతున్నారు మేకర్స్. ఈ షెడ్యూల్‌లో హీరో, హీరోయిన్లతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట రోహిత్. అక్టోబరు 15న సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 'అసుర ఆగమన' పేరుతో ఈ మూవీ గ్లింప్స్‌ను విడుదల చేయగా, మంచి స్పందన వచ్చింది.

● భూత్ బంగ్లాలో...

అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' చిత్ర దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం పొడవాటి జుట్టు, గెడ్డంతో ఫుల్ మాస్ లుక్‌లోకి మారిపోయారు అఖిల్. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని భూత్ బంగ్లాలో జరుగుతోంది. శరవేగంగా సాగుతోన్న ఈ చిత్రీకరణలో హీరో, హీరోయిన్లతో పాటు చిత్రంలోని ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారని తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో సాగే రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. ఏప్రిల్ 8న అఖిల్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌కి మంచి స్పందన వచ్చింది. ''గతాన్ని తరమడానికి పోతా... మా నాయన నాకో మాట సెప్పినాడు... పుట్టేటప్పుడు ఊపిరి ఉంటాది రా... పేరు ఉండదు, అట్నే పోయేటప్పుడు ఊపిరుండదు... పేరు మాత్రమే ఉంటాది. ఆ పేరు ఎట్టా నిలబడాలంటే...'' అంటూ రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. అలాగే ఈ మూవీపై మంచి క్రేజ్ నెలకొంది.

● రామానాయుడులో క్లైమాక్స్...

'పెదకాపు' (2023) చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న రెండో చిత్రం 'నాగబంధం'. 'ది సీక్రెట్ ట్రెజర్' అన్నది ట్యాగ్‌లైన్. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. నభా నటేశ్ ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రాన్ని కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. పతాక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ''పాన్ ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'నాగబంధం'. నానక్‌రామ్‌గూడలోని రామానాయుడు స్టూడియోలో వేసిన ప్రత్యేకమైన సెట్‌లో క్లైమాక్స్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాం. కేవలం క్లైమాక్స్ సెట్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేశాం. ఓ మహాద్వారం చుట్టూ రూపొందించిన ఈ క్లైమాక్స్‌లోని భావోద్వేగం, డ్రామాను విజువల్‌గా అద్భుతంగా చూపించేలా ఆర్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఈ సెట్‌ని డిజైన్ చేశారు. థాయ్ స్టంట్ మాస్టర్ కేచా ఖాంఫాక్‌డీ అద్భుతమైన టేకింగ్ యాక్షన్ కొరియోగ్రఫీతో సీక్వెన్స్‌ని గ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నారు'' అని చిత్రయూనిట్ పేర్కొంది. ఇక ఈ సినిమా కోసం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కేరళలోని అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్య కళాకారులతో ఓ పాటని చిత్రీకరించడం విశేషం.

పై చిత్రాలే కాదు.. మరికొన్ని సినిమాల షూటింగ్స్ కూడా హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో షూటింగ్‌లు జరుపుకుంటున్నాయి.

- దేరంగుల జగన్ మోహన్

బ్యాక్ టు సెట్

● సమంత

వివాహం తర్వాత తిరిగి షూటింగ్ సెట్‌లోకి అడుగుపెట్టారు హీరోయిన్ సమంత. దర్శక–నిర్మాత రాజ్ నిడుమోరు, సమంత ఈ డిసెంబరు 1న వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. పెళ్లి చేసుకున్న ఐదు రోజుల్లోనే సమంత తన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' సినిమా షూటింగ్‌లో తిరిగి పాల్గొన్నారు. సమంత లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ పీరియాడికల్ ఫ్యామిలీ, యాక్షన్ మూవీకి నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఓ...బేబీ' వంటి సూపర్ హిట్ ఫిల్మ్ తర్వాత సమంతతో కలిసి నందినీ రెడ్డి చేస్తున్న సినిమా ఇది. సమంత, రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరు నిర్మిస్తున్న ఈ 'మా ఇంటి బంగారం' సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది.



'ఆర్‌ఎక్స్ 100, మంగళవారం' మూవీస్ ఫేమ్ వంటి పాయల్ రాజ్‌పుత్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'వెంకటలచ్చిమి'. ముని స్టోరీ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సినిమా టికెట్ ఎంటర్‌టైన్మెంట్‌పై రాజా, పవన్ బండ్రెడ్డి నిర్మిస్తున్నారు. డిసెంబరు 5న పాయల్ రాజ్‌పుత్ బర్త్ డే సందర్భంగా 'వెంకటలచ్చిమి' నుంచి ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక జైలు గదిలో రక్తపు మరకలతో తలకిందులుగా వేలాడదీసి చేతికి సంకెళ్లు, మెడలో మంగళసూత్రం ఉంచినట్టు ఆమె లుక్‌లో కనిపిస్తోంది. ఆదివాసీ మహిళ ప్రతీకార కథతో 6 భాషల్లో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి కెమెరా: రాహుల్ మాచినేని, సంగీతం: వికాస్ బడిశా.


● పాయల్ రాజ్‌పుత్

పల్సర్ ఎన్160 కొత్త వేరియంట్

- లుక్, డిజైన్‌ల్లో కీలక మార్పులు
- ఎక్స్ షోరూం ధర రూ.1.24 లక్షలు

పూణే: బజాజ్ ఆటో సంస్థ తన పల్సర్ సిరీస్‌కి ఎప్పటికప్పుడు కొత్త అప్‌డేట్లు తీసుకొస్తోంది. ఇందులో భాగంగా పల్సర్ ఎన్160 కొత్త వేరియంట్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.1,23,983గా ఉంది. ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయనప్పటికీ డిజైన్, లుక్‌లో కీలక మార్పులు చేసింది. పసిడి వర్ణపు అప్‌సైడ్ డౌన్ (యూఎస్‌డీ) ఫోర్క్, స్ప్లిట్ సీట్ బదులు సింగిల్ సీట్ లాంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. పర్ల్ మెటాలిక్ వైట్, రేసింగ్ రెడ్, పోలార్ స్కై బ్లూ, బ్లాక్ ఇలా మొత్తం నాలుగు కలర్ ఆప్షన్లలో అందిస్తోంది. లాంచింగ్ సందర్భంగా బజాజ్ ఆటో ప్రెసిడెంట్ సరంగ్ కనడే మాట్లాడుతూ ''కస్టమర్ల అభిప్రాయాలు, డిమాండ్‌లకు అనుగుణంగా, దినదినాభివృద్ధి చెందుతున్న పరిశ్రమ మార్పులను దృష్టిలో పెట్టుకొని గోల్డ్ యూఎస్‌బీ ఫోర్క్‌లు, సింగిల్ సీట్‌తో పల్సర్ ఎన్160ని అప్‌గ్రేడ్ చేశాము. మరింత మెరుగైన సౌకర్యాన్ని జత చేశాము. ఈ మార్పులు కొత్త తరాన్ని మెప్పిస్తాయని ఆశిస్తున్నాము'' అన్నారు.

శాంసంగ్ గెలాక్సీ ట్యాబ్ ఏ11 వచ్చేసింది

ధర రూ. 12,999 నుంచి ప్రారంభం

గురుగ్రామ్: దక్షిణ కొరియాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ శాంసంగ్ భారత్‌లో తన కొత్త ''గెలాక్సీ ట్యాబ్ ఏ11'' టాబ్లెట్‌ను విడుదల చేసింది. ఇందులో 8.7 అంగుళాల స్క్రీన్, 5100ఎంఏహెచ్ బ్యాటరీ, 6 ఎన్ఎం ఆధారిత ఆక్టా–కోర్ ప్రాసెసర్, 5ఎంపీ కెమెరా, 8జీబీ వరకు ర్యామ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. పెద్ద ఫైల్స్‌కు తగినంత స్థలాన్ని చేకూర్చుకునేందుకు 128జీబీ వరకు స్టోరేజ్ ఉంటుంది. మైక్రో ఎస్‌డీ కార్డ్‌తో 2టీబీ వరకు విస్తరించుకోవచ్చు. క్లాసిక్ గ్రే, సిల్వర్ రంగులలో లభిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.12,999 (4జీబీ ర్యామ్ + 64జీబీ)కాగా, గరిష్ట ధర రూ.20,999 (8జీబీ ర్యామ్ + 128 బీజీ)గా ఉంది. ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లతో పాటు శాంసంగ్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్నాయి.

రెడ్‌మీ నుంచి 15సీ స్మార్ట్ ఫోన్

ప్రారంభ ధర రూ.12,499

న్యూఢిల్లీ: రెడ్‌మీ తాజాగా 'రెడ్‌మీ 15సీ' పేరుతో మరో 5జీ స్మార్ట్‌ఫోన్‌ని మార్కెట్లోకి విడుదల చేసింది. 6.9 అంగుళాల హెచ్‌డీ అడాప్టివ్‌సింక్ డిస్‌ప్లే, డస్ట్ .. వాటర్ రెసిస్టెన్స్, 50 ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరా సెటప్, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా, మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, (33డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్) దీని ప్రత్యేకతలు. మిడ్‌నైట్ బ్లాక్, మూన్‌లైట్ బ్లూ, డస్క్ పర్పుల్ రంగుల్లో ఈ ఫోన్లు అందుబాటులో ఉన్నాయి. దీనికి రెండేళ్ల ఓఎస్ అప్‌గ్రేడ్‌లు, నాలుగేళ్ల సెక్యూరిటీ ప్యాచ్‌లను ఇస్తారు. ధరల విషయానికొస్తే.. 4 జీబీ ర్యామ్ + 128 జీబీ మెమరీ వేరియంట్ రేటు రూ.12,499గా ఉంది. అలాగే 6 జీబీ ర్యామ్ + 128 జీబీ మెమరీ వేరియంట్ ధర రూ. 13,999గా, 8 జీబీ ర్యామ్ + 128 జీబీ మెమరీ వేరియంట్ ధర రూ. 15,499గా ఉన్నాయి.

దేశంలో ధరలు తగ్గుతాయ్..!

ఆర్‌బీఐ 'హౌస్ హోల్డ్ ఇన్‌ఫ్లుయేషన్ ఎక్స్‌పెక్టేషన్స్' సర్వే లో వెల్లడి

- ఆహార ద్రవ్యోల్బణం సుమారు మైనస్ 5 శాతానికి పడిపోయిన స్థితి
- అక్టోబర్ నెలలో కనిష్ట స్థాయి 0.25 శాతానికి చేరిన రిటైల్ ద్రవ్యోల్బణం
- బ్యాంకు రుణాలపై వడ్డీ రేటు (రెపో రేటు) తగ్గించిన ఆర్‌బీఐ
- ఆహారం, ఆహారేతర వస్తువులు, ఇళ్ల అద్దెలు, గృహోపకరణాలు, సేవల రంగాల్లో ధరలు తగ్గే అవకాశం

సాక్షి, హైదరాబాద్: దేశంలో నిత్యావసరాలు, ఇతర వస్తువులు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయట. ఆహారంతో పాటు ఆహారేతర వస్తువులు, గృహోపకరణాలు, సేవల రంగాల్లో ధరలు గణనీయంగా తగ్గుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెపుతోంది. గత అక్టోబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్–సీపీఐ) కనిష్టంగా 0.25 శాతానికి పడిపోవడమే అందుకు ప్రధాన కారణం. ఆహార ధరల్లో భారీ తగ్గుదల, జీఎస్టీ రేట్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలు, ద్రవ్య విధానంలో ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు మొదలైనవి ద్రవ్యోల్బణాన్ని తగ్గించాయి. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన 'హౌస్‌హోల్డ్ ఇన్‌ఫ్లుయేషన్ ఎక్స్‌పెక్టేషన్స్ సర్వే' కూడా ఇదే విషయాన్ని చెపుతోంది. నవంబర్ 1–10 వరకు 19 నగరాల్లో 6,061 కుటుంబాలపై చేసిన ఈ సర్వేలో భవిష్యత్తులో వినియోగదారులపై ధరల ఒత్తిడి మరింత తగ్గుతుందని స్పష్టం చేసింది. ప్రస్తుత ద్రవ్యోల్బణంపై కుటుంబాల మధ్యస్థ అంచనా సెప్టెంబర్‌తో పోలిస్తే 80 బేసిస్ పాయింట్లు తగ్గి 6.6 శాతానికి చేరింది. రాబోయే మూడు నెలలలో ధరలు పెరుగుతాయన్న భావన 7.6 శాతానికి, ఒక సంవత్సర అంచనా 8 శాతానికి పడిపోయింది. సర్వే సందర్భంగా భిన్న వయస్కులు, వివిధ ఆదాయ స్థాయి, వృత్తులకు సంబంధించిన వర్గాల్లో కూడా ధరలపై ఒత్తిడి తగ్గిన భావన స్పష్టంగా కనిపించిందని ఆర్‌బీఐ పేర్కొంది. ధరల పట్ల ఎక్కువ సున్నితంగా స్పందించే గృహిణులు, పింఛనుదారుల్లోనూ ఇదే ధోరణి కనిపించడం విశేషం. ఇది వినియోగదారుల విశ్వాసం పెరుగుతున్న సంకేతంగా ఆర్‌బీఐ పేర్కొంది.

ఆర్‌బీఐ-ఎంపీసీ చర్యలతో వృద్ధికి ఊపిరి

ద్రవ్యోల్బణం కనిష్టానికి తగ్గడంతో ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.25 శాతానికి తీసుకువచ్చింది. రెపో రేటు తగ్గడంతో బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి తక్కువ వడ్డీకి నిధులు పొందగలుగుతాయి. ఫలితంగా, గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు కూడా తక్కువ వడ్డీకి లభించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వడ్డీ రేట్ల స్థాయిలు తగ్గడం ఆర్థిక వృద్ధికి అవసరమైన వినియోగ వ్యయాలను పెంచుతుందని ఆర్‌బీఐ అభిప్రాయపడుతోంది. 2 శాతం నుంచి 3 శాతం మధ్యలో ద్రవ్యోల్బణం ఉండడం, 8 శాతం వృద్ధి సాధ్యమవుతుండటం భారత ఆర్థిక వ్యవస్థకు అరుదైన బంగారు దశగా చెపుతోంది. కనిష్ట ద్రవ్యోల్బణం మరిన్ని విధాన సడలింపులకు వీలు కల్పిస్తుందని పేర్కొంది.

ఆహార ధరలే సీపీఐ తగ్గుదలకి కారణం

అక్టోబర్ నెలలో ఆహార ద్రవ్యోల్బణం సుమారు –5% వరకు పడిపోవడం సీపీఐ తగ్గుదలకి ప్రధాన కారకంగా నిలిచింది. కూరగాయలు, ఉల్లిపాయలు, పప్పులు, ధాన్యాలు, నిత్యావసర పదార్థాల ధరలు మార్కెట్‌లో గణనీయంగా తగ్గాయి. సరఫరా మెరుగుదల, రవాణా ఖర్చుల తగ్గుదల, వరుసగా మంచి పంటలు రావడం వంటి అంశాలు ఈ తగ్గుదలకి దోహదపడ్డాయి. అలాగే సెప్టెంబర్ చివరి వారం నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ రేట్ల సవరణలు వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనాన్ని అందించాయి. ప్యాకేజ్డ్ ఫుడ్స్, దినసరి వినియోగ వస్తువులు, గృహోపకరణాలపై పన్ను రేట్లు తగ్గించడంతో మార్కెట్లో ధరలు తగ్గాయి.

పట్టణ, గ్రామీణ వినియోగదారుల్లో ఆశావాదం ..

ఆర్‌బీఐ నిర్వహించిన 'కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ సర్వే' ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 'ప్రస్తుత పరిస్థితి సూచీ' కూడా 96.9 నుంచి 98.4కి మెరుగుపడినట్లు ఆర్‌బీఐ తెలిపింది. భవిష్యత్తులో ధరలు పెద్దగా పెరగవని భావించే కుటుంబాల సంఖ్య పెరగడంతో 'ఫ్యూచర్ ఎక్స్‌పెక్టేషన్స్ ఇండెక్స్' కూడా స్వల్పంగా పైకి రాగా, గ్రామీణ ప్రాంతాల్లోనూ భవిష్యత్తుపై వినియోగదారుల నమ్మకం పెరిగిందని తెలిపింది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో తగ్గడం, జీఎస్టీ ప్రభావం, సరఫరా పరిస్థితుల మెరుగుదల, ఆర్‌బీఐ విధానాలు... ఇలా అన్నీ కలిసి రాబోయే నెలల్లో ధరలు మరింత తగ్గుతాయన్న సంకేతాలనిస్తున్నాయి. దేశంలోని సగటు కుటుంబాలు కూడా ఇదే అంచనాతో ముందుకు సాగుతున్నట్లు ఆర్‌బీఐ చెపుతోంది. ఆహార వస్తువుల సరఫరా స్థిరంగా కొనసాగితే, నిత్యావసరాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

జీఎస్టీ స్లాబ్ సులభతరం చేయడం వల్ల వ్యాపారులపై ఉండే పన్ను భారం తక్కువై, దాని ప్రభావం రిటైల్ ధరలపై పడింది.

బిజినెస్ రీల్

ఇక కస్టమ్స్ సంస్కరణల వంతు: కేంద్ర ఆర్థిక మంత్రి

న్యూఢిల్లీ: భారీ సంస్కరణలకు సంబంధించి తదుపరి అజెండాలో కస్టమ్స్ నిబంధనలను సరళతరం చేయడం ఉన్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వాటిని మరింత పారదర్శకంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆదాయ పన్ను రేట్లు, వస్తు..సేవల పన్నుల (జీఎస్టీ) క్రమబద్ధీకరణ తదితర సంస్కరణలను అమలు చేసినట్లు ఆమె వివరించారు. ఇక కస్టమ్స్ డ్యూటీ రేట్లను క్రమబద్ధీకరించడంపై దృష్టి పెట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో దీనిపై ప్రకటనలు ఉండొచ్చని ఆమె వివరించారు. గత రెండేళ్లుగా కస్టమ్స్ సుంకాన్ని తాము గణనీయంగా తగ్గించామని తెలిపారు.

తెలంగాణలో 4డబ్ల్యూడీ ట్రాక్టర్లకు డిమాండ్

మహీంద్రా ట్రాక్టర్స్

హైదరాబాద్: తెలంగాణలో 4వీల్ డ్రైవ్ (4డబ్ల్యూడీ) ట్రాక్టర్లకు గణనీయంగా డిమాండ్ నెలకొందని మహీంద్రా ట్రాక్టర్స్ వెల్లడించింది. వ్యవసాయం, ఉత్పత్తుల రవాణా కార్యకలాపాలు పుంజుకుంటాయన్న అంచనాలతో రాష్ట్రంలోని రైతులు ఈ కోవకు చెందిన మరింత శక్తివంతమైన ట్రాక్టర్లను ఎంచుకుంటున్నట్లు సంస్థ వివరించింది. దేశవ్యాప్తంగా కూడా క్రమంగా ఈ ట్రెండ్ కనిపిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో 20–70 హెచ్‌పీ కేటగిరీలో అర్జున్, నొవొ, ఓజా వంటి బ్రాండ్స్ పేరిట విస్తృత స్థాయిలో ఉత్పత్తులను అందిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది.ప్రాథమికంగా 2డబ్ల్యూడీ ట్రాక్టర్లతో పోలిస్తే 4డబ్ల్యూడీ ట్రాక్టర్లపై పెట్టుబడి కొంత ఎక్కువే అయినప్పటికీ కాలక్రమేణా మన్నిక, ఇంధన ఆదా, ఉత్పాదకత విషయాల్లో మరింత అధికంగా ప్రయోజనాలు ఉంటాయని కంపెనీ తెలిపింది.

ఎస్‌సీఎల్ ఆధునీకరణ ప్రాజెక్టులో 'సైయెంట్'కి సాంకేతిక అర్హత

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మొహాలీలోని సెమీ–కండక్టర్ ల్యాబరేటరీ (ఎస్‌సీఎల్) ఆధునీకరణ పనుల్లో భాగమైన కీలక కాంట్రాక్టును దక్కించుకునేందుకు అర్హత సాధించినట్లు సైయెంట్ సెమీకండక్టర్స్ తెలిపింది. దీని ప్రకారం ఆర్ఎఫ్–సీఎంవోఎస్, బీసీడీ, సీఎంవోఎస్ ఇమేజ్ సెన్సార్స్ అనే మూడు ప్రాథమిక ప్రాసెస్ టెక్నాలజీలను సంస్థ అందించాల్సి ఉంటుంది. వీటిని ఆటోమోటివ్, సెన్సింగ్, ఎనర్జీ తదితర విభాగాల్లో ఉపయోగిస్తారు. రూ. 4,500 కోట్లతో ఎస్‌సీఎల్‌ను ఆధునీకరిస్తున్నారు. వ్యూహాత్మక ప్రాజెక్టుకు సాంకేతిక అర్హత సాధించడం తమకు గర్వకారణమని, సైయెంట్ లిమిటెడ్ వైస్ చైర్మన్ కృష్ణ బోదనపు తెలిపారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

7-12-2025

విశాఖ	640–00
చిత్తూరు	663–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	650–00
విజయవాడ	670–00
రిటైల్ ధర (డజను)	90.00
హైదరాబాద్	651–00
వరంగల్	653–00
రిటైల్ ధర	7.11

రిలయన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్ టాప్ ఉద్యోగులకు గుర్తింపు

ప్రపంచ టాప్–100 ప్రభావంత జాబితాలో చోటు

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్, టీసీఎస్, ఇన్ఫోసిస్ తదితర భారతీయ కంపెనీల కమ్యూనికేషన్, మార్కెటింగ్ చీఫ్‌లు.. ప్రోవోక్ మీడియా '2025 ప్రపంచ టాప్ 100 ప్రభావవంతమైన నాయకుల జాబితా'లో స్థానం సంపాదించుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సమాచార సంబంధాలను గొప్పగా నిర్వహించే వారికి ఇందులో స్థానం కల్పించినట్టు ప్రోవోక్ మీడియా తెలిపింది. కంపెనీ ప్రతిష్టతను పెంచడం, ప్రజలతో సంబంధాల విషయంలో వీరి నిర్ణయాలు ప్రభావం చూపిస్తున్నట్టు తెలిపింది.

- రిలయన్స్ గ్రూప్ కమ్యూనికేషన్స్ హెడ్ రోహిత్ బన్సాల్
- ఇన్ఫోసిస్ గ్లోబల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అభినవ్ కుమార్
- వేదాంత గ్రూప్ చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ రీతు జింగాన్
- గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ సుజిత్ పటేల్
- జిందాల్ స్టీల్ కార్పొరేట్ బ్రాండ్, కమ్యూనికేషన్స్ హెడ్ అర్పణ కుమార్ అహుజా

''రిలయన్స్ ఇండస్ట్రీస్ భారత్‌లోనే అతిపెద్ద ప్రైవేటు కంపెనీ. దేశ ఆర్థిక వ్యవస్థ బూమింగ్‌కు ఓ సింబల్. ఇంధనం, రిటైల్, వినోదం, టెలికం, మాస్ మీడియా, టెక్స్‌టైల్స్ తదితర రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ కమ్యూనికేషన్ హెడ్‌గా రోహిత్ బన్సాల్ పాత్ర ఎంతో కీలకమైనది. జియోజెన్‌నెక్స్ట్‌కు రోహిత్ మెంటార్ కూడా. భారత్‌లో ప్రముఖ 100 మంది ప్రజా సంబంధాల నిపుణుల్లో మొదటి ర్యాంక్‌లో నిలుస్తారు''అని ప్రోవోక్ మీడియా తెలిపింది.

యూఎస్‌కు భారీగా స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు

- అక్టోబర్‌లో మూడింతలు అధికం
- 1.47 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: అమెరికా మార్కెట్‌కు భారత్ నుంచి అక్టోబర్‌లో భారీగా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు కొనసాగాయి. 2024 అక్టోబర్‌లో యూఎస్‌కు 0.46 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్ ఫోన్లు ఎగుమతి కాగా, ఈ ఏడాది అక్టోబర్‌లో ఏకంగా 1.47 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు (7 నెలలు) 10.78 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లు ఎగుమతి అయినట్టు కేంద్ర వాణిజ్య శాఖ డేటా తెలియజేస్తోంది. సరిగ్గా క్రితం ఆర్థిక సంతవ్సరం మొదటి ఏడు నెలల్లో ఎగుమతులు 3.60 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. ఏప్రిల్‌లో 1.65 బిలియన్ డాలర్లు, మే నెలలో 2.29 బిలియన్ డాలర్లు, జూన్‌లో 1.99 బిలియన్ డాలర్లు, జూలైలో 1.52 బిలియన్ డాలర్లు, ఆగస్ట్‌లో 0.96 బిలియన్ డాలర్లు, సెప్టెంబర్‌లో 0.88 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లు భారత్ నుంచి అమెరికాకు వెళ్లాయి. డిమాండ్, ధరలపై టారిఫ్ అనిశ్చితులు నెలకొన్నప్పటికీ స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు పెరగడం గమనార్హం. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య మన దేశం నుంచి ప్రపంచ దేశాలకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు 15.95 బిలియన్ డాలర్లకు పెరిగాయి. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 10.68 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. అంటే 49 శాతం పెరిగినట్టు తెలుస్తోంది. టారిఫ్‌లకు సంబంధించి ఒత్తిళ్లు ఉన్నప్పటికీ అమెరికాకు స్మార్ట్‌ఫోన్ల ఎగుమతులు వృద్ధి చెందడం భారత్‌కు ఉన్న వ్యూహాత్మక అనుకూలతలను తెలియజేస్తోందని ఓ అధికారి పేర్కొన్నారు. అంతర్జాతీయ స్మార్ట్‌ఫోన్ల దిగ్గజాలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడంతోపాటు, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక పథకాలను ప్రస్తావించారు.

ఏఎస్‌జీ ఐ హాస్పిటల్ రూ. 2,000 కోట్ల పెట్టుబడులు

ముంబై: కంటి సంరక్షణ సేవల సూపర్ స్పెషాలిటీ చెయిన్ ఏఎస్‌జీ ఐ హాస్పిటల్ కార్యకలాపాలను విస్తరించడంపై దృష్టి పెడుతోంది. ఇందుకోసం సుమారు రూ. 1,500–2,000 కోట్లు వెచ్చించనుంది.2030 నాటికి దేశవ్యాప్తంగా అదనంగా 400–500 సెంటర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ఎండీ అరుణ్ సింఘ్వి తెలిపారు. ప్రధానంగా కంటి వైద్యుల లభ్యత తక్కువగా ఉండే ద్వితీయ, తృతీయ స్థాయి నగరాలపై ఫోకస్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం చిన్న పట్టణాలు, పెద్ద నగరాల మధ్య తమ సెంటర్స్ నిష్పత్తి 30:70గా ఉందని, రాబోయే రోజుల్లో చేపట్టే విస్తరణతో ఈ నిష్పత్తి మారుతుందని సింఘ్వి పేర్కొన్నారు. అలాగే ఇతర సంస్థల కొనుగోళ్లను కూడా పరిశీలిస్తున్నట్లు వివరించారు. వచ్చే 12–18 నెలల్లో పబ్లిక్ ఇష్యూ (ఐపీవో)కి కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని సింఘ్వి చెప్పారు. సుమారు 1,000 కోట్లు సమీకరించే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు. 2025–26లో రూ. 1,500 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఐపీవో స్ట్రీట్

కరోనా రెమిడీస్ @ రూ. 1,008-1,062

ఈ నెల 8–10 మధ్య ఐపీవో ● రూ. 655.4 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: ఔషధ రంగ కంపెనీ కరోనా రెమిడీస్ పబ్లిక్ ఇష్యూకి రూ. 1,008–1,062 ధరల శ్రేణి ప్రకటించింది. ఈ నెల 8న ప్రారంభంకానున్న ఇష్యూలో భాగంగా కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు దాదాపు రూ. 655.4 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. ఇష్యూ 10న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 5న షేర్లను ఆఫర్ చేయనుంది. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రాస్పెక్టస్ దాఖలు చేసినప్పుడు తొలుత రూ. 800 కోట్ల సమీకరణకు ప్రణాళికలు వేసినప్పటికీ తదుపరి ఇష్యూ పరిమాణంలో కోత పెట్టింది. ఈ నెల 15న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్టకానుంది. పీఈ దిగ్గజం క్రిస్‌క్యాపిటల్‌కు పెట్టుబడులున్న కంపెనీ లిస్టింగ్‌లో రూ. 6,500 కోట్ల విలువను సాధించే వీలుంది. అహ్మదాబాద్ కేంద్రంగా ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్లు తయారు చేస్తున్న కంపెనీ మహిళల ఆరోగ్యపరిరక్షణ, కార్డియో–డయాబెటో, నొప్పి నివారణ, యూరాలజీ తదితర థెరప్యూటిక్ విభాగాలలో ఉత్పత్తుల తయారీ, అభివృద్ధి, మార్కెటింగ్ చేపడుతోంది. 2024 డిసెంబర్‌కల్లా 67 బ్రాండ్స్‌తో పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. గత మూడేళ్లలో దేశీయంగా ఫార్మాస్యూటికల్ మార్కెట్లో వేగంగా అమ్మకాలు విస్తరిస్తున్న కంపెనీలలో ఒకటిగా కరోనా రెమిడీస్ నిలుస్తున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలో రేటింగ్ దిగ్గజం క్రిసిల్ పేర్కొంది.

ఐపీవో బాటలో ఐజీఎక్స్

ఐఈఎక్స్ బోర్డు గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ: దేశీయంగా తొలిసారి నేచురల్ గ్యాస్ కోసం ఏర్పాటైన డెలివరీ ఆధారిత ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్(ఐజీఎక్స్) పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు మాతృ సంస్థ ఇండియన్ గ్యాస్ ఎక్స్ఛేంజ్(ఐఈఎక్స్) బోర్డు తాజాగా ఆమోదముద్ర వేసింది. సహచర కంపెనీ ఐజీఎక్స్‌లో ఐఈఎక్స్ 100 శాతం వాటా కలిగి ఉంది. ఐపీవో చేపట్టడం ద్వారా నిధుల సమీకరణ చేపట్టేందుకు ఐజీఎక్స్‌ను బోర్డు అనుమతించినట్లు ఐఈఎక్స్ తాజాగా వెల్లడించింది. అయితే ఇష్యూ పరిమాణం, సమయం, ఇష్యూ వివరాలు వంటివి ప్రస్తావించలేదు. మార్కెట్ పరిస్థితులు, నియంత్రణ సంస్థల అనుమతులు, ఇతర అంశాల ఆధారంగా వీటిని తగుసమయంలో నిర్ణయించనున్నట్లు తెలియజేసింది. 2020లో ఏర్పాటైన ఐజీఎక్స్ నేచురల్ గ్యాస్‌లో స్పాట్, ఫార్వార్డ్ ట్రేడింగ్‌ను పారదర్శకంగా నిర్వహిస్తోంది. ఇందుకు అనుగుణంగా దహేజ్, హజీరా, కాకినాడలలో ఫిజికల్ డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేసింది.

12 నుంచి ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ ఇష్యూ

రూ. 10,000 కోట్లు సమీకరణ

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంక్ అనుబంధ సంస్థ అయిన ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) ప్రతిపాదిత ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) డిసెంబర్ 12న ప్రారంభమై 16న ముగుస్తుంది. పరిశ్రమ వర్గాల ప్రకారం ఈ ఇష్యూ పరిమాణం సుమారు రూ. 10,000 కోట్లుగా ఉండనుంది. ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఉంటుంది. బ్రిటన్‌కి చెందిన ప్రమోటర్ సంస్థ ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్ 4.89 కోట్ల షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం కంపెనీలో ఐసీఐసీఐ బ్యాంక్‌నకు 51 శాతం, జాయింట్ వెంచర్ భాగస్వామి ప్రుడెన్షియల్ కార్పొరేషన్‌కి 49 శాతం వాటాలు ఉన్నాయి. సంస్థలో వాటాను మరో 2 శాతం పెంచుకునేందుకు బోర్డు అనుమతి లభించినట్లు జూన్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ తెలిపింది. ఇప్పటికే హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, యూటీఐ ఏఎంసీ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ, శ్రీరామ్ ఏఎంసీ తదితర ఫండ్ సంస్థలు మార్కెట్లలో లిస్టయ్యాయి. ఐసీఐసీఐ గ్రూప్ నుంచి లిస్టయ్యే అయిదో కంపెనీగా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ నిలుస్తుంది.

జస్టిన్ గ్రేవ్స్ డబుల్ సెంచరీ

388 బంతుల్లో 202 నాటౌట్ • విండీస్ వీరోచిత పోరాటం • న్యూజిలాండ్‌తో తొలి టెస్టు 'డ్రా'

క్రైస్ట్‌చర్చ్: వెస్టిండీస్ అద్భుతం చేసింది. న్యూజిలాండ్ గడ్డపై టి20, వన్డే సిరీస్‌లు కోల్పోయిన కరీబియన్ జట్టు... టెస్టు సిరీస్‌లో మాత్రం చక్కటి పోరాటంతో ఆకట్టుకుంది. ఇరు జట్ల మధ్య శనివారం ముగిసిన తొలి టెస్టును వెస్టిండీస్ 'డ్రా'గా ముగించింది. 531 పరుగుల లక్ష్యఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 212/4తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన విండీస్ చివరకు 163.3 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 457 పరుగులు చేసింది. ఆతిథ్య బౌలర్లు ఆఖరి రోజంతా కష్టపడి కేవలం రెండే వికెట్లు తీయగలిగారు. ఇటీవలి కాలంలో పేలవ ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్న విండీస్... చాన్నాళ్ల తర్వాత అచ్చమైన టెస్టు ఆట ఆడింది. జస్టిన్ గ్రేవ్స్ (388 బంతుల్లో 202 నాటౌట్; 19 ఫోర్లు) అజేయ డబుల్ సెంచరీతో చెలరేగగా... కీమర్ రోచ్ (233 బంతుల్లో 58 నాటౌట్; 8 ఫోర్లు) అజేయ అర్ధశతకంతో రాణించాడు. షై హోప్ (234 బంతుల్లో 140; 15 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో అదరగొట్టాడు. ఆఖరి రోజు న్యూజిలాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న విండీస్ వీరోచిత పోరాటంతో ప్రత్యర్థి విజయాన్ని డ్రాజేసింది. ఈ క్రమంలో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా విండీస్ రికార్డుల్లోకెక్కింది. దాదాపు 10 గంటల పాటు క్రీజులో నిలిచిన గ్రేవ్స్... అసమాన పోరాటపటిమ కనబరిచాడు. క్రితం రోజు స్కోరుకు మరో 24 పరుగులు జోడించి హోప్ వెనుదిరగగా... టెవిన్ ఇమ్లాచ్ (4) విఫలమయ్యాడు. ఈ దశలో గ్రేవ్స్‌కు రోచ్ జతయ్యాడు. ఈ జంట కివీస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ పరుగులు రాబట్టింది. క్లిష్టమైన బంతులను గౌరవించిన ఈ జోడీ... వీలు చిక్కినప్పుడల్లా భారీ షాట్‌లతో లక్ష్యాన్ని ఛేదించలేకపోయినా... కరిగించింది. వీరిద్దరూ అబేధ్యమైన ఏడో వికెట్‌కు 410 బంతుల్లో 180 పరుగులు జోడించారు. దీంతో మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగులు చేయగా... వెస్టిండీస్ 167 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌ను 466/8 వద్ద డిక్లేర్ చేసి విండీస్‌కు 531 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. రికార్డు లక్ష్యఛేదనలో ఒక దశలో 72/4తో నిలిచిన విండీస్... ఆ తర్వాత రెండు భారీ భాగస్వామ్యాలతో మ్యాచ్‌ను 'డ్రా'గా ముగించడంతో కరీబియన్ జట్టుపై సర్వత్ర ప్రశంసలు కురుస్తున్నాయి. 'ఇది నాకు ప్రత్యేకమైన రోజు. జట్టుకు కూడా ఎంతో కీలకమైంది. జట్టు కోసం చివరి వరకు పోరాడాలని ముందే అనుకున్నా. మ్యాచ్ 'డ్రా'గా ముగించడం ఆనందంగా ఉంది' అని గ్రేవ్స్ అన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లు గాయపడటం కూడా విండీస్‌కు కలిసొచ్చింది. గ్రేవ్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు బుధవారం నుంచి వెల్లింగ్టన్‌లో ప్రారంభం కానుంది.

స్టార్క్ ఆల్‌రౌండ్ మెరుపులు

బ్యాట్‌తో ఫిఫ్టీ, బంతితో 2 వికెట్లు • ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 511
ఓటమి అంచున ఇంగ్లండ్ • రెండో ఇన్నింగ్స్‌లో 134/6

బ్రిస్బేన్: ప్రతిష్టాత్మక 'యాషెస్' సిరీస్ రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయానికి చేరువైంది. 'డే **అండ్ నైట్' టెస్టులో గులాబీ బంతితో** విజృంభించిన **స్టార్క్... బ్యాట్‌తోనూ సత్తాచాటడంతో...** ఇంగ్లండ్ **జట్టు వరుసగా రెండో ప**రాజయం అంచున **నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఓ** మాదిరి స్కోరుకే **పరిమితమైన ఇంగ్లండ్... శనివారం** ఆట ముగిసే **సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 35** ఓవర్లలో 6 వి**కెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది.** జాక్ క్రాలీ (59 **బంతుల్లో 44; 6 ఫోర్లు) టాప్ స్కో**రర్ కాగా... బెన్ **డకెట్ (15), ఒలీ పోప్ (26), జో** రూట్ (15), **హ్యారీ బ్రూక్ (15), జేమీ స్మిత్** (4) విఫలమ**య్యారు. కె**ప్టెన్ **బెన్ స్టోక్స్ (24** బంతుల్లో 4 **బ్యాటింగ్), విల్ జాక్స్ (9 బంతు**ల్లో 4 బ్యాటింగ్) **క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో** సెంచరీతో **మెరిసిన రూట్ సహా ఏ ఒక్కరూ** రెండో ఇన్నింగ్స్‌లో **కనీస ప్రతిఘటన చూపలేకపోయారు.** కంగారూ పేసర్ల ధాటికి ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ బౌలర్లలో స్టార్క్, నెసెర్, బోలాండ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. చేతిలో మరో నాలుగు వికెట్లు ఉన్న పర్యాటక ఇంగ్లండ్ జట్టు... ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 43 పరుగులు వెనుకబడి ఉంది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఫలితం తేలడం పక్కా కాగా... చివరి వరస బ్యాటర్‌లతో కలిసి స్టోక్స్ ఏమాత్రం పోరాడుతాడనేది ఆసక్తికరం.

స్టార్క్ సూపర్ ఇన్నింగ్స్

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 378/6తో శనివారం మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా చివరకు... 117.3 ఓవర్లలో 511 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ స్టార్క్ (141 బంతుల్లో 77; 13 ఫోర్లు), అలెక్స్ కేరీ (69 బంతుల్లో 63; 6 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో బంతితో 6 వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ వెన్ను విరిచిన స్టార్క్... బ్యాట్‌తోనూ ఇంగ్లండ్‌ను ఓ ఆటాడుకున్నాడు. టాపార్డర్ బ్యాటర్‌ను తలపించేలా చక్కటి షాట్‌లతో ఆకట్టుకున్నాడు. కేరీతో కలిసి ఎనిమిదో వికెట్‌కు 33 పరుగులు జోడించిన స్టార్క్... తొమ్మిదో వికెట్‌కు బోలాండ్ (72 బంతుల్లో 21 నాటౌట్; 3 ఫోర్లు)తో 75 పరుగులు జతచేశాడు. ఈ క్రమంలో ఈ జంట 165 బంతులు ఎదుర్కోవడం విశేషం. ఈ మ్యాచ్‌లో బంతుల పరంగా ఇదే అతిపెద్ద భాగస్వామ్యం. దీంతో ఆసీస్‌కు 177 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 10 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న స్టార్క్... ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఇప్పటికే 8 వికెట్లు పడగొట్టడంతో పాటు... బ్యాట్‌తో హాఫ్ సెంచరీ సైతం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆటగాళ్లందరూ రెండంకెల స్కోరు చేయడం విశేషం. సుదీర్ఘ టెస్టు క్రికెట్ చరిత్రలో... ఒక ఇన్నింగ్స్‌లో ఆసీస్ జట్టులోని 11 మంది ఆటగాళ్లు 'డబుల్ డిజిట్' నమోదు చేయడం ఇది మూడోసారి మాత్రమే. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 4, బెన్ స్టోక్స్ 3 వికెట్లు పడగొట్టారు.

శ్రీకర్ భరత్ మెరుపులు

కేరళపై ఆంధ్ర విజయం

లక్నో: ఓపెనర్ శ్రీకర్ భరత్ (28 బంతుల్లో 53; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించడంతో... దేశవాళీ టి20 టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆంధ్ర జట్టు ఐదో విజయం ఖాతాలో వేసుకుంది. ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా శనివారం జరిగిన పోరులో ఆంధ్ర జట్టు 7 వికెట్ల తేడాతో కేరళపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కేరళ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. కెప్టెన్ సంజూ సామ్సన్ (56 బంతుల్లో 73 నాటౌట్; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధశతకంతో సత్తాచాటగా... మిగిలిన వాళ్లంతా విఫలమయ్యారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సామ్సన్ చివరి వరకు నాటౌట్‌గా నిలిచాడు. రోహన్ కున్నుమ్మల్ (2), మొహమ్మద్ అజహరుద్దీన్ (6), క్రిష్ణ ప్రసాద్ (5), అబ్దుల్ బాసిత్ (2), సల్మాన్ నిజార్ (5), షర్ఫుద్దీన్ (3) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆంధ్ర బౌలర్లలో సత్యనారాయణ రాజు, సౌరభ్ కుమార్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో ఆంధ్ర జట్టు 12 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 123 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' భరత్ దంచేయగా... అశ్విన్ హెబ్బర్ (27; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), పైల అవినాష్ (20; 1 ఫోర్, 2 సిక్స్‌లు) అతడికి సహకరించారు. గ్రూప్ 'ఎ'లో ఆరు మ్యాచ్‌లు ఆడిన ఆంధ్ర జట్టు ఐదు విజయాలు, ఒక పరాజయంతో 20 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక రెండో స్థానంలో కొనసాగుతోంది. చివరి గ్రూప్ మ్యాచ్‌లో సోమవారం విదర్భతో ఆంధ్ర జట్టు తలపడనుంది.

గిల్ ఫుల్ ఫిట్

తొలి టి20కి అందుబాటులో శుబ్‌మన్

కటక్: భారత టెస్టు జట్టుకెప్టెన్ శుబ్‌మన్ గిల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్టు సందర్భంగా గాయపడిన గిల్... రెండో టెస్టుతో పాటు, వన్డే సిరీస్‌కు దూరం కాగా... టి20 సిరీస్‌లో అతడు బరిలోకి దిగనున్నాడు. బెంగళూరులోని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆధ్వర్యంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న గిల్... తొలి టి20లో ఆడొచ్చని వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా తొలి టి20 జరగనుంది. దీని కోసం ఇప్పటికే జట్టును ప్రకటించిన బీసీసీఐ సెలక్షన్ కమిటీ గిల్ గాయం నుంచి కోలుకుంటేనే అందుబాటులో ఉంటాడని పేర్కొంది. 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో గిల్ రిహాబిలిటేషన్ పూర్తయ్యింది. అతడు అన్నీ ఫార్మాట్లు ఆడేందుకు తగిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడని వైద్యులు ధ్రువీకరించడంతో గిల్ బరిలోకి దిగడం ఖాయమైంది' అని బోర్డు వర్గాలు తెలిపాయి. టెస్టు, వన్డే ఫార్మాట్‌లలో భారత జట్టు రెగ్యులర్ కెప్టెన్‌గా కొనసాగుతున్న గిల్... టి20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.



వెర్‌స్టాపెన్‌కు 'పోల్'

అబుదాబి: ఫార్ములావన్ (ఎఫ్1) సీజన్ చివరి రేసులో రెడ్‌బుల్ రేసర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ 'పోల్ పొజిషన్' సాధించాడు. 24 రేసుల సీజన్‌లో అబుదాబీ గ్రాండ్ ప్రి చివరి రేసు కాగా... శనివారం జరిగిన క్వాలిఫయింగ్ రేసులో డిఫెండింగ్ చాంపియన్ వెర్‌స్టాపెన్ ల్యాప్‌ను 1 నిమిషం 22. 207 సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచాడు. ఆదివారం జరగనున్న ప్రధాన రేసును వెర్‌స్టాపెన్ 'పోల్ పొజిషన్' నుంచి ప్రారంభించనున్నాడు. మెక్‌లారెన్ డ్రైవర్లు లాండో నోరిస్ 1 నిమిషం 22.408 సెకన్లు, ఆస్కార్ పియాస్ట్రి 1 నిమిషం 22.437 సెకన్లు వరుసగా రెండో, మూడో స్థానాలు దక్కించుకున్నారు. 2015 నుంచి అబుదాబి సర్క్యూట్‌లో పోల్ పొజిషన్ సాధించిన డ్రైవరే... ప్రధాన రేసులో విజేతగా నిలుస్తూ వస్తున్నాడు. మరి ఈ సారి కూడా అదే సంప్రదాయం కొనసాగుతుందా... లేక మెక్‌లారెన్ డ్రైవర్లు సత్తాచాటుతారా నేడు తేలనుంది. ఈ సీజన్‌లో వెర్‌స్టాపెన్‌కు ఇది ఎనిమిదో పోల్ పొజిషన్ కాగా... ఓవరాల్‌గా కెరీర్‌లో 48వది. ఈ రేస్‌తోనే డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్ విజేత తేలనున్నారు. నోరిస్ 408 పాయింట్లతో రేసులో ముందుండగా... నాలుగు సార్లు చాంపియన్ వెర్‌స్టాపెన్ 396 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. పియాస్ట్రి 392 పాయింట్లతో మూడో 'ప్లేస్'లో ఉన్నాడు. వెర్‌స్టాపెన్ రేసులో విజేతగా నిలిచినా... నోరిస్ 'టాప్-3'లో చోటు దక్కించుకుంటే అతడికే డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్ దక్కనుంది.

మిలింద్, తనయ్, తన్మయ్

హైదరాబాద్ 'టాప్' షో

• బిహార్‌పై ఘనవిజయం

కోల్‌కతా: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన హైదరాబాద్ జట్టు సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో ఐదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా... శనివారం జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 7 వికెట్ల తేడాతో బిహార్‌పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన బిహార్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. పియూశ్ సింగ్ (30 బంతుల్లో 34; 3 ఫోర్లు), బిపిన్ సౌరభ్ (19 బంతుల్లో 31 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ 3, చామా మిలింద్ రెండు వికెట్లు పడగొట్టారు. లక్ష్యఛేదనలో హైదరాబాద్ 12.5 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. తన్మయ్ అగర్వాల్ (42 బంతుల్లో 67; 11 ఫోర్లు, 1 సిక్స్), ప్రజ్ఞయ్ రెడ్డి (15 బంతుల్లో 29; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) సత్తాచాటారు. గ్రూప్ 'బి'లో హైదరాబాద్ 6 మ్యాచ్‌లాడి 5 విజయాలు, ఒక పరాజయంతో 20 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

అభిషేక్ అదరహో..

సాక్షి, హైదరాబాద్: టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ (34 బంతుల్లో 62; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు; 2/8)... సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొడుతున్నాడు. ఫలితంగా ఎలైట్ గ్రూప్ 'సి'లో భాగంగా శనివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ జట్టు 73 పరుగుల తేడాతో సర్వీసెస్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 233 పరుగులు చేసింది. పంజాబ్ కెప్టెన్, 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అభిషేక్ దంచికొట్టగా... ప్రభ్‌సిమ్రన్ సింగ్ (28 బంతుల్లో 50; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), నమన్ ధీర్ (22 బంతుల్లో 54; 2 ఫోర్లు, 6 సిక్స్‌లు) ధనాధన్ హాఫ్‌సెంచరీలు నమోదు చేసుకున్నారు. సర్వీసెస్ బౌలర్లలో అభిషేక్ తివారి, విశాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్యఛేదనలో సర్వీసెస్ 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌటైంది. అభిషేక్ తివార టరి(30 బంతుల్లో 40; 4 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... మిగిలినవాళ్లువిఫలమయ్యారు. బౌలింగ్‌లో అభిషేక్, సాన్‌వీర్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్ తలా 2 వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన మరో మ్యాచ్‌లో పాండిచ్చేరి 81 పరుగుల తేడాతో బెంగాల్‌పై, గుజరాత్ 1 వికెట్ తేడాతో హిమాచల్ ప్రదేశ్‌పై హర్యానా 8 పరుగుల తేడాతో బరోడాపై విజయాలు సాధించాయి.

జనవరి 15 నుంచి రెజ్లింగ్ లీగ్



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జనవరి 15 నుంచి ఫిబ్రవరి 1 వరకు ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) జరగనుంది. పోటీలన్నీ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు సంజయ్ సింగ్ శనివారం పేర్కొన్నారు. ఈ లీగ్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొననుండగా... ఒక్కో జట్టులో 9 మంది రెజ్లర్లు ఉంటారు. వీరిలో నలుగురు మహిళలు తప్పనిసరి. అన్నీ జట్లలో ఐదుగురు భారత రెజ్లర్లతో పాటు నలుగురు విదేశీ రెజ్లర్లకు అవకాశం కల్పించారు. వేలంలో 20 దేశాలకు చెందిన 300 మంది రెజ్లర్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు సంజయ్ సింగ్ వెల్లడించారు. ఇందులో ఒలింపిక్ పతక విజేతలు, ప్రపంచ చాంపియన్‌షిప్ విజేతలు, పలువురు అంతర్జాతీయ స్టార్లు ఉన్నట్లు సంజయ్ సింగ్ తెలిపారు.

సురుచికి స్వర్ణం

దోహా: భారత యువ షూటర్ సురుచి సింగ్... అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) సీజన్ చివరి వరల్డ్‌కప్ ఫైనల్లో పసిడి పతకంతో మెరిసింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో సురుచి 245.1 పాయింట్లతో స్వర్ణ పతకం ఖాతాలో వేసుకుంది. ఇదే విభాగంలో పోటీపడిన భారత మరో షూటర్ సైన్యం 243.3 పాయింట్లతో రజత పతకం కైవసం చేసుకుంది. ఒలింపిక్ పతక విజేత మనూ భాకర్ 179.2 పాయింట్లతో ఐదో స్థానానికి పరిమితమైంది. అంతకుముందు క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో సురుచి 586, మనూ భాకర్ 578, సైన్యం 573 పాయింట్లు సాధించి ఫైనల్‌కు అర్హత సాధించారు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సామ్రాట్ కాంస్య పతకం చేజిక్కించుకున్నాడు. ఫైనల్లో సామ్రాట్ 221.5 పాయింట్లు సాధించాడు. తొలి రోజు పోటీల్లో భారత ఎయిర్ రైఫిల్ షూటర్లు నిరాశ పరిచారు. రుద్రాంక్ష్ పాటిల్, అర్జున్ బబూతా వరుసగా నాలుగు, ఆరో స్థానాల్లో నిలిచారు. మహిళల విభాగంలో ఎలవెనిల్ వలరివన్ 9వ స్థానంతో సరిపెట్టుకుంది.

ఢిల్లీ పక్కనున్న గురుగ్రామ్‌లో శనివారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసిన వేళ తక్కువ వెలుతురులోనే జనం సంచారం

బషర్ అస్సద్ పాలన ముగిసి ఏడాదైన సందర్భంగా శనివారం సిరియా రాజధాని డెమాస్కస్‌లో ఎర్రటి లైట్లతో వెలుగులు నింపి హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

ఢిల్లీలోని ఓఖ్లా ప్రాంతంలో శనివారం జరిగిన కామిక్ కాన్ 2025 షోలో నవ్విస్తున్న వేషధారులు

‘ఈజ్ ఆఫ్ ఎయిర్ ట్రావెల్’ ఇదేనా?

ఇండిగో సంక్షోభంపై మోదీకి కాంగ్రెస్ ప్రశ్న

న్యూఢిల్లీ: ఇండిగో విమాన సర్వీసుల మూకుమ్మడి రద్దుతో ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలను సంధించింది. ప్రధాని మోదీ ‘ఈజ్ ఆఫ్ ఎయిర్ ట్రావెల్’అని వాగ్దానం చేస్తూ ‘సీజ్ ఆఫ్ ఎయిర్ ట్రావెల్’ను కానుకగా ఇచ్చారని ఎద్దేవా చేసింది. ఇలాంటి అనూహ్య పరిస్థితులకు విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యత వహిస్తారని అని ప్రశ్నించింది. ఇండిగో సంక్షోభం అనుకోకుండా జరిగింది కాదన్న కాంగ్రెస్ పార్టీ.. ఈ రంగంలో రెండు సంస్థలకే పెత్తనం ఉండేలా బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల ఫలితమని అభివర్ణించింది. వైమానిక రంగ భద్రతను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనటానికి ఇదే నిదర్శనమని తెలిపింది. పైలట్లకు విరామం కల్పించేందుకు ఉద్దేశించిన ప్రమాణాలను ఉపసంహరించుకోవడం బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు, అత్యంత దారుణం. తద్వారా, బీజేపీ ప్రభుత్వం ప్రయాణీకుల భద్రతను ప్రమాదంలోకి, విమాన సిబ్బంది శ్రేయస్సును అనిశ్చితిలోకి నెట్టివేసింది’ అని కాంగ్రెస్ మండిపడింది.

బుధునికి ఓ ‘తోక’

బుధుడు. సౌర వ్యవస్థలో అత్యంత బుల్లి గ్రహం. అంతేగాక సూర్యునికి అత్యంత దగ్గరగా ఉండే గ్రహం కూడా. అయితే అది క్రమంగా చెదిరిపోతోందా? కొద్దికాలానికి గ్రహ లక్షణాలను కోల్పోయేలా ఉందా? ఆ అవకాశం లేకపోలేదు అన్నారు శాస్త్రవేత్తలు. ఎందుకంటే బుధ గ్రహం ఉన్నట్టుండి తోకచుక్క లక్షణాలు ప్రదర్శిస్తోంది. అవును! దానికి ఏకంగా 2.4 కోట్ల కిలోమీటర్ల పొడవున సాగిన తోక ఇప్పుడు సైంటిస్టు లోకాన్ని అబ్బురపరుస్తోంది. సోడియం వాయువులతో కూడిన అది దూరదూరాల దాకా తన వెలుగులను విరజిమ్ముతోంది. అమెరికాలోని వర్జీనియకు చెందిన స్టీవెన్ బెలావియా అనే సైంటిస్టు ఈ తోక తాలూకు ఫోటోను తొలిసారిగా తీసి ప్రపంచానికి చూపాడు. అది జరిగింది కూడా బుధవారమే (డిసెంబర్ 3న) కావడం.మరో విశేషం.

2.4 కోట్ల కి.మి. పొడవు
- తోక చుక్కగా మారనుందా?
- ఆ ఆస్కారముంది: సైంటిస్టులు
- మరిన్ని పరిశోధనలకు సిద్ధం

సూర్యునితో సాన్నిహిత్యం వల్లే...

బుధ గ్రహానికి ఇలా ఒక తోక పుట్టుకు రావచ్చని అప్పుడెప్పుడో 1980లోనే సైంటిస్టులు అత్యంత కచితత్వంతో కూడిన అంచనా వేయడం విశేషం. సూర్యునికి అత్యంత దగ్గరగా ఉండటమే తోక పుట్టుకకు కారణమని సైంటిస్టులు వివరిస్తున్నారు. బుధుని తాలూకు అత్యంత పలుచనైన వాతావరణంపై సూర్యుని రేడియో ధార్మికత నురగ ప్రభావం చూపుతూ ఉంటుంది. ఫలితంగా బుధాణువులు దాన్నుంచి విడివడుతూ తీవ్ర వేగంతో. అంతరిక్షంకేసి దూసుకు పోతుంటాయి. కొన్నేళ్లుగా ఇవి అతి పొడవున తోక ఆకృతి దాలుస్తున్నాయి. ఈ తోక ఉనికి నిజానికి 2001లోనే నిర్ధారణ అయింది. కాకుంటే దాన్ని చూడటం మాత్రం నేటిదాకా సాధ్యపడలేదు.

అత్యంత ప్రకాశవంతంగా...

ప్రస్తుతం బుధుడు పరిహేళి క్రమంలో ఉన్నాడు. ఈ దశలో ప్రతి గ్రహమూ తన పరిభ్రమణ క్రమంలో సూర్యునికి అతి సమీపానికి వెళ్తుంది. దాంతో ఈ 2.4 **కోట్ల కి.మీ. పొడవైన తోకచుక్క అతి స్పష్టంగా, ప్రకాశవంతంగా కనిపిస్తోందిప్పుడు. దాని ప్రకాశంలో మార్పుచేర్పులను నాసా మెసెంజర్ ఉపగ్రహ కొన్నేళ్లుగా స్పష్టంగా గమనిస్తూ వస్తోంది. అంతేగాక దానికి సంబంధించిన కీలక వివరాలను కూడా అందించింది. డిసెంబర్** 9న ఈ తోక మరింత ప్రకాశవంతంగా కనిపించనుందని సైంటిస్టులు తెలిపారు. ఎంతగా అంటే, ప్రస్తుతం కనిపిస్తున్న దానికంటే ఏకంగా పదింతల వెలుగుతో మెరిసిపోనుందట!

సైంటిస్టులు సిద్ధం

ఆ సమయంలో, అంటే డిసెంబర్ 9న బుధునిపై, దాని తోక్పై ఇంకొన్ని పరిశోధనలు చేసి, మరిన్ని కీలక వివరాలు, విశేషాలు వెలుగులోకి తెచ్చేందుకు సైంటిస్టులు ఇప్పటి నుంచే అన్ని పరికరాలతో సిద్ధమవుతున్నారు! ఎందుకంటే గ్రహానికి, తోక చుక్కకు ఉన్న మౌలిక భేదాలనే బుధుని తాలూకు ఈ పొడవాటి తోక సవాలు చేస్తోంది. బహుశా బుధుడు ముక్కలు చెక్కలుగా విడిపోయి ఒక పెద్ద తోక చుక్కగా మారే ఆస్కారం కూడా లేకపోలేదన్నది కొందరి సైంటిస్టుల జోస్యం. అదేంతవరకూ ఫలిస్తుందో చూడాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే! **- సాక్షి, నేషనల్ డెస్క్**

న్యూయార్క్ మహిళపై ఆరోపణలు

భారత్ నుంచి మనుషుల అక్రమ రవాణా

న్యూయార్క్: కెనడా సరిహద్దుల మీదుగా అమెరికాలోకి భారత్ నుంచి దొంగచాటుగా తరలించేందుకు ప్రయత్నిస్తున్నదంటూ న్యూయార్క్‌కు చెందిన మహిళపై అధికారులు కేసు నమోదు చేశారు. పిట్స్‌బర్గ్‌కు చెందిన స్టేసీ టేలర్(42)కు అంతర్జాతీయ దొంగరవాణా ముఠాతో సంబంధాలున్నట్లు అక్టోబర్‌లో అధికారులు ఆరోపణలు చేశారు. ఈ వారంలో అల్బనీలోని ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ ఎదుట ఆమె హాజరు కావాల్సి ఉంది. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కెనడాలోని క్విబెక్, అమెరికాలోని చురుబుస్కో సమీపంలో ఈ ఏడాది జనవరిలో అమెరికా బోర్డర్ పెట్రోల్ అధికారులు స్టేసీ టేలర్ వాహనాన్ని అడ్డుకున్నారు. ఆ సమయంలో ఆ వాహనంలో నలుగురు విదేశీయులు ఉన్నట్లు గుర్తించామని బోర్డర్ పెట్రోల్ విభాగం ఆరోపించింది. నలుగురిలో ముగ్గురు భారత జాతీయులుగా కాగా, ఒకరు కెనడా వాసి అని వీరిని కెనడా నుంచి అమెరికాలోకి దొంగచాటుగా తీసుకువచ్చారని పేర్కొంది. స్టేసీ టేలర్ సెల్‌ఫోన్‌ను క్షుణ్నంగా పరిశీలించగా అందులో..అంతకుముందు కూడా ఆమె ఇలా పలుమార్లు అక్రమ రవాణాకు పాల్పడినట్లు తెలిపే టెక్స్ట్ మెసేజీలున్నాయని వివరించింది. ఇతరులతో కలిపి ఆమె స్మగ్లింగ్ రాకెట్ నడుపుతున్నారని అధికారులు ఆరోపించారు. ఈ ఆరోపణలు రుజువైతే స్టేసీకి కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశముంది.

కోల్‌కతా రెడ్‌లైట్ ఏరియాలో ఎస్ఐఆర్ క్యాంప్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆసియాలోనే అతిపెద్ద రెడ్ లైట్ జిల్లా సొనాగచ్చిలో ఈ నెల 9వ తేదీన ప్రత్యేకంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర సీఈవో తెలిపారు. ఎస్ఐఆర్ కోసం ఎన్యుమరేషన్ ఫారంలను నింపడంలో సెక్స్ వర్కర్లతోపాటు వారి పిల్లలకు తమ సిబ్బంది సాయం చేస్తారన్నారు. సెక్స్ వర్కర్ల సంక్షేమం కోసం పనిచేసే సంస్థల వినతి మేరకు ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టామన్నారు. కాళీఘాట్, కిద్దర్‌పోర్‌లో ఉన్న సెక్స్ వర్కర్ల కోసం కూడా ఇలాంటి ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థలు కోరగా సీఈవో కార్యాలయం సానుకూలంగా స్పందించింది.

నేడు 5 లక్షల మందితో గీతా పారాయణం

కోల్‌కతా: కోల్‌కతాలో ఈ నెల 7వ తేదీన సామూహిక గీతా పారాయణం కార్యక్రమంలో కనీసం 5 లక్షల మంది పాల్గొంటారని భావిస్తున్నారు. హిందువుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించే లక్ష్యంతో సనాతన్ సంస్కృతి సన్సద్ సంస్థ ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి గవర్నర్ ఆనంద బోస్, యోగా గురు, వ్యాపారవేత్త బాబా రాందేవ్‌తోపాటు మత పెద్దలు ధీరేంద్ర శాస్త్రి, కార్తీక్ మహరాజ్ తదితరులు పాల్గొంటారు. వీరు భక్తుల నుద్దేశించి ప్రసంగించారు. సీఎం మమతా బెనర్జీకి కూడా ఆహ్వానం పంపించామని, ఆమె కార్యాలయం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందన రాలేదని నిర్వాహకులు చెప్పారు.

బాబ్రీ మాదిరి మసీదుకు పునాది

- బహిష్కృత టీఎంసీ ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ సారథ్యం
- సౌదీ నుంచి వచ్చిన మత పెద్దలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన యంత్రాంగం

బహరాంపూర్: పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా రెజినగర్‌లో శనివారం టీఎంసీ నుంచి సస్పెండైన ఎమ్మెల్యే హుమాయూన్ కబీర్ పునాది రాయి వేశారు. మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా చోటుచేసుకున్న ఈ పరిణామం రాజకీయ వేడిని రగిల్చింది.

రెజినగర్‌లో ఏర్పాటు చేసిన భారీ స్టేజీపై ఏర్పాటు చేసిన రిబ్బన్‌ను సౌదీ నుంచి వచ్చిన ఇస్లామిక్ పెద్దలతోపాటు కబీర్ కట్ చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే, మసీదు నిర్మాణం తలపెట్టిన స్థలం అక్కడికి కిలోమీటరు దూరంలో ఉంది. ఈ సందర్భంగా తరలివచ్చిన వేలాది మంది ‘నారా–ఇ–తక్‌బీర్, అల్లాహూ అక్బర్’అంటూ చేసిన నినాదాలు ఆ ప్రాంతంలో మారుమోగాయి. మసీదు నిర్మాణానికంటూ తలా ఒక ఇటుకను నెత్తిపై ఉంచుకుని ఉదయం నుంచి అక్కడికి వారంతా చేరుకున్నారు. ఆ ఇటుకలతో వలంటీర్లు ఇమారతి ఖైరత్ మాదిరి నిర్మాణం చేశారు.

1992లో అయోధ్యలోని బాబ్రీ మసీదును ధ్వంసం చేసిన రోజును పురస్కరించుకుని కబీర్ ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. పెద్ద ఎత్తున జనం తరలిరావచ్చని, అవాంఛనీయ ఘటనలు జరగవచ్చని భావించిన **అధికారులు ముందు జాగ్రత్తగా** రెజినగర్‌తోపాటు బెల్డంగ **ప్రాంతంలో భారీ బందోబస్తు** ఏర్పాటు చేశారు. మత రాజకీ**యాలు చేస్తున్నారంటూ కబీ**ర్‌ను అధికార టీఎంసీ సస్పెండ్ **చేయడం తెల్సిందే. అయి**నప్పటికీ మసీదు నిర్మాణం **విషయంలో వెనుకడుగు** వేసేది లేదని ఆయన ప్రకటించా**రు. ఆస్ట్రేలియాకు చెం**దిన ఒక వ్యక్తి మసీదు కోసం రూ.**80 కోట్లు ఇస్తామం**టూ ముందుకు వచ్చారన్నారు. **నిధుల కొరత లేనే** లేదని చెప్పారు. మసీదు సము**దాయం సుమారు** 15 ఎకరాల్లో విస్తరించి ఉంటుం**దని, మొత్తం అం**చనా వ్యయం రూ.300 కోట్లని **చెప్పారు. ఇం**దులో ఒక ఆస్పత్రి, వైద్య కళా**శాల, యూనివ**ర్సిటీ, హోటల్, హెలిప్యాడ్ **ఉంటాయ**న్నారు. స్థానిక వైద్యుడొకరు **ఇప్పటికే** రూ.కోటి విరాళం అందజేశారని **చెప్పారు.** ఈ ప్రాజెక్టు కేవలం మత **పరమైందే** కాదు, ఉద్వేగాలకు సంబంధిం**చినదని** కబీర్ ఈ సందర్భంగా చేసిన **ప్రసం**గంలో పేర్కొన్నారు. దేశంలో **40** కోట్ల మంది ఉండగా, బెంగాల్**లో** 4కోట్ల మంది ముస్లింలున్నా**రం**టూ ఆయన, ఇక్కడో మసీదును కూడా నిర్మించుకోలేమా అని ప్రశ్నించారు.

సామాన్యుల కోసమే సుప్రీంకోర్టు

- అదే నేను ఇవ్వాలనుకుంటున్న సందేశం
- పెండింగ్ కేసుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు అంటే సామాన్య ప్రజల కోసమేనని, తాను ఇవ్వాలనుకుంటున్న సందేశం అదేనని భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టంచేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నానని తెలిపారు. ఇందుకోసం స్పష్టమైన టైమ్‌లైన్, ఏకీకృత జాతీయ జ్యుడీషియల్ విధానం తీసుకురావాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. శనివారం ఢిల్లీలో హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడారు. ప్రజలకు న్యాయం సులభంగా అందాలన్నారు. లిటిగేషన్ వ్యయాన్ని తగ్గించడం దృష్టి పెట్టానని చెప్పారు. నిర్దేశిత గడువులోగా కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నానని, తద్వారా కక్షిదారులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పెండింగ్ కేసులన్నీ ఒకేసారి పరిష్కారం అవుతాయని తాను చెప్పడం లేదని, కేసుల పరిష్కారం అనేది నిరంతర ప్రక్రియ అని వ్యాఖ్యానించారు.

పాత కేసులను తొలుత పరిష్కరించాలి

న్యాయ వ్యవస్థ స్వతంత్రతపై జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. మన రాజ్యాంగం మూడు కీలక విభాగాల మధ్య స్పష్టమైన అధికారాల విభజన చేసిందని వివరించారు. శాసన వర్గం, కార్యనిర్వాహక వర్గం, న్యాయ వ్యవస్థ వేటికవే స్వతంత్రంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక వ్యవస్థ అధికారాల్లో మరో వ్యవస్థ అతిగా జోక్యం చేసుకోకుండా రాజ్యాంగం ఏర్పాట్లు చేసిందని ఉద్ఘాటించారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. కొత్త కేసుల కంటే పాత కేసుల పరిష్కారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో మధ్యవర్తిత్వం కీలకమైన అస్త్రం అవుతుందన్నారు. మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. పాత కేసులను మొదట పరిష్కరించే దిశగా రాబోయే రోజుల్లో కొన్ని సంస్కరణలు చేపట్టబోతున్నట్లు సంకేతాలిచ్చారు. ఇందుకోసం తనకు సహకరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను కోరారు. న్యాయ వ్యవస్థ కొత్తకొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి కేసులను విచారించడానికి న్యాయ వ్యవస్థను ఆధునీకరించాలని వివరించారు. న్యాయవాదులు, న్యాయమూర్తులకు తగిన శిక్షణ ఇవ్వాలన్నారు.

వందేమాతరంపై చర్చలో గొగోయ్, ప్రియాంక

న్యూఢిల్లీ: వందే మాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం లోక్‌సభలో చేపట్టే చర్చలో కాంగ్రెస్ ఉప నేత గౌరవ్ గొగోయ్, ప్రియాంకా గాంధీ, దీపేందర్ హుడా, బిమొల్ అకోయిజమ్‌లు పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. అవసరమైతే ప్రణితీ షిండే, ప్రశాంత్ పడోలె, చామల రెడ్డి, జోత్స్న మహంత్‌లను కూడా రంగంలోకి దించే అవకాశాలున్నాయి. చర్చను లోక్‌సభలో ప్రధాని మోదీ, రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు. మధ్యాహ్నం నుంచి లోక్‌సభలో మొదలయ్యే చర్చలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, ఇతర మంత్రులు పాలుపంచుకుంటారు.

బార్‌లో కాల్పులు.. 11 మంది మృతి

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లోని ఓ బార్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు బాలలు సహా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 14 మంది గాయాలపాలయ్యారు. సౌల్స్‌విల్లె టౌన్‌షిప్‌లో వేకువజామున 4.15 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. కొందరు మందు పార్టీలో మునిగి తేలుతున్న వేళ ముగ్గురు గుర్తు తెలియని సాయుధులు లోపలికి ప్రవేశించి యథేచ్ఛగా కాల్పులకు దిగారు. తీవ్రంగా గాయపడిన 10 మంది అక్కడికక్కడే చనిపోగా, మరొకరు ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. మృతుల్లో మూడేళ్ల, 12 ఏళ్ల బాలలతోపాటు 16 ఏళ్ల బాలిక ఉన్నారు. ఈ విషయం తమకు ఉదయం 6 గంటల సమయంలో తెల్సిందని పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితి ఏమిటన్నది పోలీసులు వెల్లడించలేదు. ఘటనకు కారణాలు కూడా తెలియరాలేదు. కాగా, దక్షిణాఫ్రికాలో సగటున రోజుకు 70కి పైగా హత్యలు చోటుచేసుకుంటున్నట్లు పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో హత్యలు జరిగే దేశంగా పేరుంది.

కాల్పులతో దద్దరిల్లిన పాక్-అఫ్గాన్ సరిహద్దు

ఇస్లామాబాద్: పాకిస్తాన్, అఫ్గానిస్తాన్ బలగాలు మరోసారి తలపడ్డాయి. కీలకమైన చమన్ బోర్డర్ పాయింట్ వద్ద ఇరుపక్షాల మధ్య భారీగా కాల్పులు జరిగినట్లు సమాచారం. క్షతగాత్రులను చమన్ జిల్లా ఆస్పత్రికి తరలించారని, మరణాలు సంభవించినట్లు సమాచారం లేదని మీడియా పేర్కొంది. బలూచిస్తాన్‌లోని ఈ సరిహద్దు పొడవునా శుక్రవారం రాత్రి నుంచి మొదలైన కాల్పులకు కారణాలపై ఇరువర్గాలు పరస్పరం నిందించుకున్నాయి. బదానీ ఏరియాలో అఫ్గాన్ బలగాలు మోర్టార్లతో కాల్పులు ముందుగా జరిపాయని పాక్ అధికారులు ఆరోపించగా, స్పిన్ బోల్డాక్ వద్ద తమ బలగాలపై ముందుగా పాకిస్తానే దాడి జరిపిందని అఫ్గాన్ తాలిబన్ ప్రతినిధి తిప్పికొటారు. బదులుగా తామూ దాడి చేశామన్నారు. అఫ్గాన్ బలగాలు దురాక్రమణకు యత్నించగా తిప్పికొట్టామని, తిరిగి కాల్పులు జరిపామని అధికార వర్గాలు తెలిపినట్లు పాక్ మీడియా వివరించింది. చమన్–కాందహార్ హైవేపైనా ఇరువర్గాలు తలపడినట్లు వార్తలు వస్తున్నా, ఎవరూ ధ్రువీకరించలేదు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో మొదలైన పరస్పర కాల్పులు అర్ధరాత్రి వరకు కొనసాగినట్లు ఓ అధికారి చెప్పారు. కాగా, కాల్పుల్లో గాయపడిన ఒక మహిళ సహా ముగ్గురికి చమన్ ఆస్పత్రిలో చికిత్స అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. పాక్ విదేశాంగ శాఖ నుంచి గానీ, పాక్ ఆర్మీ నుంచి గానీ సరిహద్దుల్లో కాల్పులపై ఎలాంట స్పందన వెలువడలేదు. తెహ్రీక్ ఇ–తాలిబన్ పాకిస్తాన్ ఉగ్రవాదులకు అఫ్గాన్ భూభాగం అడ్డాగా మారుతోందంటూ పాక్ పలుమార్లు చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో గత నెలలో రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినా ఉద్రిక్తతలు అలాగే ఉన్నాయి.

ఇండోనేసియా రాజధాని జకార్తాలోని ఓ షాపింగ్ మాల్‌లో క్రిస్మస్ సందర్భంగా చూడముచ్చటగా ముస్తాబు చేసిన ఎస్కలేటర్‌పై సందర్శకుల సెల్ఫీల ముచ్చట

క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా

ఉక్రెయిన్ వ్యాప్తంగా రాత్రంగా మోగిన సైరన్లు

కీవ్: రష్యా మరోసారి పేట్రేగిపోయింది. ఉక్రెయిన్‌పైకి పెద్ద సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. దీంతో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం దేశవ్యాప్తంగా హెచ్చరిక సైరన్లు మోగుతూనే ఉన్నాయి. రష్యా మొత్తం 51 మిస్సైళ్లు, 653 డ్రోన్లను ప్రయోగించిందని ఉక్రెయిన్ ఆర్మీ తెలిపింది. వీటిలో 30 క్షిపణుల, 585 డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు మధ్యలోనే అడ్డుకున్నాయంది. మిగతా డ్రోన్లు, క్షిపణులతో కనీసం 29 ప్రాంతాల్లో నష్టం వాటిల్లిందని పేర్కొంది. తమ ఇంధన మౌలిక వనరులను రష్యా లక్ష్యంగా చేసుకుందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. కీవ్ ప్రాంతంలోని ఫాస్టివ్ నగరంలో ఉన్న రైల్వే స్టేషన్ డ్రోన్ దాడితో పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. వివిధ ఘటనల్లో 8 మంది వరకు గాయాలపాలయ్యారన్నారు. ఇలా ఉండగా, నాలుగేళ్లుగా జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు, సంక్షోభానికి శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు అమెరికాలోని ఫ్లోరిడాలో అమెరికా, ఉక్రెయిన్ మధ్య రెండు రోజులుగా చర్చలు జరిగాయి. ఇందులో అధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జెర్డ్ కుష్నర్, ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ ప్రతినిధి రుస్తెమ్ ఉమెరోవ్, ఆండ్రీ హనటోవ్‌లు పాల్గొంటున్నారు. అయితే, యుద్ధానికి ముగింపు పలికేందుకు రష్యా నిజంగా సిద్ధంగా ఉంటేనే ఈ సంప్రదింపులతో సరైన ఫలితం లభించినట్లవుతుందని వారంటున్నారు. మూడో రోజు శనివారం కూడా వీరి చర్చలు కొనసాగుతున్నాయి.

పైసలేవి మేడం?

నిర్మలకు ఒమర్ ప్రశ్నాస్త్రం

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విచిత్రమైన సన్నివేశం ఎదురైంది. శనివారం జరిగిన హిందుస్తాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్ ఇందుకు వేదికైంది. అందులో నిర్మల మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ‘కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాక అక్కడ ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కానీ జమ్మూ కశ్మీర్‌కు అతి కీలకమైన పర్యాటకం ‘బయటి’ పరిస్థితుల వల్ల పూర్తిగా పడకేసింది‘ అని అన్నారు. తర్వాత అదే సదస్సులో ఒమర్ మాట్లాడుతూ, అసలు జమ్మూ కశ్మీర్‌లో డబ్బులు ఎక్కడున్నాయి మేడమ్ అంటూ నిర్మలను ప్రశ్నించారు. కశ్మీరం ఇప్పుడు మీ కాసులకు చెప్పలేనంతగా కటకటలాడుతోందని ఆవేదన వెలిబుచ్చారు. తమ ప్రాంత ప్రయోజన కోసం కేంద్రంతో సఖ్యంగా ఉంటే తప్పేమిటని విపక్షాలను, తన విమర్శకులను ప్రశ్నించారు. అందుకోసం పాలక బీజేపీతో జట్టు కట్టాల్సి అవసరం ఏమీ లేదని స్పష్టం చేశారు.

‘ఖల్సా’ భూములు అని వేటిని అనేవారు?



గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

నిజాం హయాంలో భూ పరిమితి కాలం, సాంఘిక వ్యవస్థ, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్, వెట్టి

అసఫ్‌జాహీలు

నిజాం రాజ్య పాలకులు గతంలో మొగలులు, కుతుబ్‌షాహీలు అనుసరించిన భూమిశిస్తు విధానాలనే కొనసాగించారు. స్థానిక అవసరాల దృష్ట్యా కొన్ని మార్పులు చేశారు. హైదరాబాద్ రాజ్య విస్తీర్ణం 82,698 చదరపు మైళ్లు. దీనిలో 60 శాతం దివానీ భూమి, 30 శాతం భూమి జాగీర్దార్ల ఆధీనంలో ఉండేది. మిగిలిన 10 శాతం భూమిని నిజాం సొంత ఖర్చుల కోసం నిర్దేశించేవారు. ఆ భూములను సర్ఫ్-ఎ-ఖాస్ అనేవారు.

దివానీ భూమి శిస్తు విధానం

- రాజ్యానికి చెందిన భూమిని ‘దివానీ లేదా ఖల్సా’ భూములు అనేవారు. ఇందులో 60 శాతం ప్రభుత్వ ఆధీనంలో ఉండేది.
- దివానీ భూముల నుంచి వచ్చే పన్నులను ప్రభుత్వ నిర్వహణకు ఉపయోగించేవారు.
- 1875లో దివానీ పద్ధతిలో క్రమబద్ధమైన సర్వే సెటిల్‌మెంట్ విధానం 1317 ఫసలీ చట్టం ద్వారా సాలార్‌జంగ్-1 ప్రవేశపెట్టాడు.
- 1948లో హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేనాటికి సంస్థానం దివానీ భూమిలో 13,816 గ్రామాలు ఉన్నాయి.
- కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులకు మరమ్మతులు చేసి నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరిచారు. తెలంగాణలో ఎక్కువ శాతం వ్యవసాయం చెరువులు, వర్షం ఆధారంగా సాగయ్యేది.
- సాగు భూముల నుంచి వచ్చే ఆదాయం తక్కువ ఉండటం, సరైన మార్కెట్ వ్యవస్థ లేకపోవడం వల్ల గుత్తేదార్లు, దళారీలు రైతులను వీలైనంత ఎక్కువ దోచుకొనేవారు. ఫలితంగా 15 శాతం సాగు భూమి వృథాగా ఉండేది.
- నిజాం రాజ్యంలో రైత్వారీ విధానంతోపాటు ఇతర భూమి శిస్తు పద్ధతులు కూడా ఉండేవి. రైత్వారీ విధానం ఎక్కువ ప్రాచుర్యం పొందింది. నిజాం పాలకుల కింద అధిక భూభాగం ఈ విధానం కిందే ఉండేది. రాజ్యంలో రైత్వారీ పద్ధతితోపాటు సరబాస్తా, ఇజారా, పాన్‌మక్తా వంటి ఇతర పద్ధతుల కింద కూడా భూమి ఉండేది.

రైత్వారీ విధానం

ఈ విధానంలో భూమి దున్నే రైతులకు యాజమాన్య హక్కులు ఇచ్చారు. ఈ విధానంలో మధ్యవర్తులు ఉండేవారు కాదు. దాదాపు 200 మిలియన్ల ఎకరాలకు పైగా భూమి రైత్వారీ విధానం కింద ఉండేది.

- హైదరాబాద్ రెవెన్యూ కోడ్ (1879) కింద ప్రభుత్వం భూయజమానులకు వాస్తవ హక్కులను కల్పించింది. ఈ కోడ్ ద్వారా రాజ్యంలో రైతును అసలైన యజమానిగా గుర్తించారు.
- భద్రత, సమర్థమైన పూర్తి హక్కులకు కోడ్ ప్రకారం రైతులకు అప్పగించారు. కొన్ని నియమ నిబంధనలతో రైతు ప్రభుత్వానికి క్రమం తప్పకుండా భూమి పన్ను కట్టాలి.
- రైత్వారీ విధానంలో పట్టాదారు తన భూమిని విక్రయించడానికి లేదా తనఖా పెట్టడానికి హక్కు ఉండేది.
- చట్టపరంగా సేద్య భూమిని వ్యక్తిగతంగా లేదా వ్యవసాయ కూలీల ద్వారా సేద్యం చేసేవారు. దీన్ని పట్టాదారు విధానం అనే వారు.
- ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ రైతులు సేద్యం ద్వారా ఉమ్మడిగా లేదా వాటాదారులుగానీ ఉత్పత్తి చేసిన దాంట్లో సమాన భాగస్వామ్యం కలిసి ఉన్న విధానమే ‘పాథ్ పట్టాదారీ’.

పాన్‌మక్తా:
ప్రభుత్వ భూములను కౌలుకు తీసుకొని స్థిరమైన శిస్తు చెల్లించే కౌలుదారీ విధానమే పాన్‌మక్తా. ఇందులో పన్ను పెరుగుదల ఉండేది కాదు.

ఇజారా పద్ధతి:
వ్యవసాయ క్షేత్రాలు బ్రిటిష్ ప్రాంత పరిపాలనలోకి వెళ్లకుండా, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో గ్రామాలను పునర్జీవనం చేయడానికి, బీడు భూములను సాగులోకి తీసుకురావడానికి ఉద్దేశించిన పద్ధతే ఇజారా పద్ధతి. పరిపాలనలో అవినీతిని నిరోధించడానికి, గుత్తేదార్లు, భూస్వాముల నుంచి వ్యవసాయదారులను రక్షించడానికి సాలార్‌జంగ్ సంస్కరణల ఫలితంగా ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు.

వతన్‌దారీ పద్ధతి:
ఇది చాలా ప్రాచీన భూమిశిస్తు పద్ధతి. రాజుకు సేవ చేసినందుకు ప్రభుత్వం ఈ భూములను ఇచ్చేది. వతన్ అంటే స్థానిక లేదా సొంత ప్రాంతం అని అర్థం.

- స్థానిక రెవెన్యూ అధికారులైన పటేల్, పట్వారీ, దేశ్‌ముఖ్, దేశ్‌పాండే, సర్దేశ్‌పాండేలు, గ్రామంలోని వృత్తి పనివాళ్లకు, గ్రామ సేవకులకు నగదు రూపంలో ఇచ్చే జీతాలకు బదులుగా ఈ భూములను ఇచ్చేవారు.

సర్ఫ్-ఎ-ఖాస్:
సర్ఫ్-ఎ-ఖాస్ పదాన్ని అరబిక్ భాష నుంచి గ్రహించారు. సర్ఫ్-ఎ- ఖాస్ అంటే వ్యక్తిగత వ్యయం అని అర్థం.

- నిజాం రాజు సొంత ఖర్చుల నిమిత్తం కేటాయించిన భూమే సర్ఫ్-ఎ-ఖాస్ (సర్ఫేఖాస్). వీటి విస్తీర్ణం 10,000 చదరపు మైళ్లు.
- 1948లో హైదరాబాద్ సంస్థానం, భారత యూనియన్‌లో విలీనం అయ్యేంత వరకు సర్ఫేఖాస్ భూముల ఆదాయం, వనరులను రాజ కుటుంబానికి కేటాయించారు.
- రెండో నిజాం కాలంలో దార్-ఉల్-సిఫ్రాఅనేది సర్ఫేఖాస్ భూముల కేంద్ర పరిపాలన విభాగం.
- నిజాంకు వ్యక్తిగత సైన్యం ఉండేది. దాన్ని సర్ఫేఖాస్ సైన్యం అని పిలిచేవారు.
- సర్ఫేఖాస్ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో కలిపేవారు కాదు. ఈ భూముల్లో వసూలైన పన్నులను జిల్లా సర్ఫేఖాస్ ఖాతా నుంచి పర్యవేక్షకుడి ఖాతాలో చేరుతుంది. వీటిని ప్రభుత్వ ఆజ్ఞ ద్వారా సర్ఫేఖాస్ అధికారి పర్యవేక్షించేవాడు. ఖాతా ధనం మొత్తం సర్ఫేఖాస్ కార్యదర్శి ద్వారా సర్ఫేఖాస్ అధికారికి చేరుతుంది.
- సర్ఫేఖాస్ భూములను సర్దార్-ఉల్-మహమ్ అనే అధికారి పర్యవేక్షించేవాడు. ఇతడు ప్రత్యక్షంగా నిజాం ఆధీనంలో పనిచేసేవాడు.
- సర్ఫేఖాస్ భూములను ముఫ్‌వాజా(అప్ప గించిన భూములు), జేర్‌నిగరాని(పర్యవే క్షించే తాలూకాలు)గా విభజించారు.

జాగీర్దారీ పద్ధతి:
నిజాం నవాబుకు, ప్రభుత్వానికి సేవచేసిన వారికి ఇచ్చిన భూములను జాగీర్లు అనేవారు. జాగీరు పొందిన వ్యక్తి ఆ ప్రాంతం మీద పూర్తి హక్కులు పొందుతాడు. అలా పూర్తి హక్కులు పొందినవారినే జాగీర్దార్లు.

- ఈ జాగీర్దారీ విధానాన్ని కాకతీయుల కాలంలోని నాయంకర విధానం, విజయనగర కాలంలో అమర నాయక విధానం, మొగలుల కాలంలో మున్సబ్‌దారీ విధా నాలతో పోల్చవచ్చు.
- జాగీర్దారీ విధానాన్ని మధ్యాసియా ప్రాంతం నుంచి ఢిల్లీ సుల్తాన్లు తీసుకువచ్చి భారతదేశంలో ప్రవేశపెట్టారు.
- జాగీర్దార్ అనే పదం రెండు పర్షియన్ పదాల కలయిక. జాగీరు అంటే భూమి, దార్ అంటే అధికారి. భూమి మీద హక్కులు ఉన్న అధికారి అని జాగీర్దార్ అర్థం.
- నిజాం రాజు మొత్తం భూభాగంలో 40 శాతం జాగీర్దార్లకు ఇచ్చారు.
- జాగీర్దారు తన జాగీరులో పన్నులు వసూలు చేసుకొని శాంతి భద్రతలు కాపాడుతూ, సైన్యాన్ని నిర్వహించేవారు. రాజుకు అవసరం ఉన్నప్పుడు సైన్యాన్ని పంపేవారు.

జాగీరు రకాలు

పాయిగా జాగీర్:
పాయిగా జాగీరు భూములకు మరో పేరు జాగిరత్-ఇ-నిగదిస్తు జామతి. ఇది ఒక సైనిక జాగీరు. పాయిగా జాగీరును నవాబ్ నిజాం అలీ ఖాన్ బహదూర్ నుంచి అబ్దుల్ ఖాహిర్ ఖాన్, నవాబ్ షంఘల్ ఉమ్రా, అమీర్-ఇ-కబీర్ గుర్రాల నిర్వహణ కోసం భూములను పొందారు. తర్వాత కాలంలో ఈ భూములను పాయిగా జాగీరుగా మార్చారు.

- పాయిగా అంటే స్థిరత్వం. ఈ జాగీరు మొత్తం విస్తీర్ణం 2000 చ.మైళ్లు. ఇందులో సుమారు 1000 గ్రామాలు ఉన్నాయి.

ఆల్‌తమ్‌గా జాగీర్:
ఆల్‌తమ్‌గా తుర్కీ భాషకు చెందిన పదం. ఆల్‌తమ్‌గా అంటే రాజు చిహ్నానికి ఉన్న రెండు గుర్తులు. ఇది భూమిశిస్తు లేని జాగీరు. ఈ జాగీరును రాజు తన ముద్ర ద్వారా కేటాయిస్తారు. ఈ జాగీరు శాశ్వతమైన వంశపారపర్యంగా పొందే హక్కు. దీన్ని విక్రయించే హక్కు లేదు. ఒకవేళ ఈ భూమిని ఎవరికైనా బహుమతిగా ఇవ్వాలంటే ముందుగా రాజు అనుమతి తీసుకోవాలి.

జాట్ జాగీర్‌లు:
నిజాం కాలంలో అతిపెద్ద భూ విస్తీర్ణం ఉన్న జాగీరు. జీవితాంతం నిజాం కోసం సేవ చేసే వారికి ఇచ్చే భూములే జాట్ జాగీరులు.

- ఈ జాగీరు పొందినవారు తమ జీవితాంతం ఆ భూమిని అనుభవించవచ్చు.
- ఈ జాగీరుకు మరో పేరు ఖాన్ కా జాగీరు. ఈ జాగీర్దారుకు తమకు వచ్చే ఆదాయం పై న్యాయపరమైన హక్కు ఉండేది.
- వీరికి ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, భూమి కొలతల శాఖ మొదలైన వాటిపై పొందిన భూమిపై అన్నిరకాల పన్నుల నుంచి మినహాయింపులు ఉండేవి. వీరు సమాజంలో అత్యంత గౌరవప్రదమైన హోదాను కలిగి ఉండేవారు.

ఉమ్రా-ఇ-అజమ్ జాగీరు:
వీరు కూడా నిజాం రాజు సేవకులే. పాయిగా జాగీరు తర్వాత స్థాయికి చెందినవారు. ఈ జాగీర్లను ఇలాఖాలు అని కూడా పిలిచేవారు. నిజాం రాజ్యంలో మొత్తం ఇలాఖాలు తొమ్మిది. ఇందులో ప్రధానమైనవి నాలుగు.

- ఈ నాలుగు ఇలాఖాలు అత్యంత పలుకుబడి ఉన్న అధికారుల ఆధీనంలో ఉండేవి. ఇవి నవాబ్ సాలార్‌జంగ్, మహారాజా శ్రీ కిషన్ ప్రసాద్, నవాబ్ ఖాని ఖానన్, నవాబ్ ఫఖుర్-ఉల్-ముల్క్ అనే ప్రధాన మంత్రులకు చెందినవి.
- ఈ ఇలాఖాల్లో మొత్తం 769 గ్రామాలు ఉండేవి. ఈ గ్రామాలను నాలుగు సంస్థానాలుగా విభజించారు.
- ఈ నాలుగు సంస్థానాల్లో సాలార్‌జంగ్‌కు చెందిన ఇలాఖా పెద్దది. ఇందులో 1126 చదరపు మైళ్ల విస్తీర్ణంతో 359 గ్రామాలుండేవి. ఇలాఖా నుంచి ఏడాదికి 20 లక్షల సిక్కాల ఆదాయం లభించేది.
- ఈ నాలుగు ఇలాఖాలు విడివిడిగా రెవెన్యూ, చట్ట నిర్వాహణ చేసేవి.

మశ్రుతి జాగీర్లు:
రాజ్యంలో ప్రజల కోసం, సైనిక వ్యవస్థ కోసం, మతం కోసం పనిచేసిన వ్యక్తులకు ఇచ్చే జాగీర్లు. ఇది షరతులతో కూడిన జాగీరు.

జాగీరు భూముల్లో రెవెన్యూ పరిపాలన

అన్ని జాగీరుల భూముల విస్తీర్ణం, ఆదాయం ఒకే విధంగా ఉండేది కాదు. ఈ జాగీరు ప్రాంతాల్లో వివిధ రకాలైన పరిపాలన ఉంటుంది. కాబట్టి కౌలుదార్ల నుంచి జాగీర్దార్లు ఎక్కువ కౌలు వసూలు చేసేవారు. నిజాం కూడా పెద్ద జాగీరుల ఆగడాలను నిలువరించలేకపోయాడు. కొన్ని సందర్భాల్లో నిజాం దివానీ హక్కులను కూడా జాగీర్దార్లు ధిక్కరించారు. తొంభై శాతం జాగీర్దార్లు నిజాం రాజు ప్రవేశపెట్టిన రెవెన్యూ విధానం కాకుండా తమ స్వతంత్ర శిస్తు విధానాన్ని అమలు చేశారు.

ఇనాం భూములు:
ఇనాం అనేది బహుమతిగా ఇచ్చిన భూమి లేదా భూమిశిస్తు. పాలకులు పొందిన సేవలు లేదా భవిష్యత్తులో పొందే సేవలకు గాను సేవకులకు ఇనాం భూములు ఇచ్చారు.

అగ్రహారాలు:
అగ్రహారాలు నిజాం కాలంలో ప్రధాన హిందూ విద్యా కేంద్రాలుగా ఉండేవి. విద్య బోధించడానికి బ్రాహ్మణులకు అగ్రహార గ్రామాలను శిస్తులేకుండా ఇచ్చేవారు. ఈ అగ్రహార భూములు వంశపారంపర్యంగా వారసులకు లభించేవి. ఈ విద్యాకేంద్రాలపై ఎటువంటి అజమాయిషీ ఉండేది కాదు.

వెట్టి:
వెట్టి అంటే బలవంతంగా లేదా తప్పనిసరిగా దేశ్‌ముఖ్‌లకు, దొరలకు తక్కువ వేతనాలకు లేదా అసలు వేతనం లేకుండా పని చేయడం.

బాగేలా(వెట్టి చాకిరి) పద్ధతి:
నిజాం కాలంలో సమాజంలో భూమి లేని నిమ్న వర్గాలకు చెందినవారు బాగేలా పద్ధతిలో పనిచేసేవారు. తీసుకున్న అప్పు తీరే వరకు కుటుంబంలో ఒక వ్యక్తి దేశ్‌ముఖ్ లేదా దేశ్‌పాండే ఇంట్లో పని చేసేవారు. తనఖా ఉన్న బాగేలా జీతం చాలా తక్కువగా ఉండేది. బాగేలా చనిపోతే ఆ అప్పు తన కుమారుడికి వారసత్వంగా వెళ్లేది.

- 1992లో చిలుకూరులో జరిగిన నిజాం ఆంధ్ర మహాసభ సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం అవగాహన వారాలను నిర్వహించింది.
- 1944 భువనగిరి, 1945 మణికొండ నిజాం ఆంధ్ర మహాసభల్లో ‘వెట్టిచాకిరిని రద్దు చేయాలి’ అని తీర్మానం చేశారు.

జనరల్ నాలెడ్జ్ గ్రూప్స్

బ్రిటిష్ పాలనా కాలంలో ప్రధాన చట్టాలు

చట్టం	గవర్నర్ జనరల్	సం॥	అంశం
చార్టర్ చట్టం	లార్డ్ మింటో	1813	దేశంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రచారం చేసుకోవటానికి అనుమతి ఇచ్చారు. అలాగే దేశంలో ఈస్టిండియా కంపెనీ ఏకస్వామ్యాన్ని రద్దు చేశారు. అన్ని బ్రిటిష్ కంపెనీలు వ్యాపారం చేసుకోవటానికి అనుమతి ఇచ్చారు. విద్యారంగానికి లక్ష రూపాయలు కేటాయించారు.
సతీసహగమన నిషేధ చట్టం	లార్డ్ విలియం బెంటిక్	1829	రాజారామ్మోహన్‌రాయ్ కృషి మేరకు సతీసహగమన దురాచారాన్ని రద్దు చేశారు.

టెస్ట్ ట్యూబ్ బేబీ అంటే?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ

బయోటెక్నాలజీ

బయోటెక్నాలజీలో సస్య ప్రజననంతోపాటు కణజాల వర్ధనం, జెనెటిక్ ఇంజినీరింగ్, క్లోనింగ్, ఏకకణ ప్రోటీన్స్ లాంటివి అనేక అంశాల్లో వివిధ రీతుల్లో ఉపయోగపడుతున్నాయి.

జెనెటిక్ ఇంజినీరింగ్: దీంట్లో భాగంగా జన్యు పదార్థమైన డీఎన్ఏను ఉపయోగించి ఆధునిక విధానాల ద్వారా మొక్కల్లో, జంతువుల్లో శ్రేష్ఠమైన లక్షణాలను నిక్షిప్తం చేయడం, నూతన వంగడాలు, జంతు క్లోన్స్, వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేయడం, కలుషిత నీటిని, పరిసరాలను శుభ్రపరచడం మొదలైన అంశాలుంటాయి.

జెనెటిక్ ఇంజినీరింగ్ విధానంలో నాలుగు దశలుంటాయి.

1. వాంఛనీయ జన్యువును వేరు చేయడం.
2. జన్యువును వాహక డీఎన్ఏలోకి ప్రవేశపెట్టడం.
3. పునఃసంయోజక డీఎన్ఏ వాహకాన్ని అతిథేయి కణంలోకి బదిలీ చేయడం.
4. వాంఛనీయ జన్యువును కలిగిన అతిథేయి కణాలను వరణం ద్వారా ఎన్నుకోవడం.

వాంఛనీయమైన జన్యువును వేరు చేయడంలో డీఎన్ఏను ఖండితాలుగా చేయడానికి ఉపయోగించే ఎంజైమ్‌లను ‘రిస్ట్రిక్టెడ్ ఎంజైమ్స్’ అంటారు. వీటినే ‘అణు కత్తెరలు’ అని కూడా అంటారు. వీటిలో ఎండో న్యూక్లియేజ్ ఎంజైమ్‌లు ఉంటాయి. ఖండితాలైన డీఎన్ఏ ముక్కలను ఎలక్ట్రో ఫోరెసిస్, సదరన్ బ్లాటింగ్ పరీక్ష ద్వారా గుర్తించి ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియను ఇ.ఎం. సదరన్ కనుగొన్నాడు.

ఈ ప్రక్రియ అనంతరం వాహకంలో క్లోనింగ్ చేస్తారు. అంటే వేరు చేసిన డీఎన్ఏ ఖండితాల నకళ్లను తయారు చేస్తారు. వాహకంగా ఇ-కోలీ అనే బ్యాక్టీరియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ప్లాస్మిడ్, కాస్మిడ్, బ్యాక్టీరియో ఫేజెస్ లాంటివాటిని కూడా వాహకాలుగా వినియోగిస్తున్నారు. వాహకంలో ఏర్పడిన డీఎన్ఏను r-డీఎన్ఏ లేదా కైమరిక్ డీఎన్ఏ అంటారు. P^{BR}–322 అనేది కృత్రిమ వాహకం.

r-డీఎన్ఏను బదిలీ చేసిన కణాలను మార్కర్ జన్యువుల ద్వారా గుర్తిస్తారు. ఎంపిక విధానంలో ముఖ్యంగా కాలనీ హైబ్రిడైజేషన్ పద్ధతిని ఉపయోగిస్తారు. కొన్నిసార్లు C-డీఎన్ఏను ఉపయోగించి కూడా అతిథి కణాలను ఎంపిక చేస్తారు. C-డీఎన్ఏను ఉపయోగించి డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ ద్వారా నేర నిర్ధారణ జరుపుతారు. ఇది వివిధ వ్యాధులను,ఆహార కాలుష్యకాలను గుర్తించడానికి కూడా ఉపయోగపడుతుంది. మొక్కల్లో T_i ప్లాస్మిడ్‌ను కలిగిన ఆగ్రో బ్యాక్టీరియం టూమిఫేసియన్లను జన్యువుల బదిలీలో ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

» క్లోనింగ్ ద్వారా మానవ అవయవాలను కూడా అభివృద్ధి చేయవచ్చు. అయితే శరీర భాగాలను తయారు చేయడం ద్వారా సాంఘిక, సామాజిక పరమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

» జంతువుల్లో జీవ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సూపర్ ఒవ్యులేషన్ విధానం ద్వారా ఆవుల్లో, గేదెల్లో కృత్రిమ గర్భధారణ చేస్తున్నారు.

» జన్యు చికిత్స (Gene Therapy) ని అనువంశిక వ్యాధులను నయం చేయడంలో ఉపయోగిస్తారు.

» నేర నిర్ధారణ, రక్త సంబంధీకుల నిర్ధారణలో పాలిమరేజ్ చైన్ రియాక్షన్ (PCR) అనే ఆధునిక పరీక్ష ఎక్కువగా తోడ్పడుతోంది.

వ్యవసాయం - బయోటెక్నాలజీ

నార్మన్ ఇ. బోర్లాగ్ 1960 ప్రాంతంలో అధిక దిగుబడినిచ్చే రకాలను కనుగొని హరిత విప్లవానికి కారకులయ్యారు. ఈయనను ‘హరిత విప్లవ పితామహుడు’ అంటారు. ఇండియాలో ఎం.ఎస్. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పేర్కొంటారు. మెరుగైన వంగడాలను వాడటం, రసాయన ఎరువులు, పెస్టిసైడ్స్, సేద్యపు నీటి పరిజ్ఞానం, భూ సంస్కరణలు, శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించడం తదితరాలు హరిత విప్లవంలో భాగంగా ఉంటాయి.

జన్యు మార్పిడి విధానం ద్వారా జన్యు పరివర్తిత మొక్కలను (GM–Plants) రూపొందిస్తున్నారు.

ఉదా: బీటీ కాటన్, గోల్డెన్ రైస్.

బీటీ-పత్తిలో చీడల నిరోధకతను అభివృద్ధి పరిచారు. దీన్ని మొదట మోనిశాంటో అనే అమెరికా విత్తన సంస్థ రూపొందించింది. ప్రస్తుతం దీన్ని ఇండియాలో మహికో విత్తన సంస్థ రూపొందిస్తోంది.

బాసిల్లస్ థురెంజియన్సిస్ అనే బ్యాక్టీరియా లెపిడాప్టిరాన్స్, కోలియోప్టిరాన్స్, డిప్టిరాన్స్ లాంటి వాటి నుంచి రక్షించడానికి తోడ్పడుతుంది.

గోల్డెన్‌రైస్‌లో విటమిన్-ఎ ఉత్పత్తి జరిగే విధంగా రూపొందించారు.

గతంలో జంతువులను చంపి వాటి క్లోమం నుంచి ఇన్సులిన్‌ను నిష్కర్షణ చేసేవారు. 1983లో అమెరికాకు చెందిన ELiLilly అనే కంపెనీ ఇ-కోలీ బ్యాక్టీరియాను ఉపయోగించి హ్యూమ్యులిన్ అనే ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసి మార్కెట్‌లోకి విడుదల చేసింది.

జన్యుపరివర్తిత మొక్కల ఉపయోగాలు

- బొప్పాయిలో రింగ్ స్పాట్ వైరస్ నిరోధకతను సాధించగలిగాం.
- టమాటో పంటలో సూడోమోనాస్ అనే వ్యాధికారక బ్యాక్టీరియాకు నిరోధకతను రూపొందించారు.
- ఫలాలు ఆలస్యంగా పక్వతకు వచ్చే విధానాన్ని సృష్టించి రవాణాకు అనుకూలపరిచారు.
- బంగాళాదుంపలో పైటాప్తోరా అనే శిలీంధ్ర నిరోధకతను అభివృద్ధి పరిచారు.
- బాస్మతి వరి రకంలో జీవ, నిర్జీవ ప్రతి బలాలను తట్టుకునే నిరోధకతను రూపొందించారు.
- మొక్కలను జీవ పరిశ్రమలు (బయోరియాక్టర్)గా ఉపయోగించి వాణిజ్య ఉత్పత్తులు, ఔషధాలు, రసాయనాలను భారీ ఎత్తున తయారు చేస్తున్నారు. దీన్నే ‘అణు సేద్యం’ అంటారు.

జీవభద్రత, నైతిక సమస్యలు

జెనెటిక్ ఇంజినీరింగ్ విధానంలో అనేక లాభాలున్నప్పటికీ ప్రజల్లో కొంత అభద్రతా భావం ఉంది. దీనికి ప్రధాన కారణాలు..

1) మానవులు, జంతువుల్లో విష పదార్థాలు బదిలీ చెంది ఇతర కొత్త సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది.
2) కూరగాయల సహజత్వంలో మార్పు వచ్చే ఆస్కారం ఉంది.
3) జీవ వైవిధ్యానికి హాని ఏర్పడే ప్రమాదం ఉంది.
4) అసహజ కలుపు మొక్కలు వృద్ధి చెందే పరిస్థితులు కూడా ఎదురవుతున్నాయి.

పైన పేర్కొన్నవాటితో పాటు బయోపైరసీ జరిగే ప్రమాదం కూడా ఉంది. రూపొందించిన వారి అనుమతికి సంబంధించిన అధికారిక పత్రం, నష్ట పరిహారం లేకుండా జీవ వనరులను ఉపయోగించడాన్ని బయోపైరసీ అంటారు.

క్లోనింగ్

ఈ విధానంలో స్టెమ్ (మూల) కణాలను ఉపయోగించి కృత్రిమంగా జంతువులను రూపొందిస్తారు. స్టెమ్‌సెల్స్‌కు ఉండే సామర్థ్యాన్ని ‘ప్లూరో పొటెన్సీ’ అంటారు. మొట్టమొదటగా ఈ ప్రక్రియలో ‘డాలి’ అనే గొర్రె పిల్లను సృష్టించారు. స్కాట్లాండ్ శాస్త్రవేత్త ఇయాన్ విల్మట్ దీన్ని రోసాలిన్ అనే పరిశోధనా సంస్థలో రూపొందించారు.

క్లోనింగ్ ఉపయోగాలు: జంతువుల్లో అవసరమైన లక్షణాలను అభివృద్ధి చేయవచ్చు.

ఉదా: తల్లిపాలలో ఉండే ప్రోటీన్లను ఆవుపాలలో ప్రవేశ పెట్టవచ్చు. అంతరించిపోయే ప్రమాదమున్న జంతుజాలాన్ని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయవచ్చు.

క్లోనింగ్ విధానంలో కనుగొన్న కొన్ని క్లోన్స్	
డాలి	– గొర్రె పిల్ల (మొదటి క్లోన్)
ప్రొమేటి	– గుర్రం పిల్ల
టెట్రా	– రీసస్ కోతి
హుంబావో	– లేగ దూడ
పంపా	– ఆవు దూడ
ప్రిన్స్	– పంది పిల్ల
మటిల్డా	– గొర్రె
డ్యూయా	– మగజింక
విటి–20	– కుందేలు
స్పాటి	– మచ్చల జింక
జియోజియో	– ఎలుక

మాదిరి ప్రశ్నలు

1. జన్యు పదార్థంగా దేన్ని పరిగణిస్తారు?
   1) C–DNA 2) r–DNA
   3) B–DNA 4) Z–DNA
2. జెనెటిక్ ఇంజినీరింగ్ విధానం ద్వారా ఉత్పత్తి చేసే మొక్కలను ఏమంటారు?
   1) జెనెటికల్ మొక్కలు
   2) అనువంశిక మొక్కలు
   3) జన్యు పరివర్తిత మొక్కలు
   4) ఉత్పరివర్తిత మొక్కలు
3. డీఎన్ఏను ఖండితాలుగా చేసేది?
   1) ఎండో న్యూక్లియేజ్ 2) లిగేజ్
   3) ఐసోమరేజ్ 4) ఏదీకాదు
4. బీటీ - కాటన్‌ను మొదట ఉత్పత్తి చేసిన విత్తన సంస్థ?
   1) పోయినీర్ 2) మోన్‌శాంటో
   3) ప్రీమియర్ 4) పైవన్నీ
5. గోల్డెన్‌రైస్‌లో ఏ అంశాన్ని ప్రవేశ పెట్టారు?
   1) హార్మోన్ 2) బయోపెస్టిసైడ్స్
   3) విటమిన్స్ 4) పిండి పదార్థం
6. డీఎన్ఏ టెక్నాలజీలో విరివిగా ఉపయోగిస్తున్న బ్యాక్టీరియా?
   1) స్ట్రెప్టోకోకస్ 2) బాసిల్లస్
   3) ఇ-కోలీ 4) స్పైరిల్లం
7. మొదటగా రూపొందించిన క్లోన్?
   1) స్పాటి 2) డాలి
   3) ప్రొమేటి 4) స్వప్ని
8. మొదటగా రూపొందించిన టెస్ట్ ట్యూబ్ బేబీ?
   1) బేబీ హర్ష
   2) లూయిస్ జాయ్ బ్రౌన్
   3) డాలి 4) ఏదీకాదు
9. పెన్సిలిన్‌ను ఏ సంవత్సరంలో కను గొన్నారు?
   1) 1920 2) 1928
   3) 1935 4) 1919
10. భారతదేశంలో సాగు చేస్తున్న పుట్టగొడుగు రకం?
    1) అగారికస్ వైరోసా
    2) అమానిటా జాతులు
    3) అగారికస్ బైస్పోరస్
    4) పైవన్నీ
11. మష్రూమ్ అంటే అర్థం ఏమిటి?
    1) పుష్పం 2) స్పాంజీ
    3) గొడుగు 4) బూడిద
12. స్పైరులినా అనేది?
    1) ఏక కణ ప్రోటీన్‌గా ఉపయోగపడే శైవలం
    2) ఏకకణ ప్రోటీన్‌గా ఉపయోగపడే శిలీంధ్రం
    3) ఏకకణ ప్రోటీన్‌గా ఉపయోగపడే బ్యాక్టీరియా
    4) ఏదీకాదు
13. క్లోనింగ్‌లో ఉపయోగించే కణాలు?
    1) టొటి పోటెంట్ కణాలు
    2) ప్రోకేరియోటిక్ కణాలు
    3) మూలకణాలు (స్టెమ్ సెల్స్)
    4) పైవన్నీ
14. జెనెటిక్ ఇంజినీరింగ్ విధానం ద్వారా ఉత్పత్తి చేసిన ఇన్సులిన్?
    1) హ్యూమ్యులిన్ 2) హైరుడిన్
    3) రెన్నెట్ 4) ఏదీకాదు
15. టానరింగ్ (తోళ్ల శుద్ధి) విధానంలో ఉపయోగపడే బ్యాక్టీరియా?
    1) క్లాస్ట్రీడియం 2) అజటో బాక్టర్
    3) రైజోబియం 4) పైవన్నీ
16. ఫింగర్ ప్రింటింగ్ విధానంలో నేరస్థులను నిర్ధారణ చేసేందుకు ఉపయోగపడేది?
    1) r–DNA 2) C–DNA
    3) B–DNA 4) Z–DNA
17. లైంగిక నిర్ధారణలో ఉపయోగపడే క్రోమోజోములు?
    1) xx 2) xy 3) yy 4) 1, 2
18. ఆగ్రో బ్యాక్టీరియం టూమిఫేసియన్స్ అనేది?
    1) వైరస్ 2) బ్యాక్టీరియా
    3) విత్తన సంస్థ 4) ఏదీకాదు
19. టెస్ట్ ట్యూబ్ బేబీ అంటే?
    1) శిశువు పరీక్ష నాళికలో వృద్ధి చెందుతుంది
    2) ఫలదీకరణ పరీక్ష నాళికలో జరిగి శిశువు గర్భాశయంలో ఎదుగుతుంది
    3) ఫలధీకరణ ఫాలోపియన్ నాళంలో జరిగి శిశువు పరీక్ష నాళికలో ఎదుగుతుంది
    4) ఫలధీకరణ, శిశువు ఎదుగుదల పరీక్ష నాళికలో జరుగుతుంది
20. గోబర్ గ్యాస్ దేని నుంచి లభిస్తుంది?
    1) ఆగ్రో బ్యాక్టీరియం టూమిఫేసియన్స్
    2) బాసిల్లస్ థురెంజియన్సిస్
    3) మిథనో కోకస్
    4) పైవన్నీ

సమాధానాలు

1) 3; 2) 3; 3) 1; 4) 2; 5) 3; 6) 3; 7) 2; 8) 2; 9) 2; 10) 3; 11) 2; 12) 1; 13) 3; 14) 1; 15) 1; 16) 2; 17) 4; 18) 2; 19) 2; 20) 3.

వాతావరణంలో అత్యధికంగా ఉండే జడవాయువు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

జాగ్రఫీ

శీతోష్ణస్థితి-వాతావరణ పొరలు-సూర్యపుటం

వాతావరణ సంఘటనం

భూమిని ఆవరించి సుమారు 1600 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉన్న గాలిపొరను 'వాతావరణం' అంటారు. వాతావరణ పొరలకు భూగురుత్వాకర్షణ శక్తి ఉండటం వల్ల అవి భూమిని ఆవరించి ఉంటాయి. భూమి ఆకర్షణ వల్ల వాతావరణం భూ ఉపరితలం వద్ద దట్టంగా, ఎత్తుకు వెళ్లే కొద్దీ పలుచగా ఉంటుంది. వాతావరణాన్ని అట్మాస్ఫియర్ అంటారు. అట్మాస్ అంటే ఆవిరి.

వాతావరణ స్థితి: ఒకరోజు లేదా కొన్ని గంటల్లో వాతావరణ అంశాల పరిస్థితిని తెలియజేస్తుంది. ఇది ప్రాంతాలను బట్టి మారుతుంది. తాత్కాలికమైంది, అస్థిరమైంది.

శీతోష్ణస్థితి: ఏదైనా ఒక ప్రాంతానికి సంబంధించి కొన్ని ఏళ్ల సగటు ఉష్ణోగ్రత, వాయుపీడనం, పవనాలు, వర్షపాతం తదితర భౌతికాంశాల పరిస్థితులను తెలుపుతుంది. ఇది వందల ఏళ్ల వాతావరణ పరిస్థితుల సంగ్రహం.

వాయువులు

జీవకోటి మనుగడకు ముఖ్యమైన వాయువు ఆక్సిజన్. మొత్తం వాతావరణంలో నీటిఆవిరి సుమారు 0.4 శాతం ఉంటుంది. దీనిలో అధిక భాగం భూమికి దగ్గరగా ఉంటుంది.

నైట్రోజన్	78.08 శాతం
ఆక్సిజన్	20.94 శాతం
ఆర్గాన్	0.93 శాతం
కార్బన్ డై ఆక్సైడ్	0.03 శాతం
ఇతర వాయువులు	0.02 శాతం
మొత్తం	100.00 శాతం

వాతావరణం - పొరలు

వివిధ పదార్థాల ఆధారంగా వాతావరణాన్ని రెండు ప్రధాన పొరలుగా విభజించారు. అవి..
1) సమరూప ఆవరణం (Homo sphere)
2) బహురూప ఆవరణం (Hetero sphere)

సమరూప ఆవరణం: ఈ ఆవరణం 90 కి.మీ. ఎత్తు వరకు వ్యాపించి ఉంటుంది. దీనిలో మూడు పొరలుంటాయి. అవి.. ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, మెసో ఆవరణం. సమరూప ఆవరణం అంతటా నైట్రోజన్, ఆక్సిజన్, ఆర్గాన్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువుల నిష్పత్తి ఒకే రకంగా ఉంటుంది.

బహురూప ఆవరణం: 90 కి.మీ. కంటే పైన ఉన్న వాతావరణ పొరను బహురూప ఆవరణం అంటారు. దీనిలో వాయువుల నిష్పత్తి వేర్వేరుగా ఉంటుంది. కాబట్టి దీనికి ఆ పేరు వచ్చింది. దీనిలో థర్మో ఆవరణం, ఎక్సో ఆవరణం అనే రెండు పొరలు ఉన్నాయి.

ట్రోపో ఆవరణం: ఇది వాతావరణంలో అన్నిటికంటే కింద ఉన్న పొర. ధ్రువాల వద్ద 8 కిలోమీటర్ల ఎత్తు వరకు, భూమధ్యరేఖ వద్ద 18 కి.మీ. ఎత్తు వరకు ఇది విస్తరించి ఉంటుంది. ఈ పొర సగటు ఎత్తు 13 కిలోమీటర్లు.
భూమధ్యరేఖ వద్ద బలమైన సంవహన ప్రవాహాల వల్ల వేడిమి చాలా ఎత్తు వరకు వెళుతుంది. కాబట్టి ఇక్కడ ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఉంటుంది. వాతావరణంలోని ధూళికణాలు, తేమ అంతా ఈ పొరలోనే ఉంటాయి. శీతోష్ణస్థితులు, వర్షపాతం లాంటి వాతావరణ అంశాలన్నీ ఈ ఆవరణంలోనే సంభవిస్తాయి. ఈ పొరలో పైకి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీన్ని 'సాధారణ క్షీణతా క్రమం' అంటారు. నీటి బిందువులు ఘనీభవించటం, బాష్పీభవనం కావటం, ద్రవీభవనం, వర్షపాతం, తుపానులు వంటివన్నీ ఈ పొరలోనే జరుగుతాయి.

స్ట్రాటో ఆవరణం: ఈ పొర 50 కి.మీ. ఎత్తు వరకు ఉంటుంది. ఇందులో మబ్బులు ఉండవు, కాబట్టి వర్షపాతం, తుపానులు వంటివి ఉండవు. దీంతో జెట్ విమానాలు ఎగరడానికి ఈ పొర చాలా అనువుగా ఉంటుంది. స్ట్రాటో ఆవరణంలో ఓజోన్ పొర ఉంటుంది. ఎత్తుకు వెళ్లే కొద్దీ ఈ ఆవరణంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.

మెసో ఆవరణం: ఇది 80 కి.మీ. ఎత్తు వరకు ఉంటుంది. ఉల్కలు ఈ పొరలోకి ప్రవేశించగానే కాలిపోతాయి. ఎత్తు పెరిగే కొద్దీ ఈ ఆవరణంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.

థర్మో ఆవరణం: ఇది 400 కి.మీ. వరకు ఉంటుంది. థర్మో ఆవరణంలో ఎత్తుకు వెళుతున్న కొద్దీ ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతాయి. ఈ పొరలో అయాన్లు అనే కణాలు ఉంటాయి. వీటికి విద్యుదావేశం ఉంటుంది. ఈ అయాన్ల వల్ల భూమి నుంచి ప్రసారితమయ్యే రేడియో తరంగాలు తిరిగి భూమికి పరావర్తనం చెందుతాయి. ఈ పొరని 'ఐనో ఆవరణం' అని కూడా అంటారు.

ఎక్సో ఆవరణం
ఇది వాతావరణంలో అన్నింటికంటే చివరి పై పొర.

సౌరశక్తి - సూర్యపుటం

సూర్యుడి నుంచి నిరంతరం విడుదలయ్యే శక్తిని సౌర వికిరణం అంటారు. సూర్యుడిలో నిరంతరం ఉష్ణం జనించే ప్రక్రియే అణు సంఘటనం. సూర్యుడి వ్యాసం, భూమి వ్యాసం కంటే 109 రెట్లు ఎక్కువ ఉంటుంది. భూమి గురుత్వాకర్షణ శక్తి కంటే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి 28 రెట్లు అధికం. సూర్యుడు భూమి కంటే 1.3 మిలియన్ రెట్లు పెద్దగా ఉంటాడు. సూర్యుడు విడుదల చేస్తున్న శక్తిలో భూమి గ్రహించే శక్తి (2 వేల మిలియన్లు) 2 వేల మిలియన్లలో ఒక వంతు.

సూర్యపుటం: భూమి వైపు నిరంతరం ప్రసరించే సూర్యుడి శక్తిని సూర్యపుటం అంటారు. సగటున భూమి ఒక చ.సెం.మీ. ఉపరితల విస్తీర్ణంలో నిమిషానికి 2 కేలరీల శక్తికి సమానమైన సూర్యపుటాన్ని గ్రహిస్తుంది. దీన్నే సౌర స్థిరాంకం అంటారు. భూమి గ్రహిస్తున్న శక్తిలో పరావర్తనం అవుతున్న శక్తి శాతాన్ని ఆల్బిడో అంటారు. భూమి ఆల్బిడో 35 యూనిట్లు.

సూర్యపుటం ప్రభావితం %చేసే అంశాలు

సూర్యకిరణాలు భూమి మీద పడే కోణం:
సూర్య కిరణాల వాలు తక్కువగా ఉంటే సూర్యపుటం తీవ్రత ఎక్కువగా, వాలు ఎక్కువగా ఉంటే తీవ్రత తక్కువగా ఉంటుంది.

ఉదా: సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో కంటే మిట్ట మధ్యాహ్నం వేళ సూర్యపుటం ఎక్కువ.
ఉదా: సూర్యకిరణాలు లంబంగా ప్రసరించే ఉష్ణ మండల ప్రాంతాలు, సూర్యకిరణాలు ఏటవాలుగా ప్రసరించే ధ్రువ ప్రాంతాల కంటే ఎక్కువ సూర్యపుటాన్ని గ్రహిస్తాయి.

పగటి ప్రమాణం
పగటి ప్రమాణం ఎక్కువగా ఉండే వేసవి కాలాలు పగటి ప్రమాణం తక్కువగా ఉండే శీతాకాలాల కంటే అధిక సూర్య పుటాన్ని గ్రహిస్తాయి.
భూమధ్యరేఖ నుంచి దూరంగా వెళ్లే కొద్దీ వేసవి కాలం పగటి ప్రమాణం పెరుగుతుంది. శీతాకాలంలో రాత్రి ప్రమాణం పెరుగుతుంది.

ముఖ్యమైన పదాలు - అర్థాలు

- **సౌర వికిరణం:** సూర్యుడి నుంచి నిరంతరం విడుదయ్యే అపరిమితమైన శక్తి.
- **అణు సంఘటన:** సూర్యుడి నుంచి నిరంతరం ఉష్ణం జనించే ప్రక్రియ.
- **సూర్యపుటం:** భూమి వైపు నిరంతరం ప్రసరించే సూర్య శక్తి.
- **సౌర స్థిరాంకం:** ఒక చ.సెం.మీ. భూమి విస్తీర్ణం 1 నిమిషానికి 2 కేలరీల శక్తికి సమానమైన ఉష్ణాన్ని గ్రహించటం.
- **భూ వికిరణం:** భూమి గ్రహించిన శక్తిని దీర్ఘతరంగాలుగా విశ్వంలోకి విడుదల చేయడం.
- **ఆల్బిడో:** భూమి గ్రహిస్తున్న శక్తిలో పరావర్తనం అవుతున్న శక్తి శాతం.
- **ఉష్ణ సమతుల్యం:** సూర్యపుటం ద్వారా భూమి ఎంత వేడెక్కుతుందో, భూ వికిరణం ద్వారా అంతగానే చల్లబడటం.

మాదిరి ప్రశ్నలు

1. వాతావరణంలోని పై పొరను ఏమని పిలుస్తారు?
   1) ట్రోపో స్ఫియర్ 2) స్ట్రాటో స్ఫియర్
   3) ఐనో స్ఫియర్ 4) ఎక్సో స్ఫియర్
2. వాతావరణంలో అత్యధికంగా ఉండే జడవాయువు?
   1) నియాన్ 2) ఆర్గాన్
   3) మోనాజటాన్ 4) ఏదీకాదు
3. వాతావరణంలోని ఏ పొర నుంచి రేడియో తరంగాలు ప్రసారమవుతాయి?
   1) ఐనో ఆవరణం 2) మెసో ఆవరణం
   3) స్ట్రాటో ఆవరణం
   4) ట్రోపో ఆవరణం
4. భూమికి దగ్గరగా ఉన్న వాతావరణ పొర?
   1) ఎక్సో స్ఫియర్ 2) ఐనో స్ఫియర్
   3) ట్రోపో స్ఫియర్ 4) స్ట్రాటో స్ఫియర్
5. రాత్రివేళల్లో భూమి నుంచి సముద్రం వైపు వీచే గాలులను ఏమంటారు?
   1) సముద్ర మంద మారుతం
   2) భూమంద మారుతం
   3) చల్లని గాలి 4) రాత్రి గాలి
6. వాతావరణంలోని అత్యల్ప ఎత్తులో ఉన్న పొరను ఏమని పిలుస్తారు?
   1) స్ట్రాటో స్ఫియర్ 2) మెసో స్ఫియర్
   3) ఐనో స్ఫియర్ 4) ట్రోపో స్ఫియర్
7. వాతావరణ మార్పులు ఎక్కువగా ఎక్కడ జరుగుతాయి?
   1) స్ట్రాటో స్ఫియర్ 2) ట్రోపో స్ఫియర్
   3) ఐనో స్ఫియర్ 4) మెసో స్ఫియర్
8. భూమి మీద ఆక్సిజన్ భాగం?
   1) 27.72 శాతం 2) 46.5 శాతం
   3) 41.5 శాతం 4) 8.13 శాతం
9. ఓజోన్ ఆవరణం అని దేన్ని పిలుస్తారు?
   1) ట్రోపో 2) స్ట్రాటో
   3) మెసో 4) ఎక్సో
10. స్పేస్ స్టేషన్ ఏ ఆవరణంలో ఉంది?
   1) ట్రోపో 2) స్ట్రాటో
   3) థర్మో 4) ఎక్సో
11. వాతావరణ పొరలు వేటి మూలంగా వేడెక్కుతాయి?
   1) ఉష్ణ వికిరణం 2) భూ వికిరణం
   3) ఉష్ణ వాహకం 4) ఉష్ణ సంవహనం
12. భూమి సగటు ఆల్బిడో?
   1) 35 శాతం 2) 45 శాతం
   3) 37 శాతం 4) 38 శాతం
13. సముద్రమట్టం వద్ద సాధారణ వాతావరణ పీడనం (మిల్లీ బార్లలో)?
   1) 1083.3 2) 1019.3
   3) 870 4) 1013.2
14. అధిక ఉష్ణోగ్రతలు గ్రహించే నేలలు?
   1) ఎర్ర నేలలు 2) నల్లరేగడి నేలలు
   3) ఇసుక నేలలు 4) ఒండ్రు నేలలు

సమాధానాలు

1) 4; 2) 2; 3) 1; 4) 3; 5) 2; 6) 4; 7) 2; 8) 1; 9) 2; 10) 3; 11) 2; 12) 1; 13) 4; 14) 2.

The local residents may protest against..

BANK EXAMS

REASONING

MODEL QUESTIONS

Read the questions carefully and answer the following:

Directions (Q. No. 1-5): Given a statement followed by two assumptions numbered I and II. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement.

Mark (a) if only assumption I is implicit
Mark (b) if only assumption II is implicit
Mark (c) if either I or II is implicit
Mark (d) if neither I nor II is implicit
Mark (e) if both I and II are implicit

1. Statement:-
The government has decided to provide monetary relief to the farmers in the drought-hit areas.
Assumptions:
I. The farmers of the affected areas may accept the government relief.
II. The government machinery may be able to reach the affected farmers to provide relief.

2. Statement:-
All the students of a school were instructed by the Principal to reach school at least 15 minutes before the stipulated time for the coming month.
Assumptions:
I. The parents of the students of the school may protest against the Principal's instruction.
II. The parents may request the Principal to withdraw the instruction.

3. Statement:-
Railway authority has started Internet booking facility of long-distance trains and also delivering the tickets at the doorstep through courier service at a little extra cost.
Assumptions:
I. Many customers may now book their tickets through Internet, resulting into fewer crowds at ticket booking offices.
II. Most of the customers may still buy their railway tickets at the booking counters.

4. Statement:-
"If you have obtained 75 per cent or more marks in X Std examination, your admission to our coaching class for XII Std is guaranteed."_An advertisement.
Assumptions:
I. Bright students do not generally opt for attending coaching classes.
II. The coaching class has adequate capacity to accommodate all such students.

5. Statement:-
The municipal corporation has given permission for holding fun fairs in the local football ground during the holiday season.
Assumptions:
I. The local residents may protest against the corporation's decision.
II. Many people may not participate in the fun fair.

Directions (Q. No. 6-10): In making decisions about important questions, it is desirable to be able to distinguish between "strong" arguments and "weak" arguments in so far as they relate to the question. Strong arguments are those which are both important and directly related to the question. Weak arguments are those which are of minor importance and also may not be directly related to the question or may be related to a trivial aspect of the question.

Instructions: Each question below is followed by two arguments numbered I and II. You have to decide which of the arguments is a strong argument and which is a weak argument.
Give answer 1 if only argument I is strong
Give answer 2 if only argument II is strong
Give answer 3 if either I or II is strong
Give answer 4 if neither I nor II is strong and
Give answer 5 if both the arguments I and II are strong.

6. Should graduation be made minimum educational qualification for entry-level jobs in any public sector organization?
Arguments:-
I. Yes, graduates always perform better than non-graduates by virtue of their higher level of education.
II. No, there are quite a few people who cannot afford to remain unemployed till the completion of graduation and are capable of performing equally well as the graduate candidates.

7. Should the examination bodies for all university examinations permit the use of calculators?
Arguments:-
I. No, it is necessary for the students to know the methods of manual calculations.
II. Yes, manual calculations are no more required with extensive use of computers in all fields.

8. Should the knowledge of Hindi language be made compulsory for all the employees of public sector organizations?
Arguments:-
I. Yes, it is necessary for dealing with people from the educationally backward strata of the society.
II. No, it is not necessary for every employee to have the knowledge of Hindi language.

9. Should it be made compulsory for all the private sector organizations to reserve quota for society backward classes?
Arguments:-
I. No, the private sector should not be governed by the Government rules.
II. Yes, private sector organizations should also contribute in upliftment of socially backward classes.

10. Should the women be advised not to travel alone at night in view of the increasing incidences of rape and sexual abuse?
Arguments:-
I. No, instead the Government should take measures to control such incidences.
II. Yes, it is difficult even for the police department to control such cases.

Directions (Q. No. 11 - 13): Read the questions carefully and answer the following:

11. Cause:-
All the major rivers in the state have been flowing way over the danger level for the past few weeks. Which of the following is /are possible effect (s) of the above cause?
(A) Many villages situated near the riverbanks are submerged, forcing the residents to flee.
(B) Govt has decided to provide alternate shelter to all the affected villagers residing near the river banks.
(C) The entire state has been put on high flood alert.
(1) Only (A) (2) Only (A) and (B)
(3) Only (B) and (C)
(4) All (A), (B) and (C)
(5) None of these

12. Effect:-
This year majority of the final year students of the management institute have opted for finance specialization.
Which of the following can be a probable cause of the above effect?
(1) Last year most of the students with HR specialization got better job offers than other specializations.
(2) The management institute offers only finance specialization to its final year students.
(3) Last year the students with finance specialization bagged most of the lucrative offers vis-à-vis students with other specializations.
(4) The management institute has recently started its finance specialization in addition to Marketing and HR being offered earlier.
(5) None of these

13. Effect:-
Govt allowed all the airlines to charge additional amount as peak time congestion charges for the flights landing between 6.00 a.m. and 10.00 a.m.
Which of the following is a probable cause of the above effect?
(1) All the airline companies had threatened to suspend their services during peak hours.
(2) The Govt has increased its tax for peak time flights.
(3) The aircrafts are routinely put on hold over, causing extra fuel consumption.
(4) The airline companies can now charge unlimited additional charge for peak time flights.
(5) None of these

Solutions

1. When the government has decided to provide relief to the farmers, it must be assuming that the plan can be executed, and the farmers respond positively. Hence, both I and II are implicit. **Ans: 5**
2. If Principal is instructing students, he must be assuming that the students will abide by his instruction, and the parents will also accept it. Hence, both I and II are not implicit **Ans: 4**
3. The initiative taken by the railway authority has been aimed at providing better service-customer. Hence, I is implicit. II may nor may not be an assumption. Hence II is not implicit **Ans: 1**
4. From the advertisement, it is clear that the advertiser must be assuming that II. Hence, II is implicit. Assumption I is rather contradicting the statement. Hence, I is not implicit. **Ans: 2**
5. Since assumptions I and II go against the spirit of the given statement, both I and II are not implicit. **Ans: 4**
6. Note "graduates ALWAYS perform". Hence, I is not necessarily true. Hence I is not strong. II deviates from the core issue. Hence, II is not strong. **Ans: 4**
7. I is a simple declaration. Hence, it is not strong. II is strong as it explains the reason behind it. **Ans: 2**
8. I is strong because it is true to a large extent. But II is simplistic and hence weak. **Ans: 1**
9. I is not the correct way of arguing. Hence, I is not strong. Upliftment of socially backward classes is necessary. Hence, II is strong. **Ans: 2**
10. **Ans:** 4.
11. All the three are the possible effects of the given cause. **Ans: 4**
12. Only (3) seems to be the probable cause. **Ans: 3**
13. As aircrafts incur extra fuel consumption charges, government allowed all the airlines to charge additional amount. **Ans: 3**